



# బొల్షెవిక్

సంచిక: 1 | సి.పి.ఐ. (మావోయిస్టు) ఏ.ఓ.బి. సమాచార పత్రిక | జనవరి - జూన్ 2013

*లోపలి పేజీల్లో...*


అమరులకు నివాళి

**వ్యాసం**

నారాయణపట్నా భూపోరాటం ......... 5

మన్యం కాఫీ తోటల పోరాటం ......... 13

ఆపరేషన్ గ్రీన్ హంట్ ......... 16

శుద్ధ సైనిక దృక్పథం ......... 20

**పత్రికా ప్రకటన**

జోగాల్, సూర్యంలు ప్రజా ద్రోహులు .......... 21

శ్రీరాములు శ్రీనివాస్ అరెస్ట్ నాటకం .......... 22

సాగులు సంఘటన పై..... .......... 24

ప్రజలారా ! పారా హుషార్! .......... 26

ప్రభుత్వ దుష్ప్రచారాన్ని ఖండించండి! .......... 30

**కరపత్రం**

ఫిలిపినో విప్లవానికి సంఘీభావం .......... 34

రాజకీయ ఖైదీల విడుదలకై పోరాడుదాం .......... 36

మహిళలపై హింసను ఖండిద్దాం .......... 38

శాంతి, ప్రజాస్వామ్యం, అధికారం ........... 40

భారత ప్రజా యుద్ధానికి మద్దతు ........... 43

పోరాట వార్తలు ...... ........... 48

# మా మాట

ప్రియమైన కామ్రేడ్స్,

క్రాంతి పత్రిక ప్రారంభం నుండీ మనకు ఒక ఆర్గనైజర్‌లా పని చేస్తూ వచ్చింది. పత్రిక ద్వారా పార్టీ, పి.ఎల్.జి.ఎ, ప్రజాసంఘాల కార్యకర్తలనూ, సానుభూతి పరులనూ, ప్రజలను రాజకీయంగా సంఘటిత పరిచాము. ఆనాడు క్రాంతి పత్రిక బాధ్యతను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటి చూస్తుండేది. 2002 నుండి 2004 వరకు ఏ.ఓ.బి స్పెషల్ జోనల్ కమిటి జోన్ అవసరాల దృష్ట్యా 'విముక్తి పథం' పత్రికను ప్రచురించి, ప్రజల వరకు తీసికెళ్ళింది. కానీ జోన్‌లో ప్రభుత్వ దాడి తీవ్రతరమై మనకు అనేక పరిమితులు ఏర్పడటంతో, 'విముక్తి పథం' పత్రికను కొనసాగించ లేకపోయాము. 2004 చివరికి తీవ్ర నిర్బంధం వల్ల క్రాంతి పత్రిక కూడ ఆగిపోయింది. అయితే 2006 నుండి సి.ఆర్.బి నేతృత్వంలో దండకారణ్యంలో క్రాంతి పత్రిక తిరిగి ప్రారంభమైంది. దీంతో జోన్‌లో, పత్రిక అవసరాలు తీరుతూ వచ్చాయి. క్రాంతి పత్రిక ద్వారా సమకాలీన ఆర్థిక, రాజకీయ, సామాజిక పరిణామాలపైన, సంఘటనలపైన కార్యకర్తలకూ, ప్రజలకు సరైన రాజకీయ వైఖరిని కల్పించాము. వుత్తర తెలంగాణ పోరాట అనుభవాలను ఏ.ఓ.బి కార్యకర్తలకూ, ప్రజలకూ, ఏ.ఓ.బి పోరాట అనుభవాలను వుత్తర తెలంగాణ కార్యకర్తలకూ, ప్రజలకు అందించ కలిగాము. ఎ.పి లో మనం మరో పోరాట వెల్లువ సృష్టించేందుకు చేస్తున్న కృషిలో 'క్రాంతి' పత్రిక ఒక ముఖ్యమైన భూమిక పోషిస్తూ వచ్చింది. అయితే మునుపెన్నడూ లేని స్థాయిలో నిర్బంధం విరుచుకు పడటంతో క్రాంతి పత్రిక నిర్వహణా సమస్య మళ్ళా ముందు కొచ్చింది. ప్రస్తుతం క్రాంతి పత్రిక తాత్కాలికంగా ఆగిపోయింది.

అయితే ప్రస్తుత నిర్బంధ పరిస్థితులలో పూర్తి స్థాయి పత్రికను తేలేకపోతున్నప్పటికీ, సమాచార బులిటెన్‌ను అయినా అందించాలని ఇక్కడి స్పెషల్ జోనల్ కమిటి తీర్మానించింది. ఈ తీర్మానానికి కార్యరూపంగానే 'మావోయిస్టు సమాచార బులిటెన్'ను మీకు అందిస్తున్నాము. ఇక నుండి ఆరు నెలలకొక బులిటెన్ మీ ముందుకు వస్తుంది. దీనిని ఒడియా భాషలో కూడ ప్రచురిస్తాము. పెరుగుతున్న నిర్బంధ పరిస్థితులలో ఈ ప్రయత్నం కూడ అంత సులువైనదేమి కాదు. అయినా దీనిని రాజకీయ ఆవశ్యకతగా గుర్తించి బులిటిన్‌ను కొనసాగించేలా సర్వ ప్రయత్నాలు చేస్తాము.

ప్రస్తుతం ఈ సమాచార బులిటెన్ మన అవసరాలను కొంత మేరకు తీర్చగలిగినప్పటికీ, నేడు మన ముందున్న రాజకీయ కర్తవ్యాల దృష్ట్యా పూర్తి స్థాయి రాజకీయ పత్రిక అవసరమవుతుంది. ముఖ్యంగా భారత పాలక వర్గాలైన దళారీ, నిరంకుశ బూర్జువా భూస్వామ్య వర్గాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముసుగులో సామ్రాజ్యవాదుల ప్రయోజనాలతో పాటు, తమ ప్రయోజనాలను ఈడేర్చుకుంటూ, వారి దివాళాకోరు రాజకీయ, ఆర్థిక విధానాలను వ్యతిరేకిస్తున్న ప్రజా వుద్యమాలపైనా, విప్లవోద్యమంపైనా ఎల్.ఐ.సి వ్యూహంలో భాగంగా మోసపూరితమైన, అత్యంత అమానవీయమైన బహుముఖ దాడిని కొనసాగిస్తున్నాయి. ఈ దాడిని తిప్పికొడుతూ, ప్రజలను ప్రజాయుద్ధంలోకి సమీకరించాలంటే ప్రజలను మరింత వున్నత స్థాయిలో రాజకీయంగా సంఘటిత పరచాల్సిన అవసరం వుంటుంది. అందుకనుగుణంగా కార్యకర్తలను తర్ఫీదు చేసుకోవల్సిన అవసరం వుంటుంది. ప్రస్తుతం మీ ముందుకు తెస్తున్న ఈ మావోయిస్టు సమాచార బులిటిన్' మన కర్తవ్యాల అమలుకు కొంత మేరకు దోహదపడ్తుంది.

అయితే ఈ బులిటిన్‌ను మరింత సమగ్రంగా, శక్తివంతంగా తీసుకురావాలంటే, వివిధ ప్రాంతాల క్యాడర్లు తమ తమ ప్రాంతాలలో అమలవుతున్న ప్రభుత్వ నిర్బంధ రూపాలనూ, పోరాటాల సమాచారాన్ని, ఇతరేతర సమాచారాన్ని ఎప్పటికప్పుడు పత్రికకు పంపించాలి. కార్యకర్తల చేత పత్రికను శ్రద్ధగా చదివించి, గ్రామ స్థాయిలో ప్రజల వరకు తీసికెళ్ళాలి. పత్రికలోని విషయాలపై కార్యకర్తల, ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని ఎస్.జడ్.సికి పంపాలి. అంతే కాకుండా పత్రిక అందిస్తున్న కార్మిక వర్గ రాజకీయాలపై ఆధారపడి కార్యకర్తలనూ, ప్రజలను సంఘటితపరుస్తూ ప్రజా యుద్ధాన్ని తీవ్రతరం చేసేందుకు కృషి చేయాలి. ఈ మొత్తం క్రమంలో ఎవరి వంతు బాధ్యతను వారు సక్రమంగా నిర్వహించ గలిగితే, బులిటెన్ వుద్యమ అవసరాలను తీర్చగలుగుతుంది. ఈ దిశగా మన ప్రయత్నాలను శక్తివంతంగా కొనసాగించాలని కోరుతూ...

మీ

స్పెషల్ జోనల్ కమిటీ

ఏ.ఓ.బి

# అమరులకు నివాళి

## మీ త్యాగాల వెలుగులో ప్రజాయుద్ధ మార్గం ప్రకాశవంతమైంది.

## లక్ష్యం చేరేదాక మీరు చూపిన మార్గాన్ని వదలం.

2009 సెప్టెంబర్ నుండి మన పార్టీ పైన, వుద్యమం పైన ప్రభుత్వం గ్రీన్ హంట్ దాడిని ప్రారంభించింది. అప్పటి నుండి ఈ గ్రీన్ హంట్ బహుముఖ దాడిని వీరోచితంగా ఎదుర్కొంటూ, దేశ వ్యాప్తంగా ఎందరో కామ్రేడ్స్ అమరులైనారు. అమరత్వం పొందిన వారిలో కేంద్ర కమిటి సభ్యులతో పాటు, వివిధ స్థాయిల్లోని పార్టీ కమిటి సభ్యులు, పి.ఎల్.జి.ఎ కమాండర్లు, సభ్యులు, ప్రజా మిలీషియా యోధులు, వివిధ ప్రజా సంఘ నాయకులు, సభ్యులు, విప్లవ సానుభూతిపరులు, సాధారణ ప్రజానీకం వరకు వున్నారు. మన కేంద్ర కమిటి పోలిట్ బ్యూరో సభ్యుడు కా.చెరుకూరి రాజకుమార్ (ఆజాద్), కా.మల్లోజుల కోటేశ్వర్లు (రాంజీ), కేంద్ర కమిటీ సభ్యుడు కా.పటేల్ సుధాకర్ (సూర్యం) లు, ఎస్.జడ్.సి స్థాయి కామ్రేడ్స్ శాఖమూరి అప్పారావు (రవి), సూర్యం (వీరేష్), గుండేటిశంకర్ (మహేష్), శ్రీకాంత్‌లు, అసోం రీజనల్ కమిటీ సభ్యుడు కామ్రేడ్‌సిద్ధార్థ బుర్గో హెహిన్, కా.విజయ్‌తో పాటు వందలాది మంది కామ్రేడ్స్ అమరులైనారు. కామ్రేడ్‌రణిత, కా.సమీర, కా.అమల, కా.అరుణ, కా.జ్యోతి, కా.మంగ్లీ, కా.శాంతి, కా.లత వంటి ఎందరో కార్మిక వర్గ అగ్రగామి పుత్రికలు శత్రు దాడిని గేలి చేస్తూ వీర మరణం పొందారు. శత్రు నిర్బంధంలో తీవ్రమైన అనారోగ్యంతో కా.సునిత, కా.శారదలతో పాటు మరికొందరు అమరులైనారు. ఏప్రిల్ 29న రాష్ట్ర కమిటీ స్థాయి సభ్యురాలు, రీజనల్ పొలిటికల్ స్కూల్ ఉపాధ్యాయురాలు కా.మహిత అనారోగ్యంతో అమరురాలైంది. ఈ కాలంలో మన జోన్‌లో 39 మంది కామ్రేడ్స్ అమరులైనారు. మన కామ్రేడ్స్ అమరత్వం పార్టీకీ, వుద్యమానికి ఎనలేని నష్టాన్ని కల్గించింది. వారి కుటుంబాలకు, శ్రేయోభిలాషులకు తీవ్రమైన దు:ఖాన్ని నింపింది. ఈ సందర్భంగా అమరుల కుటుంబాల, శ్రేయోభిలాషుల దు:ఖంలో పాలుపంచుకొంటూ, వారికి ప్రఘాఢ సంతాపాన్ని తెలియచేద్దాం. అలాగే అమరుల ఆశయాలను సఫలీకృతం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తూ, వారికి తలవంచి వినమ్రంగా శ్రద్ధాంజలి ఘటిద్దాం.

మన అమరుల త్యాగాలు మన వెన్నంటే వున్నాయి. వారి త్యాగాలతో మన మార్గం ప్రకాశవంతమైంది. మన పురోగమనంలో వారు ఇస్తున్న ఉత్తేజం మనకు నూతన శక్తినీ, చైతన్యాన్ని అందిస్తున్నది. వారు అందుకే సదా చిరస్మరణీయులు. ఈ సందర్భంగా మనం వారిని స్మరించుకోవడం అంటే, కేంద్ర కర్తవ్యం సాధనలో భాగం రూపొందించుకొన్న ప్రధాన, తక్షణ కర్తవ్యాలను దృఢ సంకల్పంతో పూరించడమే అవుతుంది. అందుకే మనం అమరులను సదా మన మదిలో నిల్పుకొంటూ, బలమైన సంకల్పంతో పురోగమిద్దాం.

## వ్యాసం

# ఈ దేశ రైతాంగ విముక్తికి సాయుధ వ్యవసాయవిప్లవమే సరైన మార్గమని మరోమారు చాటి చెప్పిన నారాయణపట్న ఆదివాసీ రైతాంగం.

నారాయణపట్నా బ్లాక్ ఒడిశా రాష్ట్రంలోని కోరాపుట్ జిల్లాలో వున్నది. ఇందులో 9 పంచాయితీలు వున్నాయి. మొత్తం జనాభా 45 వేలు కాగా అందులో 90% మంది కుయి ఆదివాసీ తెగకు చెందిన ప్రజలే వున్నారు. పొరజ, మాటియా, జోడక, కాంగర వంటి ఇతర తెగలున్నప్పటికీ వీరు చాలా తక్కువ శాతంగానే వున్నారు. ఈ ప్రజలంతా చీపుర్లు, వెదురు, చింతపండు, అడ్డాకులు తదితర అటవీ వుత్పత్తుల ద్వారా కొంత ఆదాయం పొందుతారు.వారి ప్రధాన జీవనాధారం మాత్రం పోడు వ్యవసాయమే. పోడు వ్యవసాయం ద్వారా కందులు, సామలు, చోళ్ళు, కొర్రలు, జొన్నలు పండిస్తారు. కొద్దిపాటి మైదాన భూములను కూడా సాగుయోగ్యం చేసారు. అక్కడక్కడ నీటి వనరులు కూడా వినియోగిస్తారు. కానీ ఎక్కడెక్కడి నుంచో వచ్చిన ఆదివాసేతర దోపిడీ వర్గాలు ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని రకరకాల పద్ధతులలో ఆ భూములను అక్రమంగా కబ్జా చేసుకున్నారు. భూమిపై ఆధిపత్యాన్ని సంపాదించిన వీళ్ళు క్రమంగా రాజకీయంగా, సామాజికంగా కూడా ఆధిపత్య శక్తులుగా అభివృద్ధి అయ్యి ప్రజలపై తీవ్రమైన దోపిడీ పీడనలను కొనసాగించారు. ఆదివాసీలను వాళ్ళ స్వంత భూములలోనే కూలీలుగా మార్చారు. వెట్టి చాకిరీ చేయించుకుని వెట్టి బానిసలుగా మార్చి వాళ్ళ బ్రతుకులను అధ్వాన్నం చేశారు. ఆదివాసీల సాంప్రదాయాలను, కట్టుబాట్లను, సంస్కృతిని అన్నింటినీ తమ దోపిడీ ప్రయోజనాల కోసం వుపయోగించుకుని వారి స్వేచ్ఛాయుత జీవితాలను ఛిన్నాభిన్నం చేశారు. తరతరాలుగా ప్రకృతి వారసులుగా, అడవిపై, భూమిపై ఆధారపడి జీవిస్తున్న అడవితల్లి బిడ్డలను వాళ్ళ గడ్డ మీదనే పరాధీనులుగా మార్చారు. నారాయణపట్న ప్రాంతంలో భూమిని ఆక్రమించుకున్న ఆదివాసేతర దోపిడీ వర్గాలలో బ్రాహ్మణులు, కోమట్లు, సుండీలు, డొంబలు వున్నారు. వీరిలో ఎక్కువ భూమిని ఆక్రమించిందీ, ఆధిపత్యం సంపాదించింది అగ్రకులాలైన బ్రాహ్మణులు, కోమట్లు, సుండీలే. దళితులైన డొంబలు పీడితులే అయినప్పటికీ వీరిలో కొంత మంది పెత్తందార్లుగా, దోపిడీదారులుగా మారారు. అయితే ఈ నాలుగు కులాల్లోనూ పేదలు కూడా వున్నారు. డొంబాల్లో ఎక్కువ శాతం పేదలు వున్నారు.

నారాయణపట్నంలో నిర్దిష్టంగా వీరి దోపిడీ విధానాలను చూసినపుడు జైపూర్ రాజా పరిపాలన క్రింద ఆదివాసీలపై దోపిడీ పీడనలను కొనసాగించటం కోసం రాజు మొట్టమొదట బొనమాలి పాఢి అనే బ్రాహ్మణ కుటుంబాన్ని నారాయణపట్నానికి తీసుకువచ్చాడు. పూజలు చేయటంతో పాటుగా ప్రజల నుండి పన్నులు, శిస్తులు వగైరా వసూలు చేసే పని కూడా వీళ్ళకే అప్పజెప్పటంతో క్రమంగా ఈ కుటుంబం తన ఆధిపత్యాన్ని పెంచుకుంటూ భూములను కబ్జా చేయటం మొదలు పెట్టింది. వీడి కొడుకులే కుంజాపాఢి, జుగుళొపాడి, బడ్డిపాడిలు, కుంజొపాఢి కాంగ్రెస్ నాయకుడిగా, కాంట్రాక్టర్‌గా, పైరవీకారుడిగా ఈ ప్రాంతంలో పెద్ద పేరు మోశాడు. జుగళొపాడి సర్పంచిగా, బుడిపాఢి విద్యాధికారిగా పరిపాలనా వ్యవస్థను తమ చేతుల్లో పెట్టుకుని తీవ్రమైన దోపిడీ దౌర్జన్యాలకు, అవినీతికి పాల్పడేవారు. నారాయణపట్న భూ పోరాటం బ్రద్దలయ్యి రైతాంగం తమ భూములను తిరిగి స్వాధీనం చేసుకునే నాటికి ఈ కుటుంబానికి 500 ఎకరాల భూమి వుంది. మొత్తంగా ఈ బ్రాహ్మణ కుటుంబం బ్రతుకు తెరువు కోసమని, పూజలు చేసుకోవటానికి నారాయణపట్నంలోకి అడుగుపెట్టి చివరకు నారాయణపట్న, లకింపూర్, బందుగాం బ్లాక్‌లలో రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఆధిపత్యాన్ని, పెత్తనాన్ని చెలాయించే స్థాయికి ఎదిగారంటే వీరి దోపిడీ దౌర్జన్యాలు ఎలాంటివో ఊహించుకోవచ్చు.

ఇక శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాట కాలంలో అక్కడ తమ దోపిడి చెల్లక పీడిత ప్రజల ఆగ్రహావేశాలకు గురయ్యి అక్కడి నుండి పారిపోయి ఇక్కడకు వచ్చి తిరిగి తమ దోపిడిని కొనసాగించిన వాళ్ళలో కోమట్లు, సుండీలు వున్నారు. కోమట్లు ప్రధానంగా వ్యాపారం చేసేవారు కనుక వీరినే షావుకార్లు అంటారు. అలా మొట్టమొదట ఇక్కడకు వచ్చి స్థిరపడిన కోమటి కుటుంబం సింగిశెట్టి కృష్ణ తాతది. ఇతడు వడ్డీ వ్యాపారం చేసేవాడు, 10 రూపాయలు అప్పిస్తే వడ్డీ క్రింద ప్రజలు సంవత్సరమంతా తాము పండించే పంటలను కొలుస్తూనే వుండేవాళ్ళు. పంటలు పండక ధాన్యం కొలవకపోతే వడ్డీ క్రింద భూములనే స్వాధీనం చేసుకునేవాడు. అప్పు మాత్రం ఎప్పటికీ తీరదు. ఆ అప్పు తీర్చటానికి ఆదివాసీలు పాలేర్లుగా, వెట్టి బానిసలుగా వీరి క్రింద పని చేయాల్సిందే. వీడి తమ్ముడు కొడుకే కొసరాజు. వీడిని నారాయణపట్నం ప్రజలు కోటీశ్వరుడనీ అంటారు. భూ పోరాటంలో ప్రజలు భూములు స్వాధీనం చేసుకునే నాటికి వీడి కుటుంబానికి 200 ఎకరాల భూమి వుండింది.

నారాయణపట్నంలో మొట్టమొదట స్థిరపడిన సుండి కుటుంబం కృష్ణ బిసాయిది. సుండీలు ప్రధానంగా సారా వ్యాపారంతో

నారాయణపట్నం బ్లాక్‌లోని 9 పంచాయితీలలో కూడా అనేక గ్రామాలకు వచ్చి స్థిరపడ్డారు. ఆదివాసీలపై వీళ్ళ క్రూరమైన దోపిడీ, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలను తెలుసుకోవాలంటే బొరిగి, నాగులబెడ్డ సుండీలను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. నాగులబెడ్డ పంచాయితీ గ్రామంలో మార్కండేయ చౌదరి సుండి కులానికి చెందినవాడు. వీరు శ్రీకాకుళ పోరాట నేపథ్యంలో విజయనగరం నుండి పారిపోయి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు.

వీళ్ళు ప్రధానంగా సారా వ్యాపారం, వడ్డీ వ్యాపారం చేసేవాళ్ళు. ప్రజలను సారాకు బానిసలుగా మార్చి వందల ఎకరాల భూమిని గుంజుకున్నారు. చాలా బంగారం సంపాదించారు. ప్రజలకు ప్రత్యక్షంగా అప్పులిచ్చిన దానికంటే సారా పోసిన బాకీనే అప్పుగా లెక్కవేసి భూములు గుంజుకోవటమే ఎక్కువ. అప్పు క్రింద రేషన్ కార్డులను, వ్యవసాయ పని ముట్లయిన పార, గొడ్డలి, గునపం వంటి వాటితో పాటు గిన్నెలు, తపాలాలు వంటి వాటిని కూడా తాకట్టు పెట్టుకునేవారు. రేషన్ కార్డుల ద్వారా వచ్చే బియ్యాన్ని ఎక్కువ ధరకు బ్లాక్‌లో అమ్ముకునేవారు. ఈ రెండు పంచాయితీలలో ఆదివాసీలు పండించిన పంటలను వీళ్ళే కొనేవాళ్ళు. సంవత్సరమంతా కష్టించి పండించిన దాంట్లో ఎక్కువ భాగం వీళ్ళ వడ్డీల క్రిందకే పోగా ఎంతో కొంత మిగిలిన దాన్ని కూడా తప్పుడు తుకాలతో, తక్కువ ధరలతో, దొంగ లెక్కలతో దోపిడీ చేసేవారు. రాజ్యం తాలూక ప్రాథమిక వ్యవస్థ అయిన పంచాయితీ వ్యవస్థను కూడా వీరి చేతుల్లోనే పెట్టుకున్నారు. మార్కండేయ చౌదరి 25 సంవత్సరాలు అంటే 5 సార్లు సర్పంచిగా పని చేశాడు. వీడి కొడుకులు నలుగురిలో ఒకడు పంచాయితీ సెక్రటరీ కాగా మిగిలిన వారు కాంట్రాక్టర్లుగా ప్రభుత్వం ద్వారా వచ్చే కెనాల్స్, లిఫ్ట్ ఇరిగేషన్ వంటి వాటి ద్వారా నీళ్ళను వీళ్ళ పొలాలకే పారించేవారు. మార్కండేయ చౌదరి వద్ద డబుల్ బ్యారల్ తుపాకీ వుండేది. ప్రజలను కొట్టటం, తిట్టటం, బెదిరించటం నిత్యకృత్యం. వీళ్ళ దోపిడీ దౌర్జన్యాలను ఎదిరించినందుకు జుబొకొ సంగం నాయకుడు ఆరిక నారాయణను హత్య చేశారు. అలా వీళ్ళు ఈ రెండు పంచాయితీలలో 300 ఎకరాల ప్రజల భూములను ఆక్రమించుకున్నారు.

వీళ్ళే కాకుండా నారాయణపట్న బ్లాక్‌లో బలిపట్ట పంచాయితీ గ్రామంలో గోకుల్ పండా, దుంశిలి గ్రామంలో గోపి సాహు, పొడపొదర్‌లో కృష్ణా పొరిడా, వాడి కొడుకు కొంటొ పొరిడొ (వీడు 4 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నాడు, వీడి వద్ద 12 మంది ఆదివాసీలు జీతం వుండేవారు) వీళ్ళంతా అదే కోవకు చెందిన వాళ్ళు. మురళి తుల్లో అనే సుండి వాడు కూడా నారాయణపట్న బ్లాక్ చైర్మన్‌గా, కాంట్రాక్టర్‌గా, దళారీగా సారా వ్యాపారిగా వుంటూ బందుగాం బ్లాక్‌లోని కాట్రగడ్డ గ్రామంలో 16 ఎకరాలూ, కుంబరి పంచాయితీలో 10 ఎకరాల భూమిని అక్రమంగా సంపాదించాడు.

ఇలా సుండి కులానికి చెందిన దోపిడీదారులంతా ఆదివాసీలకు కనీస కూలి ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయించుకునేవారు. ఒకొక్కసారి తినటానికి గొడ్డు ఇచ్చి అన్ని రకాల పనులు చేయించుకోవటం, దోపిడీని ఎదిరించిన వాళ్ళపై భౌతిక దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, మహిళలపై అత్యాచారాలు, దొంగ కేసుల్లో ఇరికించి పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిప్పటం వంటి వేధింపు చర్యలకు పాల్పడేవారు. ఈ బాధలు భరించలేక సొంత భూమిని వదిలి వలసలు వెళ్ళిపోయిన వారుకూడ చాలా మంది వున్నారు.

డొంబల విషయానికొస్తే 50 ఏళ్ళ క్రితమే వీళ్ళు నారాయణపట్నం వచ్చారు. వీరిలో ఎక్కువ మంది గ్రామ బారికులుగా వచ్చారు. దాదాపుగా వీళ్ళంతా కట్టుగుడ్డలతో వచ్చిన వారే. బారిక అంటే గ్రామ సేవకుడని అర్థం. వీరు గ్రామానికి పోలీసులు, రెవెన్యూ అధికారులు వచ్చినప్పుడు సేవ చేయటం, పోలీసు స్టేషన్లకు కబుర్లు తీసుకువెళ్ళటం, ఒక ఊరి నుండి మరో ఊరికి కబుర్లు అందించటం, చాటింపులు వేయటం వంటి పనులు చేస్తుంటారు. ఈ వృత్తితో పాటు చిన్న చిన్నగా ఉప్పు, ఎండు చేపలు వంటివి ఊర్లలో తిరిగి అమ్ముకోవటం, ఆదివాసీల వద్ద పశువులను కొని సంతల్లో అమ్ముకోవటం ప్రారంభించారు. కొంత మంది సారా వ్యాపారంలోకి దిగారు.

డొంబలకు, ఆదివాసీలకు మధ్య వైరుధ్యం తీవ్రంగా కొనసాగిన గ్రామాల్లో పొడపొదర్‌ను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. లాలు, డాలు అనే వారు అన్నదమ్ములు. వీళ్ళ తండ్రి మొట్టమొదట పొడపొదర్‌కు వచ్చే నాటికి చాలా పేదవాడు. ఆదివాసీల వద్ద గొడ్డు తోలు తీసుకుని అమ్ముకునేవాడు. నేతపని చేసి లుంగీలు, తువ్వాళ్ళు తయారు చేసి ఆదివాసులకు అమ్మేవాడు. తరువాత లాలు, డాలులు ఆ చుట్టు పక్కల గ్రామాల్లో బారికలుగా పని చేస్తూ కొన్నాళ్ళకు సారా వండి అమ్మటం మొదలుపెట్టారు. అలా సారా వ్యాపారం మొదలుపెట్టి, ఆ ఊర్లో 50 ఎకరాల ప్రజల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. లాలు పొడపొదర్‌కు సర్పంచి అయ్యాడు. వీడి వద్ద 15 మంది జీతగాళ్ళు వుండేవారు. వీడి కొడుకు మహంకాళి బిడ్డిక, తరువాత కాలంలో నారాయణపట్న బ్లాక్ చైర్మన్ అయ్యాడు. లాలు తర్వాత చిత్రొ బిడ్డిక, ఆ తర్వాత మహంకాళి బిడ్డిక భార్య సర్పంచులుగా అయ్యారు. చిత్రొ బిడ్డిక కొడుకు పంచాయితి సెక్రెటరీ అయ్యాడు. భూములు ఆక్రమించుకోవటం, పెత్తనం చెలాయించటమే కాకుండా వీళ్ళలో కొంత మంది దొంగతనాలు చేయటం, ఆదివాసీలు పండించుకున్న పంటలను, ఇంట్లో సామాగ్రిని, డబ్బులను, బంగారాన్ని ఎత్తుకుపోయేవారు. మహిళలపై అత్యాచారాలు చేసేవారు. ఏ ఆదివాసీలపై ఆధారపడి బ్రతుకు తెరువు పొందారో, ఆ ఆదివాసీలనే తమకు జీతగాళ్ళుగా చేసుకుని వారి మీద పెత్తనం చెలాయించే వారుగా తయారయ్యారు. పొట్ట చేత పట్టుకుని ఆదివాసీ ప్రాంతాల్లోకి అడుగు పెట్టిన డొంబలు కొంతమంది ముఖ్యంగా సారాను సాధనంగా చేసుకుని తమ ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితిని మార్చుకున్నారు.

ఇలా ఆదివాసేతర దోపిడీ వర్గాలు ఈ ప్రాంతంలోని ఆదివాసీలను భూమిహీనులుగా, బానిసలుగా మార్చి సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రాబల్యాన్ని పెంచుకున్నారు.

ఆదివాసీలలో కూడా కొంతమంది తెగపెద్దలు హవంత, దీసరి, జానిలుగా గ్రామంపై ఆధిపత్యం చెలాయిస్తూ పెత్తందార్లుగా మారి ఆదివాసీలను పీడించిన వారు కూడా వున్నారు. ఆదివాసేతర పెత్తందార్లు తమ దోపిడీ ప్రయోజనాల కోసం వీళ్ళను వుపయోగించుకుంటున్నారు. అలాగే వీరు కూడా తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆదివాసేతర భూస్వాములతో, పెత్తందార్లతో అంటకాగుతూ ఆదివాసీలకు ద్రోహం చేస్తున్నారు. అలాంటి వాళ్ళలో బలిపట్ట పంచాయితీ దుంశిలి గ్రామంలో లాఠీ, కుంబరి పంచాయితీ పశ్చింగి గ్రామంలో కుంజొ, తెంతులిపొదర్ పంచాయితీ దొంగపాయి గ్రామంలో సూరి, సేతు మండంగి, బిజుగటి పంచాయితీ జాడిపొదర్ గ్రామంలో పురిలాంటి వారంతా ఈ కోవలోకే వస్తారు.

ఆదివాసేతర దోపిడీ వర్గాలకు, ఆదివాసీ పెత్తందార్లకు తమ దోపిడీ యదేచ్ఛగా కొనసాగటానికి రాజ్యం, ఎలా అండగా వుందో, ప్రభుత్వ యంత్రాంగం ఎలా తోడ్పడిందో చూద్దాం!

ఆదివాసీ ప్రాంతాల్లో ప్రారంభంలో ప్రభుత్వం అనేది వునికిలో వుంది అంటే, అది అటవీ శాఖ ద్వారానే. దీని తర్వాతనే పోలీసు, రెవెన్యూ, న్యాయ శాఖలు ప్రజల గుర్తింపులోకి వచ్చాయి. దోపిడీ పాలక వర్గాలు అధికారంలో, ఆధిపత్యంలో వున్నప్పుడు వాళ్ళు చేసిన చట్టాలు, శాసనాలు అన్నీ వాళ్ళ దోపిడికి అనుకూలించేవిగా వుంటాయే తప్ప పీడిత ప్రజలకు ఏ మాత్రం వుపయోగపడవని చరిత్ర ఎప్పుడో రుజువు చేసింది.

బ్రిటిష్ పాలనలోనే ఆదివాసీ భూములను ఆదివాసేతరులకు పట్టాలు చేయటం ప్రారంభమై 1947 తర్వాత కూడా ఇది విపరీతంగా కొనసాగింది. ఫలితంగా ఆదివాసీలు కష్టపడి తయారు చేసిన భూములను అక్రమంగా కాజేయటమే కాక ఆదివాసేతరులు ఈ చట్టాలను వుపయోగించుకొని అక్రమంగా పట్టాలు కూడా పొందారు. ఈ విధంగా అక్రమ పట్టాలతోనూ, పట్టాలు లేకుండా కూడా అక్రమంగా కలిపేసుకున్న మొత్తం 2,500 ఎకరాల భూమి నారాయణపట్న ఆదివాసీల చేతి నుండి చేజారిపోయింది. ఆంధ్ర ప్రదేశ్‌లో ఆదివాసీల భూములను అమ్మటాన్ని ,కొనటాన్ని నిషేధించిన 1/70 చట్టం వున్నట్టుగానే, ఒడిశాలో 2/56 చట్టం వుంది. కానీ అవన్నీ వున్నోళ్ళకు చుట్టాలేనని అందరికీ తెలిసిన విషయమే. ఆదివాసేతరులు ఆదివాసీ మహిళలను రెండవ భార్యగా వుంచుకొని, వారికి పుట్టిన పిల్లల పేరున భూముల పట్టాలు చేసుకోవటం, రిజర్వేషన్లను వుపయోగించుకుని లబ్ది పొందటానికే ఈ చట్టాలు వుపయోగపడ్డాయి.

ఇక అటవీ శాఖ ఆదివాసీల జీవితాలను పెనం మీద నుండి పొయ్యిలో పడేట్టు చేసింది. అడవితో తమ జీవితాలను పెనవేసుకున్న అడవి బిడ్డలు చెట్టు నరికినా, పోడు చేసినా, పుల్లలేరినా, ఆకు తెంపినా, గొడ్లుమేపినా అవమానాలు, దెబ్బలు, జరిమానాలు, కేసులు, శిక్షలూ దాదాపు ఈ ప్రాంత ఆదివాసీ ప్రజలందరికీ చేదు అనుభవాలలో వున్నవే. ఆదివాసీ ప్రజలు ఎండనక, వాననక ఇంటిల్లిపాదీ అడవిలో తిరిగి సేకరించే కొండ చీపుర్లు, అడ్డాకులు, బంక, అడ్డనార, కట్టెలు వంటి వాటిని సంతకు తీసుకెళ్ళి అమ్ముకుందామనుకుంటే ఫారెస్టు గార్డులు 200రూ/- డబ్బులు, కోడి ఇస్తేగాని వదిలేవారు కాదు. జరిమానాలుకాక వారు తీసుకెళ్ళిన సామాగ్రినీ, గొడ్డళ్ళను కూడా లాక్కునేవారు. లేదంటే కేసుల పెట్టేవారు. ఆదివాసీలు వీలయిన మేరకు పస్తులుండయినా లంచాలిచ్చి కేసుల వరకూ వెళ్ళకుండా చూసుకునేవారు. ఎందుకంటే కేసులు పెట్టిన తరువాత దాన్నుండి బయటపడటానికి ఎన్ని కష్టాలుపడాలో వారికి తెలుసు. బెయిల్లు కోసం వకీళ్ళ దగ్గరకు వెళితే వాళ్ళు కూడా కేసులు కొట్టి వేస్తామంటూ సంవత్సరాల తరబడి కేసులు వాయిదాలు వేయిస్తూ, వెళ్ళిన ప్రతిసారీ ఫీజులు క్రింద వేలకు వేలు డబ్బులను గుంజేవారు. లేదంటే అరెస్టయి జైలుపాలు కావాల్సిందే. ఇలా నారాయణపట్న ప్రాంతంలో ఫారెస్టు దోపిడీకి గురికాని ప్రజలు లేరంటే అతిశయోక్తి కాదు.

ఈ విధంగా సహజమైన ప్రకృతి ఒడిలో స్వేచ్ఛాయుత జీవితాన్ని గడుపుతున్న ఆదివాసీల జీవితాల్లోకి అడుగుపెట్టిన ఆదివాసేతర దోపిడీదారులు, ఫారెస్టు గార్డులు, పాలక వర్గాలు, రాజ్యం అంతా కలిసి ఆదివాసీ ప్రజలపై తీవ్రమైన దోపిడీ దౌర్జన్యాలను, పీడన, అణచివేతలను ప్రయోగించారు. అవి వీళ్ళను తీవ్రమైన దారిద్ర్యంలోని, దైన్య స్థితిలోకి నెట్టాయి. ఒక రకంగా చెప్పుకోవాలంటే పీడిత రైతాంగానికి దోపిడీ వర్గాలకు మధ్య వైరుధ్యం తీవ్రతరమై గొప్ప పోరాటానికి అనుకూలమైన పరిస్థితి ఏర్పడింది. తరతరాలుగా వీరి దోపిడీ దౌర్జన్యాల క్రింద నలిగిపోతున్న ప్రజలు తమ జీవితాలలో మార్పును కోరుకున్నారు. భూమి, భుక్తి, విముక్తిని కాంక్షించారు. ఓట్ల పేరుతో అధికారంలోకి వచ్చిన ఏ రాజకీయ పార్టీలు, నాయకులు తమ బ్రతుకులు మార్చవని అర్థం చేసుకున్నారు. రాజుల కాలంలో భూములకు పట్టాలుగా ఇచ్చిన తాటకు పత్రాలలో కోర్టులకు వెళ్ళి కాళ్ళరిగేలా తిరిగినా చట్టాలు, కోర్టులు పేదవాడికి న్యాయం చేయవనే విషయం ఆచరణలో అనుభవం ద్వారా తెలుసుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాను సన్యాల్ వర్గానికి చెందిన రైతుకూలి సంగం ఆంధ్ర నుండి ఒడిశాకు విస్తరించింది. ఈ సంఘం ఫారెస్టు దోపిడీకి వ్యతిరేకంగానూ, కూలిరేట్ల కోసం, కొన్ని సమస్యల మీద కార్యక్రమాలు తీసుకొన్నది. ఈ కార్యక్రమాలకు ఆకర్షితులైన స్థానిక ప్రజలు ఆదివాసీ రైతు కూలి సంఘంలో చేరి అనేక చట్టబద్ధ పోరాటాల్లోనూ, కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. కానీ సంఘం కార్యకలాపాలు వారిని సంతృప్తి పరచలేక పోయాయి. అసలు సమస్య, వర్గ పోరాట సమస్యతో ముడిపడి వున్న భూమి సమస్య కావటంతో, దానిపై సంఘానికి దృష్టిలేక పోవటంతో ఆదివాసీ రైతాంగం సొంత చొరవతో భూ ఆక్రమణ పోరాటాల్లోకి దిగారు. ఈ పోరాటాలు 2004లో బద్దలైనాయి. నారాయణపట్న బ్లాక్ పొడపొదర్ పంచాయితీ గ్రామాలైన పొడపొదర్, బలియపుట్ డెక్కపార, బసనపుట్ గ్రామాలలో సంగ నాయకత్వంలో క్రూరులైన చిత్రా బిడ్డిక, మహంకాళి బిడ్డిక, కొంటొ పొరిడ వంటి భూస్వాముల భూముల్లో మొదటిసారి ఎర్ర జెండాలు పాతి 118

ఎకరాల భూమిని రైతాంగం స్వాధీనం చేసుకున్నారు. ఇది ఆ ప్రజల్లో గొప్ప ఉత్సాహాన్ని, పీడిత ప్రజల సంఘటిత శక్తిపై గొప్ప విశ్వాసాన్ని కలిగించింది.

ఈ విధంగా ప్రజలు గొప్ప ధైర్యసాహసాలతో భూమిపై హక్కు కోసం తెగించి పోరాడేందుకు సిద్ధపడుతుంటే మరో వైపు అప్పటి వరకూ దీనికి నాయకత్వం వహిస్తున్న కానుసన్యాల్ వర్గం తన మితవాద అవకాశవాద రాజకీయాలతో ప్రజల్లో వున్న పోరాట చేవను, మిలటెన్సీని, ధైర్యసాహసాలను నీరుకారుస్తూ భూపోరాటాన్ని చట్టానికి లోబడి శాంతియుతంగా చేయాలని, అంతేకాకుండా 2009లో ఎన్నికలలో పాల్గొనాలనే నిర్ణయం తీసుకున్నది. కానీ నారాయణపట్న ప్రాంత ప్రజలు గొప్ప చైతన్యంతో దీన్ని వ్యతిరేకించారు. ముఖ్యంగా 2008 వరకూ వారు చేసిన చట్టబద్ధమైన, శాంతియుత పోరాటం వలన మౌళిక సమస్య అయిన భూమి సమస్య పరిష్కారం కాదనీ, ప్రభుత్వం దోపిడీ వర్గాలకే అండగా వుంటూ తమ భూములను తమకు దక్కనీయకుండా అడ్డుకుంటుందనీ ఆచరణలో అర్థం చేసుకున్నారు.

మరోవైపు మన పార్టీ కూడా 2003 నుండి ఈ ప్రాంతంపై కేంద్రీకరించి విప్లవ రాజకీయాలను ప్రచారం చేస్తూ వచ్చింది. 2004లో దేశ వ్యాప్తంగా గొప్ప ప్రభావాన్ని వేసిన కోరాపుట్ మల్టీ రెయిడ్ విజయవంతంకావటంలో ఈ ప్రాంత ప్రజల ప్రత్యక్ష పరోక్ష పాత్ర ఎంతో వుంది. ఆనాటి నుండి పార్టీ అక్కడ విప్లవోద్యమాన్ని విస్తరించేందుకు నిర్ధిష్ట పథకంతో ఆదివాసీల జీవితాలను, ఆ ప్రాంతంలో వర్గ వైరుధ్యాలను అధ్యయనం చేసింది. ప్రజలకు విప్లవ రాజకీయాలను నూరిపోసి భూస్వామ్య వ్యతిరేక పోరాటానికి సన్నద్ధం చేసింది. అలా సన్నాహాలను పూర్తి చేసుకొని, నారాయణపట్నా బ్లాక్‌లోని బొరిగి, నాగులబెద్ద పంచాయితీలలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించింది. ఈ పోరాటంలో భాగంగా రైతాంగం విస్తృతంగా కదిలి 2007లో నాగులబెద్ద భూస్వామి మార్కండేయ చౌదరిని చంపి, మరికొంత మంది ఆదివాసేతర దోపిడీదారులను తరిమి 300 ఎకరాల భూములనూ, వారి ఇతర ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ పరిణామాలు నారాయణపట్నా బ్లాక్‌లోని మిగిలిన 7 పంచాయితీలపై గొప్ప ప్రభావాన్ని వేసాయి. అప్పటికే భూ ఆక్రమణ పోరాటంలోకి దిగి వున్న స్థానిక ఛాసి మూలియా ఆదివాసీ సంఘానికి బొరిగి, నాగులబెద్ద భూ ఆక్రమణ పోరాటాలు రాజకీయంగా దిశా నిర్ధేశం చేసాయి. దీంతో స్థానిక సంఘం కానూ సన్యాల్‌కు చెందిన పాత మితవాద అవకాశవాద రాజకీయాలను తిరస్కరించి నూతన విప్లవ రాజకీయాలను మార్గదర్శకంగా చేసుకొని ముందుకు కదిలింది. విప్లవ రాజకీయాలతో వుత్తేజితులైన రైతాంగం ముందుగా బీహార్, సారా బట్టి యజమానుల పనిబట్టారు. స్త్రీలు, పురుషులు, పిల్లా జెల్లా వేలాది మంది కదిలి బీహార్ సారా బట్టిలతో పాటు ప్రభుత్వ సారా దూకాణాలను ధ్వంసం చేస్తూ తమ సమరశీలతను చాటారు. తమ బ్రతుకుల్ని సర్వ విధాల బుగ్గి చేయడంలో సారా పాత్ర ప్రముఖంగా వుండడంతో వారి ఆగ్రహాన్ను మొదటి అడుగు సారానూ, దాని యజమానులను ధ్వంసం చేసే దిశగా పడింది.

ఇదే కాలంలో మన పార్టీ నాయకత్వంలో 2009 ఏప్రిల్‌లో దామన్‌జోడి నాల్కో పంచపటి మహల్ ఆయుధ గోడౌన్‌పై పి.ఎల్.జి.ఎ చేసిన దాడికి నారాయణపట్న ప్రజలు, సంగం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో సహాయ సహకారాలు అందించారు. తరువాత జూన్, జూలైలో తీసుకున్న టి.సి.ఓ.సిలో పాలూరు ఆంబుష్‌లో 9 మంది పోలీసులను చంపి 11 ఆయుధాలను స్వాధీనం చేసుకోవటంతో పాటు వరుసగా జరిగిన ప్రతిఘటనా చర్యల్లో కక్కిరిగుమ్మ అవుట్‌పోస్ట్ పేల్చివేత, ఆంధ్ర భూస్వాముల ఇండ్ల పై కరువు దాడి, నారాయణపట్న బ్లాక్ ఆఫీస్‌పై దాడి, అనేక డిమాలిషన్ చర్యల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. మన పార్టీ నాయకత్వంలో జరిగిన ఈ కార్యకలాపాలన్నీ ప్రజల్లో మన పార్టీపై గొప్ప విశ్వాసాన్ని కలిగించాయి. ఈ క్రమంలోనే 2009 జూన్‌లో సంగం నాయకత్వంలో మనోబల్ మీటింగ్‌లు జరిపి దున్నేవారికే భూమి నినాదంతో ప్రజలను భూపోరాటాలకు సిద్ధం చేసారు. నారాయణపట్నంలో పెద్ద భూస్వాములైన కుంజోపాడి, కుసరాజులకు సంబంధించిన 700 ఎకరాలతో పాటు, చుట్టు పక్కల ఇతర ఆదివాసేతర భూస్వాముల కబ్జాలో వున్న భూములను కలిపి మొత్తం 2,500 ఎకరాల భూములను వేలాది మంది ఆదివాసీ రైతాంగం ఉవ్వెత్తున కదిలి భూస్వాముల కబంధ హస్తాల నుండి స్వాధీనం చేసుకుని ఎర్రజెండాలు పాతారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా గొప్ప ప్రభావాన్ని వేసింది. బొరిగి, నాగులబెద్ద మినహా మిగతా 7 పంచాయితీలలో 159 గ్రామాలకు ఈ భూముల పంపకం జరిగింది.

**ఈ సందర్భంగా గుర్తుంచుకోవలసిన విషయమేమిటంటే నారాయణపట్నా భూ పోరాటం మనకు రెండు కర్తవ్యాలను నిర్దేశిస్తున్నది. భూమిని పంపిణీ చేయటం, ఆర్.పి.సిలను నెలకొల్పడం అనేవి ఆ రెండ కర్తవ్యాలు. ఈ కర్తవ్యాలను త్వరితం చేయాలంటే ప్రజలను సాయుధం చేయాలి.**

ఈ విధంగా నారాయణపట్నంలో ప్రారంభమైన భూపోరాటం వెల్లువలా బందుగాం ప్రాంతానికి విస్తరించింది. ముఖ్యంగా ఈ ప్రాంతంలో కాను సన్యాల్ వర్గసంకర మితవాద అవకాశవాద రాజకీయాలతో భూ పోరాటానికి ఆటంకంగా నిలిచిన కేంద్రుక అర్జున్‌ను 2010 ఆగస్ట్‌లో మన పి.ఎల్.జి.ఎకు చెందిన కామ్రేడ్స్ ఖతం చేయటంతో, బందుగాం ప్రాంతంలో కూడా భూ పోరాటాలు ఊపందుకున్నాయి. అనేక గ్రామాల్లో ప్రజలు అర్జున్, పైడమ్మల సంగాన్ని వ్యతిరేకించి నారాయణపట్న ఛసి మూలియా సంగంలో చేరి భూ పోరాటాలకు సిద్దమయ్యారు. 2010లో బందుగాం బ్లాక్‌లో కౌరుబడి, అలమండ, వల్లాడ పంచాయితీలలో ఆదివాసేతర భూస్వాముల చేతిలో వున్న 300 ఎకరాల భూములు ప్రజలపరం అయ్యాయి. ఆ పరంపర కొనసాగి 2011లో బందుగాం పంచాయితీ గొత్తిపుట్ గ్రామంలో అక్రమంగా కాజేసిన ఆదివాసేతరుని చేతిలో వున్న 12 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని అదే గ్రామంలో భూమిలేని 8 కుటుంబాలకు పంచారు. 2011 నవంబర్‌లో దశిని

గ్రామంలో 75 ఎకరాల భూమిని, చుట్టు పక్కల వున్న 8 గ్రామాల ప్రజలు స్వాధీనం చేసుకుని పంచుకున్నారు. 2012 మేలో టిక్కరపాడు, గుసిరిగూడ గ్రామాలకు చెందిన ప్రజలు 500 మంది కదిలి అప్పటి వరకూ ఆదివాసేతర భూస్వాముల చేతుల్లో వున్న 35 ఎకరాల భూమిని జెండాలు పాతి స్వాధీనం చేసుకుని దుక్కులు దున్నారు. 2012 జూన్‌లో కుంబరిపుట్ గ్రామంలో భూస్వాములు ఆక్రమించుకున్న 200 ఎకరాల భూముల్లో 1000 మందికి పైగా ప్రజలు కదిలి జెండాలు పాతి, భూమిని స్వాధీనం చేసుకున్నారు.

మన పార్టీ రాజకీయ ప్రభావంతో 2009 జూన్‌లో ప్రారంభమైన నారాయణపట్నా భూపోరాటం 2009 అక్టోబర్ నాటికి పూర్తిగా పార్టీ నేతృత్వం కిందికి వచ్చింది. పార్టీ నేతృత్వం చేపట్టిన తర్వాత నారాయణపట్నా, బందుగాం గ్రామీన ప్రాంతంలో ఆదివాసేతర భూస్వాములు, షావుకార్లు, పాత తెగ పెత్తందార్ల అధికారాన్ని దెబ్బతీసి ప్రజల రాజ్యాధికారాన్ని (ఆర్.పి.సి) నిర్మించే కర్తవ్యంతో భూపోరాటాలను జోడించాము. ఈ పోరాటంలో ప్రజలు పార్టీ నాయకత్వంలో అద్భుతమైన పాత్ర పోషించారు. గ్రామీణ ప్రాంతంలో కరుడుగట్టిన కొద్ది మంది భూస్వాములనూ, పెత్తందార్లను, షావుకార్లను ఖతం చేసారు. ముఖ్యంగా ప్రజలను చెప్పనలవిగానీ బాధలకు, అవమానాలకు గురి చేసిన మార్కండేయ చౌదరి (నాగులబెద్ద గ్రామం), గోకులపండ (బలిపట్ట), కుంజో (పశ్చింగి) వంటివారిని చంపారు. రెండు బ్లాకులలోనూ కొంటొ పొరిద, చిత్రా బిడిక (పొడొపొదొర్), దొన్నొ, తిరుమల చౌదరి (బొరిగి), లాటి, కియా లాంటి అనేక మంది ప్రజా వ్యతిరేకులు గ్రామాలు వదిలి పారిపోయి ప్రభుత్వం, పోలీసు రక్షణలోకి వెళ్ళారు. నారాయణపట్నా బ్లాక్‌లో భూమి, ప్రజలపరం కావడమే కాకుండా, దాదాపు ప్రతి గ్రామంలోనూ సంఘం ఆధిపత్యం నెలకొల్పింది. ప్రజలంతా సంఘంలోకి సమీకరించబడ్డ కొన్ని పంచాయితీలలో ప్రజా రాజ్య కమిటీలను ఏర్పర్చుకున్నారు. బందుగాం బ్లాక్‌లో ప్రజా పునాది కొంత తక్కువగా వున్నప్పటికీ అక్కడ కూడా వర్గ పోరాటం ఊపందుకొని ప్రజా వ్యతిరేకులను దెబ్బతీస్తూ ప్రజలు విప్లవ రాజ్య కమిటీలను నిర్మించుకున్నారు.

ఈ రెండు బ్లాక్‌లలో పార్టీ నేతృత్వంలో జరిగిన భూ పోరాటం శతాబ్దాలుగా పాతుకుపోయిన దోపిడీ సంబంధాలను కదలబారేలా చేసింది. భూస్వాముల కోసం, షావుకార్ల కోసం శ్రమించిన రైతాంగం తమ కోసం తాము శ్రమించడం ప్రారంభించారు. నిర్బంధ శ్రమ, వెట్టి నుండి విముక్తి చెందిన రైతాంగం పరస్పరం ఒకరికొరకు మరొకరు శ్రమించడం ప్రారంభించారు. అన్ని రంగాలలో పాతుకుపోయిన దోపిడీ సంబంధాలను మార్చేందుకు విప్లవ రాజ్య కమిటీల ఆధ్వర్యంలో కృషిని ప్రారంభించారు. ఈ కృషిలో భాగంగానే వుద్యమ ప్రాంతమంతటా విప్లవ సంస్కరణలను చేపాట్టారు. ముఖ్యంగా ఆర్.పి.సిలు ఏర్పడిన దగ్గర ఆర్.పి.సిల నాయకత్వంలో కొండల నుండి వచ్చే నీటిని వుపయోగించుకుని కాలువలు తీసి భూమిని చదును చేసి పొలాలు తయారు చేసే కార్యక్రమం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది రైతాంగం, మిలీషియా సమిష్టిగా పాల్గొన్నారు. అలా పొడపొదర్ పంచాయితీ నకిటిపాయ్‌లో 2 నెలల పాటు పని చేసి ఒక కిలోమీటర్ కాలువను తీసి భూమి చదును చేసి 30 ఎకరాల పొలాల తయారు చేశారు. ఈ గ్రామంలో 52 కుటుంబాలు వుండగా ప్రతి కుటుంబానికి 1/2 ఎకరా చొప్పున ఈ భూమిని పంచారు. అలాగే తెంతులిపొదర్ పంచాయితీ అమ్లియాంబ అనే గ్రామంలో మాటియా తెగ ప్రజలున్నారు. వీరికి ఒక్క సెంటు భూమి కూడా లేదు. ఇంటిల్లిపాది అడివికి పోయి వెదుర్లు నరికి వాటితో బుట్టలు, చేటలు, చాపలు వంటివి తయారు చేసి వారపు సంతలో అమ్ముకొని జీవనం సాగించేవారు. అక్కడ ఆర్.పి.సి ఏర్పడిన తర్వాత నీటి కాలువలు తీసి భూమి చదును చేసి పొలం తయారు చేయటంతో ప్రతీ కుటుంబానికి భూమి దొరికింది. ఇప్పుడు వారు అడవిని నరికి వెదుర్లు తెచ్చే పని మానుకొని ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి పొలంలో వరి, కూరగాయలు పండిస్తున్నారు. ఇలా ప్రజల ప్రభుత్వం (ఆర్.పి.సి) ఏర్పడిన దగ్గర అనేక గ్రామాలలో ఆర్.పి.సిల నాయకత్వంలో ప్రజల భాగస్వామ్యంతో సాగునీటి కాలువలు తీయటం, త్రాగునీటి కుండీల కట్టటం, చేపలు చెరువులు తాయారు చేయటం, కూరగాయలు పండించటం, ప్రజలు అనారోగ్య బారినపడకుండా వేడి నీరు త్రాగటం, గొడ్లసాలలు వూరికి దూరంగా కట్టడం, ప్రజలకు వైద్యం అందించటం వంటి కార్యక్రమాలు కొంత మేరకు అమలయ్యాయి.

### భూ పోరాటంపై రాజ్యం జోక్యం, నిర్బంధం:

2004లో ప్రారంభమైన ఈ భూ పోరాటం అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటూ ముందుకుపోతున్న క్రమంలో మొట్టమొదటిసారిగా పొడపొదర్ భూముల ఆక్రమణకు నాయకత్వం వహించిన సంఘ నాయకుడు నాచిక లింగాతో పాటు మరికొంత మంది సంఘ నాయకులను 2005లో పోలీసులు అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ప్రజలను భయపెట్టి భూ పోరాటాన్ని అడ్డుకోవాలనుకున్నారు. అయినా ప్రజలు సంఘ చైతన్యంతో తమ పోరాటాన్ని కొనసాగించారు. తర్వాత కాలంలో క్రమంగా ప్రజల్లో పెరుగుతున్న వర్గ పోరాట చైతన్యాన్నీ, తెగింపును చూసి భయపడిన ఆదివాసేతర భూస్వాములు, ఆదివాసీ పెత్తందార్లు, రాజకీయ నాయకులు, లిక్కర్ మాఫియాలు కుమ్మక్కై 2009 మే 5న "శాంతి సంఘాన్ని" స్థాపించి పోలీసుల మద్దతుతో నారాయణపట్న గ్రామాల్లో దాడులు ప్రారంభించారు. ఈ దాడులను ఎదుర్కోవటం కోసం నారాయణపట్నా రైతాంగం కా.సింగన్న నేతృత్వంలో ఘెనువా బాహిని మిలీషియాను నిర్మించుకొని సాంప్రదాయక ఆయుధాలతో సాయుధులయ్యారు. వీళ్ళు అనేక గ్రామాల్లో శాంతి సంఘం గూండాలతో తలపడి వారిని తరిమికొట్టారు. అలాగే ప్రతీ గ్రామంలో ఘెనువా బాహిని ఏర్పడి ఈటెలు, విల్లంబులు, బర్మార్లు వంటి సాంప్రదాయక ఆయుధాలతో సెంట్రీలు చేయటమే కాకుండా, గ్రామాలకు పోలీసులు వస్తే చుట్టు పక్క గ్రామాలకు కొమ్ము (శంఖం లాంటి వాయిద్యం) వూదటం ద్వారా సంకేతాన్ని చేరవేయటం, సంకేతం అందిన వెంటనే ప్రజలు ఏ పనిలో వున్నా సాంప్రదాయక ఆయుధాలతో

ఆ గ్రామానికి చేరుకుని పోలీసులను చుట్టుముట్టటం, వారితో తలపడి తరిమివేయటం వంటి మిలిటెంట్ చర్యలు అనేకం జరిగాయి. బందుగాం బ్లాక్ కౌరుబడి పంచాయితీ హంగుని అనే గ్రామంలో గ్రేహౌండ్స్ పోలీసులను ఈ విధంగానే చుట్టిముట్టి వాళ్ల కిట్లను, తుపాకులను లాక్కొని, చేతులు విరిచికట్టి తర్వాత వాళ్లను కత్తులపేట రోడ్డు వరకు తీసుకుపోయి, అక్కడకు ఎస్.ఐ వచ్చి క్షమాపణలు చెప్పి, ఇంకెప్పుడు మీ గ్రామాలకు రాము, మమ్మల్ని వదిలివేయండి అని బ్రతిమిలాడడంతో వదిలిపెట్టటం జరిగింది.

ఈ విధంగా భూస్వామ్య వ్యతిరేక పోరాటం, రాజ్య వ్యతిరేక పోరాటంగా మారి ఆదివాసీ రైతాంగం, యువతీ యువకులు మిలిటెంటుగా రాజ్యంతో తలపడుతుండటంతో నారాయణపట్నం వుద్యమంపై రాజ్యం మరింత క్రూరమైన నిర్భంధాన్ని, దాడిని ఎక్కుపెట్టి వుద్యమ అణిచివేతకు పూనుకున్నది. తీవ్రతరమవుతున్న శతృ దాడిని పాలక వర్గాల క్రూరత్వాన్ని, కుట్రలను సరిగా అర్థం చేసుకోలేకపోవటంతో సంఘం పాత పద్ధతులలోనే 2009 నవంబర్ 20వ తేదీన కా.సింగన్న నాయకత్వంలో వందలాది మంది మిలిటెంటుగా పోలీస్ స్టేషన్‌పైకి ధర్నాకు వెళ్లడంతో అదును కోసం ఎదురు చూస్తున్న పోలీసులు పథకం ప్రకారం ప్రజలపైకి కాల్పులు జరిపారు. కా.సింగన్న, ఆంధ్రులు అమరులయ్యారు. ఇది నారాయణపట్నా వుద్యమానికి, మరీ ముఖ్యంగా ఘెనువా బాహిని మిలీషియాకు తీవ్రమైన నష్టాన్ని కలిగించింది. ప్రజల మిలిటెన్సీపైన, ధైర్య సాహసాలపైన తీవ్రమైన నెగిటివ్ ప్రభావాన్ని వేసింది. ఆనాటి నుండి శతృ దాడి మరింత తీవ్రతరమయ్యింది.

నారాయణట్న బ్లాక్‌లో అప్పటికే వున్న పోలీసు క్యాంపుతో పాటు పొడపొదొర్, దైగూడలలోనూ, బందుగాం బ్లాక్‌లో కాట్రగడ్డలోనూ కొత్తగా బి.ఎస్.ఎఫ్ పోలీసు క్యాంపులు ఏర్పడ్డాయి. శాంతి సంఘం గూండాలు, పోలీసులు కూంబింగుల పేర్లతో గ్రామాలపై దాడులు, ఇళ్లని తగలబెట్టడం, ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేయటం, మహిళలపై అత్యాచారాలు చేయటం, దొరికిన వారిని ఆమానుషంగా కొట్టటం, చిత్రహింసలు పెట్టడం, నిత్యకృత్యమయ్యాయి. వందల మంది ఆదివాసీ రైతాంగాన్ని, సంఘ కార్యకర్తలను, మహిళలను అరెస్టు చేసి జైల్లో పెట్టారు. సరెండర్ పాలసీని తీసుకొచ్చి గ్రామాలకు నోటీసులు పంపి ప్రజలను బెదిరించి బలవంతంగా సరెండర్లు చేయించుకోవడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు. భూస్వాములు ఇదే అదునుగా భావించి సగం పంట ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. అమరవీరుల స్థూపాలను కూల్చివేయటం, సింగన్న, ఆంధ్రుల స్థూపాలను కట్టనీయకపోవటం, సంస్మరణ సభలు జరగనీయకుండా వందలాది పోలీసులను మోహరించటం, ప్రజాస్వామిక హక్కైన సభలు, సమావేశాలు జరపనీయకపోవటం, హెలికాప్టర్ల ద్వారా పోలీసు బలగాలను దించి ఏరియా డామినేషన్లు చేయటం, యు.ఏ.విలను వుపయోగించటం, నిరంతరం గ్రామాలపై దాడులు చేయటం వంటి పద్ధతులలో తీవ్రమైన నిర్భందం నేటికి కొనసాగుతున్నది. ఈ మొత్తం కాలంలో నారాయణపట్నా వుద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లే క్రమంలో కా.సింగన్న, ఆంధ్రులు మొదలుకొని కా.మంగ్లి, కా.సూర్యం, జగదీష్, సందీప్, జానకి, సిత్రు, రాజేందర్‌లు ప్రభుత్వ సాయుధ బలగాలతో వీరోచితంగా పోరాడుతూ అమరులయ్యారు. పోలీసులు, శాంతి సంఘం గూండాల దాడుల్లో సంఘ కార్యకర్తలు కా.సాహెబ్, నందూసీరిక, తురుగుడు అప్పారావులు ప్రాణాలు కోల్పోయారు. జైలు అధికారుల క్రూరత్వానికి కా.రత్నోసీరిక, తాడంగిగంగులు అశువులు బాసారు.

ఈ నిర్భందాన్ని ఎదుర్కోవటంలో భాగంగా మనం చేపట్టిన టి.సి.ఓ.సిల్లో ప్రారంభంలో మన పి.ఎల్.జి.ఎకు అండగా ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక చర్యల్లో భాగస్వాములయ్యారు. భూ పోరాటాన్ని ముందుకు తీసుకుపోవటం కోసం శతృవు గ్రీన్ హంట్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా, పోలీసు క్యాంపులకు వ్యతిరేకంగా, జైళ్లలో రాజకీయ ఖైదీలను విడుదలను కోరుతూ వేలాది మంది ప్రజలు కదిలి ధర్నాలు, ర్యాలీలు, రాస్తా రోకోలు, బందులు, నిరసన కార్యక్రమాలు అనేకం చేసారు. భూమిపై హక్కు దక్కేవరకూ పోరాటాన్ని విడవవద్దంటూ అనేక మనోబల మీటింగులు, బహిరంగ సభలు జరిగాయి. ముఖ్యంగా పోరాటం ద్వారా స్వాధీనం చేసుకున్న భూమిలో నారుపోసే దగ్గర నుండి పంట చేతికొచ్చేవరకూ వేలాది మంది రైతాంగం సమిష్టిగా, మిలిటెంటుగా పాల్గొన్నారు. పోలీసు నిర్భందాన్ని ధీటుగా ఎదుర్కొంటూనే సగం పంట ప్రతిపాదనను, "సరెండర్" పాలసీలను తిప్పికొట్టారు. ప్రభుత్వ బూటకపు సంస్కరణలను ఒక మేరకు తిరస్కరించారు. భూమి ఆదివాసేతర భూస్వాముల చేతి నుండి ప్రజల చేతికి వచ్చాక సంఘం ఆధిపత్యం, ప్రజల అధికారం పిండ రూపంలో (ఆర్.పి.సి)లు నెలకొన్నాయి. అయితే దెబ్బతిన్న దోపిడీ వర్గ శక్తులు తిరిగి భూమిని స్వాధీనం చేసుకోవటం కోసమూ, పార్టీని, పి.ఎల్.జి.ఎను, ఆర్.పి.సిలను, ప్రజా నిర్మాణాలను దెబ్బతీయటం కోసమూ రాజ్యం అండతో తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. ఈ ప్రయత్నాలు నేడు మరింత తీవ్రతరం అయ్యాయి. ప్రభుత్వం నారాయణపట్నా విప్లవోద్యమాన్ని దెబ్బతీసేందుకు సర్వ ప్రయత్నాలు కొనసాగిస్తున్నది.

**మన వర్గ పంథాను-ప్రజా పంథాను అనుసరించటంలో జరిగిన కొన్ని లోపాలను శతృవు తనకు అనుకూలంగా వుపయోగించుకొని భూ పోరాటాన్ని దెబ్బతీయటానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. అందులో....**

1) ఆదివాసేతర డొంబ ప్రజల విషయంలో లోపం జరిగింది. 2009లో పొడపొదర్, గుమ్మండి పంచాయితీలలో భూస్వాములకు వ్యతిరేకంగా ఆదివాసీ రైతాంగం పెద్ద ఎత్తున కదిలి శతృవుపై విరుచుకపడిన సందర్భంలో డొంబలలో ప్రజా వ్యతిరేకులు, పెత్తందార్లతో పాటు సాధారణ డొంబ ప్రజలు కూడా దాడికి గురయ్యారు. ప్రభుత్వం ఈ సంఘటనలను ఆసరా చేసుకొని మొత్తం డొంబ ప్రజలను గ్రామాల నుండి పథకం ప్రకారం ఖాళీ చేయించి

ఆదివాసీలకు వ్యతిరేకంగా నిలబెట్టేందుకు ప్రయత్నించింది. డొంబ యువకులలో కొందరిని పోలీసు హెూం గార్డులుగా, ఇన్‌ఫార్మర్లుగా తయారు చేసి వీళ్లతో శాంతి సంఘాలను ఏర్పర్చి గ్రామాలపై దాడులు చేస్తున్నారు.

అయితే జరిగిన లోపాన్ని, నష్టాన్ని మన పార్టీ లోతుగా సమీక్షించి, వర్గ పంథా-ప్రజా పంథాను అర్థం చేయించటంతో సంఘం, ప్రజలు గ్రహించి ప్రజా వ్యతిరేకులు మినహా మిగిలిన డొంబ ప్రజలు తిరిగి తమ గ్రామాలకు రావల్సిందిగా కోరుతూ కొన్ని ప్రయత్నాలు జరిగాయి.

2) భూముల ఆక్రమణ సమయంలో వర్గ స్పృహ కొరవడి డొంబ ప్రజల భూములను (2 ఎకరాలలోపు వున్న భూములను) కూడా ఆక్రమించుకోవటం జరిగింది. ఇది కూడా డొంబ ప్రజలు మన సంగానికి దూరం కావటానికి, శతృవుకు దగ్గర కావటానికే దోహదపడింది. అయితే ఈ విషయంలో బలిపట్ట పంచాయితీలో వున్న డొంబ ప్రజలతో నిర్ధిష్టంగా, లోతుగా వర్గ పరిశీలన జరిపి 2012లో వాళ్ల భూములు వాళ్లకు తిరిగి ఇవ్వటంతో అది డొంబ ప్రజలలో మంచి ప్రభావం వేసింది. ఆదివాసీ-ఆదివాసేతర పీడిత వర్గాల ఐక్యత కోసం ఇంకా ఈ కృషి మరింతగా చేయాల్సిన అవసరం వుంది.

3) నారాయణపట్న ప్రాంతంలో ప్రజలలో వున్న వెనుకబాటుతనాన్ని ఆసరా చేసుకుని క్రిష్టియన్ మతాన్ని ముందుకు తెచ్చి విప్లవోద్యమం నుండి ఆదివాసీ ప్రజలను దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయి. క్రిష్టియన్ మతం నారాయణపట్నం ప్రాంతంలోకి జొరబడి ప్రజల్ని క్రమంగా మతం మత్తులోకి, సంస్కరణల ఊబిలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నది. ఈ సమస్యను పరిష్కరించటంలో సంగం సెక్టేరియన్‌కు గురయ్యి క్రిష్టియన్ ప్రజలకు వ్యతిరేకంగా కొన్ని కార్యక్రమాలు చేయటం (క్రిష్టియన్ మతాన్ని వదిలిపెట్టాలని, లేదంటే సంగం వదిలిపెట్టాలని ప్రజలపై ఒత్తిడి చేయటం), పొడపొదర్ గ్రామంలో క్రిష్టియన్ కుటుంబాలపై దాడి చేయటం వలన కొన్ని ఆదివాసీ క్రిష్టియన్ కుటుంబాలు గ్రామం విడిచి నారాయణపట్నం వెళ్ళిపోయారు. దీన్ని వుపయోగించుకుని శతృవు సంగంపైన పార్టీపైన దుష్ప్రచారం చేయటంతో పాటు అలా వెళ్ళిపోయిన వారిని శతృవు తనకు అనుకూలంగా వుపయోగించుకుంటున్నాడు. వాళ్లకు నారాయణపట్నంలో పునరావాసాలను కల్పించే పేరుతో, నారాయణపట్నంలో భూపోరాటంలో ప్రజలు స్వాదీనం చేసుకున్న భూముల్లో వీళ్లను దించి, ఆ భూముల్లోకి వెళ్లిన ప్రజలపై వీళ్లతో దాడులు చేయించి ఆదివాసీ ప్రజల మధ్యనే ఘర్షణలు సృష్టించి, ప్రజల ఐక్యతను దెబ్బతీసే కుట్రలు చేస్తున్నారు.

4) పోరాట భూములను ప్రజలకు పంపిణీ చేయటంలో వర్గ స్పృహ కొరవడటంతో కొన్ని సమస్యలు తలెత్తాయి. ప్రారంభంలో గ్రామ ప్రాతిపదికన భూములను సమిష్టిగా పంపకం చేయటం జరిగింది. అవి ఎక్కువ-తక్కువ, నీటి సదుపాయం వున్నవి-లేనివి వంటి అసమానతల వలన ప్రజల మధ్య క్రమంగా బాధ్యత పడకపోవటం, ఘర్షణ, భూమి సాగుచేయకుండా వదిలి పెట్టటం వంటి సమస్యలు వచ్చాయి. ఈ సమస్యలను పరిష్కరించుకోవటంలో భాగంగా శతృ కేంద్రీకరణ సాపేక్షికంగా తక్కువగా వున్న లోపలి పంచాయితీలలో (పొడపొదర్, బలిపట్ట) భూములను ప్రజలు తమ గ్రామానికి వచ్చిన వాటాను కొన్ని గ్రామాల్లో వ్యక్తిగతంగాను (కుటుంబాల వారీగా) కొన్ని గ్రామాల్లో గ్రూపులు వారీగా (5 నుండి 10 కుటుంబాలు కలిపి ఒక గ్రూపు) పంచుకుని సాగు చేస్తున్నారు. శతృ కేంద్రీకరణ ఎక్కువగా వున్న నారాయణపట్న బ్లాక్ సెంటర్‌లో మాత్రం వ్యక్తిగతంగా వెళ్లి పని చేయలేని పరిస్థితుల్లో సమిష్టిగానే సాగు చేస్తున్నారు. అయితే భూముల పంపకాల్లో వచ్చిన సమస్యలను పరిష్కరించి ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించి భూ పోరాటాన్ని ముందుకు తీసుకుపోయే కృషి ఇంకా చేయాల్సి వుంది.

5) సారా వ్యతిరేక పోరాటంలో నిర్బంధ తీవ్రత పెరిగిన తరువాత సారా త్రాగి వచ్చే ప్రజలపై సంగం భౌతిక శిక్షలు (కొట్టటం, అవమానించటం వగైరా) విధించటం వంటి సెక్టేరియన్ పద్దతుల వలన ప్రజలలో సంగంపై వ్యతిరేకత ఏర్పడి తీవ్రమైన నష్టం జరిగింది.

6) భూ పోరాటానికి నాయకత్వ శక్తులుగా భూమిలేని పేద రైతాంగాన్ని, వ్యవసాయ కులీలను నిలబెట్టడంలోను, సంగాల్లో, పార్టీ సెల్స్‌లో మధ్య తరగతి, ధనిక రైతాంగం తెగపెద్దల ప్రభావానికి గురికాకుండా జాగరూకతతో వుండి సంగాలను వర్గ సంగాలుగా తీర్చిదిద్దటంలో లోపం జరిగింది. ముఖ్యంగా గ్రామాల్లో సభాపతులు (సంగ నాయకుల)గా వున్న వారిలో కొంత మంది గతంలో తెగ పెద్దలుగా వుండి ప్రజలపై పెత్తనం చెలాయించిన వారు వున్నారు. ఆదివాసేతర భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటంలో వీరు ముందుకు వచ్చారు. గ్రామాలలో సంగాలున్నప్పటికీ సభాపతులే నిర్ణయాలు చేసే వారుగా వుంటున్నారు. పాత భావజాలమే ప్రధానంగా వుంటూ ప్రజల ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, ప్రజలను రాజకీయంగా మలిచే కార్యక్రమాన్ని చేయలేకపోతున్నారు. ఈ లోపాన్ని సరిదిద్దటంతో కొంత ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ మౌళికమైన మార్పును తీసుకురాలేకపోయాం. ఇవి భూ పోరాటాన్ని మిలిటెంట్‌గా ముందుకు తీసుకుపోవటంలో తీవ్ర ఆటంకంగా వుంటున్నాయి.

ప్రజల పోరాట విజయాలను దెబ్బతీసేందుకు రాజ్యం అమలు చేస్తున్న కుటిల ఎత్తుగడల్లో ప్రభుత్వ సంస్కరణలు ఒకటి. నారాయణపట్నం ప్రాంతంలో విప్లవోద్యమం ప్రారంభం కాక మునుపు ప్రజల సంక్షేమాన్ని కనీసంగా కూడా పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేసిన ప్రభుత్వం నేడు ప్రజల్లో పెరుగుతున్న విప్లవ చైతన్యాన్ని నీరుకార్చేందుకు, క్రమంగా ప్రజలను విప్లవోద్యమం నుండి దూరం చేసి, విప్లవోద్యమాన్ని దెబ్బతీసి తిరిగి ప్రజలపై తమ దోపిడీని, అధికారాన్ని రుద్దటానికే ఈ సంస్కరణలను ప్రవేశపెడుతుంది. ఈ సంస్కరణల ద్వారా ప్రజల్లోని ఒక సెక్షన్ తమకు అనుకూలంగా

మార్చుకుని ప్రజల్ని చీలదీసి ప్రజల ఐక్యతను దెబ్బతీయటానికి ప్రయత్నిస్తున్నారు. అయితే నారాయణప్న ప్రజలు ప్రభుత్వ కుటిల ఎత్తుగడలను, బూటకపు సంస్కరణలను అర్థం చేసుకుని ఒక మేరకు వాటిని తిరస్కరించారు. 2010లో మాసానమండ గ్రామాన్ని పోలీసులు తగుల బెట్టినపుడు, అగ్ని ప్రమాదం అని చెప్ప బి.డి.ఓ ఆ గ్రామానికి బియ్యం, కంబళ్లు వగైరా పంపిస్తే ఆ గ్రామ ప్రజలు వాటిని తిప్పికొట్టారు. బొరిగి పంచాయితీ కంబివలస గ్రామాలలో ప్రజలు సమిష్టి శ్రమతో తవ్విన నీటి కాలువకు బి.డి.ఓ డబ్బులు సాంక్షన్ చేస్తే ప్రజలు తిరస్కరించారు. 2011 మార్చి 24న నారాయణట్నలో వేలాది మంది ప్రజలు కదిలి 'జన సంపర్క్ శిభిర్' ద్వారా ప్రభుత్వం తమకు బలవంతంగా ఇచ్చిన శాలువలు, వంట పాత్రలు తరిగి తీసుకువెళ్లి బి.ఎస్.ఎఫ్ క్యాంపు ముందు పడవేసి వచ్చారు. తమ భూమి సమస్య పరిష్కారమయ్యే వరకూ ప్రభుత్వం నుండి వేటినీ తీసుకోమని, ప్రభుత్వ కార్యకలాపాలను కొనసాగనివ్వమని ఒక నెల రోజుల పాటు 'కార్యబంద్' ఆందోళన చేపట్టి విజయవంతం చేశారు. అయితే సంఘ నాయకత్వంలో కొంత మంది, మరీ ముఖ్యంగా ఛసి మూలియా సంగ నాయకుడిగా ఎదిగిన నాచిక లింగలో ప్రారంభంలో కొంత విప్లవాత్మకమైన మార్పు వున్నప్పటికీ పాత సంస్కరణవాద భావాలు, బహిరంగ, చట్టబద్ధ కార్యకలాపాలపై భ్రమలు పూర్తిగా తొలిగిపోలేదు. క్రమంగా సంగంపై నిర్బంధం తీవ్రత పెరిగే కొద్దీ అవి మరింతగా పెరిగి పాత మితవాద-అవకాశవాద రాజకీయాల వైపే మొగ్గు చూపుతూ ఎన్నికల రొంపిలోకి సంగాన్ని, ప్రజలను దించటం ప్రజల పోరాట చైతన్యంపై, మిలిటెన్సీపై తీవ్రమైన నకారాత్మక ప్రభావాన్ని వేసింది. ఒకవైపు తీవ్రతరమైన శతృ బహుముఖ దాడి, మరో వైపు ముందుకొచ్చిన మితవాద అవకాశవాద రాజకీయాల ప్రభావం వలన ఈ సారి ప్రజలు నారాయణపట్న భూములను సాగుచేయలేకపోయారు. ప్రభుత్వం కూడా దీన్ని వుపయోగించుకుని 2012 నుండి ప్రజలపై బూటకపు సంస్కరణల దాడిని మరింత తీవ్రతరం చేసింది. కోట్ల రూపాయలు కుమ్మరించి ప్రతీ గ్రామానికి కరెంటు, ప్రతి కుటుంబానికీ ఇందిరావాస్ ఇళ్లు, కెనాల్స్ వంటివి ఈ సంస్కరణల ద్వారా తెచ్చుకుంటున్నారు.

మొత్తంగా చూసినప్పుడు నారాయణపట్న ఆదివాసీ రైతాంగం తమపై ప్రత్యక్ష దోపిడీ పీడనలకు పాల్పడిన ఆదివాసేతర భూస్వాములకు, ఆదివాసీ తెగ పెత్తందార్లకు లిక్కర్ మాఫియాకు, ఫారెస్టు అధికార్లకు, రాజ్యానికి వ్యతిరేకంగా ధైర్య సాహసాలతో తెగించి దృఢంగా పోరాడారు. నేటికీ పోరాడుతున్నారు. కొన్ని విజయాలు సాధించి సంగం, ఆర్.పి.సిల రూపంలో పిండ స్థాయిలో ప్రజల అధికారాన్ని నెలకొల్పుకున్నారు. అయితే ఈ ప్రజల అధికారాన్ని మొగ్గలోనే తుంచివేయటం కోసం దోపిడి పాలక వర్గాలు బహుముఖ దాడిని, గ్రీన్ హంట్ ఆపరేషన్ ద్వారా క్రూరమైన నిర్బంధాన్ని, బూటకపు సంస్కరణలను ప్రవేశపెడుతున్నాయి. మరో వైపు మితవాద అవకాశవాద రాజకీయాలు ప్రజల్లో కొంత గందరగోళాన్ని సృష్టించి ప్రజలను పోరాటాల నుండి ప్రక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నాయి. భూ పోరాటం సంక్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటుంది.

ఈ క్లిష్ట పరిస్థితుల్లో నారాయణపట్న భూమిపై పూర్తి హక్కు రైతాంగానికి దక్కాలంటే మన పార్టీ నాయకత్వంలో వారిని మిలిటెంట్ పోరాటానికి సమాయత్తం అయ్యేలా రాజకీయంగా సంఘటిత పర్చాలి. అందుకు ఆటంకంగా వున్న మితవాద అవకాశవాద రాజకీయాలను ప్రజల్లో ఎండగట్టి సాయుధ పోరాట రాజకీయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. వర్గ పంథా-ప్రజా పంథాను అనుసరించటంలో తలెత్తిన సమస్యలను లోపాన్ని పరిష్కరించుకుని ఒంటెత్తుపోకడను విడనాడి నాలుగు వర్గాల ఐక్య సంఘటనను దృఢంగా నిర్మించాలి. ప్రభుత్వ బూటకపు సంస్కరణల కుటిల ఎత్తుగడలను ఎండకట్టి వాటిని తిరస్కిరించే విధంగా ప్రజలను చైతన్యపర్చాలి. నారాయణపట్నా ఆదివాసీ రైతాంగ పోరాటానికి మద్దతుగా సంఘీభావ వుద్యామాన్ని నిర్మించాలి. ముఖ్యంగా ప్రజల మౌళిక సమస్యగా వున్న భూమి సమస్య పరిష్కారం రాజ్యాధికారం ద్వారానే సాధ్యం. యుద్ధం ద్వారానే రాజ్యాధికారం వస్తుంది. కనుక అందుకు బలమైన పార్టీ, సైన్యం, ఐక్య సంఘటనలనే ఆయుధాలను దృఢంగా నిర్మించాలి. అప్పుడే గ్రీన్ హంట్ దమనకాండను ప్రజల సహకారంతో తిప్పికొట్టి, ప్రజా యుద్ధాన్ని తీవ్రతరం చేసి ప్రజల రాజ్యాధికారాన్ని, ప్రజల ఆకాంక్షలైన భూమి, భుక్తి, విముక్తిని సాధించగలం. ❍

---

## (19 పేజీ తరువాయి)

చెందుతున్నది. ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో ప్రజలపై కొనసాగిస్తున్న ఈ విప్లవ ప్రతిఘాతుక, అన్యాయమైన యుద్ధం ఎంతటి కౄరమైంది అయినప్పటికి అది నూటికి 90 మంది ప్రజలకు వ్యతిరేకమైంది కనుక, తప్పక ఓడించబడితీరుతుందని, ప్రజలే నిజమైన విప్లవ చరిత్ర నిర్మాతలని తప్పక రుజువవుతుంది.

అంతిమంగా సామ్రాజ్యవాదులు, అభివృద్ధి నిరోధకులు ఓడింపబడతారు. ప్రజలే విజేతలుగా నిలుస్తారు. వర్గ కసితో తెగించి సాహసంగా పోరాడుతున్న విప్లవ ప్రజలకు జేజేలు తెలియ జేద్దాం. ప్రపంచ ద్రవ్య ఆర్థిక సంక్షోభం మునుపెన్నడు లేని స్థాయిలో మౌళిక వైరుధ్యాలను మరింత తీవ్రతరం చేస్తున్నది. విశాల ప్రజలను శత్రువుకు వ్యతిరేకంగా సంఘటితం చేస్తూ మిలిటెంట్ రాజకీయ వుద్యమాలను తీవ్రతరం చేద్దాం. ప్రజలలో అధికార స్పృహను పెంచే రాజకీయ కృషిని పెంపొందించుదాం. గెరిల్లా యుద్ధంలో ప్రజల, మిలీషియా క్రియాశీలక పాత్ర పెంచుతూ ప్రజా యుద్ధాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ప్రభుత్వం తలపెట్టిన విప్లవ ప్రతిఘాతక యుద్ధాన్ని ఓడించుదాం.

❍

# మన్యంలో కాఫీ తోటల ఆక్రమణ పోరాటం

భూమి, నీరు, అడవులు, గాలి ప్రకృతి వరాలు. కాని పాలకులు భూమాతను రచ్చ కీడ్చి నానా రభస చేస్తున్నారు. పంట పండించాల్సిన భూమిని ప్రాజెక్టులకు, పరిశ్రమలకు ప్లాంటేషన్‌లకు కట్టబెడుతున్నారు. మొత్తం భూవైశాల్యంలో మూడో వంతు అడవులుండాలని భూ శాస్త్రవేత్తలు చెబుతుండగా, ఆ అడవులతో ప్రభుత్వం వ్యాపారం చేస్తోంది. పోడు వ్యవసాయం చేసుకొంటూ ఆకు, అలం తిని బతుకు వెళ్ళదీసుకుంటున్న ఆదివాసి ప్రజలు అడవులను నాశనం చేస్తున్నారనే సాకుతో గెంటివేసి, ఆ ప్రకృతి వరాన్ని నాశనం చేసే అవకాశం బహుళ జాతి సంస్థలకు, కార్పోరేట్లకు కట్టబెడుతున్నారు. దీంట్లో భాగంగానే విశాఖ మన్యంలోని చింతపల్లి, గూడెం కొత్త వీధి, పాడేరు, పెదబయలు, అరుకు, అనంతగిరి మండలాల పరిధిలో 10వేల ఎకరాల భూమిని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ (ఏ.పి ఎఫ్.డీ.సి)కు కట్టబెట్టింది. అడవి అభివృద్ధి పేరుతో ఆ పదివేల ఎరకాల భూమిలో కాఫీ ప్లాంటేషన్లను నాటారు. ఒక్కొక్క ప్లాంటేషన్ 2 నుండి 3 1/2 హెక్టార్ల వరకు వుంటుంది. ఈలాంటి అనేక ప్లాంటేషన్లు (10 నుండి 20) కలుపుకొని ఎస్టేట్స్‌గా పిలవబడుతున్నది. ఐదులేక ఆరు ఎస్టేట్స్‌ను కలిపి డివిజన్స్‌గా పిలుస్తున్నారు. ఆ విధంగా చూసినట్లైతే మన్యంలో చింతపల్లి, జి.కె వీధి మండలాల పరిధిలో వున్న కాఫీ తోటలను నాలుగు డివిజన్లుగా విడగొట్టారు. జి.కె వీధి మండలం పరిధిలో ఈస్ట్, వెస్ట్ డివిజన్లు వుండగా, చింతపల్లి మండలం పరిధిలో నార్త్, సౌత్ డివిజన్లు వున్నాయి. అదే విధంగా పాడేరు మండలం పరిధిలో వున్న కాఫీ తోటలు మరియు పెదబయలు మండలం పరిధిలో వున్న తోటలను ఒకే డివిజన్‌గా దాన్ని పాడేరు డివిజన్‌గా పిలువదుతున్నది. ఇక అరకు, అనంతగిరి మండలాల పరిధిలో వున్న కాఫీ తోటలను కలిపి అనంతగిరి డివిజన్‌గా చెబుతున్నారు. ఒక్కొక్క డివిజన్ పరిధిలో వున్న కాఫీ తోటల నిర్వహణకు, దానిమీద అజమాయిషీ నెరపడానికి డివిజన్ మేనేజర్, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్, ఒక్కొక్క ఎస్టేట్‌కు ఒక్కొక్కరు చొప్పున రేంజర్స్, సూపర్ వైజర్స్, ఫీల్డు మెన్స్, ప్లాంటేషన్ కండక్టర్లు, వాచ్ మెన్‌లు మొదలగు అధికార, అనధికార యంత్రాంగం వుంటుంది. ఈ యంత్రాంగాన్ని సమన్వయించడానికి గ్రూప్ మేనేజరు, రీజనల్ మేనేజర్‌లు వుంటున్నారు. ఈ కాఫీ ప్లాంటేషన్ల పరిధిలో శ్రీలంక నుండి వచ్చిన కాందిశీకులు (సిలోన్) కాఫీ కార్మికులుగా వచ్చి స్థిరపడ్డారు. వీరి జనాభా సుమారుగా 500 నుండి 1000 మంది వరకు వుండవచ్చనేది ఒక అంచనా. వీరు కాఫీ తోటల్లో పని చేస్తూ జీవనం సాగించడమే ప్రధాన వాహికగా వుంది. ఇతర వ్యాపకాలు పెద్దగా ఏమీలేదనే చెప్పాలి. ఒక విధంగా చెప్పాలంటే అడవిలో ఆదివాసీలకున్న అనుబంధమెలాంటిదో, కాఫీ తోటలతో సిలోన్ కార్మికులకున్న అనుబంధం కూడా అలాంటిదే. అదే విధంగా మన్యంలోని ఇతర ఏజెన్సీ ప్రాంతాల్లో వున్న ఆదివాసీలు కూడ గణనీయమైన సంఖ్యల్లోనే కాఫీ తోటల్లో కూలీ పనుల కోసం క్యాంపు లేబర్‌గా రావటం వుంటుంది. ఇక ఎక్కడికక్కడ తోటల పరిధిలో వున్న స్థానిక ఆదివాసీలు తమ స్వంత భూముల్లో వుత్పత్తి కార్యకలాపాల్లో పాల్గొంటూనే ఖాళీ సమయాల్లో కాఫీ తోటల్లో కూలీ పనులు చేయటం వుంటున్నది. మొత్తంగా చూస్తే కాఫీ తోటల్లో శ్రమ చేయటంలో కాందిశీకులు (సిలోన్)తోపాటు బయటి ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసీలు, స్థానికంగా వున్న ఆదివాసీలు పాల్గొంటున్నారు. వీరి మొత్తం శ్రమ ఫలితమే నేడు కాఫీ తోటలు వెలసి, ఏ.పి ఎఫ్.డి.సి కి కోట్లాది రూపాయల ఆదాయాన్ని ఆర్జించి పెడుతున్నాయి. ఆ కాఫీ తోటల మీద వచ్చిన ఆదాయంలో కొంత ఆదాయాన్ని వేతన రూపంలో కాఫీ కార్మికులకు చెల్లిస్తున్నారు. మిగిలిన ఆదాయాన్ని ఏ.పి ఎఫ్.డి.సి తన ఖజానాలో వేసుకుని, శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు. అన్ని చోట్ల పెట్టుబడిదార్లు, కార్మికులపై పని ఒత్తిడి పెంచి, వారి అదనపు శ్రమను మరింతగా రాబట్టి పొందుతున్నారో, సూపర్ లాభాలు ఇక్కడ కూడా అటువంటి దోపిడీ కొనసాగుతున్నది. ఒక హెక్టారు లేక రెండు హెక్టార్ల తోటలో పనికి 24 మస్తర్లు కేటాయింపు వుంటే, యాజమాన్యం 16 లేక 14 మస్తర్లు (మంది) మాత్రమే అనుమతించి, ఒక్క రోజులోనే పని పూర్తి చేయాలనీ ఆదేశించటం వుంటుంది. దీంతో అలుపు, అలసట ఎరుగక గొడ్డులాగా శ్రమ చేయాల్సిందే. ఈ క్రమంలో కార్మికులు ప్రమాదవశాత్తూ గాయపడినా, మరే విధమైన ప్రమాదానికి గురైనా వారికి వైద్య సహాయం అందటం మాట అటుంచి, పనిలో నైపుణ్యం కనబడకపోతే ఆఫ్ మస్టర్ ఇస్తామని బెదిరించేవారు. సమయానికి పని స్థలంలో రాకపోతే కూడా యాజమాన్యం చీదరింపులు, అదిరింపులు, బెదిరింపులకు గురికావల్సిందే. ఇక సిలోన్ కార్మికులు యాతనలు చెప్పనలవి కావు. పనిలేనినాడు పస్తులుండడమే తప్ప మరో దిక్కు లేదు. ఇతర ఆదాయ మార్గాలు లేని కారణంగా తప్పని స్థితిలో యాజమాన్యం దగ్గర కాళ్ళ బేరానికి పోయి పని దక్కించుకోవల్సిన దుస్థితి. మరోవైపు సరైన నివాస గృహాలు, మంచినీటి సౌకర్యం లేమి, వైద్యం అందుబాటులో లేకపోవటం, దినసర కూలీ సరిగ్గా అందకపోవటం, తమ పిల్లల వికాసానికి బదులు అందుబాటులో లేకపోవటం, ఇత్యాది సమస్యలతో కార్మికులు దినమొక్క గండంగా బతుకులు ఎల్లదీస్తుండినారు. ఈ క్రమంలో మన పార్టీ అడవిపై హక్కు ఆదివాసీలదే, పీడిత ప్రజలదే అనే నినాదంతో కాఫీ తోటల పరిధిలో వున్న స్థానిక ఆదివాసీ ప్రజలను, క్యాంపు లేబర్‌ను (ఇతర ఏజన్సీ ఆదివాసీలు) మరియు సిలోన్ కార్మికులను సమైఖ్య పరిచింది. సంఘటితం చేసింది. కాఫీ తోటల్లో పని చేస్తున్న సిలోన్ కార్మికులను, మరియు ఏ ఇతర వుపాధి మార్గాలు లేక క్యాంపు లేబర్‌గా జీవిస్తున్న ఆదివాసీలను పర్మినెంట్ వేతన కార్మికులుగా (వుద్యోగులు) గుర్తించాలనీ, 24 రోజులు, (పండగ దినాలు/సాధారణ సెలవు దినాలు మినహా) పని దినాలు కల్పించాలనీ, నివాస గృహాలు కల్పించాలని తాగునీరు, వైద్య, విద్య మొదలు సౌకర్యాలు కల్పించాలనీ, పని స్థలంలో ప్రమాదాలకు, మరణాలకు గురైనవారికి నష్టపరిహారం, పెన్షన్ సౌకర్యం కల్పించాలనీ, బోనస్ సదుపాయం వుండాలనీ బయట మార్కెట్ ధరల ఎగుడుదిగుళ్ళకు అనుగుణంగా సంవత్సరానికి వేతనాలు పెంచాలనీ దినసరి వేతనాలు పెంచాలనీ హార్‌వెస్టింగ్ సీజన్‌లో రేట్లు పెంచాలనీ మొదలగు డిమాండ్స్‌పైన వారాలు, నెలలు తరబడి సమ్మెలు కొనసాగాయి. అయినప్పటికీ యాజమాన్యం దిగిరాకపోవడంతో ప్రజలు, కార్మికులు యాజమాన్యం యొక్క ఆస్తులను ధ్వంసం చేసారు.

కొందరు అధికారులకు దేహశుద్ధి చేసారు. కొన్ని ప్లాంటేషన్లలో కూలీలు కాఫీ ఫండ్లను స్వాధీనం చేసుకొని బయట మార్కెట్లకు అమ్ముకొన్నారు. ఈ పోరాటానికి స్థానిక ఆదివాసీ రైతాంగం

సంఘీభావంగా మద్దత్తు తెలిపింది. పార్టీ నాయకత్వంలో ఆదివాసీ రైతాంగం నిర్వహించిన ఈ మిలిటెంట్ పోరాటానికి ప్రభుత్వ యాజమాన్యం లొంగి వచ్చి మెజారిటి డిమాండ్లను పరిష్కరించింది.

కాఫీ పండ్లను కూలీలు స్వాధీనం చేసుకొని, బయట మార్కెట్‌కు అమ్ముకోవడంతో యాజమాన్యం దిగి వచ్చింది. ఈ పోరాట ప్రభావంతో కాఫీ కార్మికులలో, వుద్యోగులలో యూనియన్స్ ఏర్పడ్డాయి. ఒక రకంగా 1998-99ల వరకు మొత్తం కాఫీ కార్మికుల్లో, వుద్యోగుల్లో, క్యాంపు లేబర్‌లో, స్థానిక ప్రజల్లో పార్టీకి మంచి పట్టు కొనసాగింది. యూనియన్స్‌లో పార్టీ ఫ్రాక్షన్లు కూడా పని చేసాయి. ఇదే సమయంలో శతృవు మన పోరాటాన్ని దెబ్బతీయటానికి చాలా ప్రయత్నాలు చేసాడు. దీంట్లో భాగంగా అక్రమ అరెస్టులు చేసి తప్పుడు కేసులు బనాయించి జైళ్ళో నిర్భందించారు. వనగాల. ఎర్రబ్బాయి (వీరవరం), కొర్రలక్ష్మణరావులనే మన సంఘ నాయకత్వాన్ని బూటకపు ఎన్‌కౌంటర్లో హత్య చేసారు. ఇంకా అనేక విధాలుగా కార్మికులను, ప్రజలను మానసికంగా, శారీరకంగా వేధించి, హింసించారు. అయినప్పటికీ కార్మికులు, ప్రజలు మొక్కవోని దీక్షతో పోరాటంలో కొనసాగినారు.

అయితే శతృ ముప్పేట దాడి, స్వీయాత్మక శక్తులు బలహీనపడడం, (ఏ.సి, డివిసిలు బలహీనపడడం) అలాగే మన పార్టీ తగిన స్వీయాత్మక శక్తులను కేటాయించలేకపోవటం, దీర్ఘకాలిక దృష్టికోణంతో కాఫీ పోరాటాన్ని నడిపించకపోవడం వగైరా వైఫల్యాల మూలంగా ప్రస్తుతం ట్రేడ్ యూనియన్లు, రివిజనిస్టు పార్టీల ప్రాభల్యంలో వున్నాయి. అయితే ఆ పార్టీల అవకాశవాద, రాజీ ధోరణుల మూలంగా తిరిగి పార్టీ నాయకత్వాన్ని కోరటం, ఎదురుచూడటం వుంది. దాన్ని అందుకునే చొరవ మనవైపు జరిగితే తిరిగి మునుపటి స్థితి తీసుకువచ్చే అవకాశాలు వున్నాయని చెప్పుకోవచ్చు.

సుమారు దశాబ్ధ కాలం గ్యాప్ తర్వాత 2007లో తిరిగి కాఫీ తోటల స్వాధీన పోరాటానికి పూనుకున్నాం. గాలికొండ ఏరియా కమిటీ పరిధిలోని మర్రిపాకల ఎస్టేట్ స్వాధీనం చేసుకోవాలనీ నిర్ణయించింది పార్టీ. దీనికి అనుగుణంగా ప్రచార ఆందోళన పోరాటం చేపట్టాలనుకుంది. అందులో భాగంగా మర్రిపాకల ఎస్టేట్ చుట్టూ వున్న 10 గ్రామాల ప్రజల్లో ప్రచారం గావించారు. అప్పటికే అక్కడ ప్రజానీకం మన వర్గ సంఘాల్లో, మిలీషియాలో సంఘటితంకావడం, అన్నిటికన్నా ప్రజల రాజ్యాధికార కమిటీ ఏర్పడి ప్రాధమిక స్థాయిలో పని చేస్తుండడం, ఆ అధికారాన్ని కాపాడుకోవడానికి ప్రజా మిలీషియా దళం పని చేస్తుండటం కూడా మన పోరాటానికి ఒక అనుకూల అంశం. అయితే తోటల స్వాధీన పోరాటం పరిమితమైన ప్రాంతంలో ప్రారంభం కావడం దాన్ని విశాల ప్రాంతాలకి విస్తృతపరచకపోవడం మూలంగా శతృవు కేంద్రీకరించడంతో మనం వెనక్కి తగ్గాం. తిరిగి 2008లో శతృవుపై మనం గునికరాళ్ళు ఆంబుష్‌లో దాడి చేయటం, తిరిగి నెల రోజులు గడవక ముందే బలిమెల నదిలో గ్రేహౌండ్స్ బలగాలను ముంచేసిన ఘటనల ప్రభావంతో ప్రజలు మళ్ళీ కాఫీ తోటల స్వాధీన పోరాటానికి సమాయత్తం అయ్యారు. ఈ క్రమంలోనే మర్రిపాకల ఎస్టేట్ 65 హెక్టార్లు తిరిగి ప్రజలు పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆ తోటలను గ్రామాల ప్రాతిపదికన పంపిణీ చేసుకుని, గ్రామం వుమ్మడిగా అవసరాలు కోసం (తిరిగి తోటకు పెట్టుబడి కోసం) తీసివేసి, మిగిలిన ఆదాయాన్ని గ్రామంలోని కుటుంబాల వారీగా పంపిణీ చేసుకుంటున్నారు. ఈ పోరాటాన్ని విస్తరించాలని 2009 ఈస్ట్ ప్లీనంలో నిర్ణయం తీసుకొన్నాము. ఈ కర్తవ్యంలో భాగంగా డివిజన్ వ్యాప్తంగా కాఫీ తోటల స్వాధీన పోరాటం చేపట్టాలని నిర్ణయించుకున్నాం. ఈ నిర్ణయంలో భాగంగా 2010లో కోరుకొండ ఏరియా కమిటీ పరిధిలోని బలపం ఎస్టేట్‌ను (110 హెక్టార్లు) ఆ పంచాయితీకి చెందిన 33 గ్రామాల ప్రజలు స్వాధీన పర్చుకున్నారు. ఈ పోరాటాన్ని కొనసాగింపులో భాగంగా, గాలికొండ ఏరియా కమిటీ పరిధిలో తీములబంద, కుంకుంపూడి ఎస్టేట్ (165 హెక్టార్లు)ను మరియు లంకపాకల-సప్పర్ల ఎస్టేట్‌లను ప్రజలు స్వాధీనపర్చుకున్నారు. కాఫీ తోటల స్వాధీన పోరాటంలో భాగంగా ఏ.పి.ఎఫ్.డి.సి ఆస్తులను కూడ ధ్వంసం చేయటం జరిగింది. ధ్వంసం కాబడిన వాటిలో ఏ.పి ఎఫ్.డి.సికి చెందిన గోదాములు, పల్పింగ్ మిషన్లు, క్వార్టర్లు మొదలగునవి వున్నాయి. అలాగే వుద్యమానికి ఆటంకంగా మారిన రేంజర్ మాధవరావు మజ్జిని ఖతం చేయటం జరిగింది. ఈ ఘటన ప్రభావం పోరాడుతున్న ప్రజల్లో మంచి ప్రభావాన్ని వేసింది. అదే సమయంలో ఏపి.ఎప్.సి.డి.సి యాజమాన్యం గుండెలో రైలు పరుగెత్తినట్లైంది. దీంతో కాఫీ తోటల నిర్వహణ విషయంలో ఏపి.ఎఫ్.డి.సిలో అయోమయం నెలకొన్నది. చివరకు నిర్వహణకు గ్యారంటీ వున్న తోటలనే ఎంపిక చేసుకొని పనులు నిర్వహిస్తున్నారు. మిగిలిన వాటిని అంతగా పట్టించుకోవటం లేదు. ఈ పోరాట ప్రభావం కాఫీ తోటలు వెలసియున్న అన్ని ప్రాంతాల్లో విస్తృత ప్రభావం వేసింది. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో ప్రజలు కాఫీ తోటల స్వాధీన పోరాటాన్ని చేపట్టడానికి ఆసక్తిని కనబర్చుతున్నారు. ఇక స్వాధీన పర్చుకున్న కాఫీ తోటల పంపిణీ, నిర్వహణల విషయానికొస్తే వుమ్మడిగానే కొనసాగుతున్నది. గ్రామాల ప్రాతిపదికన మరియూ 3 లేక 4 గ్రామాలు కలిపిన ఒక గ్రూపు ప్రాతిపదికన తోటల పంపిణీ జరిగింది. అయితే ప్రస్తుతం తోటల నిర్వహణ బాధ్యతను ఆయా కమిటీలే నిర్వహిస్తున్నాయి. దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని రెండు భాగాలు చేస్తున్నారు. ఒక భాగం పునరుత్పత్తి కోసం వెచ్చించటానికి వుపయోగిస్తున్నారు. మరో భాగాన్ని కుటుంబాల వారీగా పంపిణీ చేసుకుంటున్నారు. అయితే ఈ పద్ధతి అమలు చేయటంలో కొన్ని సమస్యలు వుంటున్నాయి. ముఖ్యంగా ఫలసాయం పంపిణీలో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి. వీటి మూలంగా నిర్వహణ కమిటీకి ప్రజలకు మధ్య సమస్యలు వస్తున్నాయి. వీటిని ఓపికగా పరిష్కరిస్తూ, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించాల్సి వుంది.

ఇది ఇలా వుండగా కాఫీ తోటల స్వాధీన పోరాటాన్ని దెబ్బతీయడానికి ప్రభుత్వం పోలీసులు శత విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా నిర్బంధాన్ని తీవ్రతరం చేసారు. ఈ అణిచివేతలో భాగంగా మర్రిపాకలు, తీములబంద, కుంకుంపూడి, లంకపాకలు-సప్పర్ల బలపం ఎస్టేట్స్ పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు సరెండర్ కావాలనీ నోటీసులు జారీ చేసారు. ఎందరినో అరెస్టులు చేసి అక్రమ కేసులు పెట్టి జైళ్ళల్లో నిర్బంధిస్తున్నారు. ఇక గ్రామాలపై దాడులు, అరెస్టులు, చిత్రహింసలు నిత్యకృత్యంగా మారాయి. బలపం ఎస్టేట్ పరిధిలో నాలుగు వారాల పాటు నిత్యావసరాల సరుకులు అందకుండా వారపు సంతను బంద్ పెట్టించాడు. బస్సు సౌకర్యాన్ని రద్దు చేశారు. డి.ఆర్ డిపోను మూయించి వేసాడు. ఒక్క మాటలో చెప్పాలంటే కలుగులో వున్న ఎలుకను బయటకు రప్పించి చంపే ఎత్తుగడను ప్రజల విషయంలో అవలంభించాడు. అయినప్పటికీ ప్రజలు నిబ్బరంగా వుంటూ సమైక్యంగా నిర్బంధాన్ని ఎదుర్కోన్నారు. అందులో

భాగంగా ప్రజలు నిత్యావసరాల సరుకులు కోసం సుమారు లక్ష రుపాయలు (పార్టీ, ప్రజల సహకారంతో...) వెచ్చించి స్థానిక వ్యాపారుల సహాయంతో బయట మార్కెట్ నుండి సరుకులు తెప్పించారు. వాటిని ప్రజలు కొనుగోలు చేయటం ద్వారా వచ్చే డబ్బులతో తిరిగి సరుకులు తెప్పించి ప్రజలకు అందించే విధంగా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇది ఎంతోకాలం నడవటం కష్టమని భావించిన ప్రజలు తిరిగి ఆందోళనకు సిద్ధమైనారు. దీంట్లో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో వున్న జి.సి.సి మేనేజరు నర్సీపట్నంలో వున్న ఆర్.టి.సి డిపో మేనేజరు కార్యాలయాలను ముట్టడించి, తమ డిమాండ్లు పరిష్కరించాలనీ పట్టుబట్టారు. చివరికి నిత్యావసరాల సరుకుల డిపో తెరుస్తామని, బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరిస్తామనీ హామీనివ్వటంతో వెనక్కి వచ్చారు. ఆ రకంగా ఆందోళన చేపడితే గానీ సంత, బస్సు సౌకర్యం, నిత్యావసరాల సరుకుల డిపో పునరుద్ధరణ జరిగింది. నిర్బంధాన్ని కొనసాగింపులో భాగంగా 2012 జనవరి 24న రాళ్ళగెడ్డ గ్రామంపై పోలీసులు దాడి చేసారు. ఈ గ్రామం బలపం కాఫీ తోటల ఆక్రమణ పోరాటంలో అగ్రభాగాన నిలువటం వలన, దీన్ని దెబ్బతీయటం ద్వారా మిగిలిన గ్రామాలను సరెండర్ పాలసీలో భాగంగా నిర్వీర్యపర్చాలనుకున్నాడు. ఈ కారణంగా రాళ్ళగెడ్డ గ్రామాన్ని ఆక్రమణ పోరాటం మొదలైన నుండి టార్గెట్ చేస్తూ వచ్చాడు. చివరకు 2012 జనవరి 24న అర్ధ రాత్రి ప్రజలు ఆదమరచి నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా గ్రామంపై విరుచుకుపడ్డారు. ముఖ్యమైన సంగ నాయకత్వాన్ని పట్టుకొనే ప్రయత్నంలో పోలీసులకు, ప్రజలకు మధ్య సాయుధ ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో పోలీసులు పొగబాంబులు వేస్తూ కాల్పులకు దిగారు. ప్రజలు కూడా తమ సంప్రదాయక ఆయుధాలతో ప్రతిఘటించారు. ఈ క్రమంలో ప్రజలు ఎనిమిది మంది గాయపడగా, నలుగురు పోలీసులు కూడా గాయపడ్డారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా వందలాది మంది ప్రజలు అన్నవరం పోలీసు స్టేషన్‌ని ముట్టడించారు. స్టేషన్ ఆవరణలో వున్న గేట్లను విరగొట్టారు. పోలీసుల తుపాకులు గుంజుకుని నేలకేసి కొట్టారు. దీంతో ఖంగుతిన్న పోలీసు వున్నతాధికార్లు అన్నవరం చేరుకుని, దాడి చేసిన పోలీసులపై కేసు నమోదు చేస్తామనటంతో ప్రజలు వెనక్కి వచ్చారు. అనేకమార్లు కాఫీ తోటల ఆక్రమణ పోరాటంలో వున్న గ్రామాలపై పోలీసు దాడులను ప్రజలు తిప్పి కొట్టారు. ఇలా అయితే ప్రజల నుండి వ్యతిరేకత ఏర్పడుతుందనే వుద్దేశ్యంతో నేరుగా గ్రామాలపై దాడులు చేయడంకు బదులుగా సంతలకు, మండల కేంద్రాలకు వచ్చినప్పుడు అరెస్టులు చేయడం, వత్తిడి చేయటం, భయపెట్టడం వగైరా నిర్బంద పద్ధతులు చేపడుతూ బలవంతంగా ప్రజలను, సంఘనాయకులను, సభ్యులను సరెండర్లు చేయించుకున్నారు. మరోవైపు పోలీసు బలగాలు కూంబింగ్ ఆపరేషన్లలో భాగంగా లోతట్టు ప్రాంతాలకు వచ్చినప్పుడు తోటలకు నిప్పు పెట్టి దగ్ధం చేసారు. అలాగే మావోయిస్టులు ఏపి ఎఫ్.డి.సి వాళ్ళను బెదిరించి తోటలను స్వాధీనం చేసుకొని ఆదివాసీలకు బలవంతంగా అప్పగించారనీ దుష్ప్రచారానికి పూనుకున్నప్పుడు ఈ దుష్ప్రచారాన్ని ప్రజలు బహిరంగంగానే తిప్పికొట్టారు.

మరోక ప్రక్క కాఫీ తోటల ఆక్రమణ పోరాటాన్ని నీరుగార్చటం కోసం గవర్నమెంటు ఐ.టి.డి.ఎ ద్వారా సబ్సిడీ రుణపథకం కల్పిస్తూ విస్తృతంగా కాఫీ తోటల పెంపకాన్ని చేపట్టింది. ఈ పథకం ద్వారా నలభై అయిదు వేల ఎకరాల్లో కాఫీ తోటల పెంపకం చేపట్టాలనీ నిర్ణయించారు. ఈ రకంగా ప్రజల కాఫీ తోటల పెంపకం చేపట్టాలనీ నిర్ణయించారు. ఈ రకంగా ప్రజలు కాఫీ తోటల ఆక్రమణ పోరాటం వైపు డ్రైవ్ కాకుండా అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారు.

అలాగే కాఫీ తోటల ఆక్రమణ పోరాటం వల్ల సిలోన్ కార్మికుల జీవనోపాధి దెబ్బ తింటుందని, పరోక్షంగా వేలాది మంది ఆదివాసీలకు కలుగుతున్న వుపాధి అవకాశాలు కోల్పోనున్నారనీ, ఏ.పి ఎఫ్.డి.సిలో కింది స్థాయిలో కింది స్థాయి వుద్యోగుల్లో కూడ ఈ భద్రత భావం నెలకొన్నదనీ రెచ్చగొడుతున్నారు. ఆ సెక్షన్ల వారిని కాఫీ తోటల ఆక్రమణ పోరాటానికి వ్యతిరేకంగా నిలబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో మన పార్టీ అవగాహన విషయానికొస్తే, కాఫీ తోటల పెంపకం వాటి నిర్వహణలో సిలోన్ కార్మికుల శ్రమ పాత్ర కీలకంగానే వుంది. రెండవది రెక్కలు తప్ప ఆస్తులు లేని కార్మిక వర్గ శ్రేణికి చెందినవారు. కావున ఆదివాసీ ప్రజలతో పాటు వీరికి తోటలు పొందే హక్కు వుంది. అదే విధంగా క్యాంపు లేబర్‌గా తోటల్లో పనిచేస్తూ, ఇతర జీవనోపాధి మార్గాలు లేని వారికి కూడా తోటల్లో భాగస్వామ్యం కల్పించాలి. ఇక కింది స్థాయి వుద్యోగుల్లో కూడా ప్రత్యామ్నాయ జీవనోపాధి లేని యెడల కాఫీ తోటల సాగు చేసుకుని జీవిస్తామనుకుంటే వారికి కూడా తోటల్లో వాటా ఇవ్వాలనే మన పార్టీ వైఖరిని పై సెక్షన్స్‌లో విస్తృతంగా ప్రచారం చేపట్టి పోరాటంలో భాగస్వాములను చేయటంలో వైఫల్యం చెందాము. ఫలితంగా శత్రువు ఆసెక్షన్స్‌ను పోరాటానికి వ్యతిరేకంగా నిలబెట్టడానికి మోకా దొరికి నట్లైంది. అదే సమయంలో అడవిపై హక్కు, అధికారం ఆదివాసీలది-పీడిత ప్రజలదీ అను నినాదాన్ని విశాల ప్రజానీకంలో ప్రచారం చేపట్టడంలో వెనుకబడిపోయాం. వారిలో నెలకొన్న అయోమయం, గందరగోళాన్ని నివృత్తి చేయలేక పోయాము.ఫలితంగా కాఫీ తోటల ఆక్రమణ పోరాటానికి సంఘీబావాన్ని మద్ధతును కూడగట్ట లేక పోవటం, పోరాటంలో ఒక వెలితిగావుంది.

ప్రభుత్వం, ఎపిఎఫ్‌డిసి, పోలీసులు ఎన్ని కుట్రలు పన్నినా, ఎంత నిర్బంధాన్ని ప్రయోగించినా మన్యం ప్రజలు మాత్రం కాఫీ తోటల ఆక్రమణ పోరాటాన్ని విడనాడే ప్రసక్తే లేదంటున్నారు. ఈపోరాట క్రమంలో సంఘటితమైన ప్రజలు, తమపోరాట చైతన్యాన్ని మరింత ముందుకు తీసుకుపోతూ, మిలిటెంట్ పోరాటాలు నిర్వహించే విధంగా నడిపించాల్సిన ఆవశ్యకత వుంది. ❍

**"స్త్రీలను మనం సామాజిక కార్యకలాపాల్లోకి, మిలీషియాలోకి, రాజకీయ జీవితంలోకి తీసుకురాకపోతే, మనం స్త్రీలను ఇల్లు, వంటి గది అనే జవజీవాలు లేని వాతావరణం నుండి అమాంతం బయటకు లాగకపోతే,నిజమైన స్వాతంత్ర్యాన్ని సాధించటం అసాధ్యం. సోషలిజం మాటేమో గానిప్రజాస్వామ్యాన్ని కూడా మనం నిర్మించలేకపోతాం." - లెనిన్**

# ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో ప్రజలపై తలపెట్టిన విప్లవ ప్రతిఘాతుక యుద్ధాన్ని ప్రతిఘటిస్తూ ప్రజాయుద్ధాన్ని పురోగమింప జేస్తున్న విప్లవ ప్రజానీకానికి జేజేలు

2001 సెప్టెంబర్‌లో అమెరికాపై దాడి జరిగిన తర్వాత ఈ సంఘటనను సాకుగా చేసుకొని అమెరికా వుగ్రవాదంపై (టెర్రరిజం) దాడి పేరుతో ప్రపంచ ప్రజలపై యుద్ధం ప్రకటించింది. దానిని సమైక్యంగా ఎదుర్కోవాలని ప్రపంచదేశాలకు ఆదేశాలిచ్చింది. ఆపేరుతో ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌పై ప్రత్యక్ష దురాక్రమణ దాడులకు పాల్పడింది. దాడుల వెనుక అసలు వుద్దేశ్యం అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రయోజనాలు చమురు, సహజ వాయువులు, ఖనిజ సంపదను దోచుకోవడమే ననేదీ తేట తెల్లమయింది. పశ్చిమాసియా నేడు ఆరని అగ్నిగుండంగా మారిపోయింది. ఈ పరిణామం నేడు అమెరికాకు కొరివితో తల దువ్వుకుంటున్న చందంగా పరిణమించింది.

2008 అమెరికాలో సబ్‌ప్రైమ్ (గృహ ఋణాల చెల్లింపుల సంక్షోభం) సంక్షోభంతో దేశ ఫైనాన్సియల్ మార్కెట్, స్టాక్ మార్కెట్‌లు చతికిలబడ్డాయి. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ (ఎల్.పి.జి) విధానాలను గుడ్డిగా అమలు జరిపిన ప్రభుత్వాలు ఈ సంక్షోభంలో గొంతులోతుకు కూరుపోయాయి. అది నేడు 1929 నాటి మహా సంక్షోభంను తలదన్నే విధంగా ప్రపంచ ఆర్థిక, ద్రవ్య సంక్షోభంగా మారింది. ఈ పెట్టుబడిదారి ప్రపంచ సంక్షోభంను పరిష్కరించడానికి వారి ఆర్థిక వేత్తల వద్ద ఎలాంటి సిద్ధాంతాలు లేకుండా పోయాయి. వున్నదల్లా ప్రపంచంలోని సహజ వనరులను, ప్రజలను మరింత దోపిడీ చేయడం, పోరాడుతున్న ప్రజలను పరమకిరాతకంగా అణిచివేయడం ఎలా? అనే సూత్రం, సిద్ధాంతాలను ఆశ్రయించడమే పరమావధిగా ఎంచుకున్నారు.

భారత దేశంలో 2008 నవంబర్ 26 ముంబాయి దాడుల తర్వాత, మన్మోహన్‌సింగ్ తీవ్రవాదం యుద్ధం పేరుతో ప్రజా వుద్యమాలపైన విప్లవోద్యమంపైన యుద్ధం ప్రకటించాడు. దేశ ప్రజాస్వామ్యానికి అంతర్గత భద్రతకు పేను సవాల్‌గా మరిన మావోయిస్టులను సమూలంగా నాశనం గావిస్తామని ప్రకటించారు. ఈ యుద్ధం 2009లో ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో వీరి యాజమానులైన అమెరికన్ సామ్రాజ్యవాదులు రూపొందించిన కౌంటర్–ఇన్‌సర్జెన్సీ, ఎల్.ఐ.సి సిద్ధాంతం ఆధారంగా వారి ఆదేశాలతో మావోయిస్టులపై ఆదివాసీ ప్రజలపై మొదలైంది. ఈసారి దేశంలోని అత్యధిక దోపిడీ, పీడనలకు గురవుతున్న ప్రజల మీద ఈ యుద్ధం తలపెట్టారు. మన దేశంలోని సహజ వనరులను, ఖనిజ సంపదను విదేశి కంపెనీలకు పెద్ద ఎత్తున దోచిపెట్టడానికి, లూటి చేయడానికి మార్గం సుగమం చేసే వుద్దేశ్యంతో ప్రారంభమయింది. ఈసారి కేంద్రం ప్రత్యక్షంగా రంగంలో దిగి ఈ దాడికి నేతృత్వం వహిస్తున్నది. కేంద్రంలో మన్మోహన్‌సింగ్, సోనియా, చిదంబరం, జైరాం రమేష్‌ల ముఠా ఈ దాడి ద్విముఖ వ్యూహంతో (అభివృద్ధి – అణిచివేత) కొనసాగుతుందని ప్రకటించినప్పటికీ, ఇది బహుముఖ రూపాలలో కొనసాగుతున్నది.

దేశంలోనే అధిక ఆదివాసీ కల్గిన రాష్ట్రాలలో ఒకటైన ఒడిశాలో, దానిని ఆనుకొనివున్న ఆంధ్రలోని విశాఖ, ఈస్ట్ (తూర్పు గోదావరి) ప్రాంతాలలో పుష్కలంగా వున్న సహజ, ఖనిజ వనరులపైన విదేశి కంపెనీలు, దేశంలోని బడా దళారి బూర్జువాలు సహజంగానే కన్ను వేసారు. వేదాంత, పోస్కో, టాటా, ఇండాల్కో, జిందాల్, మిత్తాల్ కంపెనీలకు ఈ సంపదను దోచుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. కాని ఈ ప్రాంతం (ఏ.ఓ.బి)లో గత 3 దశాబ్దాలుగా సి.పి.ఐ (మావోయిస్టు) నాయకత్వంలో ప్రజలు జల్, జంగల్, జమీన్‌లపై అధికారం ఆదివాసీలది, పీడిత ప్రజలదేననే నినాదంతో సాయుధ వ్యవసాయక విప్లవం యిరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో పోరాడుతున్నారు. ప్రభుత్వ సాయుధ బలగాల అణిచివేత దాడులను ప్రతిఘటించి ఓడిస్తూ సాయుధం అవుతూ బీజ ప్రాయంలో ప్రత్యామ్నాయ విప్లవ ప్రజారాజ్యాధికారాన్ని స్థాపించుకుంటున్నారు. నక్సల్బరి, శ్రీకాకుళ విప్లవ పోరాట వారసత్వంనూ, వీరోచిత త్యాగ సాంప్రదాయాలను పుణికిపుచ్చుకొన్న చరిత్ర ఇక్కడి ప్రజలకు వున్నది. ఈ పోరాటాల ప్రభావం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల ప్రజలపైన కూడ గణనీయంగా వుంది. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాద, బడా దళారీ బూర్జువా వర్గ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలలో భాగంగా భారీ డ్యాంల నిర్మాణం, ఖనిజ సంపదల లూటీకి ఒప్పందాల మూలంగా లక్షలాది మంది ఆదివాసీలు విస్తాపితులుగా మారిన చేదు జ్ఞాపకాలు ప్రజలు మరిచిపోలేదు. ప్రభుత్వం ఇక్కడి సహజ వనరులను విదేశీ బడా కంపెనీలకు దోచిపెట్టాలంటే సహజంగానే ప్రజల నిరసనలను, పోరాటాలను, ప్రతిఘటనను ఎదుర్కోవల్సి వుంటుంది. దానిని అణిచివేయడమే ఏకైక మార్గంగా ఎంచుకొని 2009 నుండి ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో ఈ ప్రాంతాలపై ప్రభుత్వ సాయుధ బలగాల దాడిని మరింత తీవ్రతరం గావించారు.

గడిచిన ఈ 4 సంవత్సరాల కాలంలో 5 వేల కేంద్ర పారా మిలిటరీ బి.ఎస్.ఎఫ్ బలగాలను ఒడిశాలోని మల్కనగిరి, కోరాపుట్ జిల్లాలో మోహరించి కార్పెట్ సెక్యూరిటి వ్యవస్థలో బాగంగా 30కి పైగా నూతన క్యాంపులు ఏర్పాటు చేసారు. విశాఖ (ఏ.పి)లోని బాక్సైట్ తవ్వకాల లక్ష్యంతో గూడెం కొత్తవీధి ఒక్క మండలంలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా 15కు పైగా పోలీసు స్టేషన్‌లు నిర్మించ తలపెట్టారు. ఏ.పిలోని హంతక గ్రేహౌండ్స్ బలగాలను ఆంధ్ర, ఒడిశా సరిహద్దులలోనే మోహరించారు. ఒడిశాలో మరో 50 యూనిట్ల ఎస్.ఓ.జిని పెంచారు. ఇంటలిజెన్సిని అభివృద్ధి పర్చుకున్నారు. ఎస్.పి.ఓ, హోంగార్డులను రిక్రూట్ చేసుకున్నారు. గ్రామ స్థాయిలో చౌకీదారులకు వేతనాలు పెంచి పటిష్టం చేసి వారి ద్వారా రెగ్యులర్‌గా సమాచారం సేకరిస్తున్నారు. నిరుద్యోగ యువతకు వుపాది కల్పన పేరుతో వృత్తి ట్రైనింగ్‌లని చెపుతూ తీసుకుపోయి పోలీసు ఏజెంట్లుగా మార్చడానికి

ప్రయత్నిస్తున్నారు. పార్టీ సానుభూతిపరులను, అరెస్టయిన సంఘ సభ్యులను ఇన్‌ఫార్మర్స్‌గా మారమని లేకుంటే కేసులు పెడుతామని బ్లాక్ మెయిల్ పద్ధతిలో, ఒత్తిడి చేస్తున్నారు. దళాలకు అన్నంలో విషం కలిపి చంపమని ఒత్తిడి చేస్తున్నాడు. విప్లవకారుల కుటుంబ సభ్యులతో కౌన్సింగ్‌లు నిర్వహిస్తూ లొంగిపోవాలని పిలుపునిస్తున్నారు. తలలపై వెలలు ప్రకటించి సమాచారం యిస్తే రివార్డులుఅందజేస్తామని ప్రచారం చేస్తున్నారు.

ప్రజలను గెలుచుకోవాలని సివిక్ యాక్షన్ కార్యక్రమంలో జన సంపర్క్ శిభిరాలను నిర్వహిస్తూ బట్టలు, వంట పాత్రలు, గొడుగులు, ఆట వస్తువులు, స్కూల్ పిల్లలకు పెన్నులు, నోట్ బుక్‌లు, యువతకు మొబైల్స్, ప్రజలకు వైద్య శిభిరాలు నిర్వహిస్తున్నారు. మన వుద్యమ ప్రాంతాలలోని పిల్లలను విప్లవోద్యమ ప్రభావానికి దూరం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యక్షంగా నెలకొల్పిన మోడల్ స్కూల్‌కు తరలిస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానసిక యుద్ధంలో భాగంగా ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియాను చెప్పుచేతల్లో పెట్టుకొని మానసిక యుద్ధంలో భాగంగా, పార్టీపై, విప్లవోద్యమంపై అసత్య ప్రచారంకు కోట్లాది రూపాయల డబ్బు వెచ్చించి ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకుంటున్నారనీ, అమాయకులను పోలీసు ఇన్‌ఫార్మర్స్ పేరుతో హత్య చేస్తున్నామనీ, హింసను సృష్టించి శాంతికి విఘాతం కల్పిస్తున్నారనీ, లక్షలాది రూపాయలు డబ్బులు వసూలు చేసి విలాసవంతమైన జీవితాలు గడుపుతూ కుటుంబాలకు కూడ పంపిస్తున్నారనీ, నాయకులు మహిళా కార్యకర్తలను లైంగికంగా వాడుకొని వదిలివేస్తున్నారనీ, ఎన్‌కౌంటర్‌లు జర్గినప్పుడు దళ సభ్యులను అడ్డం పెట్టుకొని నాయకులు తప్పుకుంటున్నారని దుష్ప్రచారం చేస్తూ ప్రజలను విప్లవోద్యమంకు దూరం చేసేందుకు ప్రయత్నించడమే కాకుండా తెగల మధ్య, ప్రాంతాల మధ్య వివక్షలను రెచ్చగొడుతున్నారు. ఈ మధ్య స్కూల్ పిల్లల నోట్ బుక్‌లలో రోడ్లు తవ్విన, చెట్లు నరికిన, భవనాల పేల్చివేత ఫోటోలు వేయడం, పోస్టర్స్, కరపత్రాల ద్వారా ఎడతెరిపి లేకుండా నిరంతరం ఒక క్యాంపెయిన్‌గా ప్రచారం చేస్తున్నారు.

ప్రభుత్వం అభివృద్ధి పేరుతో బూటకపు సంస్కరణలను విస్తృతం గావించింది. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ద్వారా అమలు చేయిస్తున్నది. ఇందులో ప్రధాన భూమిక ఎన్.జి.ఓలు పోషిస్తున్నాయి. ప్రజల పోరాట చైతన్యంను మొద్దుబార్చడం, ప్రజల నుండి ఒక సెక్షన్‌ను చీలదీసి ఐక్యత దెబ్బతీసి కుట్రకు పాల్పడుతూ అందులో నుండి సామాజికి పునాది ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా అమలు చేస్తున్నది. ప్రభుత్వ సంస్కరణలో ప్రధానంగా రోడ్ల నిర్మాణము వుంటూ విద్యుతీకరణ స్కూలు, పంచాయితీ భవనాల నిర్మాణం మొదలైనవి వున్నాయి. సమగ్ర యాక్షన్ పథకం (ఏ.పి)లో ఎంపిక చేసిన జిల్లాలో ఏ.ఓ.బిలోని అన్ని జిల్లాలు వున్నాయి. అందులో భాగంగా రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థ హెలిప్యాడ్‌ల నిర్మాణం, ఫోర్టిఫైడ్ పోలీసు స్టేషన్ క్యాంపు భవనాల నిర్మాణం, ఇంటిలిజెన్సి వ్యవస్థ, సివిక్ యాక్షన్ కార్యక్రమాలపైన నిధులను ప్రధానంగా ఖర్చు చేస్తున్నారు.

మొత్తం ప్రభుత్వ యంత్రాంగంను, ఈ దాడికి అణుగునంగా మౌల్డు చేసారు. అన్ని డిపార్టుమెంటులు, అవి అమలు చేసే పథకాలు, కార్యక్రమాలు దాడిని సంఘటితం చేసేవిగానే వుంటున్నాయి. గ్రీన్ హంట్ ప్రారంభం అయ్యాక శత్రువు చేపట్టిన 'హోల్డ్-కంట్రోల్-బిల్డ్' విధానాల ఫలితంగా గడిచిన 4 సంవత్సరాల కాలంలో కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థను విస్తరించడం, ఇంటలిజెన్సి వ్యవస్థను పటిష్టపర్చుకోవడం, డ్రోన్స్‌ను వుపయోగించడం, బలగాల చేరవేతలో హెలికాప్టర్స్ వాడడం పెరిగింది. బలగాలను, ఆపరేషన్‌లను సమన్వయించడానికి వుద్యమ ప్రాంతాలలో ఒక్కొక్క డివిజన్‌లో 5గురికి పైగా ఐ.పి.ఎస్ ఆఫీసర్లను నియమించారు. యూనిఫైడ్ కమాండ్స్‌ను నిర్మాణం చేసారు. రాష్ట్రాల సరిహద్దులలో సమన్వయంతో జాయింట్ ఆపరేషన్స్ చేపడుతున్నారు.

మన పి.ఎల్.జి.ఎను టార్గెట్ చేస్తూ వందల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించి ఏరియా డామినేషన్‌లు చేపడుతున్నారు. పార్టీకి, ప్రజలకు మధ్య వారదిగా వున్న స్థానిక గ్రామస్థాయి నాయకత్వంను దెబ్బతీయడంలో భాగంగా అరెస్టులు, బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నాడు. బలమైన ప్రజా పునాది కల్గిన గ్రామాలపై దాడులు చేసి ప్రజలను చితక బాదడం, ఆస్తుల విధ్వంసం, సాంప్రదాయిక ఆయుధాలను, డబ్బులను, విలువైన వస్తువులను ఎత్తుకుపోవడం, అక్రమ అరెస్టులు, చిత్రహింసలకు గురిచేసి పదుల సంఖ్యలో తప్పుడు కేసులు బనాయించి జైళ్ళలో బంధిస్తున్నారు. మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. వాహనాల తనిఖీలు, ప్రజలను చెకింగ్‌లు పేరుతో నిత్యం వేదిస్తున్నారు. పోలీసులకు అనుకూలంగా మారకపోతే తెగపెద్దలు, సర్పంచ్, సమితి సభ్యులు, పత్రిక విలేఖరులను సైతం అరెస్టులు చేసి జైళ్ళలో పెడుతున్నారు. మల్కనగిరి టౌన్‌లో వకీళ్ళపై చేయిచేసుకున్నారు. ఆందోళనకు దిగితే బెదరింపులకు, బ్లాక్ మెయిల్ పద్ధతులకు దిగారు. తమ స్వంత నేలపైన ప్రజలు పరాయివారిగా మారి గుర్తింపు కార్డులు పట్టుకొని తిరగాల్సి వస్తున్నది. ప్రజలెవరికి భద్రత, రక్షణ లేకుండా పోయింది. ప్రత్యేక సైనిక అధికారాల చట్టం అనధికారంగా అమలు జరుగుతూ పోలీసు రాజ్యంగా మారిపోయింది. ప్రజాస్వామ్యం కాదు. పోలీసు ఫాసిస్టు స్వామ్యం అమలవుతుంది.

**ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను ఎదిరిస్తూ మౌళిక సమస్యలపై ఉవ్వెత్తున ఎగుస్తున్న ప్రజా పోరాటాలు:**

నారాయణపట్న, బందుగాం బ్లాక్‌లలో భూస్వాములు, వడ్డీ వ్యాపారులు, షావుకార్లు ఆక్రమించుకున్న భూములను ఆదివాసీ విప్లవ రైతాంగం సంఘటితమై తిరిగి వేలాది ఎకరాల పంట భూములను స్వాధీనం చేసుకొని సాగుచేసుకుంటున్నారు. విశాఖలో ఏ.పి.ఎఫ్.డి.సి వేలాది ఎకరాల అడవి భూములలో కాఫీ తోటలు పెంచి ఆదివాసీలకు ఎలాంటి అధికారం లేకుండా కూలీలుగా పని చేయిస్తూ పండించిన పంటను మార్కెట్‌కు తరలిస్తుంది. ఆదివాసీలు పార్టీ నాయకత్వంలో వేలాది ఎకరాల కాఫీ ప్లాంటేషన్‌లను స్వాధీనం చేసుకున్నారు. మల్కనగిరి-కోరాపుట్ సరిహద్దులో రైతుల భూములను ప్లాంటేషన్‌లు పెంచుతున్న ఫారెస్టు డిపార్టుమెంటు వెయ్యి ఎకరాల భూములను, మల్కనగిరిలోని కట్ ఆఫ్, మాచ్‌ఖండ్‌లో భూస్వాముల స్వాధీనంలోని వందలాది ఎకరాల భూములను ఆదివాసీ రైతాంగం తిరిగి స్వాధీనం చేసుకున్నది. ఈ పోరాట క్రమమంతటిలో భూస్వాముల శాంతి సేన గూండాల, ప్రభుత్వ సాయుధ బలగాల అణిచివేత దాడులను ప్రజలు, పి.ఎల్.జి.ఎ అండతో మిలిటెంటుగా ఎదుర్కొంటున్నారు.

విశాఖ మన్యంలో బాక్సైట్ ఖనిజాల తవ్వకం చేపట్టి వేలాది గ్రామాలను వేలాది ఎకరాల అడవులను, సహజ సంపదను దోచుకొని

లక్షలాది మంది ప్రజలను నిర్వాసితులను గావిస్తున్నది. ప్రకృతి, పర్యావరణ విధ్వంసానికి ప్రయత్నిస్తున్నది. కోరాపుట్‌లోని మాలి, దేవమాలి పర్వతాలలో బాక్సైట్ తవ్వకాలు చేపట్టి అనేక, గ్రామాల ప్రజలను నిర్వాసితులు గావించాలనే ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు అడవులు, ప్రకృతి సహజ సంపదను రక్షించుకోవడానికి, చిత్రకొండ డ్యాం మూలంగా నిర్వాసితులై అభివృద్ధికి అందనంత దూరంలో కాలం గడుపుతున్న కట్ ఆఫ్ ఏరియా ప్రజలు ఆ ప్రాంత అభివృద్ధి కోరుతూ వివిధ రూపాలలో గూండాల, పోలీసుల దాడులను ఎదిరించి వుద్యమిస్తున్నారు. మల్కనగిరిలోని రైతాంగం సాగునీటి కోసం పోరాడుతూనే విద్య, వైద్యం, త్రాగునీరు, కరువు, ఉపాధి తదితర దైనందిన సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించకపోగా ప్రజల సాగు చేసుకుంటున్న పంటలను పోలీసులు ధ్వంసం (కాఫీ తోటల తగలబెట్టడం) చేస్తున్నారు. ప్రజలపై దాడులు, అరెస్టులు, అక్రమ కేసులు బనాయించి, రైతాంగాన్ని జైళ్ళలో పెడుతున్నారు. ప్రజలు మాత్రం సమస్యల పరిష్కరించే వరకు పోరాటం ఆపమంటూ నినదిస్తూ ప్రభుత్వ యంత్రాంగంను దాని కార్యకలాపాలను అనుమతించమంటూ ఆఫీసులకు తాళాలు వేస్తున్నారు. గ్రామ, పోలీ సభలను బహిష్కరించారు. నారాయణపట్నాలో కార్యబంద్ పిలుపునిచ్చి వినూత్న రీతిలో 2 నెలలు ప్రభుత్వ పథకాలను, కార్యకలాపాలను పూర్తిగా బహిష్కరించారు. ఆ సమయంలో రోడ్లు (లోపలికి వచ్చేవి) అడ్డంగా చెట్లు నరికి, గోతులు తవ్వి పూర్తిగా దిగ్బంధించారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా ప్రజా ప్రతినిధులను రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరో వైపు ఈ పోరాటాలను రాజ్యాధికారంతో జోడిస్తూ విప్లవ ప్రజా కమిటీలను (ఆర్.పి.సి) ఏర్పరుస్తున్నారు. వీటి నాయకత్వంలో ప్రజలు సమిష్టిగా, స్వయం కృషితో విప్లవ సంస్కరణలు అమలు జరుపుతున్నారు.

నారాయణపట్నాలో సాగు నీటి కోసం ప్రజలే కిలోమీటర్ల పొడవున కాలువలు తవ్వారు. కలిమెల, పొడియాల ఏరాయాలలోని కొన్ని గ్రామాలలో ప్రజలే చెరువులు, చెక్ డ్యాంలు నిర్మించి పంట భూములకు నీరందిస్తున్నారు. త్రాగునీటికి కుండీలు నిర్మాణం చేసారు.

ప్రజలకు మందులు యిస్తూ వైద్యం అందిస్తున్నారు. స్కూల్‌లో టీచర్‌లను నియమించి పిల్లలకు విద్యనందిస్తున్నారు. మహిళలు ధాన్యం, రాగులను దంపడంలో ఎంతో శ్రమను వెచ్చించాల్సి వస్తున్నందున వారి శ్రమ భారాన్ని తగ్గించేందుకు దాన్యం, పిండి మిల్లులు ఏర్పాటు చేసారు. ఇండ్లు లేనివారికి అనాథలకు సమిష్టిగా యిళ్ళు నిర్మిస్తున్నారు. గ్రామంలో ఇంటర్నల్ రోడ్లు వేస్తున్నారు. సంఘాలు, ఆర్.పి.సిల నాయకత్వంలో నడుస్తున్న ఈ ప్రజా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పోలీసులు దాడులు చేస్తున్నారు. ప్రజలకు చెందిన మందులు ఎత్తుకుపోతున్నారు. స్కూల్ టీచర్‌లను కేసులు పెడతామని బెదిరించి, అరెస్టులు చేసి స్కూల్స్ మూయించి వేస్తున్నారు. పైగా నక్సలైట్లు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని నీచమైన ప్రచారంకు దిగుతూ వారి ప్రతిఘాతుక, అభివృద్ధి నిరోధక ఫాసిస్టు ముఖాన్ని దాచుకోజూస్తున్నారు.

అభివృద్ధి పేరుతో ప్రభుత్వం చేపడుతున్న బూటకపు సంస్కరణలను, పోలీసు సివిక్ యాక్షన్ కార్యక్రమాలను, ప్రజలు తిరస్కరిస్తున్నారు. బహిష్కరిస్తున్నారు. నారాయణపట్నా బ్లాక్‌లో 2010లో మాసానమండ గ్రామాన్ని పోలీసులు తగలబెట్టగా దానిని అగ్ని ప్రమాదంగా చూపి బి.డి.ఓ ప్రజలకు బియ్యం, కంబళ్లు యివ్వడానికి ప్రయత్నిస్తే గ్రామ ప్రజలు వాటిని తిరస్కరించారు. జన సంపర్క శిభిరాలలో ప్రజలకు వస్తువులు పంపిణీ చేస్తే తమ భూమి సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వం యిచ్చే దేనిని తీసుకోమని బి.ఎస్.ఎఫ్ క్యాంపు ముందు పడవేసి తమ నిరసనను తెలియజేసారు. ప్రజల పంట పొలాలకు తవ్విన కాల్వలకు ప్రభుత్వం డబ్బు సాంక్షన్ చేస్తే ప్రభుత్వ కుటిల ఎత్తుగడలను తిప్పుకొడుతూ తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు దేనిని తీసుకోమని కార్యబంద్‌కు పిలుపునిచ్చి విజయవంతం చేసారు. విశాఖలో పోలీసులు పంపిణీ చేసిన గొడుగులను కుప్పగా వేసి తగలపెట్టారు. మల్కనగిరిలోని సీతారాంపల్లి పంచాయితీ ప్రజలకు కరువు నిధులొస్తాయని చెప్పి మోసగించి పోలీసు శిబిరం నిర్వహించి అందులో వస్తువులు పంపిణీ చేయగా ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించకుండ పోరాడుతున్న ప్రజలపై పోలీసులు దాడులు చేయించి విసిరే ఎంగిలి మెతుకులకు లొంగమని వూరేగింపుగా వెళ్ళి పోలీసులు యిచ్చిన వస్తువులు రోడ్డుపై పడవేసారు. కలిమెలలోని గంపకొండ పంచాయితిలో పోలీసులు బలవంతంగా పంపిణి చేసిన వస్తువులను రోడ్లపై పెట్టి తమ సమస్యలు పరిష్కరించకుండ, ప్రజలపై జరుపుతున్న దాడులకు నిరసనను తెలియజేస్తూ బ్యానర్లు కట్టారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి హైవే రోడ్లు నిర్మాణం చేయడాన్ని వ్యతిరేకిస్తూ అడ్డుకుంటున్నారు. సాగునీటికి కెనాల్ నిర్మించండి. రైతులకు భూములివ్వండి అంటూ ఆందోళనలకు దిగారు.

**ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను వ్యతిరేకిస్తూ సాగుతున్న ఆందోళన – ప్రజా ప్రతిఘటన:**

ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై సాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక, అన్యాయమైన యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలు కట్ ఆఫ్, కలిమెల, నారాయణపట్న ప్రాంతాలలో వేలాది మంది జమై సభలు, సమావేశాలు జరిపి నిరసనను తెలియజేసారు. ధర్నాలు, వూరేగింపులు, రాస్తారోకోలు, బందు పిలుపులలో పెద్ద ఎత్తున పాల్గొని తమ వ్యతిరేకతను తెలియజేసారు. మల్కనగిరి జిల్లా కలెక్టర్, లక్ష్మింపూర్ ఎమ్.ఎల్.ఎలను బందీలుగా పట్టుకొని, ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను నిలిపి వేయాలని డిమాండ్ చేసారు. బందుగాం బ్లాక్‌లోని హంగుని గ్రామంలో ప్రజలు గ్రేహౌండ్స్ పోలీసులను చుట్టుముట్టి వాళ్ళ కిట్లు, తుపాకులు లాక్కొని చేతులు విరిచి కట్టి వీళ్ళను కత్తులపేట రోడ్డు వరకు తీసుకుపోయి ఎస్.ఐ క్షమాపణ చెప్పి ఇంకెప్పుడు మా గ్రామాలకు రామని బ్రతిమలాడిన తర్వాత విడిచి పెట్టారు.

నారాయణపట్నలో ఛసి మూలియా సంఘం నాయకత్వంలో పోలీసులు గ్రామాలపై దాడులు నిలిపి వేయాలని పోలీసు అధికారులతో రాతపూర్వకమైన హామీలు తీసుకున్నారు. దానిని దిక్కరించి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నందుకు నిరసనగా 2009 నవంబర్‌లో నారాయణపట్న పోలీసు స్టేషన్‌ను దిగ్బంధించి ప్రశ్నించిన ప్రజలపై అకస్మాత్తుగా కాల్పులు జరిపి గెనోబాహని సేనాపతి ప్రజల ప్రియతమ ప్రజా యుద్ధనేత కా.సింగన్నను, సంఘ సభ్యుడు ఆండ్రును చంపి అనేక మంది ప్రజలను గాయపర్చారు.

గ్రామాలపై దాడులకు వచ్చి సంఘనాయకులను, ప్రజలను అరెస్టు చేయడానికి ప్రయత్నించినప్పుడు సామూహికంగా ప్రజలు ప్రతిఘటిస్తూ అడ్డుకొని విడిపించుకుంటున్నారు. విశాఖ మన్యంలో బాక్సైట్ వ్యతిరేకంగా, కాఫీ తోటల స్వాధీనం పోరాటంను అడ్డుకోవడంలో

భాగంగా వందలాది గ్రేహౌండ్స్ బలగాలు రాత్రికి రాత్రే రాళ్ళగడ్డ గ్రామంను చుట్టుముట్టి అరెస్టు చేయడానికి ప్రయత్నించగా ప్రజలు చేతికి దొరికిన కర్రలు, రాళ్ళు, గొడ్డళ్ళు, కత్తులతో ఎదురించగా పోలీసులకు ప్రజలకు మధ్య గంటకు పైగా ఘర్షన జరిగి ఒక సి.ఐతో పాటు అనేక మంది పోలీసులు గాయపడి ప్రజల ప్రతిఘటన ముందు నిలబడలేక తోకముడిచారు. ఆ సందర్భంగా ప్రజలు కూడ పదుల సంఖ్యలో గాయపడిన సాయుధ బలగాల దాడిని వీరోచితంగా త్రిప్పికొట్టారు. మల్కనగిరి జిల్లాలో ఓనింగేలు గ్రామంపై దాడి చేయడానికి వచ్చిన వందలాది బి.ఎస్.ఎఫ్ బలగాలను ఎదిరించి సాంప్రదాయిక ఆయుధాలు, రాళ్ళతో ప్రతిఘటిస్తూ తరిమి కొట్టారు. ఆ సందర్భంగా ఒక పోలీసు అధికారిని గాయపర్చారు. ప్రాణభీతితో ప్రజలపై విచ్చలవిడిగా కాల్పులు జరుపుతూ కాలికి బుద్ధి చెప్పారు. ఆ సందర్భంగా గాయపడిన వారిని ప్రజలందరు హాస్పిటల్‌కు తరలించి వైద్యం చేయించుకున్నారు. బెజ్జంకివాడలో సంతకు వెళ్లిన సంఘ నాయకుడిని మఫ్టీలో ఏ.కె, పిస్టల్స్ ధరించి వచ్చిన పోలీసులు పట్టుకున్నప్పుడు ప్రజలందరు విడిపించుకోవడానికి పోలీసులతో బాహబాహీగా తలపడ్డారు. పెనుగులాటలో రెచ్చిపోయిన పిరికిపందలు ప్రజలపై కాల్పులు జరిపారు. ఆ సందర్భంగా జర్గిన తొక్కిసలాట పిల్లలు వృద్ధులు, ప్రజలనేక మంది గాయపడ్డారు.

ఈలకట్ట గ్రామాన్ని వందలాది బి.ఎస్.ఎఫ్, ఎస్.ఓ.జి బలగాలు చుట్టుముట్టి ఇళ్ళు సోదాలు చేస్తూ, సంఘ సభ్యులను అరెస్టు చేయడానికి ప్రయత్నించగా ప్రజలు ముఖ్యంగా మహిళలు సాంప్రదాయిక ఆయుధాలు, చేతికి దొరికిన రాయి, రప్ప కర్రలతో పోలీసులపై తిరగబడ్డారు. మహిళలు ప్రతిఘటన ముందు పోలీసులు నిలవలేక కాలికి బుద్ధి చెప్పి పారిపోయారు. ఆ సందర్భంగా ప్రజలలో కొందరి తలలు పగిలిన, కాళ్ళు చేతులు విరిగిన వెనుకడుగ వేయలేదు. ఇలా అనేక సందర్భాలలో పోలీసులు అరెస్టు చేసినప్పుడు ముఖాముఖి తలపడి విడిపించుకుంటున్నారు. పోలీసు స్టేషన్, క్యాంపులు ముందు ధర్నాలు, వూరేగింపులు, రాస్తారోకోలు చేపడుతూ అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రజా ప్రతిఘటనలో మహిళలు ప్రధాన భూమిక పోషిస్తూ ముందు వరసలో నిలబడుతున్నారు.

2012 మేలో మన్యం పితూరి సేన ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రజలు జరుపుకున్నారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు పెద్ద ఎత్తున ఏరియా వ్యాప్తంగా బలగాలను దింపారు. ఆ సందర్భంగా మే 15న లువ్వసింగి గ్రామం వద్ద పి.ఎల్.జి.ఎకు పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు జరిగి ఎలాంటి నష్టం లేకుండా బయటపడ్డారు. పోలీసులరాకను గమనించి సమాచారం యిచ్చి ప్రజలు దళాన్ని రక్షించారు. దీనితో రెచ్చిపోయిన పోలీసులు ఆ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన వుండలం అప్పారావు, తెల్లన్న పడాలును పట్టుకొని కాల్చి చంపారు. వారి శవాలను దాచిపెట్టారు. హెలికాప్టర్ తెప్పించుకొని పారిపోవాలని చూసారు. గ్రామస్తులు పోలీసులను వెంబడించి అడ్డుకొని మాయం చేసిన గ్రామస్తుల జాడ చెప్పమని నిలదీసారు. రాళ్ళతో, కర్రలతో ప్రతిఘటించారు. హెలికాప్టర్ దిగనివ్వకుండా మంటలు పెట్టారు. ప్రజా ప్రతిఘటనతో దాచి పెట్టిన శవాల జాడ చెప్పారు. ఈ హత్యలను నిరసిస్తూ పెద్ద సభ నిర్వహించారు.

ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేసి తప్పుడు కేసులు బనాయించి జైళ్ళలో బంధించిన ఆదివాసీ రైతాంగాన్ని, మావోయిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలను విడుదలకు నోచుకోకుండా కఠిన నిబంధనలను, చట్టాలను రూపొందించి బెయిల్స్ యివ్వకపోవడం, విచారణ పూర్తయి విడుదలయిన వారిని తిరిగి జైళ్ళ గేట్ల వద్దనే అరెస్టు చేసి మరో దఫా తప్పుడు కేసులు బనాయించి జైళ్ళకు పంపుతున్నారు. జైళ్ళలో వున్న రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 2010 సెప్టెంబర్ 13 జితేన్‌దాస్ వర్ధంతి సందర్భంగా కోరాపుట్, మల్కనగిరిలో 10 వేల మంది ప్రజలు జిల్లా కేంద్రాలలో ఆందోళనకు దిగారు. ఆ తుదుపరి ప్రభుత్వ దమన నీతిని నిరసిస్తూ వివిధ సందర్భాలలో సభలు, సమావేశాలు జరిపారు. రాస్తారోకో, బందుపిలుపు ఇచ్చి విజయవంతం చేసారు.

2013 మార్చి 23 భగత్ సింగ్, వర్ధంతి నుండి 29 వరకు రాజకీయ ఖైదీల హక్కుల వారంగా పాటిస్తూ సభలు, వూరేగింపులు, కాగడాల ప్రదర్శనలు నిర్వహించి విడుదల చేయాలని డిమాండ్ చేసారు. నిర్బంధ బాధితులకు ప్రజల నుండి విరాళాలు సేకరించి పంపిణి చేసి వారి కుటుంబాలను ఆదుకొని అండగా వుంటామని హామి యిచ్చారు.

పోలీసులు గ్రామాలపై దాడులు చేసిన సందర్భంగా ఇండ్లు దగ్ధం చేయడం, ఆస్తులు ధ్వంసం చేయడం, వస్తువులు, డబ్బులు ఎత్తుకుపోవడం, ప్రజలను చితక బాదడం సర్వ సాధారణం అయింది. నష్టపోయిన కుటుంబాలకు, గ్రామాలకు మిగిలిన గ్రామాలు, ప్రజలు హార్థిక, ఆర్థిక మద్దతును అందిస్తూ అండగా నిలుస్తున్నారు.

శత్రువు విప్లవోద్యమంపై చేపట్టిన తప్పుడు ప్రచారంలో బాగంగా విశాఖలో బలవంతంగా మావోయిస్టులు అమాయక ఆదివాసీల బెదిరించి కాఫీ తోటలు ఆక్రమిస్తున్నారని ప్రచారం మొదలు పెట్టారు. దీనిని ఖండిస్తూ అనేక గ్రామాల విప్లవ ప్రజానీకం సమావేశమై పత్రిక విలేఖరుల సమక్షంలో పి.ఎల్.జి.ఎ అండతో కాఫీతోటలను స్వయంగా మేమే స్వాధీనం చేసుకున్నామని బహిరంగంగా ప్రకటించారు. పోలీసుల బూటకపు సరెండర్‌ల నాటకాన్ని బట్టబయలు చేస్తూ వాస్తవాలను ప్రజలు నిర్భయంగా ప్రకటిస్తున్నారు.

గ్రామాలకు రాత్రి వేళల్లో దాడులకు వస్తున్న పోలీసుల నుండి ప్రజలు తమను తాము రక్షించుకోవడంలో భాగంగా దారుల్లో గోతులు తవ్వుతున్నారు. బూబీట్రాప్‌లు పెడుతున్నారు. క్రింది నుండి వచ్చే పోలీసులను అడ్డుకోవడానికి కిండపైనుండి దొర్లించడానికి రాళ్ళను సిద్ధంగా పెడుతున్నారు. గ్రామాల రక్షణకు కొన్ని గ్రామాలలో నిత్యం సెంట్రీలు పెట్టి కాపలాకాస్తున్నారు. పోలీసుల వస్తే ప్రక్క గ్రామాలను అప్రమత్తం చేయడానికి కొమ్ము వూదడం, డోలు వాయించడం లాంటి సిగ్నల్‌ను వుపయోగిస్తున్నారు.

పి.ఎల్.జి.ఎ చేపడుతున్న ఎత్తుగడల ఎదురుదాడి క్యాంపెయిన్స్ (టి.సి.ఓ.సి)లో, ప్రతిఘలన చర్యలలో ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ క్రియాశీలకంగా భాగస్వాములవుతున్నారు. ఈ మధ్య కాలంలో నారాయణపట్నలో వందలాది మంది బలగాలు ఏరియా డామినేషన్ చేపట్టగా ఆ చుట్టివేతలో చిక్కుకుపోయిన జన మిలీషియా దళాన్ని ప్రజలు పెళ్ళి బృందంలో నటిస్తూ శత్రువు కళ్ళు కప్పి వినూత్న రీతిలో తప్పించి ప్రజలే నిజమైన ఉక్కుకోటని నిరూపించారు. కౄరమైన దాడిలో పార్టీని, పి.ఎల్.జి.ఎను ప్రజలు కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ప్రభుత్వం కొనసాగిస్తున్న యుద్ధం నేడు సాయుధులవుతున్న ప్రజలకు శత్రువు సాయుధ బలగాలకు మధ్య నిజమైన ప్రజా యుద్ధంగా అభివృద్ధి

**(12వ పేజీలో.....)**

# శుద్ధ సైనిక దృక్పథం

# పార్టీలో తప్పుడు అభిప్రాయాలను సరిదిద్దడం

ఎర్రసైన్యంలో, కొంతమంది పార్టీ సభ్యుల్లో శుద్ధ సైనిక దృక్పథం బలంగా పాతుకుని వుంది. అది ఈ విధంగా ప్రతిబింబించుతూ వుంది.

1) వీరి దృష్టిలో మిలిటరి వ్యవహారాలు, రాజకీయాలు, పరస్పర వ్యతిరేకమైనవి. రాజకీయ లక్ష్యాలు సాధించడానికి, సైనిక చర్యలు ఒక సాధనం మాత్రమేనన్న వాస్తవాన్ని వీరు గుర్తించరు. కొంతమంది ఇలా వాదిస్తారు. "సైనిక వ్యవహారాల్లో సిద్ధహస్తులయితే రాజకీయాల్లో కూడా సిద్ధహస్తులయినట్టే. సైనిక వ్యవహారాల్లో సిద్ధహస్తులు కాని వాళ్లు, రాజకీయాల్లో కూడా సిద్ధహస్తులు కానట్టే. దానితో వీళ్లు ఒక అడుగు ముందుకు వేసి, రాజకీయాల పైన సైనిక వ్యవహారాలకు నాయకత్వం వహిస్తారన్నమాట.

2) దోపిడివర్గ ప్రభుత్వ సైన్యం లాగే, ఎర్రసైన్యం కర్తవ్యం కూడా కేవలం యుద్ధం చేయడమేనని వారి అభిప్రాయం. చైనా ఎర్రసైన్యం విప్లవ రాజకీయ కర్తవ్యాలను సాధించడానికి ఏర్పడిన సాయుధ సంస్థ అని వారు అర్థం చేసుకోరు. ప్రత్యేకంగా, ప్రస్తుత పరిస్థితుల్లో ఎర్రసైన్యం కేవలం యుద్ధానికే పరిమితమై ఉండడానికి వీలులేదు. శత్రువు సైనిక శక్తిని ధ్వంసం చేయదాకి ఒకవైపు యుద్ధం కొనసాగిస్తూనే, మరోవైపు రాజకీయ కర్తవ్యాలను నిర్వర్తించవలసి వుంది. ప్రజల్లో ప్రచారం, ప్రజలను ఆర్గనైజ్ చేయడం, ప్రజలను సాయుధం చేయడం, విప్లవ రాజకీయాధికారం స్థాపించడం కోసం ప్రజలకు సహాయం చేయడం, పర్టీ నిర్మాణ సంస్థలను ఏర్పర్చటానికి ఇలాంటి ముఖ్యమైన రాజకీయ కర్తవ్యాలను నిర్వహించవలసి వుంది. ఎర్రసైన్యం కేవలం పోరాటం కోసం పోరాటం సాగించడం లేదు. ప్రజల్లో ప్రచారం, ప్రజలను ఆన్గనైజ్ చేయడం, ప్రజలను సాయుధం చేయడం, రాజకీయాధికారాన్ని స్థాపించటానికి ప్రజలరు సహాయం చేయడం, ఇలాంటి కర్తవ్యాలు నిర్వహించటానికి పోరాటం చేస్తుంది. ఈ లక్ష్యాలు లేకుండా, పోరాటానికి అర్థం లేదు. ఎర్రసైన్యం అస్థిత్వానికి అర్థం లేదు.

3) తత్ఫలితంగా, నిర్మాణంలో, ఎర్రసైన్యంలో రాజకీయ కర్తవ్యాలు నిర్వహించే విభాగాలకంటే సైనిక కర్తవ్యాలు నిర్వహించే విభాగాలకు వీరు ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారు. " సైన్య కేంద్ర కార్యాలయం బయట విషయాలు నిర్ణయించనివ్వండి". అని వారు వాదిస్తూ వుంటారు. ఈ ధోరణి పెరిగితే, ప్రజల నుండి దూరం కావడం, ప్రభుత్వాన్ని సైన్యం కంట్రోలు చేయడం, కార్మికవర్గ నాయకత్వ పంథాకు దూరం కావడం లాంటి ప్రమాదాలున్నా కొమింటాంగు సైన్యం లాగే, సైనిక ప్రభువుల పంథా చేపట్టే ప్రమాదముంది

4) అదే సమయంలో ప్రచార కార్యక్రమంలో, ప్రచారక దళాల ప్రాముఖ్యతను వీరు నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రజాసంస్థల నిర్మాణ విషయంలో సైన్యంలో సైనిక కమిటీల నిర్మాణం, స్థానిక రైతులను, కార్మికులను సంఘాల్లో సమీకరించడం లాంటి పనులను వీరు నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రచార కార్యక్రమం, నిర్మాణ కార్యక్రమం వదిలేసారు.

5) వీరు ఒక యుద్ధంలో గెలిస్తే గర్వంతో ఉప్పొంగిపోతారు. ఒక్క యుద్ధంలో దెబ్బతింటే నిరుత్సాహ పడతారు.

6) స్వార్థపూరితమైన ఆలోచనలకు లొంగిపోతారు. వీరు 4వ ఎర్రసైన్యాన్ని గురించి మాత్రమే ఆలోచించుకుంటారు. ప్రజలను సాయుధం చేయటం ఎర్రసైన్యం ప్రధాన కర్తవ్యమని వీరు గుర్తించరు. ఇది అతి స్పష్టంగా కనబడే సంకుచిత గ్రూపు మనస్తత్వం.

7) నాలుగో ఎర్రసైన్యంలో ఉన్న పరిమితమైన సరిహద్దులను దాటి చూడలేనందువల్ల, కొంతమంది కామ్రేడ్స్, తాము కాక ఇతర విప్లవ సైన్యం ఉన్నదని గుర్తించడంలేదు. అందువల్లే వీరు పోరాటాలు తప్పించుకుని, బలాన్ని కాపాడుకోవాలనే ధోరణి వ్యక్తం చేస్తుంటారు. ఇది అవకాశవాదపు అవశేషం మాత్రమే.

8) కొంతమంది కామ్రేడ్స్ భౌతిక పరిస్థితులు, స్వీయాత్మక పరిస్థితులు దృష్టిలో ఉంచుకోకుండా, విప్లవ అసహనాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు. ప్రజల్లోకి లోతుగా వెళ్ళి, చిన్న చిన్న పనులు చేయడానికి నిరాకరిస్తూ, లేనిపోని భ్రమలు పెట్టుకుని, పెద్ద చర్యలు మాత్రమే చేయాలని కోరుతారు. ఇది దుందుడుకు పద్ధతుల అవశేషం.

శుద్ధ సైనిక దృక్పధానికి మూలకారణాలు ఇవీ

1) చాలా తక్కువ రాజకీయ స్థాయి దీని వల్ల సైన్యంలో రాజకీయ నాయకత్వం పాత్రను గుర్తించడంలో విఫలమవుతారు. ఎర్రసైన్యానికి దోపిడీవర్గ ప్రభుత్వ సైన్యానికీ, ప్రాధమికమైన భేధాలున్నాయని గుర్తించలేరు.

2) జీతభత్యాల కోసం పనిచేసే మనస్తత్వం– గత యుద్ధాల్లో మన చేతికి చిక్కిన చాలా మంది శతృసైనికులు ఎర్రసైన్యంలో చేరారు. వీరు తమతోపాటు జీతభత్యాల దికసం పనిచేసే మనస్తత్వాన్ని ఎర్రసైన్యంలోకి మోసుకుని వచ్చారు. ఆ విధంగా ఎర్రసైన్యంలో కింది స్థాయిలో శుద్ధ సైనిక దృక్పధానికి పునాది ఏర్పడింది.

3) పై రెండు కారణాలు, మూడవ కారణానికి దారి తీసాయి. సైనిక బలం పై అతి విశ్వాసం వుంచి, ప్రజాసామాన్యం శక్తి పై విశ్వాసం పోగొట్టుకుంటారు.

4)సైనిక కార్యక్రమాన్ని గురించి పార్టీ తగిన శ్రద్ధ తీసుకోకపోవటం, చర్చించకపోవటం వల్ల కూడా చాలా మంది సభ్యుల్లో శుద్ధ సైనిక దృక్పథం ఏర్పడింది.

ఈ కింది పద్ధతుల ద్వారా పార్టీలో రాజకీయ స్థాయి పెంచాలి. తద్వారా శుద్ధ సైనిక దృక్పధానికి సిద్ధాంత పునాది లేకుండా చేయాలి.

1) ఎర్ర సైన్యానికీ తెల్లసైన్యానికీ (దోపిడివర్గ ప్రభుత్వ సైన్యం–అనువాదకుడు) మధ్య వున్న ప్రాధమిక విభేదాన్ని స్పష్టంగా గుర్తించాలి. అదే సమయంలో అవకాశవాదం, దుందుడుకువాదం అవశేషాలను తొలగించాలి. నాలుగో సైన్యంలో స్వార్థపూరిత ఆలోచనను నిర్మూలించాలి.

2) ఆఫీసర్లు, సైనికుల, ముఖ్యంగా శత్రువు నుండి ఖైదీలుగా

**(29వ పేజీలో....)**

**పత్రికా ప్రకటన**

# (ఏ.పి.ఎస్.ఐ.బి)తో చేతులు కలిపి పీడిత ప్రజలకు, పార్టీకి తీవ్ర నష్టం కల్గిస్తున్న జోగాల్ (గోపి సమ్మిరెడ్డి), సూర్యం (తండ్రి కొడుకులు) లు ప్రజా ద్రోహులు! తాము చేసిన, విప్లవ ద్రోహానికి ప్రజలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పి ఇప్పటికయినా సాధారణ జీవితం గడపాలి! తమ ధోరణి మారకపోతే ప్రజలు క్షమించరు!

2006 వరకు ఎ.ఒ.బి ఎస్.జడ్.సిలోను 2008 నాటికి ఏ.పి స్పెషల్ కమిటీలో సభ్యుడిగా పని చేస్తూ అక్టోబర్ 15న ఏ.పి ఎస్.ఐ.బి పోలీసులచే అరెస్ట్ కాబడిన జోగాల్ వాళ్ళ అదుపులోనే వుండి 27న కోర్టుకు హాజరపర్చబడ్డాడు. కస్టడీలో వున్న కాలంలో బ్రతుకు పైనా తీపితో పూర్తిగా పోలీసులతో లాలూచీ పడ్డాడు. తన స్వార్థం కోసం వ్యక్తిగత ప్రయోజనాల కోసం వుద్యమ ప్రయోజనాల్ని బలిపెట్టే నీచ స్థాయికి దిగజారాడు. అరెస్టుకాగానే ఏ మాత్రం విప్లవ స్ఫూర్తిని ప్రదర్శించకుండా తన రూమును, కొరియర్ రూమును చూపించాడు. తనకు తెలిసిన పార్టీ రహస్యాలన్నింటిని శత్రువుకు బహిర్గతం చేసాడు. జోగాల్ యొక్క రాజకీయ దిగజారుడుతనాన్ని సొమ్ము చేసుకొని శత్రువు విప్లవోద్యమానికి తీవ్ర నష్టాన్ని కల్గించాడు. ఇదే సమయంలోనే శత్రువు చేజిక్కిన తన తోటి కామ్రేడ్స్ నలుగురిని అదే పోలీసులు, బ్రతికుండగానే పట్టుకొని తీవ్ర చిత్రహింసలకు గురిచేసి కిరాతకంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రించిన ఘటనను పోల్చుకుంటే జోగాల్ పట్ల పోలీసులు చూపించిన ప్రేమ, దయల వెనుకగల కుట్ర మనకు స్పష్టమౌతుంది.

ఆనాటి నుంచి జోగాల్ శత్రువు అదుపాజ్ఞలలో వుంటూ వాళ్ళు ఆదేశించినట్టల్లా నడుస్తున్నాడు. తాను జైలులో వున్న కాలంలో కనీస సమాచారం పంపలేదు. పార్టీ అనేక మార్లు తనకు ఉత్తరాలు రాసినప్పటికీ మౌనం ప్రదర్శించాడు. కుటుంబ సభ్యులతో సన్నిహిత సంబంధాలలో వుంటూ, తనకు తాను లాయర్‌ను ఏర్పాటు చేసుకొని 2010 ఆగష్టులో విడుదలై నేరుగా ఇంటికి వెళ్ళాడు. ఇంటికి వెళ్ళిన తర్వాత పొడిగా రాసిన లేఖలో కూడా అసలు విషయాలేవీ రాయకుండా దాటవేశాడు. జైలులో వుండగా ఉత్తరం రాయడానికి వీలుకుదరలేదని బొంకాడు. వాస్తవం ఇది కాగా, అరెస్టైనప్పటి నుంచీ పార్టీ తనని పట్టించుకోవడం లేదని అనటం తన అవకాశవాదాన్నే అద్దంపడుతున్నది.

ఇక్కడితో ఆగకుండా పోలీసులు గైడెన్స్‌తోనే, అప్పటికే వుద్యమంలో పనిచేస్తున్న తన కొడుకు సూర్యంని కూడా బయటకు రప్పించడానికి అనేక మార్లు ప్రయత్నిస్తూ వచ్చాడు. ఇది సరైంది కాదని సూర్యం కోసం ప్రయత్నాలు ఆపుకోవాలని, తన అవకాశవాద దిగజారుడు పద్ధతులు మూలంగా సానుభూతిపరుడిగా జీవించే అర్హతను కూడా కోల్పోతావని జోగాల్‌కు పార్టీ తెలియపర్చినప్పటికీ తన ప్రయత్నాలను, పద్ధతులను మానుకోలేదు. చివరికి సూర్యంను కూడా సరెండర్ బాట పట్టించడమే కాకుండా సూర్యం ద్వారా పార్టీకి, ప్రజలకూ చేయగల్గిన నష్టాన్నంతా కల్గిస్తున్నాడు.

పెటీ బూర్జువా స్వార్థం మూర్తీభవించిన సూర్యం కూడా పైకి వినయాన్ని ప్రదర్శిస్తూ వచ్చినప్పటికీ పెరిగిన శత్రు నిర్బంధం, తండ్రి నుంచి జరుగుతున్న ప్రయత్నాలు మూలంగా ప్రభావితుడై ప్రజల పై, వుద్యమం పై విశ్వాసం సడలి రాజకీయంగా దిగజారి శత్రువు ముందు మోకరిల్లాడు. తండ్రి బాటలోనే ప్రజలకు, వుద్యమానికి ద్రోహం తలపెట్టి పోలీసుల అదుపులో వుంటూ, సహకరిస్తూ తీవ్ర నష్టం కల్గిస్తున్నాడు. తనకు తెలిసిన అపాయింట్‌మెంట్ ద్వారా పోలీసులు దళాన్ని దెబ్బతీయాలని ప్రయత్నించారు. కొద్దిలో ప్రమాదం తప్పింది. తనకు తెలిసిన మైన్స్‌ను పోలీసులకు పట్టించాడు. పార్టీ రహస్యాలన్నీ శత్రువు ముందు బహిర్గతం చేస్తున్నాడు. సూర్యం దిగజారుడు మూలంగా మరోమారు విప్లవోద్యమానికి తీవ్ర నష్టాన్ని కల్గించే అవకాశం చిక్కింది. ఇప్పటికీ తను సునాబెడాలో డి.ఐ.జి కనుసన్నల్లో వుంటూ పార్టీకి నష్టం కల్గించే దాంట్లోనే కొనసాగుతున్నాడు. పారిపోవాలనే ఆలోచనకు వచ్చాక కూడా పార్టీలోని మహిళా కామ్రేడ్‌ను పెళ్ళి చేసుకోవడం, పది రోజుల్లోనే వదిలేసి వెళ్ళిపోవడం, ఆమెను అరెస్టు చేయడానికి, చంపడానికి ప్రయత్నించడం లాంటివి సగటు సామాజిక విలువలకు కూడా పొసగని లంపెన్‌తత్వాన్నే తెలియజేస్తున్నాయి.

పోలీసులతో గొంతు కలిపిన జోగాల్ పార్టీ పై నిందలతోనూ, పచ్చి అబద్ధాలతోనూ నీచ ప్రచారానికి పూనుకుంటున్నాడు. ఎన్.టి పార్టీ పైనా, పార్టీలో వుండగా తనతో జీవించిన సహచరి పైనా జోగాల్ చేస్తున్న వ్యాఖ్యానాలు తనలోని ఫ్యూడల్ అహంభావాన్ని, అవకాశవాదాన్ని తెలియజేస్తున్నాయి. ప్రభుత్వంతో వంతపాడుతూ పార్టీ పై బురద జల్లే ఇలాంటి కారుకూతల్ని విప్లవ ప్రతిఘాతుకత్వాన్ని జోగాల్ మానుకోవాలి.

పై విషయాలన్నింటిని పరిశీలించినప్పుడు తండ్రి, తనయులిద్దరూ (జోగాల్, సూర్యం) ప్రజలకూ, వుద్యమానికి తీవ్ర హాని కల్గించే

**(23వ పేజీలో....)**

# పార్టీని వదిలి, మితవాద అవకాశవాద రొంపిలోకి కూరుకుపోయిన శ్రీరాములు శ్రీనివాస్ పోలీసులతో కలిసి ఆడుతున్న అరెస్టు నాటకాన్ని ఖండిస్తున్నాం.

'శ్రీరాములు శ్రీనివాస్ మార్చి 29 శుక్రవారం రాత్రి ఒడిశ సరిహద్దు నుంచి బొలేరో వాహనంలో తన భార్య విమలక్కను, మరికొందరిని తీసుకొని ఖమ్మం జిల్లా మీదుగా వెళ్తున్నారనే సమాచారం తమకు అందడంతో వైరా వద్ద మా పోలీసులు సోదా నిర్వహించారనీ, ఈ క్రమంలో ఆయన ప్రయాణిస్తున్న వాహనాన్ని పోలీసులు ఆపగా దూకి పరారయ్యాడనీ, గాలింపు జరపగా శనివారం రాత్రి వైరా శివారులో తమకు పట్టుబడ్డాడనీ, స్వల్పంగా గాయపడ్డ సుదర్శన్‌కు చికిత్స జరిపించి మెజిస్ట్రేట్ ముందు 'హాజరు పరిచామని' ఖమ్మం ఎస్.పి కట్టు కధను అల్లి పత్రికల ముందుంచాడు. ఇంకా కొన్ని పత్రికలలో, పోలీసులు శ్రీనివాస్‌ను పట్టుకొని స్టేషన్‌కు తీసుకెళ్తున్న సందర్భంలోనే ఆయన స్టేషన్ ముందు 'బొలేరో'లో నుండి దూకి తప్పించుకొన్నడనీ, పోలీసులు ఆయన వెంటబడి 10 రౌండ్లు కాల్పులు జరపగా కాలికి గాయమై తప్పించుకొన్నాడనీ, తరువాత రైతులు శ్రీనివాస్ వాలకం చూసి అనుమానపడి పోలీసులకు పట్టించారని రాస్తూనే ఈ ఉదంతమంతా చాల నాటకీయంగా వుందని పేర్కొన్నాయి.

ఎవరికైనా శ్రీరాములు శ్రీనివాస్ అరెస్టు ఉదంతం నాటకీయంగానే వుంటుంది. ఎందుకంటే శ్రీనివాస్ ప్రయాణాన్ని ముందుగానే పసిగట్టిన ఏ.పి పోలీసులు తగిన పథకం లేకుండా, అరెస్టుకు పూనుకొంటారని ఎవరూ వూహించరు. శ్రీనివాస్ పోలీసులకు ముఖ్యమైన టార్గెట్‌గా వున్నాడు. 2007 జూలైలో శ్రీనివాస్‌ను ఒడిశ పోలీసులు అరెస్టు చేయటంతో, ఏ.పి పోలీసులకు శ్రీనివాస్‌ను చంపే అవకాశం పోయింది. అందుకు తెగ బాధపడ్డారు కూడ. ఈ సారి శ్రీనివాస్ జైలు నుండి బయటపడి తిరిగి వుద్యమంలోకి వెళ్ళటం పోలీసులను మరింత రెచ్చగొట్టినట్లైంది. ఇటువంటి స్థితిలో శ్రీనివాస్ ప్రయాణం అర్థమైన పోలీసులు అంత అసమర్థంగా వ్యవహరిస్తారని ఎవరూ వూహించరు. ఈ నాటకీయ పరిణామానికి శ్రీనివాస్‌లో ఏర్పడిన రాజకీయ దిగజారుడే కారణం. ఈ నాటకాన్ని శ్రీనివాస్, పోలీసులు కలిసి రచించి, రక్తి కట్టే విధంగా ప్రదర్శించారు. ఎందుకంటే శ్రీనివాస్‌ను విప్లవ నాయకుడిగా నిలబెట్టి, పార్టీ పంథాపైన, రాజకీయాలపైన ఆయనతో దాడి చేయిస్తూ ఆంధ్ర ప్రదేశ్ విప్లవ ప్రజానీకంలో ఒక గందరగోళం సృష్టించడమే పోలీసుల పథకం. రాజకీయంగా దిగజారిన శ్రీరాములు శ్రీనివాస్ కూడ ఈ పథకంలో వ్యూహకర్తగా వున్నాడు.

శ్రీరాములు శ్రీనివాస్ జనవరి 2013 దాక మా పార్టీలో ఏ.ఓ.బి ఎస్.జడ్.సి.ఎమ్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చాడు. ఫిబ్రవరి 2013లో 'తనకు పార్టీ మౌళిక పంథాతో విభేదం వుందనీ, కనుక తాను పార్టీలో కొనసాగలేనని తెలియచేస్తూ' తన పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామ చేసాడు. ఈ విషయంపై ఏ.ఓ.బి ఎస్.జడ్.సి ఆయనతో చర్చించింది. పార్టీ నిబంధనావళికి కట్టుబడి 9వ ఐక్యతా కాంగ్రెస్ రూపొందించిన పార్టీ మౌళిక పంథాకు అనుగుణంగా పనిచేయాలనీ, వచ్చే కాంగ్రెస్ సందర్భంగా తన విభేదాలను పార్టీలో ప్రజాస్వామికంగా చర్చించవచ్చని కోరింది. ఎస్.జడ్.సి చేసిన విజ్ఞప్తిని శ్రీనివాస్ ఏ మాత్రం పట్టించుకోకుండా, పార్టీలో ప్రజాస్వామ్యం లేదనీ, కేడర్‌కు రాజకీయాలు లేవనీ, ఒకవేళ తన పంథాను ప్రవేశపెట్టినా అది గెలవదనీ, వుద్దేశపూరితంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ తన రాజీనామాను వుపసంహరించుకోలేదు. ఈ పరిస్థితుల్లో ఎస్.జడ్.సి ఆయన రాజినామాను ఆమోదించింది. ఇదే సందర్భంగా ఏ.ఓ.బి జోన్ 3వ కాన్ఫరెన్సు, రెండవ ప్లీనం జరుగుతుండటంతో, ప్లీనం ప్రతినిధుల ముందు ఆయన రాజీనామ పత్రాన్ని ప్రవేశ పెట్టాము. క్యాడర్ ఆయన చేసిన తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ, ఆయన రాజినామాను ఆమోదించారు.

అయితే ఆయన ఇంత అకస్మాత్‌గా రాజీనామ చేస్తాడని మేము కూడ వూహించలేదు. ఆయన తన రాజినామ పత్రంలో పేర్కొన్నట్లు, తనకు పార్టీ పంథాతో విభేదం వుండటం వల్లనే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామ చేస్తున్నానని రాసిన విషయం, వుత్త బూటకమని తెలియచేస్తున్నాం. ఎందుకంటే ఆయన 2011 సెప్టెంబర్‌లో జైలు నుండి విడుదులై పార్టీని కలిసినప్పటి నుండి జూన్ 2012లో ఏ.ఓ.బి ఎస్.జడ్.సిలోకి తీసుకొనే వరకు ఆయన ఎప్పుడూ పార్టీ పంథాపై చర్చచేయడంగానీ, భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడంగానీ జరగలేదు. ఈ మధ్య కాలంలో ఆయనకు కలిసిన సి.సి.ఎమ్‌లతోగానీ, ఎస్.జడ్.సి.ఎమ్‌లతోగాని ఆయన పార్టీ పంథాపై ఒక్కముక్క కూడ మాట్లాడలేదు. గతంలో 2007లో జరిగిన 9వ ఐక్యతా కాంగ్రెస్ సందర్భంగా తాను ఒక ప్రత్యామ్నాయ పంథాను ముందుకు తెచ్చాడు. కాని దానిని ఆయన సకాలంలో పూర్తిచేయకపోవటంతో, ఈ డాక్యుమెంటుపై పార్టీలో చర్చ జరగలేదు. అయితే ఆయన తన డాక్యుమెంటులో చేసిన ప్రధానమైన వాదనలన్నీ గతం నుండి కొద్ది మంది కామ్రేడ్స్ చేస్తున్న వాదనలే కావటమూ, అవి 2001, 2007 పార్టీ కాంగ్రెస్‌లలో ఓడించబడటం జరిగింది. ఈ నేపథ్యంలో 2007, 9వ ఐక్యతా కాంగ్రెస్ తర్వాత సి.సి.ఎమ్ ఒకరు శ్రీనివాస్‌ను కలిసి కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రం ప్రకారం 9వ ఐక్యతా కాంగ్రెస్

రూపొందించిన పార్టీ పంథాకు కట్టుబడి వుండాలనీ, మరో కాంగ్రెస్ సందర్భంగా, నీ ప్రత్యామ్నాయ పంథాపై చర్చించవచ్చని మాట్లాడాడు. ఆ రోజు శ్రీనివాస్ ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా పార్టీ పంథాకు కట్టుబడి పని చేస్తానని మాట్లాడాడు. ఆ తరువాత జూలై 2007లో అరెస్టుకావటం, తిరిగి సెప్టెంబర్ 2011లో విడుదలకావటం, జూన్ 2012లో ఎస్.జడ్.సిలోకి కో-ఆప్ట్ కావటం. వరుస పరిణామాలు జరిగాయి. ఈ మొత్తం కాలంలో ఎప్పుడూ పంథా గురించి మాట్లాడలేదు. తిరిగి ఇంత అకస్మాత్‌గా పంథా సమస్యను ముందుకు తెచ్చి రాజీనామా చేయటంలో దిగజారుడుతనమే ప్రధానంగా పని చేసిందని తెలియచేస్తున్నాం.

ప్రస్తుత పరిణామాలను బట్టి ఆయనలో దిగజారుడుతనం జైలులోనే ప్రారంభమైందని భావిస్తున్నాం. ప్రారంభం నుండి ఆయనలో వున్న స్వీయ మానసిక ధోరణి క్రమంగా బలపడి, అది రాజకీయంగా మితవాద, సంస్కరణవాద ధోరణులుగా వ్యక్తమవుతూ వచ్చాయి. ఇందుకు ఆయన రాసిన ప్రత్యామ్నాయ డాక్యుమెంట్ తార్కాణం. అంతే కాకుండా ఆయన జైలులో వుండగా 'వీక్షణం' పత్రికలో మల్కనగిరి పీడిత ప్రజానీకం విముక్తికి 'ప్రభుత్వ మినిరల్ వాటర్ పథకాన్ని' ప్రతిపాదించటం కూడ మరో తార్కాణం. ఈ మితవాద, సంస్కరణవాదాలకు తోడు, ఆయనలో పక్కా లీగల్ పని పద్ధతులు కూడ పెరిగాయి. జైలులో వుండగా కనీసంగా పార్టీలో వుండాల్సిన రహస్య స్పృహ లేకుండా, అనేక మందిని ములాఖత్తులకు పిలిచి, వారిని శత్రు నిర్బంధానికి గురి చేసాడు. ఈ తప్పుడు ధోరణులకు వ్యతిరేకంగా ఆయనపై కమిటిలో పోరాటం ప్రారంభమైంది. ఈ పోరాటంతో పాటు, యుద్ధ తీవ్రతలో వచ్చిన మార్పులు ఆయనను కలవరపెట్టాయి. అందుకే ఆయనలో దిగజారుడు పరిణామం వేగవంతం అయింది. 2012 చివరికి పార్టీ కమిటీలకు ఏ మాత్రం చెప్పకుండా ఏ.పి నుండి తన కుటుంబంతో పాటు కొద్ది మందిని పిలిపించుకొని మాట్లాడాడు. ఈ విషయాలు అర్థమై తోటి ఎస్.జడ్.సి.ఎమ్‌లు అడిగినా వస్తవాలు దాటేసాడు. అంతే కాకుండా పార్టీ నిధులను, పై కమిటీకి చెప్పకుండా బయట నుండి వచ్చిన వారికి ఖర్చు పెట్టాడు. ఈ ఆర్థిక అరాచకత్వానికి కూడ ఆయన సరైన సమాధానం చెప్పలేదు. ఈ విధంగా నిజాయితి కోల్పోయిన స్థితిలోనే, ఆయన ప్రభుత్వంతో ముందస్తు ఏర్పాటు చేసుకొని, పార్టీని ప్రజలను మోసం చేసి ఈ అరెస్టు నాటకం ఆడాడని మేం దృఢంగా విశ్వసిస్తున్నాం.

**పార్టీ శ్రేణులకు, సానుభూతిపరులకు, విప్లవ ప్రజానీకానికి మా విజ్ఞప్తి:**

ఈ రోజు ప్రపంచ పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయింది. ఈ సంక్షోభంలో నుండి బయటపడేందుకు సామ్రాజ్యవాదులు, వారి తైనాతీలు ప్రపంచ పీడిత ప్రజలపై మరింత దోపిడీ, పీడనలను అధికం చేసారు. ఈ దోపిడీ, పీడనలు మన దేశంలో కూడ 'సంస్కరణల' పేరుతో అమలవుతున్నాయి. ఈ సంస్కరణలకు వ్యతిరేకంగా, అనేక ప్రజాపోరాటాలతో పాటు, సి.పి.ఐ(మావోయిస్టు) నేతృత్వంతో ప్రజా యుద్ధం కొనసాగుతుంది. ఈ పోరాటాలపైన, ముఖ్యంగా పార్టీ నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా యుద్ధంపైనా, పాలక వర్గాలు గ్రీను హంటు పేరుతో తీవ్రమైన సైనిక దాడిని కొనసాగిస్తున్నారు. ఈ ఖఠిన పరిస్థితులలో ప్రజల వైపు దృఢంగా నిలబడి దోపిడి పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాడే త్యాగ సంసిద్ధత కొరవడిన శ్రీరాములు శ్రీనివాస్, పండా లాంటి స్వార్ధపర శక్తులు పార్టీ పంథాపై అతివాద వాగాడంబరంతో దాడి చేస్తూ ఆచరణలో మితవాద అవకాశవాద రాజకీయాలతో పాలక వర్గాలతో అంటకాగుతున్నారు. వీరు పాలక వర్గాలతో నోరు కలిపి పార్టీ పంథాపైనా, రాజకీయాలపైనా, చేసే దాడిని నమ్మవద్దనీ, వారు చేసే దాడిని 'తిప్పికొట్టాలని' విజ్ఞప్తి చేస్తున్నాం.

**అధికార ప్రతినిధి,**
**ఏ.ఓ.బి ఎస్.జడ్.సి,**
**సి.పి.ఐ (మావోయిస్టు).**

---

## (21వ పేజీ తరువాయి)

విద్రోహకర విధానాలకు పాల్పడుతున్నారనే నిర్ణయానికి వచ్చి ఈ బహిరంగ ప్రకటనను పార్టీ విడుదల చేస్తున్నది. ఇటువంటి 'విప్లవ ద్రోహులను' ప్రజలంతా వ్యతిరేకించాలని, అసహ్యించుకోవాలని ఎలాంటి సహకారాన్ని చేయరాదని పార్టీ కోరుతున్నది.

ఇప్పటి వరకు ప్రజలకు చేసిన హానికర చర్యలకు గాను తండ్రి, తనయులిద్దరూ బహిరంగంగా క్షమాపణలు చెప్పి ఇక నుంచైనా వీటిని విడనాడి తమ సాధారణ జీవితాన్ని గడపాలి. దీనికి భిన్నంగా ఇప్పటి కార్యాచరణనే కొనసాగించినట్లైతే ఏనాటికైనా ప్రజా ద్రోహులందరికీ చరిత్రలో పట్టిన గతే వీరికీ పట్టక తప్పదని హెచ్చరిస్తున్నాం.

**చంద్రమౌళి,**
**కార్యదర్శి,**
**ఏ.ఓ.బి స్పెషల్ జోనల్ కమిటి.**

# సాగులు సంఘటనలో సాధారణ ప్రజలు చనిపోవడం భాదాకరమైనదే! దీన్ని సాకుగా చూపి 'విభజించు-పాలించు' విధానంతో ఆదివాసీల మధ్య చిచ్చురేపి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న దోపిడీవర్గాలు, పార్టీలు వారి కావలి కుక్కలైన పోలీసు మూకల కుట్రను సంఘటితంగా ఎదుర్కొందాం!!

ప్రియమైన ప్రజలారా!

ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతంలోని ఈస్ట్ డివిజన్‌లో గత 3 దశాబ్దాలకు పైగా 'అడవి మీద హక్కు ఆదివాసులకూ, పీడిత ప్రజలకూ, 'దున్నే వారికే భూమి-ప్రజలకు ప్రజాస్వామ్యం' అనే నినాదాలతో జల్, జంగల్, జమీన్ (నీరు, అడవి, భూమి) లపై హక్కు కోసం మావోయిస్టు పార్టీ ఆదివాసీ, ఆదివాసేతర పీడిత ప్రజల్ని అనేక పోరాటాల్లోకి సమీకరించింది. పార్టీ ఇచ్చిన చైతన్యంతో ప్రజలు సంఘటితపడి తమ దైనందిన సమస్యల నుండి మొదలుకొని భూస్వాముల పట్టా భూముల ఆక్రమణ, ప్రభుత్వం అక్రమంగా సాగుచేస్తున్న కాఫీ ప్లాంటేషన్ స్వాధీనం మరియూ బాక్సైట్ ఖనిజ నిక్షేపాలను బడా కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పాలని చూస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. పోరాడుతున్న ప్రజలపైకి తమ కిరాయి పోలీసు మూకల్ని ఉసిగొల్పి క్రూర నిర్బంధానికి, దాడులకు, హత్యాకాండలకు పూనుకొంటూ మరొక వైపు చెక్కర గుళికలైన సంస్కరణల్ని ఆశచూపి ప్రజల్లోని ఒక సెక్షన్‌ను చీలదీసి తమకు అనుకూలంగా మార్చుకొనే ఎల్.ఐ.సి కుటిల నీతిని ప్రభుత్వం అమలు జరుపుతున్నది. అడవిని, అడవి సంపదను కాజేయడానికి అడ్డుగా వున్న మావోయిస్టు పార్టీని తుడిచిపెట్టాలనే దుష్టతలంపుతోనే నేడు ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను మరింత తీవ్రతరం చేస్తూ ఇందులో భాగంగా ఇప్పటికే వున్న పోలీస్ స్టేషన్లు, క్యాంపులను ఆధునికరించటం, క్రొత్తగా పోలీసు స్టేషన్లను, క్యాంపులను నెలకొల్పటం, హెలిఫాడ్‌లు, సెల్ టవర్ల నిర్మాణం వగైరాలకు ప్రభుత్వం పూనుకుంటున్నది. ప్రజలంతా ముక్తకంఠంతో బాక్సైట్ తవ్వకాల్ని వ్యతిరేకిస్తున్నప్పటికీ సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను ఈడేర్చడం కోసం ఈ దోపిడీ ప్రభుత్వం ఆదివాసీల్నంతా నిర్వాసితుల్ని చేసి (అడవికి దూరం చేసి) మన్యాన్ని మరుభూమిగా మార్చడానికే సిద్ధపడుతూ, స్మశాన శాంతిని నెలకొల్పి దాన్నే ప్రజల నిజమైన అభివృద్ధిగా నమ్మబలుకుతున్నది. దొంగే దొంగ, దొంగ అని అరిచిన చందంగా ప్రజల నిజమైన అభివృద్ధి, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం పోరాడుతున్న మావోయిస్టు పార్టీని అభివృద్ధి నిరోధకులనీ, హింసావాదులనీ గోబెల్స్ ప్రచారానికి ఈ ప్రభుత్వమూ వారి కావలి కుక్కలైన పోలీసులూ పూనుకుంటున్నారు. ఆదివాసీల అడవినంతా కాజేసి వేలాది ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్లను వేసి, అందులో ఆదివాసీలనంతా కూలీలుగా మార్చివేసి ఏటా కోట్లాది రూపాయల లాభాల్ని అర్జిస్తూ ప్రభుత్వమే ఒక పెద్ద భూస్వామిగా, ఎస్టేట్‌దారుడుగా అవతారం ఎత్తింది. దీన్ని దిక్కరించి తమ భూమి, తమ అడవిపై తమకు అధికారం కావాలంటూ కాఫీ ప్లాంటేషన్‌లు ప్రజలు స్వాధీన పర్చుకొంటుంటే వారిని చట్ట వ్యతిరేక, అసాంఘిక శక్తులుగా ప్రచారం చేస్తూ అణచివేతకు పాల్పడడం, అక్రమ కేసులు బనాయించడం చేస్తున్నది. నిజానికి దోపిడీ వర్గాల ప్రతినిధి అయిన ఈ ప్రభుత్వమూ మరియూ దాని గూండా గ్యాంగులైన పోలీసులే అసలైన ప్రజా ద్రోహులు. పీడిత ప్రజల్ని దోపిడీ, పీడనలకు గురిచేయకుండా, వాళ్ళ రక్తాన్ని త్రాగకుండా ఈ దోపిడీ పాలక వర్గాలు దాని ప్రభుత్వమూ ఒక్క పూట కూడ బతకలేవు. హింసను, పోలీసులను ఆశ్రయించకుండా ఒక్క క్షణం కూడా ఈ పరాన్న భుక్కులు నిలబడలేరు. ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రజా వ్యతిరేక హింసను ఎదుర్కోవడానికి నేడు ప్రజలు ప్రతి హింసకు పాల్పడటం, సాయుధులు కావడం అనివార్యం అవుతున్నది.

నేడు ఒక వైపు ఈ దోపిడీ ప్రభుత్వమూ, దాని తొత్తులూ ఇంకోవైపు పోరాడుతున్న ప్రజలూ, దానికి నాయకత్వం వహిస్తున్న మా పార్టీకి మధ్య జరుగుతున్న ప్రత్యక్ష యుద్ధ నేపథ్యంలోనే సాగులు ఘటనను కూడ చూడాలి. దీని వెనుక రాజ్య ప్రేరేపిత కుట్ర వుంది. న్యాయమైన ప్రజా వుద్యమాలకూ, పార్టీకి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వమూ దాని పోలీసులు చేయని కుట్ర, మోసం, పాల్పడని నేరం లేదనడం అవాస్తవం కాదు. గ్రామాల్లోని ప్రజా వ్యతిరేక ఆధిపత్య శక్తులకు రాజ్యం అండ దండ అందిస్తున్నది. సాగులు గ్రామంలో కూడా ఆధిపత్య శక్తులుగా వున్న అడప శంకర్రావు, అడప చిన్నయ్య పడాల్, అడప క్రిష్ణ, వంజరి గోపాలరావులు అదే గ్రామంలో వారి ఆగడాలను భరించలేక కువ్వి తెగకు చెందిన పదులు కుటుంబాలు ఇతర చోట్లకు పారిపోయారు. వారి భూముల్నంతా వీరే కాజేసి అనుభవిస్తున్నారు. ప్రభుత్వ సంస్కరణల్ని కూడా వుపయోగించుకొని వీరే లబ్ది పొందుతున్నారు. గ్రామంలోని ప్రజలంతా స్కూలు బిల్డింగ్ కోసం శ్రమ చేస్తే వాళ్లకి కూలి కూడా ఇవ్వలేదు. బిల్డింగు పని కూడా పూర్తి చేయలేదు. లక్షల రూపాయలు స్వాహా చేశారు. ప్రజలందరికీ చెందాల్సిన వుమ్మడి అడవినంతా ఎక్కువగా ఆక్రమించుకొని వీరే కాఫీ తోటల వేశారు. అది చాలదని గ్రామంలోని పేదలకు భూమిలేని స్థితిలో కూడా బయట గ్రామాలైన కొమ్మంగి, లోతుగడ్డ, లక్కవరం, దేరాలలోని వాళ్ళకు చుట్టాల పేరుతో ఇక్కడ స్థానిక భూమిని ఇచ్చారు. చివరికి భూమి చాలని సమస్య వల్ల సాగులు గ్రామ ప్రజలు తమ గ్రామ పొలిమేరలు దాటి ప్రక్కగ్రామ సరిహద్దు అడవిని కూడ

ఆక్రమించడంతో గ్రామాల మధ్య వైరుధ్యంగా కూడా రూపుదిద్దుకుంది. ప్రారంభంలో రెండు తెగల పేద ప్రజల్నంతా ఐక్యం చేసి పార్టీ ఈ సమస్యల్ని సామరస్యంగా పరిష్కరించే ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా ఒక్క అడప క్రిష్ణ మాత్రమే తాను ఆక్రమించిన భూమిని తిరిగి అప్పగించడం చేశాడు. మిగతా ముగ్గురు పార్టీ పైనా, సంఘంపైనా ద్వేషం పెంచుకొని తెరవెనుకగా బగత ప్రజల్ని ఆర్గనైజు చేయడం కొనసాగించారు. మొదటి నుంచీ గ్రామంలో కువ్వి మునసబుగా వున్న సాణా గ్రామ విషయాల్నంతా పార్టీకి తెలియ చేస్తున్నాడనే కోపంతోనే తనపై దాడి చేశారు. నిర్బంధం ఇతరత్ర కారణాల మూలంగా పార్టీ సకాలంలో జోక్యం చేసుకొని ఈ వైరుధ్యాలను పరిష్కరించలేకపోయింది. ఇదే సమయంలో వంజరి.గోపాల్‌రావుకు పోలీసులతో సంబంధాలు కూడా ఏర్పడి గ్రామ వైరుధ్యాలను తమ కనుకూలంగా మల్చుకొని తమకి ఎదురునిలుస్తున్న సంఘ నాయకులు, మిలీషియా సభ్యులపై దాడికి పథకాన్ని సిద్ధం చేసుకొని, వీరు వుద్దేశ్యపూర్వకంగానే గొడవ సృష్టించి సంఘ కార్యకర్తలపైన, మిలీషియా సభ్యులపైనా దాడికి పూనుకొని కొట్టారు. అయితే ఈ సందర్భంలో సమావేశానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి కూడా హాజరైన (14 గ్రామాలు) ప్రజలు జోక్యం చేసుకొని నివారించడానికి ప్రయత్నించగా వారిపైన కూడ చేయిచేసుకోవడంతో ఘర్షణ మరింతగా ముదిరింది. ఆత్మరక్షణా స్థితిలో ప్రారంభమైన ప్రతిఘటన అదుపుతప్పి ముగ్గురు మరణానికి కారణమైంది. ఈ సందర్భంగా సాధారణ ప్రజలు చనిపోవడం ఎంతో బాధాకరమైన విషయంగా భావిస్తూ పార్టీ విచారాన్ని వ్యక్తం చేస్తున్నది. సంఘ కార్యకర్తలు, మిలీషియా సభ్యుల నుంచి జరిగిన పొరపాటుకు బాధ్యత వహిస్తున్నది. ప్రజల్ని కొట్టకుండా ఆపటం, పరిస్థితి విషమించుతున్న దాన్ని గమినించి వెనక్కి తగ్గటం చేయాల్సి వుండే. సామాన్య ప్రజల విషయంలో జరిగిన మా తప్పిదాన్ని తీవ్రమైన లోపంగా భావిస్తూ పార్టీ తరుపున ప్రజలకు క్షమాపణలు తెలియచేస్తున్నాం. సరిదిద్దుకోవడానికి కూడా వీలు కుదరని ఇటువంటి తీవ్రమైన తప్పులను భవిష్యత్తులో జరగకుండా చూసేందుకు ప్రజలకు వినయంగా హామీ ఇస్తున్నాం.

కొన్ని పాలక వర్గ పార్టీలు సాగులు ఘటన వెనకగల ఆధిపత్య శక్తుల పాత్రను, రాజ్యం యొక్క కుటిలత్వాన్ని మరుగుపరిచి దీన్ని రెండు తెగల మధ్య సమస్యగా చిత్రీకరిస్తూ, ఆదివాసీల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్న వాళ్ళలాగా మావోయిస్టులను నిందించటం కన్న నీచమైనది మరొకటి లేదు. మావోయిస్టు పార్టీ కార్యాచరణను మొదటి నుంచీ పరిశీలిస్తున్న ప్రజల్ని ఈ అబద్ధపు ప్రచారాలతో నమ్మించటం అవివేకం మాత్రమే. ఎన్నికల పబ్బం గడుపుకోవాలని చూస్తున్న బూర్జువా, రివిజనిస్టు పార్టీలు సందు దొరికిందే తడువుగా ఒక సెక్షన్‌కు కొమ్ముగాస్తూ, లబ్ది పొందాలని చూడటమనేది శవాలపై చిల్లర డబ్బులను ఏరుకోవడం వంటిదే. దోపిడీ వ్యవస్థ తరపున వకాల్తా పుచ్చుకొనే పోలీసు అధికారులకు ప్రజల గురించి, వాళ్ళ సమస్యల గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడం లాంటిదే. 'జయహో మహిళ' 'మహిళా భద్రతా కమిటీల' పేరుతో మహిళల రక్షణ గురించి మొసలికన్నీరు కారుస్తున్న విశాఖ ఎస్.పి శ్రీనివాస్ గానీ, మహిళలపై అత్యాచారాలను నిరోధించడానికి మరింత కఠినతరమైన బిల్లులను తెస్తున్న శాసన, విధాన సభలు గానీ ఆ పేరుతో ప్రజల్ని నయవంచన చేయడమే. సామ్రాజ్యవాద విష సంస్కృతిని ప్రభుత్వ మీడియా ద్వారా పెంచిపోషిస్తున్న ఈ దోపిడీ వ్యవస్థ మూలంగానే దేశంలో ప్రతి 5 నిమిషాలకో మహిళ అత్యాచారానికి గురికాబడుతున్నది. ఈ వ్యవస్థ మారకుండా ఇవి ఆగవు సరికదా ఇవి మరింత శృతిమించక తప్పవు. ఈ మధ్య దేశ రాజధాని ఢిల్లీలో 5 సంవత్సరాల చిన్నారిపై 5 రోజులు పాటు అత్యాచారం జరిగితే అది సమాజం దృష్టికి రాకుండా చేయడానికి ఆ కుటుంబ సభ్యులకు 5 వేల లంచాన్ని పోలీసులు ఇవ్వజూపడం, ఆ ఘటనను నిరసిస్తూ ఆందోళన జరుపుతున్న మహిళలపై అణచివేతకు పాల్పడటం అనేవి పోలీసుల గోముఖ వ్యాఘ్రం స్వభావానికి అద్దం పట్టేవి మాత్రమే. పోలీసుల నక్కజిత్తులను గుర్తెరిగి, రాజ్యం రకరకాల పేర్లతో నిర్వహిస్తున్న మావోయిస్టు వ్యతిరేక ప్రచారం, ఆందోళనల్లో భాగం కారాదని, విద్యార్థులూ, మహిళలూ, వుద్యోగులు వంటి వివిధ సెక్షన్ల ప్రజలకు, పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది.

ప్రియమైన ప్రజలారా!

నేడు ఈస్టు డివిజన్ పరిధిలో కోరుకొండ, గాలికొండ ఏరియాలలోని అనేక ఆదివాసీ తెగల ప్రజలు, గ్రామాలు ఐక్యంగా వుద్యమించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంఘటితపడి ప్రభుత్వం ఆధ్యర్యంలో వున్న 5 ఎస్టేట్‌ల పరిధిలోని కాఫీ ప్లాంటేషన్‌లను స్వాధీన పర్చుకొని అడివి మీద సర్వ హక్కులూ ఆదివాసులకే అనే నినాదాన్ని ఎలుగెత్తి చాటారు. ఇందులో ఒక్కొక్క తెగగా నివసిస్తున్న గ్రామాలు 48 వుండగా అందులో కువ్వి తెగ-30, భగత-9, గదబ-3, వాల్మీకి-1, పొరజ-2, నూకదొర-1, కొండదొర-2 గానూ, 2-3 తెగల కలిసి నివసిస్తున్న మిశ్రమ గ్రామాలు 38 వున్నాయి. మొత్తం 86 గ్రామాలలో భగత తెగ నివసిస్తున్న గ్రామాల సంఖ్య 32గా వుంది. ఆదివాసీలంతా సమైక్యమైతే ఏదైనా సాధించవచ్చనే విషయాన్ని పై పోరాటం స్పష్టం చేస్తున్నది. దీని ప్రభావం కొత్త ఎస్టేట్‌లకు విస్తరిస్తూ క్రమంగా ఏ.పి.ఎఫ్.డి.సి నిర్వీర్యం అయ్యే క్రమం పెరుగుతుండటంతో ఆందోళన చెందుతున్న ప్రభుత్వమూ దాని కావలికుక్కలూ ఆదివాసీల ఐక్యతను దెబ్బతీయడానికి అవకాశం కోసం చూస్తూ సాగులు ఘటనను సొమ్ము చేసుకొని విభజించు-పాలించు విధానం ముందుకు తెచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వం నేడు విప్లవోద్యమాన్ని దెబ్బతీసేందుకు ఎల్.ఐ.సి వ్యూహాన్ని అమలు చేస్తున్నది. ఈ వ్యూహంలో భాగం ప్రజల మధ్య చీలికలు తెస్తున్నది. ఒక సమూహానికి పోటీగా మరో సమూహాన్ని నిలబెడ్తున్నది. ప్రజలను పార్టీ నుండి దూరం చేసి, వారికి నాయకత్వం లేకుండా చేయాలని చూస్తున్నది. ఈ క్రమంలోనే పార్టీని ఒంటరి చేసి దెబ్బతీయాలని చూస్తున్నది. వారి కుట్రలు ఫలిస్తే తిరిగి పాత పద్ధతులలో ఫారెస్టు అధికారుల, రెవిన్యూ అధికారుల, షావుకార్ల, తెగ పెద్దల, రాజకీయ నాయకుల దోపిడి యదేచ్ఛగా కొనసాగుతుంది. వున్న భూమి, కొండలు, అడవి, నీరు సర్వం దళారీ పాలకులు, సామ్రాజ్యవాదులు కాజేసి ప్రజలకు నిలవ నీడ లేకుండా చేస్తారు. అందుకే ప్రజలంతా ప్రభుత్వ కుట్రలను ఎండగడ్తూ పార్టీ నాయకత్వంలో ఐక్యం కావాలి. నేడు మన్యం ప్రజల జీవన్మరణ సమస్యగా మారిన బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా మిలిటెంట్ పోరాటాలు నిర్వహించాలి. ఆక్రమించుకొన్న కాఫీ ప్లాంటేషన్లను కాపాడుకోవటమే కాకుండా నూతన కాఫీ ప్లాంటేషన్ల ఆక్రమణకై కదలాలి. మన పోరాటం బాక్సైట్, కాఫి ప్లాంటేషన్లకే పరిమితం కారాదు. సాంప్రదాయంగా కొనసాగుతూ వస్తున్న 'అడవి పై హక్కు'ను సంపూర్ణంగా నిలబెట్టుకొనే దాక మన పోరాటం ఆగకూడదు. ఈ లక్ష్య సాధనలో భాగంగా అన్ని తెగల ఆదివాసి ప్రజలలోని విప్లవకర వర్గాలు ఐక్యం కావాలి. ఆదివాసేతర పీడిత వర్గాలను కలుపుకోవాలి. ఈ నాలుగు వర్గాల (కార్మికులు, కర్షకులు, పెటీ బూర్జువా, జాతీయ బూర్జువా) ఐక్యత కేవలం వుమ్మడి సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేపట్టేందుకే కాకుండా, దోపిడీ వర్గాలను సాయుధంగా కూలదోసి ప్రజల విప్లవ ప్రభుత్వాన్ని నిర్మించేందుకు దోహదపడాలి.

# 'జనమైత్రి', 'సద్భావనాయాత్ర'ల పేరుతో మేక వన్నెపులులు (పోలీసులు) వస్తున్నాయి. ప్రజలారా! పారా హుషార్.

ఈ మధ్య విశాఖ జిల్లా ఎస్.పి శ్రీనివాస్, ఓ.ఎస్.డి దామోదర్‌లు జనమైత్రి, సద్భావన యాత్రల పేరుతో, విప్లవోద్యమం పైన, మా పార్టీ పైన విషం కక్కుతున్నారు. మేకతోలు కప్పుకొన్న పులుల వంటి ఈ ప్రబుద్ధులు ప్రజలకు సుద్దులు చెప్పటం మరీ విచిత్రంగా వుంది. మరీ హాస్యాస్పదమేమిటంటే, 'ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదురైనా నేరుగా తమను సంప్రదించాలనీ సూచించారు. ప్రజల కోసమే తాము ఇక్కడ విధులు నిర్వహిస్తున్నామన్న విషయాన్ని గమనించాలని' కోరారు.

మన్యం ప్రజలు వాళ్ళనుకొన్నంత అమాయకులు కారు. గత 33 సంవత్సరాలుగా జల్, జంగల్, జమీన్‌తో పాటు, విముక్తి కోసం ఈ దేశ దోపిడి పాలక వర్గాలకు, వారి హంతక పోలీసు మూకలకు వ్యతిరేకంగా పోరాడిన వీరోచిత చరిత్ర వారికి వుంది. ఈ చారిత్రక పోరాటంలో పోలీసులు ప్రజలపై చేసిన దాడులు, అరెస్టులు, చిత్రహింసలు, లూటీలు, సామూహిక హత్యలు, గృహ దహనాలు, అమానుషమైన వాకపల్లి, భల్లుగూడ వంటి అత్యాచారాలు, బూటకపు ఎన్‌కౌంటర్లను ప్రజలెప్పుడూ మరిచిపోలేదు. తమను దోపిడి, పీడనలకు గురిచేస్తూ, తమపై అణచివేత కొనసాగిస్తున్న ఈ దోపిడీ ప్రభుత్వాలకు, వారి కిరాయి హంతక పోలీసులకు వ్యతిరేకంగా మరింత వర్గ ఖసిని వారిలో నింపుకోవడమే కాకుండా, వాళ్ళ ప్రయోజనాల కోసం ప్రాణాలు అర్పించిన అమరులను వారు హృదయాలలో పదిలపరుచుకొన్నారు. పార్టీ, విప్లవోద్యమం లేకపోతే వాళ్ళ మనుగడే లేదనే సత్యాన్ని వాళు ్ళ గ్రహించారు. ఇంతటి చైతన్యవంతమైన ప్రజల ముందు ఎస్.పి శ్రీనివాస్, ఓ.ఎస్.డి దామోదర్‌లు 'మావోయిస్టులను తరిమికొట్టి, సమస్యల పరిష్కారానికి తమ వద్దకు రమ్మనమని' పిలవటం హాస్యాస్పదం కాక మరేమవుతుంది.

ఇంకా వీరు మతిచలించి మాట్లాడుతున్న విషయమేమిటంటే 'మావోయిస్టులు అంతరించినప్పుడే అన్ని ప్రాంతాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతాయని అంటున్నారు'. వీళ్ళిద్దరు ప్రజల రక్తమాంసాలతో సృష్టించిన పెద్ద పెద్ద భవంతులలో పెద్ద, పెద్ద చదువులు చదువుకొని, ప్రజలకు అభివృద్ధి పై 'మోసపూరిత వుపన్యాసాలు ఇస్తున్నారు'. ప్రజల కాలికింద భూమిని గుంజి, వారికి ఆధారం లేకుండా చేసి వాళ్ళిచ్చే బోళ్ళు, బొచ్చెలు, సోలార్ ప్లేట్లు, సైకిళ్ళు, బ్యాట్లు, కిట్లు వంటి వాటితో అభివృద్ధి జరుగుతుందా? ఇది మోసంకాక మరేమవుతుంది? ప్రస్తుతం మన్యంలో జరుగుతున్నదేమిటి? అభివృద్ధిని ఎవరు ఆటంక పరుస్తున్నారు. ఎవరు హింసను ప్రేరేపిస్తున్నారు? ఈ ప్రశ్నలన్నింటికి దోపిడి పాలక వర్గాలకు అమ్ముడుపోయి, నిజాయితీ కోల్పోయిన ఈ పోలీసు అధికారులు సమాధానం చెప్పలేరు.

నేడు మన్యం ఆదివాసి ప్రజానీకం మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాక్సైట్ గనుల పేరుతో ప్రజల జీవనాధారమైన అడవిని, కొండలను బహుళజాతి పరిశ్రమలకు, దళారి నిరంకుశ బూర్జువా వర్గంకి కట్టబెట్టాయి. వందలాది హెక్టార్ల అడవి భూమిని కాఫీ ప్లాంటేషన్‌ల పేరుతో ఆదివాసి ప్రజల నుండి గుంజుకొని, వాటి నుండి ఉత్పత్తి అయ్యే కాఫి విత్తనాలను కాఫీ పరిశ్రమలకు చౌకగా సరఫరా చేస్తున్నాయి. ఇంకా రకరకాల గనులు, క్వారీలు, పరిశ్రమలు, డ్యాంలు, కారిడార్ల పేరుతో అటవీ సంపదనంతా, ఈ దేశ పాలక వర్గాలు దోచుకోవడమే కాకుండా సామ్రాజ్యవాదులకు అప్పనంగా అప్పచెబ్తున్నారు. ఈ ఆకృత్యాలని, సంస్కరణల పేరుతోనూ, 'అభివృద్ధి' పేరుతోను కొనసాగిస్తూ లక్షలాది మంది ఆదివాసీలను విస్థాపితుల్ని చేస్తున్నారు. ప్రజల జీవనాన్ని , సంస్కృతిని, పర్యావరణాన్ని విధ్వంసమెనర్చే ఈ 'అభివృద్ధి' అంతా ఎవరికోసం, ఎందుకోసం అనే ప్రశ్నలు మనం వేసుకోవాలి. నేడు సామ్రాజ్యవాద ఆర్థిక, ద్రవ్య వ్యవస్థ

---

**(25 పేజీ తరువాయి)**

అంటే నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సకల సమస్యలకు కారణమైన అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థనూ, దాన్ని కాపాడుతున్న నిరంకుశ దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాలను, వారి యజమానులైన సామ్రాజ్యవాదులను ప్రజా యుద్ధంలో ఓడించి నూతన ప్రజాస్వామిక రాజ్యాన్ని (కార్మిక వర్గం నాయకత్వంలో నాలుగు విప్లవకర వర్గాల నియంతృత్వాన్ని) నిర్మించాలి. ఆ తదుపరి, సోషలిజం గుండా కమ్యూనిజం సాధించే వరకూ, అలుపెరగని పోరాటం చేపట్టాలి. ఈ లక్ష్య సాధనకు ఆటంకం కల్గించేందుకు ప్రజల మధ్య వైరుధ్యాలను సృష్టించే పాలక వర్గాల, పోలీసుల కుటిల పన్నాగాలను ఓడించాలనీ, వాటి యడల మరింత జాగరూకతతో వుండాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**పోలీసుల కుట్రల్ని, కుహకాల్ని పసిగట్టి ఓడించండి!**

**ప్రభుత్వ విభజించు-పాలించు విధానాన్ని ఒడిద్దాం!**

**ఆదివాసీ, ఆదివాసేతర పీడిత ప్రజల ఐక్యత వర్ధిల్లాలి!!**

**ఐక్యంగా ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను ఓడిద్దాం!**

విప్లవాభివందనాలతో,

ఈస్టు డివిజనల్ కమిటీ,

**సి.పి.ఐ (మావోయిస్టు).**

ప్రపంచ వ్యాపితంగా తీవ్రమైన సంక్షోభంలోకి కూరుకుపోయింది. ఈ సంక్షోభం నుండి బయటపడేందుకు సామ్రాజ్యవాదులు, వారి తైనాతీలైన నిరంకుశ దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాలు దేశ ఆర్థిక వనరులను, మానవ వనరులను బరితెగించి దోచుకొనేందుకు సిద్ధపడ్తున్నారు. ఈ దోపిడీకే 'సంస్కరణలు', 'అభివృద్ధి' అనే ముద్దు పేర్లు తగిలించారు. వీరు చెబ్తున్న ఈ 'అభివృద్ధి'ని వ్యతిరేకించే ప్రజానీకంపైన, విప్లవోద్యమం పైన ఫాసిస్టు అణచివేతకు పూనుకొంటున్నారు. ఈ వర్తమాన వాస్తవాలలో, మా పార్టీ ప్రజల వైపున, ప్రజల ప్రయోజనాల కోసం సర్వస్వం అంకితమై పోరాటం నిర్వహిస్తున్నది. ప్రజలకు జీవనాధారమైన జల్, జంగల్, జమీన్‌ల పై ప్రజల సర్వాధికారం కోసం పోరాడుతున్నది. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా వ్యవసాయాభివృద్ధి పునాదిగా ప్రజా అభివృద్ధి నమూనాను ప్రవేశపెట్టింది. ఈ హక్కులన్నీ సాధించుకొనేందుకూ, రక్షించుకొనేందుకు ప్రభుత్వ సాయుధ అణచివేతను, హింసను ఎదుర్కోవటం అనివార్యం కనుక ప్రజలను సాయుధుల్ని చేస్తున్నది.

పై వాస్తవాలని, ఎస్.పి శ్రీనివాస్, ఓ.ఎస్.డి దామోదర్‌లు ఇతర పోలీసు అధికారులు చూడ నిరాకరిస్తారు. వాళ్ళిప్పుడు దోపిడి పాలక వర్గాల సేవలో తలమునకలై వున్నారు. అందుకే ఈ పాలక వర్గాలు వాళ్ళని క్రూరమైన, అరాచక గుంపుగా తయారు చేసి ప్రజల పైకి వదిలారు. వాళ్ళు రూపొందించిన, 'గౌరవిస్తున్న' రాజ్యాంగం, చట్టాలు ఈ పోలీసు అధికారులకు వర్తించవు. వీళ్ళు హత్యలు (బూటకపు ఎన్‌కౌంటర్లు), అత్యాచారాలు, లూటీలు చేసినా వారిపై కేసులుండవు. విచారణ వుండదు. వీరు రాజ్యాంగానికి, చట్టానికి అతీతులు. పాలనా యంత్రాంగంలోని ఏ విభాగం పనైనా వీళ్ళే చేస్తారు. ప్రజల డబ్బును అడ్డూ అదుపు లేకుండా విచ్చలవిడిగా ఖర్చు చేసే 'స్వేచ్ఛ' వీళ్ళకు వుంటుంది. అందుకే ఈ పోలీసు వ్యవస్థ దోపిడి పాలక వర్గాల ప్రయోజనాలు కాపాడే లక్ష్యంతో పని చేసే సర్వ స్వతంత్ర్య గూండా గుంపుగా (గ్రేహౌండ్స్) తయారైంది.

దోపిడి వర్గాల ప్రయోజనాలకు పోలీసు వ్యవస్థ ఇంతగా అంకితం (కమిట్‌మెంట్) కావటం వల్లనే, వీరు ఎల్.ఐ.సి వ్యూహాన్ని బహుముఖ దాడి ఎత్తుగడలను బాగ ఔపోసన బట్టారు. ఈ వ్యూహం, ఎత్తుగడల సారమైన – అబద్ధాలు చెప్పడం, మోసం చేయడం, కుటిల పన్నాగాలను రచించటం, కుట్రలకు పాల్పడడం, కౄరమైన హంతక దాడులు చేయడం– వీరు ఒక కళగానే అభ్యసించారు.

ఈ మధ్య కోరుకొండలో జరిగిన జనమైత్రీ కార్యక్రమంలో ఎస్.పి.శ్రీనివాస్, 'మావోయిస్టులు, కాఫీ తోటల పోరాటంలో పాల్గొని కేసులు బనాయించబడిన 93 మంది ప్రజలను సంతలకు వెళ్ళవద్దనీ, వెళ్తే పోలీసులు అరెస్టు చేస్తారని భయపెడ్తూ వారి స్వేచ్ఛను హరిస్తున్నారని' మాట్లాడాడు. అంతే కాకుండా ప్రజలు స్వేచ్ఛగా జీవించాలని పిలుపునిస్తూ, మావోయిస్టులు చెప్పినట్లుగా 'మా పోలీసులు ప్రజలను అరెస్టు చేయరనీ' అయితే కేసులున్నవారు మాత్రం స్వచ్ఛందంగా లొంగిపోవాలనీ' మాట్లాడుతూ అతితెలివితేటలను ప్రదర్శించాడు. ఈయనే కాకుండా ఈ పోలీసు అధికారులంతా ఇటువంటి పాలక వర్గాల నీతిని బాగా వంటబట్టించుకొన్నారు. ఆయన చెబ్తున్నట్లుగా ప్రజలు లొంగిపోయిన తరువాత వారికి స్వేచ్ఛ ఎక్కడుంటుంది. అడవిపై హక్కు కల్గిన ఆదివాసీలు కాఫీ ప్లాంటేషన్ ఆక్రమించుకొంటే వారిపై అసలు కేసులు ఎందుకు పెట్టాలి? వాళ్ళెందుకు లొంగిపోవాలి. సంతలకు వెళ్తే పోలీసులు అరెస్టు చేస్తారని ప్రజలకు మావోయిస్టులు చెప్పటం అబద్ధం ఎట్లా అవుతుంది. అసలు ప్రజల స్వేచ్ఛను కాపాడుతున్నది ఎవరు? హరించివేస్తున్నది ఎవరు? ఇత్యాది విషయాలన్నీ ప్రజలు అర్థం చేసుకోలేరనే ఏలినవారి అహంభావాన్ని తలకెక్కించుకొన్న ఎస్.పి శ్రీనివాస్ ఊకదంపుడు వుపన్యాసాలను ప్రజల ముందు ఇచ్చాడు.

అసలు ఈ పోలీసు అధికారులు ప్రజల అభివృద్ధి, రక్షణ, స్వేచ్ఛ గురించి మాట్లాడటం కానీ, ప్రజలతో మైత్రి నెరిపేందుకు ప్రయత్నించడం గానీ, వారి దోపిడి వర్గాల అనుకూల హంతక స్వభావాన్ని మరుగుపరిచేందుకే. అసలు 1947 ఆగస్టు 15న జరిగిన అధికార మార్పిడిలోనే కుట్ర దాగి వున్నది. ఆరోజే ఈ దేశ పాలక వర్గాలైన నిరంకుశ దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాలు ప్రజల స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని సామ్రాజ్యవాదులకు పరాధీనం చేసారు. దేశ సంపదపై ప్రజలకు హక్కు లేకుండా చేసారు. రక్షణ మాట పక్కన బెట్టి ఈ దేశ దోపిడి పాలక వర్గాలు, వారి యజమానులైన సామ్రాజ్యవాదులు ప్రజలను భక్షణ కొనసాగిస్తూ వచ్చారు. అభివృద్ధి అంతా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుగుణంగా జరుగుతూ వచ్చింది. ఈ క్రమం 1991లో సామ్రాజ్యవాద సంస్కరణలు అమలులోకి వచ్చిన తరువాత మరింత వేగవంతం అయింది. ఈ పరిస్థితులలో నేడు భారత ప్రజానీకానికి తమ స్వేచ్ఛ, స్వాతంత్ర్యలతో పాటు ఆర్థిక స్వావలంబనను సంపాదించుకొనేందుకు సామ్రాజ్యవాదులకూ, వారి తీనాతీలైన భారత పాలక వర్గాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన చారిత్రక కర్తవ్యం ఏర్పడింది. ఈ చారిత్రక కర్తవ్యాన్ని ముందుకు తీసికెళ్ళేందుకు కార్మిక వర్గ పార్టీగా సి.పి.ఐ(మావోయిస్టు) నాయకత్వ బాధ్యతలను భుజస్కందాలపై వేసుకొన్నది. ఈ విషయాలిన్నంటినీ మరుగుపరిచి శ్రీనివాస్, దామోదర్‌లు చారిత్రక అజ్ఞానంతో 'మావోయిస్టులు పిలిచినా ప్రజలను వెళ్ళవద్దనీ, ప్రజలకు మేము రక్షణగా వుంటామనీ; మావోయిస్టులు ప్రజల స్వేచ్ఛను హరిస్తున్నారనీ, ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను కాపాడే ఛాంపియన్లు మేమేనని" అవాకులు, చవాకులు పేలుతున్నారు.

చివరికి బ్రిటీష్ వాడు అమలు జరిపిన 'విభజించు పాలించు సూత్రాన్ని కూడ ఈ 'పోలీసు ప్రబుద్ధులు వదలటం లేదు. గుత్తి కోయలు దండకారణ్యం నుండి వచ్చి స్థానిక ఆదివాసీల గొంతులు కోస్తున్నారనీ, ఈ మధ్య సాగులు సంఘటనను ఆసరా చేసుకొని పార్టీ అండతో కువ్వీలు, బగతలపై దాడి చేసారని అసత్య ప్రచారానికి పూనుకొన్నారు. మరోవైపు మావోయిస్టులు ప్రజలను చంపారని ప్రచారం చేస్తూ, ప్రజలను పార్టీకి దూరం చేయాలనే వల్లమాలిన ప్రయత్నాలకు దిగారు.

గత మూడు దశాబ్దాల నుండి మన్యంలోని వివిధ తెగల ప్రజలు కలిసికట్టుగా, ఆదివాసేతర భూస్వాములకు, ఆదివాసి తెగ పెత్తందారులకు, ఫారెస్టు అధికారులకు, పరిశ్రామాధిపతులకు, బడా కాంట్రాక్టర్లకు, ఈ దోపిడీ వర్గాలకు రక్షణ కల్పిస్తున్న రాజ్యానికి, ప్రత్యేకంగా సాయుధ బలగాలకు వ్యతిరేకంగా వీరోచిత సాయుధ పోరాటం చేపట్టి వేలాది ఎకరాల భూమినే కాకుండా, తమ జీవితావసరాలను, హక్కులను సాధించుకొన్నారు. అన్ని తెగలలోని పీడిత వర్గమంతా ఏకమై దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా గ్రామ స్థాయిలో ప్రత్యామ్నాయ రాజ్యాధికార నిర్మాణాలను ఏర్పరుచుకొన్నారు. ఇప్పటికీ మా పార్టీ నిర్వహిస్తున్న సాయుధ పోరాటం దేశంలోని అన్ని జాతులలోని, కులాలలోని, తెగలలోని విప్లవకర నాలుగు (కార్మికులు, రైతాంగం, పెటీ బూర్జువా, జాతీయ బూర్జువా) వర్గాల ఐక్యతా ప్రాతిపదికగానూ, ఈ ఐక్య సంఘటనకు కార్మిక, కర్షక మైత్రి పునాదిగాను కొనసాగుతున్నది. మరి సాగులు గ్రామంలో జరిగిందేమిటి? అక్కడ ముగ్గురు ప్రజలెందుకు చనిపోయారు. ఈ విషయాలు అర్థం కావాలంటే ఎల్.ఐ.సి వ్యూహంలో భాగంగా పోలీసులు అమలు చేస్తున్న కుటిల ఎత్తుగడలను అర్థం చేసుకోవల్సి వుంటుంది.

సాగులు గ్రామంలో బగతలు, కువ్వీలు కలిసి జీవిస్తున్నారు. అయితే ఆ గ్రామంలోని బగత పెత్తందారులైన శంకరావు, చిన్నయ్య పడాల్, గోపాల్‌లకు వ్యతిరేకంగా మా పార్టీ రెండు తెగలలోని పీడిత ప్రజలను ఐక్యం చేసి కొన్ని సమస్యలను పరిష్కరించింది. ఈ మధ్య కాలంలో మాకున్న పనులు వత్తిడి వల్ల ఆ గ్రామ సమస్యలను పట్టించుకోలేకపోయాము. దీన్ని ఆసరాగా చేసుకొని, పోలీసులు ఒక పథకం ప్రకారం శంకరావు, గోపాల్, చిన్నయ్య పడాల్‌ను ఆర్గనైజ్ చేసి, వారి ద్వారా బగతలకు, కువ్వీలకు మధ్య వైరుధ్యాలను పెంచారు. ఈ 'పెద్ద మనుషులు' పోలీసుల మద్దతు పొంది బగతలను తమ వైపు కూడగట్టుకొని అక్రమంగా సంపాదించిన– తమ భూమితో పాటు ఆధిపత్యాన్ని కాపాడుకొనే కుటిల పన్నాగాలకు పాల్పడ్డారు. ఈ క్రమంలోనే కువ్వి తెగ పెద్దను, ఒక మహిళతో అనుచితంగా వ్యవహరించాడని ఆరోపణ చేస్తూ కొట్టారు. ఈ పరిణామాలన్నీ లోతుగా పరిశీలించన మా సంఘం, మిలీషియా కామ్రేడ్స్ కాఫీ ప్లాంటేషన్ పోరాటంలో భాగంగా 14 గ్రామాల ప్రజలను పిలిచారు. ఈ సందర్భంగా సాగులు గ్రామ ప్రజలను కూడ పిలిచారు. ఇదే అదునుగా భావించిన ఈ పెద్దలు 'ఈ మీటింగులో కువ్వి తెగపెద్ద సాణును కొట్టిన విషయం ఎజండాలోకి వస్తుందనీ, కొట్టిన వారిపై సంఘం చర్య తీసుకొంటుందనీ, కనుక తిరగబడాలనీ" బగత ప్రజలందరిని రెచ్చగొట్టి, దాడి పథకాన్ని రూపొందించుకొని మీటింగుకు తీసుకొచ్చారు. ఈ కుట్రను అర్థం చేసుకోలేని సంఘ, మిలీషియా నాయకత్వం కాఫి ప్లాంటేషన్ పోరాట సమస్యలతో పాటు, సాగులులో సాణను కొట్టిన సంఘటనను కూడ ప్రస్తావించారు. ఇదే అదునుగా భావించిన, ఈ ముగ్గురు పెద్దలు, అనవసరంగా గలాట సృష్టించి, సంఘ నాయకత్వం పైన, మిలీషియా పైన తీవ్రమైన దాడి చేసారు. ఈ వుద్దేశపూరిత దాడికి అక్కడున్న 14 గ్రామాల ప్రజలు ప్రత్యక్ష సాక్షులు.

ఈ పరిస్థితిలోనే ఆత్మరక్షణార్థం మా సంఘ కార్యకర్తలు. మిలీషియా కామ్రేడ్స్‌తో పాటు వివిధ గ్రామాల ప్రజలు ప్రతిఘటించాల్సి వచ్చింది. ఈ ప్రతిఘటనలో ముగ్గురు సాగులు ప్రజలు చనిపోవటం మమ్మల్ని ఎంతో కలచి వేసింది. ఆత్మరక్షణార్థం చేసిన ప్రతిఘటనలో అదుపు తప్పామనీ, అటువంటి సందర్భాలలో కేవలం మన ఆత్మ రక్షణకు మాత్రమే ప్రాధాన్యత నివ్వాలనీ, ఎట్టి పరిస్థితులలోను ప్రజలకు నష్టం జరగకూడదనీ మనం నష్టపోయినా ఫరవాలేదనీ, ఇదే మన విధానమని, ఇందుకు భిన్నంగా మన ఆచరణ కొనసాగిందని సమీక్ష చేసి మా కార్యకర్తలకు చెప్పటమే కాకుండా, తప్పులకు బాధ్యులైన వారిపై సీరియస్ విమర్శ పెట్టాము. చనిపోయిన కుటుంబాలకు మా హృదయపూర్వక క్షమాపణలు చెప్పాము. వారికి ప్రజల నుండి తగినంత సహాయం చేయాలని కోరాము. ఈ సంఘటన ఆసరా చేసుకొని, 'ఆత్మరక్షణార్థం' పేరుతో హత్యలు చేసే పోలీసులకూ, ఆత్మ విమర్శ అనే పదంకు అర్థం తెలియని పోలీసులకూ ప్రజల పాలిటి భక్షకులుగా వున్న పోలీసులకూ మా పార్టీనీ, ప్రజా సంఘాలనూ, మిలీషియాను విమర్శించే నైతిక హక్కు లేదని తెలియ చేస్తున్నాం. ఈ సంఘటన ఆసరాగ, పోలీసులతో పాటు 'గుంటకాడి నక్కల్లా' వివిధ బూర్జువా, రివిజనిస్టు పార్టీలు రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బగతలకు, కువ్వీలకు మధ్య విభజన తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. వీరి కుటిల ప్రయత్నాలను తీవ్రంగా పరిగణించి తిప్పికొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. జరిగిన సంఘటనలో వాస్తవాలను సేకరించేందుకు, సంఘ సమావేశానికి హాజరైన 14 గ్రామాల ప్రజల అభిప్రాయాలతో పాటు, ఈ ప్రాంత రాజకీయ పరిణామాలను, అందులో ప్రభుత్వం, పోలీసుల పాత్రతో పాటు, మా పాత్రను కూడ పరిశీలించాలని ప్రజాస్వామికవాదులకు, హక్కుల సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నాం. దోపిడి వర్గ ప్రభుత్వాల ఆధిపత్యం కొనసాగుతున్నప్పుడు వాస్తవాలను పై, పై పరిశీలన వల్ల రాబట్టలేము. సంఘటనకు ముందు జరిగిన క్రమాన్నీ , ఆ క్రమంలో విరుద్ధ శక్తుల (ప్రజల, ప్రజా వ్యతిరేకుల) పాత్రనూ, అధ్యయనం చేయాలి. సంఘటనకు సాక్ష్యులుగా వున్న వివిధ గ్రామాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలి. అట్లా కాకుండా పై, పైన సర్వే చేస్తే, మీ నివేదికలు ప్రజలకు వ్యతిరేకంగా దోపిడి ప్రభుత్వాలకు అనుకూలంగా మారుతాయి.

ఇక చివరిగా ఈ పోలీసు నిరంకుశ ప్రభువులు, ప్రజలను, పార్టీ నాయకత్వాన్ని లొంగిపొమ్మని హుంకరిస్తున్నారు. వీళ్ళ అజ్ఞానానికి మరో సారి జోహార్లు తెలియ చేస్తూ, వర్గాలున్నంత కాలం వర్గ పోరాటం వుంటుందనీ, ఆ పోరాటాలకు నాయకత్వం వహించే వీరులు, వీరవనితలు పుడుతూనే వుంటారని తెలియ చేస్తున్నాం. ఎవరో కొద్దిమంది చేవ చచ్చి, ప్రాణ భీతితో మీ ముందు లొంగి పోవచ్చు కానీ, ఇక్కడి విప్లవ ప్రజానీకం వారికి నాయకత్వం వహిస్తున్న మా

పార్టీ 'లొంగుబాటుకంటే మరణం మేలు' అనే చారిత్రక పోరాట నియమాన్ని అనుసరిస్తూ విజయం వైపుగా పురోగమిస్తుందనే చారిత్రక సత్యాన్ని మీకు గుర్తు చేస్తున్నాం. ఇక్కడి మన్యం ప్రజలకు ఆ పోరాట వారసత్వం వుంది.

అయితే మీరూ, మీ రాజకీయ నాయకులు ప్రజలను తీవ్రమైన భయాందోళనలకు గురిచేసి కొద్ది మందిని సరెండర్లుగా చూపిస్తున్నారు. ఈ సంఘటనలను మీ విజయాలుగా చూపి చంకలెగురేస్తున్నారు. కానీ మీరు చూపుతున్న ఈ బూటకపు సరెండర్లను ప్రజలు అసహ్యంచుకొంటున్నారు. సరెండర్ అయిన వారి బలహీనతలను అర్థం చేసుకోవడమే కాకుండా, వారికి ధైర్యం చెప్పి, అండగా నిలిచి పోరాట స్రవంతిలోకి తెస్తున్నారు. గత 33 సంవత్సరాలుగా మీరు చూపుతున్న ప్రజల సరెండర్లన్నీ నిజమే అయితే ఇక్కడ పోరాటమే వుండేది కాదు. మీరు ప్రజల ఆకాంక్షలను చిదిమి వేయాలని ఎన్ని రకాల నిర్బంధ రూపాలను అమలు జరిపినా, ఈ దోపిడీ వ్యవస్థలో 'పోరాటం మాత్రమే సమస్యలకు పరిష్కారం' అనే సత్యాన్ని తెలుసుకొన్న ప్రజలు ఒక్కొక్క ఓటమి నుండి గుణ పాఠాలు తీసుకొంటూ గెలుపు దిశగా, వున్నత చైతన్యంతో, సరికొత్త అభివృద్ధికరమైన పోరాట రూపాలు తీసుకోక మానరు. గత చరిత్రంతా ఈ వాస్తవాన్నే 'రుజువు చేస్తూ వచ్చింది.

**ప్రియమైన ప్రజలారా,**

నేడు మన్యంలో జరుగుతున్న బాక్సైట్ వ్యతిరేక, కాఫి ప్లాంటేషన్ ఆక్రమణ పోరాటాలను దెబ్బతీసి, ఆ సంపదనంతా సామ్రాజ్యవాదులకు ధారదత్తం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయి. ఈ కుట్రను అమలు చేయడంలో భాగంగానే, దోపిడి వర్గాల సేవకులైన పోలీసులు ప్రజలపై పెద్ద ఎత్తున దమనకాండను అమలు జరుపుతూ మరో వైపు సంస్కరణల వంటి మోసపూరిత పద్ధతులు ముందుకు తెస్తున్నారు. ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు మీరు దోపిడీ పాలక వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పాలక పార్టీలను, వారు ముందుకు తెస్తున్న మత్తుమందులాంటి పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని తోసిపుచ్చాలి. ప్రజలపై అమానుషమైన హత్యాకాండను కొనసాగిస్తున్న సాయుధ హంతక పోలీసుమూకలను ఎదుర్కొనేందుకు మీరు సాయుధులు కావాలి. సామ్రాజ్యవాదుల నేతృత్వంలో, సంస్కరణల ముసుగులో, 'మరింత దోపిడి మరింత అణచివేత' పేరుతో ముందుకు వస్తున్న భారత పాలక వర్గాలను ఎదుర్కొనేందుకు 'మరింత సంఘటితీకరణ, మరింత సాయుధ ప్రతిఘటన' నినాదంతో పురోగమించాలి. 'ఈ చైతన్యంతోనే ప్రజా శతృవులైన ఈ పోలీసు అధికారులు 'దుష్టభావన'తో ముందుకు తెస్తున్న జనమైత్రి, సద్భావన సదస్సులను తిప్పికొట్టడంలో 'పారా హుషార్'గా వుండాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కోరుకొండ ప్రాంతంలో, పోలీసులు, రాజకీయ నాయకులు 'బలవంతపు సరెండర్ల పథకంలో భాగంగా 25 మంది సంఘ కార్యకర్తలనూ, మిలీషియా సభ్యులను సరుండర్లుగా చూపించడాన్ని, ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని, విజ్ఞప్తి చేస్తున్నాం.

**ఈస్ట్ డివిజన్ కమిటీ,**
**సి.పి.ఐ (మావోయిస్టు).**

---

## (20 పేజీ తరువాయి)

పట్టుకున్న సైనికుల రాజకీయ శిక్షణను తీవ్రపరచాలి. అదే సమయంలో పోరాట అనుభవం పొందిన కార్మికులను, రైతులను ఎంపిక చేసుకోవడానికి స్థానిక ప్రభుత్వాలకు స్వేచ్ఛ నివ్వాలి.ఆ విధంగా ప్రోత్సహించాలి. ఆవిధంగా, శుద్ధసైనిక దృక్పధాన్ని నిర్మాణ రీత్యా బలహీన పరచాలి. సంపూర్తిగా రద్దు చేయాలి.

3) ఎర్రసైన్యంలో పార్టీ సంస్థలను విమర్శించడానికి, పార్టీ సంస్థలను ప్రోత్సహించాలి. ప్రజారాజకీయ అధికార సంస్థలు ఎర్రసైన్యాన్ని కూడా విమర్శించే విధంగా ప్రోత్సహించాలి. తద్వారా ఎర్రసైన్యంలో పార్టీ సంస్థలను, ఆఫీసర్లను, సైనికులను, ప్రజల చేత ప్రభావితులను చెయ్యాలి.

4) పార్టీ సైనిక కార్యక్రమంపై శ్రద్ధ వహించి తీవ్రంగా చర్చించాలి. పార్టీ కార్యక్రమం సాధారణ సభ్యులు అమలు జరిపే ముందు, పార్టీలో చర్చించి, నిర్ణయించాలి.

5) ఎర్రసైన్యం కర్తవ్యాలను నిర్దేశిస్తూ స్పష్టమైన నియమ నిబంధనలను రూపొందించాలి. సైనిక, రాజకీయ విభాగాల మధ్య సంబంధాలను స్పష్టపరచాలి. ఎర్రసైన్యానికి, ప్రజలకు మధ్య ఉండవలసిన సంబంధాలను, సైనిక కమిటీల అధికారాలను, విధులను, సైనిక కమిటీలకు, సైనిక, రాజకీయ విభాగాలతో ఉండవలసిన సంబంధాలను స్పష్టపరచాలి.

**– మావో రచనలు, మొదటి సంపుటం నుంచి సేకరించినది.**

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వారి హంతక పోలీసు మూకలు, పెట్టుబడికి,కట్టుకథలకు పుట్టిన విష పుత్రికలైన ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా మా పార్టీ నాయకత్వం తీవ్ర అనారోగ్యానికి గురైందనీ, 'లొంగుబాట'లో వుందని చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించండి!

# ప్రభుత్వం బహుముఖ దాడిలో భాగంగా మా పార్టీపైనా, విప్లవోద్యమంపైన కొనసాగిస్తున్న మానసిక యుద్ధాన్ని ఓడించండి!

ఈ మధ్య ప్రభుత్వ ఇంటలిజెన్స్ (ఎస్.ఐ.బి) నుండి సంపాదించిన కీలకమైన సమాచారం పేరుతో టివి-9, ఎన్.టి.వి వంటి ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు, కొన్ని పత్రికలు మా పార్టీలో అగ్ర నేతల నుండి క్రింది కేడర్ దాకా తీవ్రమైన అనారోగ్యాలకు గురైనారనీ, పార్టీని నడిపించలేకపోతున్నారనీ, లొంగుబాట పట్టారనీ, అసత్య ప్రచారానికి పూనుకున్నాయి. ఇక ఎన్.టి.వి వారైతే అబద్ధాలు, అతిశయోక్తులు, అవాకులు, చవాకులతో ఒక ప్రత్యేక కథనాన్ని రూపొందించి ప్రదర్శించారు. వివిధ స్థాయిలలోని మా నాయకత్వ కామ్రేడ్ల పేర్లను ప్రస్థావిస్తూ, ఒక్కొక్కరికి ఏమేమి వ్యాధులున్నాయో ప్రకటించారు. ఈ రోగాలు నాయకత్వానికే కాకుండా క్రింది కార్యకర్తలకు కూడా అంటుకున్నాయనీ, పార్టీలో ఒకసారి రోగం వస్తే జీవితాంతం బాధపడవలసిందే అంటూ అతిశయోక్తులతో, రౌడీ భాషలో ఒక కట్టు కథను వినిపించారు. ఇక ఈ అనారోగ్యాలు ఎందుకు వస్తాయో వాళ్ళే సెలవిచ్చారు. ఎండనక, వాననక, చలి అనక తిరుగుతూ సరియైన సమయానికి సరియైన తిండి దొరకక, స్థావరాలు మారుస్తూ వుండటం వలన మావోయిస్టు నాయకులు రోగాలుపాలు పడుతున్నారని విశ్లేషించారు. ఇక ఈ రోగాల బారిన పడిన మావోయిస్టు నాయకులు మంచాన పడ్డారనీ, మంచానికి అతుక్కు పోయారనీ, షెల్టర్ నుండి బయటకు రాలేక పోతున్నారనీ, ఒక కిలోమీటర్ కూడ నడవలేకపోతున్నారనీ, కొందరు వుద్యమానికి దూరంగా వుంటున్నారనీ, తప్పుడు ప్రచారం చేపట్టి విప్లవ ప్రజా సంఘాలను, సానుభూతిపరులను గందరగోళపరిచేందుకు ఎన్.టి.వి ప్రయత్నించింది. ఈ దాడి మా పార్టీలోని నేతృత్వ కామ్రేడ్స్‌పైనా, ప్రధానంగా మా పార్టీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ గణపతి, కేంద్ర రీజనల్ బ్యూరో సెక్రెటరీ కామ్రేడ్ కటకం సుదర్శన్, కామ్రేడ్ రామకృష్ణలపై ఎక్కుపెట్టారు. ఎందుకంటే ఈ కామ్రేడ్స్ పార్టీలో వాళ్ళ బాధ్యతలకు అనుగుణంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ పార్టీ, పి.ఎల్.జి.ఎ శ్రేణుల, ప్రజల విశ్వాసాన్ని చూరగొనటమే కాకుండా, వుద్యమాన్ని పురోగమింప చేయడంలో వాళ్ళ వంతు బాధ్యతలను నిర్వహిస్తున్నారు. కనుకనే ఈ దోపిడీ ప్రభుత్వం వారి అనారోగ్యాలపై అబద్ధపు ప్రచారాన్ని కొనసాగిస్తూ, ప్రజలలో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించింది. అంతే కాకుండా వీరు వైద్యం సరిగా అందని పరిస్థితులలో వుద్యమానికి నాయకత్వం వహించలేకపోతున్నారనీ, కొద్ది మంది నాయకత్వం సరెండర్ అయ్యేందుకు రాజకీయ నాయకుల ద్వారా పోలీసులను సంప్రదిస్తున్నారని గోబెల్స్ ప్రచారానికి దిగింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వారి హంతక పోలీసుమూకలు, వారి మానస పుత్రికలైన ఎలక్ట్రానిక్, ప్రింటు మీడియాలు మా పార్టీపై చేపట్టిన ఈ దుష్ప్రచార క్యాంపెయిన్ (డిస్ ఇన్‌ఫర్మేషన్ క్యాంపెయిన్) వెనుక రాజకీయ దురుద్దేశం వుంది. ముఖ్యంగా ఈ దేశ పీడిత ప్రజల ఆకాంక్షలకు మా పార్టీ నిజమైన విప్లవ ప్రతినిధిగా వుంటూ, ప్రజలకు ముందుండి వారి విముక్తి పోరాటానికి నేతృత్వం వహిస్తున్నది. ప్రజలు కూడా ఈ విషయాన్ని గుర్తిస్తూ పార్టీ నాయకత్వంలో రోజు రోజుకూ మరింతగా సమీకృతులవుతున్నారు. ఈ పరిణామాన్ని సహించలేకనే ఈ దేశ దోపిడీ పాలక వర్గాలు, వారి హంతక పోలీసు మూకలు, మీడియా-త్రయం కలిసి ప్రజలను రాజకీయంగా గందరగోళపరిచే దురుద్దేశంతో పార్టీ నాయకత్వం అనారోగ్యానికి గురైందనీ, లొంగుబాటు బాట పట్టిందని అసత్య ప్రచారానికి పూనుకున్నాయి. ప్రభుత్వం మా పార్టీపై చేపట్టిన ఈ దుష్ప్రచార క్యాంపెయిన్‌ను వారు విప్లవోద్యమాన్ని నిర్మూలించేందుకు అమలు చేస్తున్న ఎల్.ఐ.సి వ్యూహంలో భాగంగా చూడాలి. నేడు భారత పాలక వర్గాలు సామ్రాజ్యవాదుల ప్రయోజనాలతో పాటు, తమ ప్రయోజనాలను నెరవేర్చుకునేందుకు ఆటంకంగా వున్న విప్లవోద్యమంతో పాటు జాతుల పోరాటాలను, ప్రజా పోరాటాలను అణచివేసేందుకు సామ్రాజ్యవాదుల నేతృత్వంలో ఎల్.ఐ.సి వ్యూహాన్ని అమలు చేస్తున్నాయి. ఈ వ్యూహంలో భాగంగా బహుముఖ దాడి ఎత్తుగడలను చేపట్టాయి. ఈ ఎత్తుగడలలో భాగంగా మానసిక యుద్ధాన్ని ఒక ముఖ్యమైన ఎత్తుగడగా చేపట్టి అమలు చేస్తున్నాయి.

ఇక అనారోగ్యాలు, లొంగుబాటుల విషయంలో మా పార్టీ వాస్తవ స్థితిని తెలుసుకుందాం. ముందుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసులు, మీడియా మా పార్టీపై చేస్తున్నది దుష్ప్రచారం అని మరోకసారి తెలియజేస్తున్నాం. అయితే ఒక విప్లవ పార్టీలో అనారోగ్యాలు, లొంగుబాటుల వంటి సమస్యలను అర్థం చేసుకోవాలంటే మరికొన్ని విషయాలను కూడా అర్థం చేసుకోవాలి. ముఖ్యంగా ప్రస్తుత సమాజంలో విప్లవ పార్టీల పుట్టుక, పెరుగుదలల

అనివార్యతనూ, అది నిర్వహించే కఠోరమైన వర్గ పోరాటాన్నీ, ఆ క్రమంలో ఎదురయ్యే అనేక సమస్యలనూ, అధిగమించేందుకు అది అనుసరించే చైతన్యపూర్వక పద్ధతులను తెలుసుకోవాలి.

ఎక్కడైనా ఒక్క విప్లవ పార్టీ పుట్టుక, పెరుగుదలకు అక్కడి సమాజంలోనే భౌతిక ప్రాతిపదిక వుంటుంది. మన దేశంలో కూడా ఇక్కడ వర్గ సమాజం భౌతిక వాస్తవికతలో నుండే మా పార్టీ పుట్టి, అభివృద్ధి చెందుతున్నది. అయితే ఏ విప్లవ పార్టీ అయినా ఎత్తుగడలపరంగా తీవ్రమైన తప్పులు చేసినప్పుడు వ్యూహాత్మక స్థాయిలో అది వెనకంజ వేస్తుంది. మా పార్టీ కూడా ఎత్తుగడలపరమైన తప్పులు చేయడం వలన నక్సల్బరీ, శ్రీకాకుళ వుద్యమాలు తీవ్రమైన సెట్ బ్యాక్‌కు గురైనాయి. ఇటువంటి వెనుకంజలు తాత్కాలికమైనవిగానే వుంటాయి. ఇంకా నిర్దిష్టంగా చెప్పుకోవాలంటే వర్గ సమాజం వున్నంతకాలం సాయుధ విప్లవాలు జరుగుతూనే వుంటాయి. అవి విజయవంతం అయ్యేంత వరకు పురోగమన, తిరోగమన బాటలో ప్రయాణం చేస్తూ వుంటాయి. ఈ సూత్రానికి అనుగుణంగానే నక్సల్బరీ, శ్రీకాకుళంలో వెనకంజ వేసిన విప్లవోద్యమం తిరిగి జగిత్యాలలో పునర్జీవం పొందింది. మరోవైపు బీహార్, బెంగాల్‌లో పనిచేసిన గత ఎం.సి.సి.ఐ, పి.యు పార్టీలలో అభివృద్ధి కూడా ఇదే క్రమాన్ని అనుసరించింది. సెప్టెంబర్ 2004న మా రెండు పార్టీలు (సి.పి.ఐ (ఎం.ఎల్) (పీపుల్స్ వార్), ఎం.సి.సి.ఐ) విలీనమై సి.పి.ఐ (మావోయిస్టు పార్టీ)గా ఆవిర్భవించాయి. ఈ పరిణామం ఈ దేశ పాలక వర్గాలను తీవ్ర ఆందోళనకు గురి చేసింది.

ఈ దేశంలో 'పార్లమెంటరీ ప్రజాస్వామ్యం' గానీ, ఈ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని భద్రంగా కాపాడుతున్న పాలక పార్టీలు, వారి ప్రభుత్వాలు కానీ దోపిడీ వర్గాల (నిరంకుశ దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాలు, వారి యజమానులైన సామ్రాజ్యవాదుల) ప్రయోజనాలను మాత్రమే కాపాడుతున్నాయి. మా పార్టీ పార్లమెంటరీ ముసుగులో వున్న ఈ దోపిడీ వర్గాల నియంతృత్వాన్ని కూల్చి, ప్రజల రాజకీయ అధికారాన్ని నెలకొల్పేందుకు సాయుధ వర్గ పోరాటాన్ని (ప్రజా యుద్ధాన్ని) నిర్వహిస్తున్నది. అందుకే ఈ దేశ పాలక వర్గాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. మా పార్టీ నిర్వహిస్తున్న ప్రజా యుద్ధం తమ భద్రతకు, అస్తిత్వానికి, తీవ్ర విఘాతంగా భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే దేశ ప్రధాని మన్‌మోహన్ సింగ్ మా పార్టీ ఆవిర్భావం, ఎదుగుదల "దేశ అంతర్గత భద్రతకు పెను ముప్పు" అని ప్రకటించాడు. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మా పార్టీపై గ్రీన్ హంట్ సైనిక, బహుముఖ దాడిని ప్రారంభించారు.

పై నేపథ్యంలోనే నేడు దేశంలో విప్లవ యుద్ధానికి, ప్రతిఘాతుక విప్లవ యుద్ధానికి, నడుమ వర్గ ఘర్షణ రోజు రోజుకు తీవ్రతరమవుతున్నది. ముఖ్యంగా సామ్రాజ్యవాదుల నేతృత్వంలో ఈ దేశ పాలక వర్గాలు మా పార్టీపైనా, విప్లవోద్యమంపైనా భారత ప్రజానీకంపైన ఎల్.ఐ.సి వ్యూహంలో భాగంగా సంపూర్ణ యుద్ధాన్ని (ఆల్ అవుట్ వార్) ప్రకటించారు. ఈ దాడిలో భాగంగా పోరాడే ప్రజలకు నాయకత్వం లేకుండా చేసేందుకు అనేక కుట్ర పద్ధతులు (కోవర్టులు, ఇన్‌ఫార్మర్లు, విష ప్రయోగం వంటి....) అనుసరించడం ద్వారా మా పార్టీ నాయకత్వాన్ని హత్య చేస్తున్నారు. మరోవైపు మా పార్టీ నాయకత్వ శ్రేణులు అనారోగ్య సమస్యలతో సతమతమౌతున్నారనీ, ప్రజలకు నాయకత్వం వహించలేకపోతున్నారనీ, లొంగుబాట పట్టారనీ, దుష్ప్రచారాన్ని చేస్తూ ప్రజల మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీసేందుకు మానసిక యుద్ధాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వం నేడు మా పార్టీపైనా, విప్లవ ప్రజానీకంపైన రుద్దిన ఈ అన్యాయపూరితమైన యుద్ధాన్ని, ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యంతో మా పార్టీ ఎదుర్కొంటున్నది. ఈ అన్యాయపూరిత యుద్ధాన్ని ఓడించేందుకు ప్రజలు నిర్వహిస్తున్న ప్రజా యుద్ధంలో పార్టీ ప్రజలకు ముందుండి నాయకత్వం వహిస్తున్నది. అయితే ఈ యుద్ధం అనేక కష్టాలు, నష్టాలతో కూడుకొని వుంటుందనీ, త్యాగాలను కోరుకుంటుందని మాకు తెలుసు. ఈ మార్గం ఎంత కష్టభూయిష్టమైనా, ఇంతకి మినహా మరో మార్గంలేదు. ఈ సత్యాన్ని వర్గ సమజ చరిత్ర ఇప్పటికే తేల్చి చెప్పింది. కనుక మానవ సమాజాన్ని పురోగమన దిశగా, ఊర్ధ్వముఖంగా తీసుకెళ్ళేందుకు, మేమెంచుకున్న, శాస్త్రీయమైన విప్లవకర మార్గంలో ఎదురయ్యే ఏ సమస్యనైనా, కష్టాన్నైనా హుందాగా స్వీకరించి బోల్షివిక్ పట్టుదలతో పరిష్కరించుకుంటాము. ఈ అనుభవాలను రష్యా, చైనాలతో పాటు విప్లవాలు విజయవంతం అయినా అనేక దేశాల విప్లవకర కమ్యూనిస్టు పార్టీలు పొందాయి. ఆయా దేశాల పాలక వర్గాలు కూడా విప్లవ నాయకత్వాన్ని నిర్మూలించేందుకు ప్రయత్నాలు చేయడంతో పాటు ప్రజల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కా.లెనిన్, కా.స్టాలిన్, కా.మావో, కా.హొచిమిన్ విప్లవ నాయకుల అనారోగ్యాలను గోరంతలు కొండంతలుగా చేసి దుష్ప్రచారాన్ని చేపట్టాయి. ప్రస్తుతం అమెరికన్ సామ్రాజ్యవాదులు కూడా వారికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజాస్వామిక, జాతుల, ప్రజా పోరాటాల నాయకులు అనారోగ్యానికి గురైనారని, చనిపోయినారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ కుటిల ఎత్తుగడలను భారత పాలక వర్గాలు నేడు మా పార్టీపై ప్రయోగిస్తున్నారు. మీడియాపై వారికున్న ఆధిపత్యాన్ని వుపయోగించుకొని మా పార్టీ కేంద్ర కమిటీ నుండి మొదలుకొని వివిధ స్థాయిల క్యాడర్లకు కొన్ని జబ్బులను వారే సృష్టించడం, కొన్ని అనారోగ్య సమస్యలను చిలువలు పలవలు చేసి చెప్పటం వంటి గోబెల్స్ పద్ధతుల్లో ప్రచారం చేస్తున్నారు.

ఇక గడిచిన మూడున్నర దశాబ్దాల విప్లవోద్యమ చరిత్రలో మా పార్టీకి చెందిన నాయకత్వ కామ్రేడ్స్‌తో పాటు మెరికల్లాంటి వివిధ స్థాయిల క్యాడర్లను ఈ ఫాసిస్టు ప్రభుత్వాలు కిరాతకంగా హత్య చేశాయి. అయినప్పటికీ మా పార్టీ ప్రజలపై ఆధారపడ్తూ, కా.లెనిన్ చెప్పిన "రహస్య కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ సూత్రాలను" దృఢంగా అమలు చేస్తూ వివిధ స్థాయిల నాయకత్వాన్ని రక్షించుకోగలిగింది. అంతే కాకుండా సాయుధ వ్యవసాయక విప్లవ పోరాటాన్ని తీవ్రతరం చేస్తూ ఆ పోరాటంలో భర్తీ అవుతున్న అనేకమందికి నాయకత్వ తర్ఫీదునిస్తూ

ఎదిగించుకుంటుంది. ఈ క్రమంలో శతృవు చేపట్టే అనేక నిర్మూలనా క్యాంపెయిన్లను తిప్పికొడుతూ, వివిధ స్థాయిల పార్టీ, పి.ఎల్.జి.ఎ నాయకత్వ క్యాడర్లను రక్షించుకోగలిగింది. అట్లా రక్షించుకోగలగటం వల్లనే మా పార్టీకి మూడు తరాల నాయత్వాన్ని ఏర్పరుచుకోగలిగాం. అంతేకాకుండా పైన చెప్పినట్లుగా కష్టభూయిష్టమైన విప్లవకర జీవితంలో ఎదురయ్యే అనేక అనారోగ్య సమస్యలను, వయసుతో పాటు వచ్చే పరిమితులను కర్తవ్య నిర్వహణకు ఆటంకం కాకుండా గొప్ప విప్లవ చైతన్యంతో మా పార్టీ నాయకత్వం అధిగమిస్తున్నది. ఇందుకు జైలులో తీవ్రమైన నిర్బంధాన్ని, అణచివేతను ఎదుర్కొంటున్న మా సీనియర్ కేంద్ర కమిటీ నాయకత్వ కామ్రేడ్స్ చైతన్యమే ఒక దృష్టాంతం. కా.బరుంద, కా.విజయ్‌దా, కా.చింతన్‌దా, కా.అంబర్‌దా, కా.భూపేష్‌దా, కా.పరేష్‌దా, కా.కోబడ్ గాంధీ వంటి కేంద్ర కమిటీ నాయకత్వంలో 70లకు దగ్గరపడిన వారు కొందరైతే, 70లు దాటిన వారు మరికొందరు వున్నారు. యింకా కా.షీలా దీదీ, కా.సుమిత్‌దా, కా.బి.ఆర్ వంటి సీనియర్ కామ్రేడ్స్ అనారోగ్య సమస్యలనెదుర్కుంటున్నారు. అయితే వారికున్న వయస్సు పరిమితులుగానీ, అనారోగ్య సమస్యలుగానీ వారి విప్లవ చైతన్యాన్ని మొద్దుబరచలేకపోతున్నాయి. వాళ్ళు జైళ్ళను పోరాట కేంద్రాలుగా మలచి బయట వున్న పార్టీకి, విప్లవ ప్రజానికానికి గొప్ప పోరాట స్ఫూర్తిని అందిస్తున్నారు. ఈ చైతన్యం సగటు మనిషికి సాధ్యం అయ్యేదికాదు. ప్రజల ప్రయోజనాలే సర్వస్వంగా భావించి, జీవించే విప్లవకారులకే సాధ్యం. యిక ఈ ప్రభుత్వ మీడియా ప్రచారం చేస్తున్నట్లు ఫీల్డులో పని చేస్తున్న సీనియర్ నాయకత్వ కామ్రేడ్స్ ఎవరూ మంచానికి అతుక్కొని లేరు. నడవలేని వారుగానీ, షెల్టర్‌లకు పరిమితమైనవారుగానీ, వుద్యమ కార్యాచరణకు దూరంగా వుంటున్న వారుగానీ, నాయకత్వ కామ్రేడ్స్‌లో ఎవరూ లేరు. యింకా వాస్తవం చెప్పాలంటే కష్టభూయిష్టమైన చీకటి రహదారుల్లో గంటలు తరబడి టార్చిలైటు వెలుగు లేకుండా నడవగలిగే శక్తి మా నాయకత్వానికి వుంది. ప్రతీరోజు సుమారుగా 5,6 గంటలు చీకటి రాత్రులలో నడుస్తుంటారు. నడక అనంతరం అలసట లేకుండా గంటల తరబడి అధ్యయనంతోపాటు ప్రజలను విప్లవోద్యమంలోకి సమీకరించేందుకు రాజకీయ, నిర్మాణ, మిలటరీ, సాంస్కృతిక కర్తవ్యాలపై కేంద్రీకరిస్తుంటారు. ఒకవైపున ఈ పనులన్నింటినీ నిర్వహిస్తూనే, మరోవైపు ఈ ఫాసిస్టు ప్రభుత్వం మా పార్టీనీ, పి.ఎల్.జి.ఎను నిర్మూలించేందుకు తలపెడ్తున్న ఫాసిస్టు దాడులను ధీటుగా ఎదుర్కునేందుకు పి.ఎల్.జి.ఎ బలగాలకు ప్రత్యక్షంగా నేతృత్వం వహిస్తుంటారు. మాఈ కర్తవ్య నిర్వహణలో ప్రజలు మాకు ప్రేమగా, బాధ్యతగా ఆహార పదార్థాలను అందిస్తుంటారు. అంతేగానీ ఈ ప్రభుత్వ మీడియా చెపుతున్నట్లు తిండి దొరకని పరిస్థితి ఎప్పుడూ వుండదు. అయితే పీడిత రైతాంగం వారు తినే సాధారణ భోజనాన్నే మాకు యిస్తారు. ప్రజలతో మాకున్న ఈ సజీవ సంబంధమే మా పార్టీ, పి.ఎల్.జి.ఎ రాజకీయ దృఢత్వాన్ని పెంచుతున్నది. ప్రభుత్వ సాయుధ బలగాలతో పోరాడి మట్టుబెట్టే శక్తినిస్తున్నది. యింకా సూటిగా చెప్పాలంటే సాధారణంగా వచ్చే జబ్బులు, ధీర్ఘకాలిక వ్యాధులు, వయసు పరిమితులు సైతం మా కార్యాచరణకు, పరిమితులు విధించలేక పోతున్నాయి. మేకొకసారి ప్రజల ప్రయోజనాలకు మా జీవితాలను అంకితం చేసిన తర్వాత, మా ఆరోగ్యాలను కాపాడుకోవడం కూడా మాకు ఒక సామాజిక బాధ్యతే. అందుకే దుర్వ్యసనాలకు, అరాచకపు జీవితానికి యిక్కడ తావుండదు. అంతే కాకుండా పార్టీ, పి.ఎల్.జి.ఎ శ్రేణుల ఆరోగ్యానికి ప్రజలూ, ప్రజల ఆరోగ్యానికి పార్టీ, పి.ఎల్.జి.ఎ శ్రేణులు పరస్పరం బాధ్యత పడుతుంటారు. మరోవైపు ఎంతోమంది ప్రజా డాక్టర్లు ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి వారి వంతు బాధ్యతగా పార్టీకి, పి.ఎల్.జి.ఎకి, ప్రజలకు వైద్య సేవలందిస్తుంటారు. ఈ విషయాలన్నింటినీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వుద్దేశ్యపూర్వకంగానే మరుగు పరుస్తున్నాయి. పైగా దుష్ప్రచారాన్ని ఒక ఒక కళగా అభ్యసించిన హంతక పోలీసు మూకలు, మీడియా ఇటువంటి దుష్ప్రచారాన్ని చేపట్టాయి.

ఇక చివరిగా మేము చెప్పదలుచుకున్నదేమిటంటే నేడు అనారోగ్యాలతో పాటు అనేక సమస్యలు ఈ సమాజ సృష్టిగా వున్నాయి. ఈ సమాజంలో భాగంగా వున్న మేము అనారోగ్యాలకు అతీతులమేమీ కాము. పైగా మాకు అప్పుడప్పుడు అనారోగ్య మరణాలు కూడా సంభవిస్తున్నాయి. ఈ మరణాలను తగ్గించుకునేందుకూ, నివారించుకునేందుకు కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, ఈ దుర్మార్గమైన దోపిడీ ప్రభుత్వం అమలు జరుపుతున్న ఫాసిస్టు నిర్బందంలో కొంతమంది కామ్రేడ్స్‌ను కోల్పోవలసి వస్తున్నది. ఈ అసహజ, అనారోగ్య మరణాలు, పార్టీ, పి.ఎల్.జి.ఎ శ్రేణుల్లోనే కాకుండా సాధారణ పీడిత ప్రజానీకంలో ఇంకా ఎక్కువ జరుగుతున్నాయి. నేడు దేశంలో పీడిత ప్రజానీకం అనారోగ్య సమస్యలే కాకుండా ఆకలి, అధిక ధరలు, అత్యాచారాలు, అవినీతి, నిరుద్యోగం, దోపిడీ, పీడనలు వంటి అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ సమస్యలన్నింటికీ ప్రస్తుత ఈ అర్థవలస, అర్థ భూస్వామ్య వ్యవస్థే కారణంగా వుంది. అందుకే ఈ వ్యవస్థను కూలదోసి నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించేందుకు మా పార్టీ ప్రజలతో మమేకమై వారికి నాయకత్వం వహిస్తున్నది. ఈ మహత్తర రాజకీయ లక్ష్యాన్ని చేపట్టిన మా పార్టీ అనారోగ్య సమస్యలతో కుదేలవుతున్నదనటం గానీ, లొంగుబాటలో వుందని చెప్పడంగానీ హాస్యాస్పదం అవుతుంది. కొద్ది మంది పార్టీ, పి.ఎల్.జి.ఎలో పని చేసిన వారు అనారోగ్యాలు, ఇతర సమస్యలను కారణంగా చూపి లొంగిపోయారు. వారు లొంగిపోవటానికి రాజకీయ బలహీనతలే కారణం తప్ప అనారోగ్యం, ఇతర సమస్యలు ఎంత మాత్రము కారణం కాదు. నిజమైన విప్లవ కారులెవరూ ఆఖరి శ్వాస విడిచే వరకు లొంగిపోరు. అనారోగ్యంతో వచ్చే మరణమైనా, ప్రజల సమక్షంలో, ప్రజల కోసమే పొందుతారు. నేడు ప్రభుత్వం విప్లవోద్యమంపై ఎక్కు పెట్టిన దాడిలో ఎంతో మంది వీర పి.ఎల్.జి.ఎ యోధులు తీవ్రంగా క్షతగాత్రులైనారు. కొన్ని అవయవాలు పోగొట్టుకున్న వారు కూడా వున్నారు. వారెవరూ శత్రువు ముందు లొంగిపోలేదు. వారు ప్రజల ప్రేమాభిమానాలు చూరగొంటూ,

వారికేర్పడిన పరిమితులలోనే విప్లవ కార్యాచరణను కొనసాగిస్తున్నారు. విప్లవంలో పని చేసే ఎవరికైనా వారే ఆదర్శం. విప్లవ తత్వం నశించి, చేవ చచ్చి, స్వార్థంతో శత్రువు పాదాల చెంత మోకరిల్లిన దిగజారుడుగాళ్ళు కాదు. నేడు మా పార్టీ కామ్రేడ్ లెనిన్ చెప్పిన "కార్మిక వర్గ దృఢ సంకల్పమంటే, లొంగుబాటు కంటే మరణం మేలు అనే చారిత్రక పోరాట నియమానికి అచంచలంగా అంకితమవటమనీ, అది మాత్రమే నిర్ణయాత్మక విజయ సాధనకు దోహదపడుతుందనే" సూక్తికీ దృఢంగా అంటిపెట్టుకుంటుందని తెలియజేస్తున్నాం. ప్రజలకు హామీ ఇస్తున్నాం.

ప్రియమైన ప్రజలారా!

ప్రపంచ దోపిడీదారులైన సామ్రాజ్యవాదులు నేడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోయారు. ఈ సంక్షోభం నుండి బయట పడేందుకు ప్రపంచీకరణను వేగవంతం చేస్తున్నారు. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ అంటే ప్రపంచ ప్రజలను హద్దు, అదుపులేని దోపిడీకి గురి చేయడమే. ఈ దోపిడీని సంస్కరణలు, అభివృద్ధి అనే వాటి ముసుగులో కొనసాగిస్తున్నారు. ఈ దోపిడీకి వివిధ దేశాలలోని దళారీ పాలకులు వత్తాసు పలకడమే కాకుండా, దోపిడీలో భాగస్వాములవుతున్నారు. మన దేశంలో కూడా ఇదే పరిస్థితి నెలకొని వుంది. అయితే ఈ దోపిడీని ఇక్కడ విప్లవోద్యమంతో పాటు వివిధ సెక్షన్ల ప్రజానీకం వ్యతిరేకిస్తున్నారు. మిలిటెంట్‌గా ప్రతిఘటిస్తున్నారు. ఈ ప్రతిఘటనను అణచివేసేందుకు భారత పాలక వర్గాలు ఎల్.ఐ.సి వ్యూహంలో భాగంగా గ్రీన్ హంట్ సైనిక, బహుముఖ దాడిని ప్రారంభించారు. ఈ దాడి లక్ష్యం ప్రజలను మరింతగా దోపిడీ చేయడంతో పాటు అణచివేయడమే. ఈ బహుముఖ దాడిలో భాగంగానే పార్టీ నాయకత్వం అనారోగ్యానికి గురై నాయకత్వం వహించలేకపోతుందనే తప్పుడు ప్రచారంతో మానసిక యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు తిప్పి కొట్టాలి. అదే సందర్భంగా అనారోగ్యాలు వంటి అన్ని సమస్యలు ఈ సమాజ సృష్టేనని అర్థం చేసుకోవాలి. ఈ సమస్యలకు సరెండర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిష్కారం కాదు. అనారోగ్యంతో పాటు అన్ని సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజా యుద్ధాన్ని తీవ్రతరం చేయాలి. నిరంకుశ దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాలను అధికారం నుండి సాయుధంగా కూలదోసి నూతన ప్రజాస్వామిక వ్యవస్థను ఏర్పరిచేందుకు మరింత తీవ్రంగా కృషి చేయాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం.

ప్రతాప్,
అధికార ప్రతినిధి,
కేంద్ర రీజనల్ బ్యూరో
భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు).

---

**'ఏమి చేయాలి?' అనే తన రచనలో లెనిన్ ఇలా రాశారు: "...... ఏదైనా ఒకదాన్నే ఎంచుకోవాలి : బూర్జువా భావజాలంగానీ, సోషలిస్టు భావజాలంగానీ. మధ్యేమార్గం ఏదీలేదు. (ఎందుకంటే మానవాళి 'మూడో' భావజాలాన్ని సృష్టించలేదు). అంతేకాక వర్గవైషమ్యాలతో అల్లకల్లోలమైన సమాజంలో వర్గాలకు సంబంధం లేని లేక వర్గాలకు అతీతమైన భావజాలం ఏదీ వుండదు. అందుకని ఏ మాత్రంగానైనా సోషలిస్టు భావజాలాన్ని తక్కువ చేయటం అంటే, ఏ కొద్దిగానైనా పక్కకు పోవటం అంటే బూర్జువా భావజాలాన్ని బలోపేతం చేయడమే అవుతుంది."**

**కరపత్రం**

# ఫిలిప్పైన్ దేశ ప్రజలపై బెనిగ్నో అక్వినో ఫాసిస్టు ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఒప్లాన్ బయానిహాన్' సైనిక దాడి క్యాంపియన్‌ను వ్యతిరేకించండి! విజయ పథంలో పురోగమిస్తున్న ఫిలిపినో విప్లవోద్యమానికి జేజేలు! 2013 ఏప్రిల్ 22 నుండి 28 వరకు ఫిలిపినో విప్లవానికి సంఘీభావ వారాన్ని పాటించండి.

ప్రియమైన ప్రజలారా!

ఫిలిప్పైన్స్ దేశం ఆగ్నేయాసియాలో 3 లక్షల చ.కి.మీ వైశాల్యంతో, సుమారు తొమ్మిదిన్నర కోట్ల జనాభాతో కూడిన ఒక చిన్న దేశం. ఈ దేశం 7,100 దీవులుగా విడిపోయి వుండటం దీని ప్రత్యేకత. ఇక్కడ క్రిష్టియన్, ముస్లిం మతాలు ప్రధానంగా వున్నప్పటికీ, క్రిష్టియన్ ప్రజలు అధిక సంఖ్యలో వుండటం వలన అన్ని రంగాలలోనూ క్రిష్టియన్ మతందే పై చేయిగా వుంటుంది. ఇక్కడి ముస్లిం ప్రజలను 'మోరో'లనీ, మోరో ముస్లింలని పిలుస్తారు. అంతే కాకుండా ఇక్కడి ప్రజలు భాషాపరంగా అనేక మైనారిటీ గ్రూపులుగా విడిపోయి వున్నారు.

ఈ దేశం ఒక శతాబ్దం క్రితమే అమెరికా జోక్యంతో అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థగా మారి గిడసబారిపోయింది. ఫలితంగా ఇక్కడి ప్రజలపై అమెరికా సామ్రాజ్యవాదుల ప్రత్యక్ష దోపిడి, పీడనలు కొనసాగుతున్నాయి. అమెరికా ఈ దేశంలో మిలిటరీ బేస్‌లను ఏర్పర్చుకొని తిష్టవేసింది. ఈ దేశానికి వున్న అర్ధ వలస, అర్ధ భూస్వామ్య స్వభావం వల్ల మెజారిటి ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడతారు. కానీ భూ సంస్కరణలు అమలుకాకపోవటం వలన మెజారిటీ భూమి భూస్వాముల కబ్జాలోనే వుంది. మెజారిటీ రైతాంగానికి దున్నేందుకు భూమిలేదు. కనుక ఈ దేశంలో సామాజిక మార్పు జరగాలంటే వ్యవసాయ విప్లవం యిరుసుగా కల్గిన నూతన ప్రజాస్వామిక విప్లవం జరగటం మాత్రమే శరణ్యమని ఇక్కడి కమ్యూనిస్టు పార్టీ నిర్ధారించింది. ఈ దేశంలో పాలక వర్గాలైన దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాలు అమెరికా సామ్రాజ్యవాదుల ప్రాపకంతో పెరగటం వలన పారిశ్రామికాభివృద్ధి కుంటుపడింది. దేశ ఆర్థిక వ్యవస్థ సామ్రాజ్యవాదుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడటం వలన స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం అనే పదాలకు అర్థం లేకుండాపోయింది. ముఖ్యంగా సామ్రాజ్యవాద గ్లోబలీకరణతో దేశం అమెరికన్ సామ్రాజ్యవాదుల, ఐ.ఎం.ఎఫ్, ప్రపంచబ్యాంకు కబంద హస్తాలలో ఇరుక్కుపోయింది. దీనికి తోడు నేడు ప్రపంచంలో నెలకొని వున్న ఆర్థిక, ద్రవ్య సంక్షోభం ఫిలిప్పైన్స్ ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చడమే కాకుండా, అవినీతి, కుంబకోణాలు, హింస వంటి అనేక రుగ్మతలు తలెత్తి పాలక వర్గాల దిగజారుడుతనాన్ని మరింతగా బహిర్గతపరుస్తున్నది.

ఈ పరిస్థితిని ఎదుర్కొంటూ, దేశంలో ఫిలిఫినో కమ్యూనిస్టు పార్టీ, (సి.పి.పి), నూతన ప్రజా సైన్యం (ఎన్.పి.ఎ), నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎన్.డి.ఎఫ్)లు ప్రజలకు అండగా నిలిచాయి. విదేశీ కార్పోరేషన్లు కలప వ్యాపారం, చేపల వేట, ఓపెన్ క్యాస్టింగ్స్, గనుల తవ్వకాల ద్వారా దేశ సహజ సంపదను దోపిడి చేయడమే కాకుండా, పర్యావరణానికి శాశ్వతంగా నష్టాన్ని కల్గించడాన్ని నిరోధించాయి. గ్రామీణ ప్రాంతంలో లక్షలాది మంది రైతాంగాన్ని కదిలించి వేలాది ఎకరాల భూస్వాముల భూములను ఆక్రమించి, వ్యవసాయ విప్లవ కార్యక్రమాన్ని పురోగమింప చేసాయి. దేశంలోని దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ పోరాటాలలో కదులుతున్న ప్రజానీకాన్ని ప్రజా సంఘాలలోనూ, మిలీషియాలోనూ, రాజ్యాధికార కమిటీలలోను సంఘటితపరిచాయి. గతం నుండీ 'దేశంలో అనేక అభివృద్ధి నిరోధక దోపిడి పాలక ప్రభుత్వాలు అనుసరించిన అనేక అణచివేత క్యాంపియన్లను తిప్పికొడ్తూ విప్లవోద్యమం బలపడటమే కాకుండా దేశ వ్యాపితంగా విస్తరించింది. దేశంలో వున్న 70 ప్రావిన్స్‌లలో 100కు పైగా గెరిల్లా ఫ్రంటులు ఏర్పడ్డాయి. సగానికి పైగా పట్టణాలు, నగరాలలో లక్షలాది మంది ప్రజలు సంఘటితమయ్యారు. పార్టీ

నాయకత్వంలో ఏర్పడిన నూతన ప్రజా సైన్యం సంఖ్యలో 20 వేలకు మించిపోయి వీరోచితమైన దాడులతో ప్రభుత్వానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. మరోవైపు ప్రభుత్వం, అనుసరిస్తున్న జాతి వ్యతిరేక, ప్రజా వ్యతిరేక, సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా మైనారిటి గ్రూపులు, మోరో ముస్లిం మిలిటెంట్ సంస్థలు తమ ప్రతిఘటనను తీవ్రతరం చేస్తున్నారు. దేశంలోని విప్లవ కమ్యూనిస్టు పార్టీ (సి.పి.పి) కి ఈ సంస్థలకు మధ్య సంబంధాలు ఏర్పడి అవి బలపడ్తున్నాయి.

రోజు రోజుకు తీవ్రతరమవుతున్న ప్రజల మిలిటెంట్ ప్రతిఘటనకు బెంబేలెత్తిన అమెరికన్ సామ్రాజ్యవాదులు, వారి తొత్తులు ఫిలిపినో విప్లవోద్యమాన్నీ, ప్రజలను క్రూరంగా అణచివేసే లక్ష్యంతో అమెరికా కౌంటర్ ఇన్‌సర్జన్సీ గైడ్‌ను అనుసరిస్తూ మరో విస్తృత బహుముఖదాడి, సంపూర్ణ విప్లవ ప్రతిఘాతుక యుద్ధం అయిన 'ఒప్లాన్ బయానిహాన్'కు పూనుకొన్నారు.

ఇది మన దేశంలో పాలక వర్గాలు అనుకరిస్తున్న 'గ్రీన్ హంటుకు' నకలు వంటిదే. ఈ సైనిక ఆపరేషన్‌కు శాంతి ముసుగు తగిలించి అనేక కుట్రపూరిత పద్ధతులు అనుసరిస్తున్నారు. బెనిగ్నో అక్వినో ప్రభుత్వం సైనిక–పోలీసు, పార యంత్రాంగాలను కేంద్రీకరించి గ్రామీణ ప్రాంతాలలో పార్టీని, ప్రజా సైన్యాన్ని ధ్వంసం చేసేందుకు దానికి ప్రజా పునాది, ప్రజల మద్దతు లేకుండా చేసేందుకు వుద్యమ ప్రాంతంలో పెద్ద ఎత్తున 'వెతుకు–బీభత్సం' ఆపరేషన్లు కొనసాగిస్తున్నది. ముఖ్యంగా అపహరణలు, చిత్రహింసలు, హత్యలు, ఇన్‌ఫార్మర్లుగా మారే విధంగా ఒత్తిడి చేయడం, నిఘా పెట్టడం, విప్లవ ప్రతిఘాతుక సంస్థలలో చర్పించడం ద్వారా తెల్ల బీభత్సాన్ని సృష్టిస్తున్నది. విస్థాపిత సమస్యకు వ్యతిరేకంగా పోరాడుతున్న 'లుమడ్' మైనారిటీ ప్రజలపైనా, మోరో విమోచనా సంస్థపైనా తీవ్రమైన దాడులు చేస్తున్నది. వారి నాయకులను హత్యగావిస్తున్నది. ఈ దాడులన్నీ అమెరికా మిలిటరీ అధికారుల పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ప్రభుత్వం చేపట్టిన ఈ క్యాంపియన్‌లో సాయుధ అణచివేత కేంద్రంగా సంస్కరణలు, దుష్ప్రచారం (మానసిక యుద్ధం) కొనసాగుతున్నాయి. గత రెండేళ్ళ కాలంలో 'ఒప్లాన్ బయానిహాన్‌లో' భాగంగా సైనికులు 114 మందిని హత్యగావించారు. 127 మందిపై హత్య ప్రయత్నం చేసారు. డజన్ల మందిని చిత్రహింసలకు గురి చేసారు. 12 మందిని మాయం చేసారు. ముఖ్యంగా స్త్రీలను, పిల్లలను ఊచకోత కోసారు.

ఇంతటి తీవ్ర అణచివేతలో సైతం ఫిలిపినో కమ్యూనిస్టు పార్టీ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రజా యుద్ధాన్ని వున్నత స్థాయికి తీసికెళ్ళేందుకు ప్రజలనూ, నూతన ప్రజా సైన్యాన్ని సమాయత్తపరుస్తున్నది. ఇందుకనుగుణంగా రానున్న 5 సంవత్సరాలలో ప్రజా యుద్ధాన్ని వ్యూహాత్మక ప్రతిష్టంబన దశకు చేర్చాలని నిర్దేశించుకొన్నది. ఈ లక్ష్యానికి అనుగుణంగానే అమెరికన్ సామ్రాజ్యవాదులకూ, బెనిగ్నో అక్వినో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న లక్షలాది మంది ప్రజలనూ, మైనారిటి సంస్థలను, మోరో విమోచనా సంఘటనను ఐక్యం చేసేందుకూ, నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ (వ్యూహాత్మక ఐక్య సంఘటన)ను విస్తృతపరిచేందుకు కృషి చేస్తున్నది.

ప్రియమైన ప్రజలారా!

ఫిలిప్పైన్స్‌లో కార్మిక వర్గ పార్టీ (సి.పి.పి) నాయకత్వంలో జరుగుతున్న పోరాటం కేవలం ఫిలిప్పైన్ విముక్తి కోసమే కాదు. ఆ పోరాటం సామ్రాజ్యవాదులనూ, వారి తైనాతీలను సమూలంగా నాశనం చేసే ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా జరుగుతున్నది. కనుక వారి పోరాటానికి మనం సంపూర్ణ మద్దతునూ, సంఘీభావాలను తెలియ చేయాలి. అమెరికా సామ్రాజ్యవాదులు వారి తొత్తు ప్రభుత్వం బెనిగ్నో అక్వినో ప్రజలపై చేపట్టిన విప్లవ ప్రతిఘాతుక 'ఒప్లాన్ బయానీహాన్' క్యాంపియన్‌ను వ్యతిరేకించండి! ఫిలిప్పైన్స్‌లో అమెరికా 'మిలిటరీ బేసులన్నింటినీ' ఎత్తివేయాలనీ డిమాండ్ చేయండి! అమెరికా మద్దతుతో తొత్తు బెనిగ్నో అక్వినో ప్రభుత్వం ప్రజలపై సాగిస్తున్న అన్యాయపు యుద్ధాన్ని తక్షణం నిలిపి వేయాలని డిమాండ్ చేయండి! ప్రజలపై సైన్యం, పారా మిలిటరీ, పోలీసు దాడులు నిలిపివేయాలనీ, వీటిని వుద్యమ ప్రాంతాల నుండి వెనక్కుతీసికెళ్ళాలనీ డిమాండ్ చేయండి. ఫిలిప్పైన్స్ జైళ్ళలో వున్న రాజకీయ ఖైదీలందరినీ తక్షణమే, బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేయండి. దేశాన్ని సామ్రాజ్యవాదులకు, ప్రత్యేకించి అమెరికన్ సామ్రాజ్యవాదులకు, బహుళజాతి కార్పోరేట్ కంపెనీలకు తాకట్టుపెడ్తున్న బెనిగ్నో అక్వినో ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా సాగుతున్న ఫిలిప్పినో విప్లవానికి మద్దతు తెలియచేయండి.

గ్రీన్ హంటు మాదిరిగానే 'ఒప్లాన్ బయానిహాన్' కూడ అంతటి క్రూరమైనది. అయినా అవి తప్పక ఓడిపోయి తీరుతాయి. ఇప్పటికే మన రెండు దేశాల విప్లవ ప్రజానీకంకు ఇటువంటి దుర్మార్గమైన మిలిటరీ క్యాంపియన్లను ఓడించిన చరిత్ర వుంది. కనుక ఏప్రిల్ 22 నుండి 28 వరకు పోరాడుతున్న ఫిలిప్పైన్ ప్రజానీకంకు సంఘీభావం తెలిపే కార్యక్రమాలను వివిధ పద్ధతుల ద్వారా చేపట్టండి.

. ఫిలిప్పైన్ కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి.
. ఎన్.పి.ఎ వర్ధిల్లాలి.
. ఎన్.డి.ఎఫ్ వర్ధిల్లాలి.
. ఒప్లాన్ బయానిహాన్ నశించాలి.
. ఫిలిప్పైన్స్ నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి.
. మార్క్సిజం–లెనినిజం–మావోయిజం వర్ధిల్లాలి.
. సామ్రాజ్యవాదం నశించాలి.
. ప్రపంచ సోషలిస్టు విప్లవం వర్ధిల్లాలి.
. కార్మిక వర్గ అంతర్జాతీయత వర్ధిల్లాలి.

**ఏ.ఓ.బి స్పెషల్ జోనల్ కమిటి,**
**సి.పి.ఐ (మావోయిస్టు) పార్టీ.**

# స్వాతంత్ర్యోద్యమంలో అశువులు బాసిన కామ్రేడ్ జతిన్ దా విప్లవ స్ఫూర్తితో సెప్టెంబర్ 13 నుండి 19 వరకు జైలు ఖైదీల హక్కుల వారంగా పాటిద్దాం!

# రాజకీయ ఖైదీల విడుదలకై పోరాడదాం!

ప్రియమైన ప్రజలారా!

దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజల సంపదను దుర్మార్గంగా దోచుకుంటున్న రాజకీయ నాయకులు, బడా వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, మాఫియాలు, దళారీలు జైళ్ళలో రాజభోగాలు అనుభవిస్తుంటే ప్రజల ప్రయోజనం కోసం, విముక్తి కోసం పోరాడుతున్న విప్లవకారులు, వుద్యమకారులు జైళ్ళలో దుర్భర పరిస్థితిని అనుభవిస్తున్నారు. జైళ్ళలో అమలవుతున్న ఈ వివక్ష, ఇక్కడి రాజ్యం స్వభావాన్ని తెలియజేస్తున్నది.

ఈ దేశంలో సామ్రాజ్యవాదుల కనసన్నలలో నడిచే నిరంకుశ దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాల చేతుల్లో రాజ్యం వుంది. కనుకనే ఇక్కడి రాజ్యాంగ యంత్రం వాళ్ళ ప్రయోజనాలకు అనుగుణంగా పని చేస్తుంది. ఈ వర్గాలు తమ ప్రయోజనం కోసం తలపెట్టే అవినీతి–కుంభకోణాలను, ఘోరమైన నేరాలను, కొన్ని సందర్భాలలో అవుతున్నప్పటికీ బహిర్గతం చేసినప్పటికీ, అందులోని నేరస్తులు మాత్రం జగన్‌మోహన్ రెడ్డి, గాలి సోదరులు లాగా జైళ్ళలో సర్వహక్కులు కలిగి వుంటూ, రాజభోగాలు అనుభవిస్తూ వుంటారు. జైళ్ళలో వుంటూనే వీరు అన్ని కార్యకలాపాలను నిర్వహిస్తూ వుంటారు.

ప్రజల ప్రయోజనాల కోసం పని చేసే విప్లవకారులకూ, సాధారణ ఖైదీలకు మాత్రం ఎటువంటి హక్కులు వుండవు. కనీసం జైలు మాన్యువల్‌లో వున్న హక్కులను కూడా అమలు చేయరు. బ్రిటీష్‌వాడు దేశాన్ని పాలించినప్పుడు కూడా విప్లవకారుల యడల, సాధారణ ఖైదీల యడల, ఇదే నీతి అమలైంది. ఈ అణచివేతకు వ్యతిరేకంగా ఖైదీల హక్కుల కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, జతీంద్ర దాలు 6.6.1929 న జైలు పోరాటాన్ని ప్రారంభించారు. ఆ సమరశీల పోరాటంలో నిరాహార దీక్షలో వుండి సెప్టెంబర్ 13న జతిన్ దా అమరుడైనాడు. బ్రిటీష్ సామ్రాజ్యవాద పాలకులు దేశాన్ని విడిచి వెళ్ళిపోయినప్పటికీ వారి దళారీలు అధికరంలోకి రావడం వలన జైళ్ళలో పరిస్థితి ఏ మాత్రం మార్పు రాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా జైళ్ళలో పరిస్థితి దుర్భరంగా వుంది. జైళ్ళలో వాటి కెపాసిటికి మించి 4,5 రెట్లు ఎక్కువ మందిని కుక్కుతున్నారు. జైళ్ళ ఖైదీలకు కనీసం రెండు పూటలైన కడుపు నిండా తిండి దొరకని దుస్థితి నెలకొంది. వాళ్ళకు కట్టుకొనే గుడ్డలు విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులు చెప్పనవసరమే లేదు. మహిళా ఖైదీలు చెప్పనలవి కాని లైంగిక, మానసిక హింసలకు గురి అవుతున్నారు. ఇక అనారోగ్యాలకు గురైన వారి బాధలు వర్ణనాతీతం. జైళ్ళలో అధికారుల, వార్డన్ల, గూండాల దోపిడీ దౌర్జన్యాలు స్త్రీ–పురుష ఖైదీలను ఎంతగానో వేదనకు గురి చేస్తున్నాయి. ఎస్కార్ట్ లేదనే పేరుతో వాయిదాలకు తీసుకెళ్ళకుండా, విచారణ జరపకుండా ఏళ్ళ తరబడి జైళ్ళలో మగ్గేలా చేస్తున్నారు. ఖైదీలను కలుసుకోవడానికి వచ్చిన కుటుంబ సభ్యులకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇక విప్లవకారుల విషయంలో ఊపా (యు.ఏ.పి.ఏ) వంటి ఫాసిస్టు చట్టాల కింద అనేక కేసులు మోపి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా శిక్షలు పడేలా చేస్తున్నారు. యావజ్జీవ శిక్షా కాలం అంటే సాధారణ ఖైదీలకు ఏడేళ్ళకు పూర్తి అవుతుంటే, విప్లవకారులు మాత్రం జీవితాంతం జైళ్ళలో మగ్గేలా పాలకులు చట్టాలను అమలు చేస్తున్నారు. చర్లపల్లి (హైదరాబాద్) జైలులో వున్న కా.బాల గణేష్ ఇందుకు ఒక వుదాహరణ మాత్రమే. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా ఖైదీల హక్కుల సాధన కోసం విప్లవకారుల నాయకత్వంలో అన్ని జైళ్ళలోనూ అనేక పర్యాయాలు, సమరశీల పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాలు ఫలితంగా వివిధ జైళ్ళలో ఖైదీలు కొన్ని హక్కులు సాధించారు. కానీ ఈ ప్రభుత్వాలు దోపిడీ వర్గ ప్రభుత్వాలు కనుక ఖైదీలను దోపిడీ పీడనలకు గురి చేయడమే కాకుండా వారి హక్కులను నిరంతరం కాలరాచి వేయడానికి ప్రయత్నిస్తూనే వుంటాయి.

ప్రియమైన ప్రజలారా!

నేడు దేశంలో వున్న ఎన్నికల పార్టీలన్నీ నిరంకుశ దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాలకు ప్రాతినిథ్యం వహించేవే. కనుక ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ప్రజలు తమ మౌళిక, రోజువారీ సమస్యలు కోసం పోరాడాల్సిందే. ఈ పోరాటాలలో భాగంగా ఖైదీల హక్కుల కోసం, రాజకీయ ఖైదీల విడుదల కోసం కూడా పోరాడాల్సి వుంటుంది. ఈ పోరాటాలు, వాటికై ఏర్పాటు చేసే నిర్మాణాలు ప్రజా సైన్యం, సాయుధ పోరాట రూపాలు తీసుకొని దోపిడీ వర్గాలను కూలదోసే దాక ఈ పోరాటాలను కొనసాగించాల్సి వుంటుంది.

మన రాష్ట్ర జైళ్ళలో విప్లవకారులు, పోరాటకారుల ఎందుకు వున్నారో తెలుసుకోవాలంటే 2004 ఏప్రిల్‌లో జరిగిన ఎసెంబ్లీ ఎన్నికలను గుర్తు చేసుకోవల్సి వుంటుంది. ఆనాడు ప్రపంచ బ్యాంకు అభివృద్ధి నమూనా అమలు, అందుకు ఆటంకంగా వున్న నక్సలైట్ల అణచివేత ప్రధాన ఎజండా అంశంగా చంద్రబాబు ఎన్నికల బరిలోకి

దిగితే, ప్రపంచ బ్యాంకు పథకాల రద్దు, నక్సలైట్లతో చర్చలు, రాష్ట్రంలో ప్రజాస్వామిక వాతావరణం నినాదాలతో రాజశేఖర రెడ్డి గోదాలోకి దూకాడు. ప్రజలు చంద్రబాబును ఓడించి రాజశేఖర్ రెడ్డిని గెలిపించారు. కానీ, రాజశేఖర్ రెడ్డి అధికార పీఠం అదిష్టించగానే తాను ఇచ్చిన హామీలన్నింటిని బుట్టదాఖలు చేసాడు. ముఖ్యంగా ప్రపంచ బ్యాంకు మార్గదర్శకత్వంలోనే రాజశేఖర్ రెడ్డి, ఆ తరువాత ముఖ్య మంత్రులుగా వచ్చిన రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిలు బహుళ జాతి సంస్థలకు రాష్ట్ర సహజ సంపదలను దోచి పెడుతున్నారు. సోంపేట, కాకరాపల్లిలలో కార్పరేట్ సంస్థల ప్రయోజనాల కోసం ప్రజల రక్తాన్ని పారించారు. మన వుద్యమ ప్రాంతంలో కూడా బాక్సైట్ గనుల కోసం ప్రజలపై తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తున్నారు. నక్సలైట్లతో చర్చలు, రాష్ట్రంలో ప్రజాస్వామిక వాతావరణం వుత్త బూటకమని అనతి కాలంలోనే తేలిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో విప్లవకారుల రక్తాన్ని పారించింది. జైళ్ళన్నింటిని విప్లవకారులతోనూ, ప్రజాస్వామికవాదులతోనూ, విప్లవ ప్రజానీకంతో నింపేసింది. ప్రజాస్వామ్యం పేరు చెప్పి, నియంతృత్వాన్ని అమలు చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే, వాళ్ళు చేసిన వాగ్దానాలన్నింటినీ నిర్భీతిగా తుంగలోకి తొక్కారు. తమ పాలనలో ఏడు విడతలుగా వేలాది ఎకరాల భూమిని ప్రజలకు పంచామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మన డివిజన్‌లో కాఫీ ప్లాంటేషన్లను ప్రజలకు దక్కనీయకుండా అరెస్టులు, చిత్రహింసలతో ప్రజలను భయోత్పాతానికి గురి చేస్తున్నది. ప్రభుత్వం పంచానని చెబుతున్న వేలాది ఎకరాల భూమి కూడా వుత్త ఫార్సేనని విశ్లేషకులు అనేక వ్యాసాలు ద్వారా తెలియజేసారు. వాస్తవంగా ఈ 'భూ వితరణ' కార్యక్రమంలో కొత్తగా ఒక్క ఎకరం భూమి కూడ వ్యవసాయ కూలి పేద రైతాంగానికి దక్కలేదు. కనుక ప్రజలు పదేపదే పాలక పార్టీలను కానీ, వారు మోసపూరితంగా ముందుకు తెస్తున్న ఎన్నికలను కానీ నమ్మకుండా సమస్యల పరిష్కారానికి, డిమాండ్ల సాధనకు వుద్యమ బాట పట్టాలి. ముఖ్యంగా నేడు సామ్రాజ్యవాదులు, వారి తొత్తు పాలక వర్గాలు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఆ సంక్షోభం నుండి బయటపడేందుకు ప్రజలను మరింత దోపిడీ పీడనలకు గురి చేస్తున్నాయి. దీంతో దోపిడీ పాలక వర్గాలపై ప్రజల ఆగ్రహం పెరుగుతున్నది. పోరాటాలు బద్దలవుతున్నాయి. ఈ పోరాటాలను దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా సి.పి.ఐ (మావోయిస్టు) పార్టీ నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో కొనసాగిస్తున్నది. ఈ ప్రమాదాన్ని గుర్తించే పాలక పార్టీలు సి.పి.ఐ (మావోయిస్టు) పార్టీపైనా, పి.ఎల్.జి.ఎ పైన, విప్లవ ప్రజా నిర్మాణాలపైనా, తీవ్రమైన నిర్బంధాన్ని అమలు చేస్తున్నాయి. ప్రజలకు నాయకత్వం లేకుండా చేసేందుకే బూటకపు ఎన్‌కౌంటర్లు, అక్రమ అరెస్టులు కొనసాగిస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ కుట్రలను ప్రజలు అర్థం చేసుకుని ముఖ్యంగా జైళ్ళలో వున్న రాజకీయ ఖైదీల విడుదల కోసం సమరశీల పోరాటాలు చేపట్టాలి. జైళ్ళలో వాళ్ళు నిర్వహిస్తున్న పోరాటాలకు సంఘీభావం తెలపాలి. వారి కుటుంబాలకు ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలు అందించాలి. అప్పుడే వాళ్ళు మరింత వుత్తేజంతో జైళ్ళలో దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించడమే కాకుండా బయటకు వచ్చిన తర్వాత కూడా ప్రజల వైపున నిలబడి రెట్టించిన వుత్సాహంతో కార్యరంగంలోకి దూకుతారు.

**డిమాండ్లు:**

**1. విప్లవకారులందరిని రాజకీయ ఖైదీలుగా గుర్తించాలి.**

**2. యావజ్జీవ శిక్షా కాలం సాధారణ ఖైదీలాగే విప్లవకారులకు వర్తింప చేయాలి.**

**3. జైళ్ళలోని తమ బంధు మిత్రులను కలవడానికి వెళ్ళే వారందరికి తగిన సమయం ఇచ్చి ప్రైవసీలో మాట్లాడుకునే అవకాశాన్ని ఇవ్వాలి.**

**4. జైలులో వున్న వాళ్ళకు జైలు మాన్యువల్ ప్రకారం అన్ని వసతులు కల్పించాలి.**

**5. విప్లవకారులకు అవసరమైన సాహిత్యం చేర్చడంపై ఎలాంటి నిషేధాలు విధించకూడదు.**

**6. జైలులోని మహిళా ఖైదీలకు అవసరమైన ప్రైవసీతో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలి.**

విప్లవాభివందనాలతో,
ఈస్ట్ డివిజన్ కమిటి,
**సి.పి.ఐ (మావోయిస్టు).**

---

"ఆత్మ విమర్శను ఆచరించడం అన్నదే మన పార్టీని అన్ని ఇతర రాజకీయ పార్టీల నుండి వేరు చేసి చూపే ఒక కొండ గుర్తు ఇక గదిని రోజూ శుభ్రపరచకపోతే, దుమ్ము పేరుకుపోతుందని మనకు తెలుసు. మన ముఖాలను రోజూ కడుక్కోకపోతే అవి మట్టిగొట్టుకుపోతాయి. మన కామ్రేడ్ల మెదడ్లలోను, మన పార్టీ పనిలో కూడా దుమ్ము పేరుకుపోవచ్చు. వాటిని కూడా వూడ్చడం, కడగడం అవసరం."

\- మావో

# మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు, అణచివేత, దోపిడికి వ్యతిరేకంగా పోరాడుదాం!

# మహిళా విముక్తి కై దారులు వేద్దాం రండి !!

ప్రియమైన ప్రజలారా !

దేశంలో ప్రతిరోజు, ప్రతిగంట, ప్రతి నిమషమూ ఏదో ఒక ప్రాంతంలో మహిళ అత్యాచారానికి, హత్యకు, గృహ హింసకు, రాజ్యహింసకు గురవుతున్నది. 5 ఏళ్ల పసిపాపల నుండి 60 ఏళ్ల వృద్ధుల వరకు ఈ అత్యాచారాలకు లోనవుతున్నారు. ఇవి ఎక్కడోకాదు పట్టపగలు, నడిరోడ్లపైన, జనసంచార ప్రాంతాలలో నిర్భయంగా, నిస్సిగ్గుగా, దుర్మార్గంగా, బహిరంగంగా జరుగుతున్నాయి. ఇంటిలో వున్నా, బయటకు వెళ్లినా, అడుగడుగున మహిళకు రక్షణ, భద్రత లేకుండ పోయింది.

మహిళలపై ఈ దుర్మార్గమైన అత్యాచారాలు ఎందుకు జరుగుతున్నాయి? కారణాలు ఏమిటి? బాధ్యత ఎవరిది? ఈ దుర్మార్గాలు ఆపడానికి మనం అందరం ఏమి చేయాలో ఆలోచించి పరిష్కారం కనుగొనాలి.

ఈ భూస్వామ్య , సామ్రాజ్యవాద దోపిడి సమాజం మహిళను కేవలం పురుషుడి అవసరాల తీర్చేదిగాను, వారి వంశం కోసం పిల్లలను కనిపెట్టే యంత్రంగాను, విలాసవస్తువుగాను, వంట ఇంటిపనులు చేసే పనిమనిషిగాను, ఎలాంటి హక్కులు, అధికారం లేకుండా పురుషుడిపై ఆధారపడి జీవించే పరాదీనురాలుగా తయారు చేసారు. పుట్టినప్పటి నుండే ఆడపిల్లలను చిన్నచూపుతో పెంచుతున్నారు. ఆస్తి, చదువు, ఉద్యోగం, పెళ్లి చివరకు పిల్లలను కనేవిషయంలో కూడ స్వంతంగా నిర్ణయం తీసుకునే హక్కులేదు. అన్నీ పురుషుడే నిర్ణయిస్తున్నాడు.

పెట్టుబడిదారులు తాము తయారు చేసిన సరుకులను అమ్ముకోవడానికి ఆకర్షిస్తు ప్రజలలో వస్తు వ్యామోహ సంస్కృతిని పెంచిపోషిస్తారు. సరుకులపై మహిళల అర్ధనగ్న, నగ్నచిత్రాలు ముద్రిస్తున్నారు. టీవి, సినిమా, మొబైల్ పత్రికలలో అశ్లీలతను, విచ్చలవిడిగా ప్రదర్శిస్తున్నారు. మహిళ అంటేనే పురుషుడి లైంగిక కోరికలను తీర్చే విలాస వస్తువుగా మార్చివేస్తున్నారు.

ప్రభుత్వాలు విదేశీ మారక ద్రవ్యం (విదేశీడబ్బు) కోసం పర్యాటక కేంద్రాలను ఏర్పర్చి పర్యాటకులను ఆకర్షించడానికి వ్యభిచార గృహలను నెలకొల్పి మహిళల శరీరాలను సరుకుగా అమ్ముతున్నారు. మహిళలను ఉద్యోగం, కూలీపనుల పేరుతో మోసగించి తీసుకుపోయి దళారులు ఈ వ్యభిచార గృహలకు అమ్ముతున్నారు. లక్షలాది మంది మహిళలు అత్యంత ధారుణ పరిస్థితులలో దుర్భర జీవితం గడుపుతున్నారు. ఇది ప్రభుత్వం, పోలీసుల పర్యవేక్షణలో అమలు చేస్తున్నారు. మహిళ కనబడితే తల్లి, చెల్లి అనే వావి వరుసలు లేకుండ చిన్నపిల్లలు , వృద్ధులు అనే వివక్ష మరిచి క్రూరమృగాల్లా దాడులు చేసి అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ఒంటరిగా మహిళలు ఉండలేని, తిరుగలేని పరిస్థితి ఏర్పడింది. తనను ప్రేమించకపోయిన, లైంగిక కోరికలు తీర్చక పోయిన పెళ్లి అయిన తర్వాత కోరినంత వరకట్నం యివ్వక పోయిన ఆసిడ్‌దాడులు, సజీవ దహనాలు, బహిరంగ రేప్‌లకు గురిచేస్తున్నారు. ప్రజలకు త్రాగడానికి నీళ్లు లేవు కాని మద్యంను ఏరులుగా పారిస్తున్నది ప్రభుత్వం. మద్యం మత్తులో పురుషులు మహిళలపై దాడులకు పాల్పడుతున్నారు.

పోరాడుతున్న ప్రజలపైన అణచివేతలో బాగంగా రాజ్యం(పోలీసులు) మహిళలపై అత్యాచారాన్ని ఒక ఆయుధంగా వుపయోగిస్తున్నది. ఆపరేషన్ గ్రీన్‌హంట్ ప్రారంభమైన తర్వాత మరింత తీవ్రతరం అయింది. 2005 లో ఛత్తీస్‌గడ్‌లో సల్వాజుడుం పేరుతో కేంద్ర బలగాలు (సిఆర్‌పిఎఫ్,నాగా,మిజోఫోర్స్) సల్వాజుడుం గుండాలు గ్రామాలపై దాడులు చేసి ప్రజల ఆస్తులను (ఇళ్లు,పంట, దాన్యం) దగ్ధం చేయడం,పురుషులను చంపడం, మహిళలపై అత్యాచారాలు చేయడం, కోళ్లు, మేకలు, గొడ్ల ఎత్తుకపోయి తిన్నారు. నిండుగర్భిణీపై అత్యాచారం జరిపి తర్వాత పొట్టను కోసి అందులో బిడ్డను సైతం కత్తితో 2 ముక్కలుగా నరికారు. బలవంతంగా యువతులను ఎత్తుకపోయి పోలీసు క్యాంపులలో రోజుల, నెలల తరబడి అత్యాచారాలకు పాల్పడ్డారు. పోలీసు అత్యాచారానికి గురికాని మహిళలేని గ్రామం దంతెవాడ, సుక్మ, బీజాపూర్, నారాయణపూర్, కాంకేర్, గడ్‌చిరోలి జిల్లాలలో లేవు అంటే అతిశయోక్తి కాదు.

సోని సోడి అనే ప్రభుత్వ టీచర్, ఆమె భర్తను నక్సలైట్ల సమాచారం ఇచ్చే ఇన్‌ఫార్మర్‌గా మారమని పోలీసులు ఒత్తిడి చేస్తే నిరాకరించినందుకు ఆమెను వేదింపులకు గురిచేయగా తన సన్నిహితులకు చెప్పుకోవడానికి డిల్లీ వెళితే అక్కడే అరెస్టు చేసి పోలీసులు సామూహికంగా అత్యాచారం చేసి, మర్మాంగాలలో రాళ్లు దూర్చారు. ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా మహిళా సంఘాలు ఆందోళనలు చేసి దానికి కారకులను శిక్షించాలనే డిమాండ్ చేస్తే అత్యాచారానికి పాల్పడిన పోలీసు అదికారికి రాష్ట్రపతి అవార్డు యిచ్చి సత్కరించారు. అంటే ఈ ప్రభుత్వం మహిళలపట్ల ఎలా వ్యవహరిస్తుందో అర్థం చేసుకోవడానికి ఇది ఓ సజీవ సాక్ష్యం.

మల్కన్‌గిరిలో బిఎస్‌ఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేసిన దగ్గర అంతటా మహిళలను వేదించడం, అత్యాచారాలకు పాల్పడడం సర్వసాదారణ మయింది. బయటకు చెప్పుకుంటే పరువుపోతుందని ఆత్మహత్యలు చేసుకున్నారు. గొడబెడ గ్రామం నుండి వెదురు కూలీకి వెళ్లి వస్తున్న వారిని చెకింగ్ పేరుతో భర్త ముందే ప్రక్కకు తీసుకపోయి అత్యాచారం జరిపి బయట చెపితే చంపుతామని బెదిరించి వదిలిపెట్టారు. మల్కన్‌గిరి 3 నం. క్యాంపులో బి.ఎస్.ఎఫ్ జవాను గ్రామంలో చొరబడి ఒంటరిగా ఉన్న మహిళపై అత్యాచారానికి ప్రయత్నించగా గ్రామస్తులు

దేహశుద్ధి చేసారు. గోవిందపల్లిలో రాత్రి ఒంటరిగా వెళుతున్న ఇద్దరు యువతులను పెట్రోలింగ్ వెళ్లిన పోలీసులు సామూహికంగా అత్యాచారానికి పాల్పడి ఎక్కడా చెప్పవద్దని బెదిరించారు. పెళ్లి కావల్సిన యువతులు కావడంతో తల్లి, దండ్రులు బయట చెప్పలేక పోయారు. ఒంటరిగా వెళుతున్న అంగన్‌వాడీ, ఏ.ఎన్.ఎమ్, టీచర్స్‌ను దారులలో వెంటపడి వేదిస్తున్నారు. నక్సలైట్ల వేట కోసమని గ్రామాలపై దాడులు చేస్తున్న సందర్భంలో మహిళలను నానా రకాల లైంగిక వేదింపులకు గురిచేస్తున్నారు.

2011లో మల్కన్‌గిరి జిల్లాలో తెంతులి పొద్దోర్ వద్ద పోలీసులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అమరురాలైన ఒక మహిళా కామ్రేడ్ శవంపై ఎస్‌ఓజి, బిఎస్ఎఫ్, జవానులు అత్యాచారం జరిపారు. ఈ పోలీసుల వీడియో చిత్రాలను సేకరించిన సాక్షిటీవి ఆతర్వాత ప్రసారం చేసింది. ఈ దృష్యాలను ప్రజలు ప్రత్యక్షంగా చూసారు.

పోలీసు క్యాంపులు పెట్టిన గ్రామాలలోని మహిళలు ఒంటరిగా కాలు బయట పెట్టాలంటే వీరి వేదింపులకు గురికాక తప్పడం లేదు.

2012 ఫిబ్రవరి 10 న జన్నుగూడలో పిఎల్‌జిఏ చేసిన అంబుష్‌లో చనిపోయిన వీరి బి.ఎస్.ఎఫ్ అధికారి డైరీలో పోలీసులు మహిళల పట్ల అనుసరిస్తున్న లైంగిక దాడుల గురించి స్వయంగా రాసుకున్నాడు.

దేశ రాజధాని ఢిల్లీలో 'నిర్భయ' అనే మెడికో విధ్యార్థి సామూహిక అత్యాచారానికి గురయితే పెద్దఎత్తున ప్రజలు ఆందోళనకు దిగితే గందరగోళ పడిన ప్రభుత్వం మహిళల రక్షణకు పార్లమెంటులో చట్టం చేసి మేము మహిళలను ఆదుకుంటామని ప్రకటించింది. పార్లమెంట్‌లో ఈ చట్టంపై చర్చ జరుగుతున్న సమయంలోనే మరిన్ని అత్యాచారాలు పెరిగాయి. ఈ నాటికి జరుగుతూనే వున్నాయి. ఒడిశాలోని పూరీలో అత్యాచారానికి గురయిన మహిళ కేసుపెట్టడానికి పోలీసు స్టేషన్‌కుపోతే ఆమెను కొట్టి లాకప్‌లో వేసారు. డిల్లీలో 4 గురు పోలీసులు ఒక బాలికపై అత్యాచారం జరిపారు. ఒడిశాలోని బిజెడి మంత్రి రఘునాద్ మహంతి, ఆయన కొడుకు కోడలును కట్నం కోసం వేదించడాని కేసు పెట్టింది. చట్టాలు చేసే మంత్రులు, వీటిని అమలు చేయాల్సిన పోలీసులే మహిళలపై దాడులు చేస్తున్నారంటే ఈ చట్టాలు, ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించలేవని, వారే మహిళల శత్రువులని అర్థం అవుతుంది. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు కారణాలుగా వారి వస్త్రదారణను, వేళపాళ లేకుండా సంచరించడం తదితర కారణాలు, పోలీసు అధికారాలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. అదే వాస్తవమయితే 5 సంవత్సరాల పసిపాపలు, 60 ఏళ్ల వృద్ధులు ఏవస్త్రాలు ధరిస్తున్నారు. ఇంటిలో వుంటున్న మహిళలు, రోడ్డుపైన పట్టపగలు జనసంచారం వున్న ప్రదేశాలలో బహిరంగ రేప్‌లకు ఎందుకు గురవుతున్నారు ప్రశ్నించండి. ఇలాంటి వాళ్లు చేసి మహిళ భద్రత పరిరక్షణ చట్టాలు, నిర్భయ నిధులు నేతిబీరలో నెయ్యి వంటిదే.

ప్రియమైన మహిళలారా!

సమాజంలో సగభాగమయిన మహిళలు శ్రమ దోపిడికి గురికావడంతో పాటు పితృస్వామిక దోపిడి, అణచివేతకు కూడ గురవుతున్నారు. మహిళకు గుర్తింపు, గౌరవం, హక్కులు భద్రత లేకుండ నిత్య భయంతో బతుకుతున్నారు. ఈ పరిస్థితికి భూస్వామ్య , సామ్రాజ్య దోపిడి వ్యవస్థను అంతం చేసి నూతన ప్రజాస్వామిక విప్లవం గుండా సాగే సోషలిజమే మహిళలను కూడ విముక్తి చేస్తుంది. సమాజంలో సగంగా వున్న మహిళలకు అన్నింటిపై పురుషులతో పాటు సమాన హక్కులు అధికారం కోసం పోరాడాలి. మహిళలకు ఆస్తిపై హక్కు కల్పించాలి. సమానపనికి సమానవేతనం యివ్వాలి. ఇంటిపని నుండి స్త్రీని విముక్తి చేసి ఉత్పత్తిలో బాగం చేయాలి. రాజకీయాలలో సమప్రాధాన్యత కల్పించాలి. విధ్య, ఉద్యోగాలలో సగబాగం రిజర్వేషన్ కల్పించాలి. పెళ్లి వారి ఇష్టప్రకారం నిర్ణయించుకునే స్వేచ్ఛ కల్పించాలి. పిల్లలపై సమాన హక్కు కల్గివుండాలి.

మహిళలపై దాడులకు కారణమైన సామ్రాజ్యవాద విషసంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలి. టీవి, సినిమాలలో, పత్రికలు స్త్రీలను అశ్లీలంగా చూపడానికి వ్యతిరేకంగా పోరాడండి. మద్యపాన నిషేదానికై ఉద్యమించాలి. పోలీసు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలి. గృహహింస,వరకట్న వేదింపులకు వ్యతిరేకంగా, బాల్యవివాహాల రద్దుకై ఉద్యమిద్దాం. అన్నిరకాల పితృస్వామిక అణచివేతలకు వ్యతిరేకంగా చేయి చేయి, కదం కదం కలిపి మహిళలులేని విప్లవం గెలువబోదని (సమసమాజం రాదని) గొంతెత్తి నినదించండి. ఆకాశంలో సగం, సమాజంలో సగబాగమయిన మహిళలు సమాన హక్కులు,అదికారం కోసం పోరాడుదాం. మహిళలపై ఎక్కడ అత్యాచారాలు, హత్యలు దాడులు జరిగిన ప్రతిఘటించి మహిళా శక్తిని చాటి చెప్పండి. ఈ పరిస్థితికి కారణమైన అర్దవలస,అర్ధభూస్వామ్య వ్యవస్థ కాపాడు అదికారాన్ని కొనసాగిస్తున్న బడాభూస్వామ్య , సామ్రాజ్యవాద, దళారి నిరంకుశ వర్గాలను కూల్చే నూతన ప్రజాస్వామిక విప్లవంలో చేరి తెగించి పోరాడండి.

1. మహిళలపైన అత్యాచారాలు, హత్యలు, దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం!

2. భూస్వామ్య , సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుదాం!

3. మహిళలపై పోలీసు అత్యాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం !

4. టీవి , మెబైల్, సినిమా, పత్రికలలో మహిళలను అశ్లీలంగా చూపడానికి వ్యతారేకంగా పోరాడుదాం!

5. సమాజంలో సగబాగమైన మహిళలకు అన్నింటికి సమానహక్కు అదికారం కల్పించాలి!

6. మద్యనిషేదంకై పోరాడుదాం !

7. నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే మహిళలకు నిజమైన విముక్తి దొరుకుతుంది!

**విప్లవాభినందనలతో,**

**మల్కన్‌గిరి డివిజన్ కమిటి**

**సి.పి.ఐ. (మావోయిస్టు)**

# దేశసంపదను బడాకంపెనీలకు, సామ్రాజ్యవాదులు దోచిపెట్టడమే అభివృద్ధిగా, సైనిక, అర్ధసైనిక బలగాలనుదింపి ప్రజలను వేటాడి చంపడమే శాంతిగా, ప్రచారం చేస్తున్న ప్రభుత్వాలను ప్రజాయుద్ధం ద్వారా ప్రతిఘటిద్దాం ! వనరులను, ప్రజలను రక్షించుకుంటూ ప్రత్యామ్నాయ ప్రజల అభివృద్ధికి, నిజమైన శాంతి, ప్రజాస్వామ్యం, అధికారం కోసం ఉద్యమిద్దాం !!

ప్రియమైన ప్రజలారా!

దేశంలో సిపిఐ(మావోయిస్టు) నాయకత్వంలో నిర్మాణం అవుతున్న విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించకుండా సామ్రాజ్యవాద, భూస్వామ్య వ్యవస్థకు ప్రమాదంగా బావించి సామ్రాజ్యవాదుల నాయకత్వంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అత్యంత క్రూరమైన సాయుధ యుద్ధాన్ని దేశప్రజలపై కొనసాగిస్తున్నది. నక్సలైట్లు దేశ అభివృద్ధిని అడ్డుకుంటూ హింసను సృష్టిస్తున్నారని, అందుకే ఈ యుద్ధమని నిసిగ్గుగా సమర్ధించుకొని తప్పుడు ప్రచారాన్ని కొనసాగిస్తున్నది. ఈ దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పేదలు మరింత పేదలుగా, ధనికులు మరింత ధనికులుగా మారడానికి, ప్రతి క్షణం అశాంతితో, అభద్రతతో, అనారోగ్యాలతో, ఆకలి చావులతో నేటికి ప్రజలు కాలం గడపడానికి కారకులెవరు? అభివృద్ధి, శాంతి, ప్రజాస్వామ్యంకు మనం చేయాల్సింది ఏమిటి? పరిశీలిద్దాం.

భారతదేశం పేదదికాదు. పేద ప్రజలు నివసిస్తున్న దేశం మాత్రమే. ఎందుకంటే ఈ దేశం సకల సంపదలకు నిలయం. ప్రకృతి వనరులు, ఖనిజసంపద, సారవంతమైన భూములు, జీవనదులు, చమటోర్చి కష్టించే శ్రమజీవులున్నారు. అయినా వందల సంవత్సరాలుగా ఈ దేశ ప్రజలు ఎందుకు అభివృద్ధికాలేదు. నక్సలైట్లు అడ్డుకుంటేనా? ఎంత మాత్రమూ కాదు. ప్రజలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వాలు పని చేయక వందల సంవత్సరాలుగా పోవడమే మరి ఎవరికోసం ఈ ప్రభుత్వాలు పని చేస్తున్నాయి. కొన్ని వందల సంవత్సరాలకు ముందు ఈదేశసంపదపై కన్ను వేసిన బ్రిటీష్ సామ్రాజ్యవాదులు ఈదేశాన్ని ఆక్రమించి సంపదను దోచుకుపోయారు. భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్, ఆజాద్ చంద్రశేఖర్ లాంటి నిజమైన దేశభక్తులు, ప్రజల తిరుగుబాటుల ద్వారా బ్రిటీష్ సర్కార్ దేశాన్ని విడిచి వెళ్ళాల్సివచ్చింది. ఆ సమయంలో దేశంలోని భూస్వాములు, దళారిపెట్టుబడి దారులతో బ్రిటీష్ సామ్రాజ్యవాదులు తమ ఆస్తులను రోక్షించుకునే విధంగా ఈదేశ సంపదను దోచుకునే విధంగా ఒప్పందానికి కుదుర్చుకొని అధికారం బదిలి చేసి వారికి అప్పగించివెళ్ళారు. అప్పటి నుండి ఈ దేశాన్ని సామ్రాజ్యవాదులు, భూస్వాములు, దళారి బూర్జవాలు కలిసి పరిపాలన కొనసాగిస్తున్నారు. దీనినే వీరు దేశస్వాతంత్రం అని చెపుతున్నారు. అప్పటి నుండి ఈదేశ భవిష్యత్తును, అభివృద్ధిని, ప్రజాస్వామ్యాన్ని టాటా, బిర్లా, అంబాని, జిందాల్, మిట్టల్, పోస్కో, వేదాంత, ఇండాల్కొ లాంటి బడా కంపెనీలు, వీరి యజమానులైన సామ్రాజ్యవాదులు, వారితొత్తులైన దేశపాలకులు నిర్ణయిస్తున్నారు. ప్రజలకు తమ అభివృద్ధి గురించి నిర్ణయించుకునే స్వేచ్ఛ ఏ రోజూ రాలేదు. గడిచిన ఈ 65 ఏళ్ళలో ఎన్నో పార్టీలు అధికారంలోకి వచ్చి ప్రభుత్వాలు ఏర్పర్చాయి. కాని ఈదేశ ప్రజల మౌళిక సమస్యలు పరిష్కారంకాలేదు. వ్యవసాయంపై ఆధారపడి నూటికి 70 మంది ప్రజలు జీవిస్తున్న ఈదేశంలో దున్నేవారికి భూమిలేదు. సాగునీరు లేదు. వుత్పత్తి పెరగలేదు. ప్రజల జీవనంలో మార్పులేదు కారణం భూములు భూస్వాములచేతుల్లో వున్నాయి. ప్రజలు వారి వద్ద కూలీలుగా జీవిస్తున్నారు. ఆదివాసీ ప్రాంతాలలో కొద్దిగానైన భూములున్నా నీరులేదు. వర్షాదారంపై ఆధారపడి చేసే వ్యవసాయం, కరువు, కాటకాలను మిగుల్చగా వలసలు వెళ్ళి కూలీలుగా పని చేస్తున్నారు. బడా పెట్టుబడిదారి కంపెనీల కోసం రైతుల భూస్వాములను, అడవులను, నీటిని ఈప్రభుత్వం అప్ప చెపుతున్నది. భూములు, అడవులు, ప్రకృతిసంపద, ఖనిజ సంపదను విదేశీ పెట్టుబడిదారులు దోచుకుపోతున్నారు. భూములు కోల్పోనరైతులు, అడవులుకోల్పోయిన ఆదివాసులు, బారి డ్యాంలు మూలంగా లక్షలాది మంది ప్రజలు నిర్వాసితులవుతున్నా ఇదంతా ప్రభుత్వం అభివృద్ధిగా చెప్పుకుంటున్నది. అభివృద్ధి పేరుతో బహుళజాతి కంపెనీలు పెట్టి వనరులను దోపిడికి ఆదివాసులను అడవుల నుండి, భూముల, ఇండ్ల నుండి తరిమి వేసారు. విదేశీ కంపెనీలు పెట్టి దేశీయకంపెనీలు మూసివేసి లక్షలాది మంది కార్మికులను వుద్యోగుల నుండి తొలగించారు. పేదవారికి నేటికీ విద్యలేదు. రోగంవస్తే వైద్యంలేదు. పరిశుభ్రమైన తాగునీరు లేక మలేరియా, డయెరియా లాంటి వ్యాదులతో ప్రతి సంవత్సరము ప్రజలు వేలాదిగా చనిపోతున్నారు. నిరుద్యోగులకు వుద్యోగాలులేవు. ఆకలిచావులు రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయి. ప్రజలకనీస ప్రాధమిక అవసరాలను తీర్చని ప్రభుత్వం విదేశీ కంపెనీలకు మొత్తం దేశ సంపదను దోచిపెడుతున్నది. పేదలు మరింత పేదలుగా, సంపన్నులు మరింత ధనికులుగా ఎందుకు మారిపోతున్నారు? ఈ దేశంలోని చిల్లర వర్తకంను కూడ విదేశీ బడా దుకాణాలకు అప్పగించి కోట్లాది చిన్న వ్యాపారుల వుపాదిని దెబ్బతీసింది. నిత్యం వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కోట్లాది రూపాయలు ప్రజల డబ్బు రాజకీయ నాయకుల నిరంకుశ అధికారుల బొక్కసాల నుండి అవినీతి, కుంబకోణాలు రాజ్యమేలుతున్నాయి. ప్రతిదినం మహిళలు అత్యాచారాలకు, హత్యలకు గురవుతున్నారు. దేశంలో జీవించే హక్కును ప్రభుత్వాలు లేకుండ చేసాయి. దేశాన్ని అప్పులపాలు చేసి ప్రపంచబ్యాంక్, ఐ.ఎమ్.ఎఫ్‌లకు దేశాన్ని తాకట్టు పెట్టాయి. వారు చెప్పినట్టుగా ఈదేశాన్ని పాలిస్తున్నారు. సామ్రాజ్యవాదులు ప్రపంచంలోని పేద దేశాలను దోచుకోవడానికి నెలకొల్పిన ప్రపంచబ్యాంకులో వున్నతాధికారిగా పని చేసిన మన్మోహన్ సింగ్‌ను దేశానికి ప్రధానిగా చేసారు. వేదాంత అనే భారీ విదేశీ కంపెనీలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, దీనికి వకీలుగా పని చేసిన

చిదంబరంను ఆర్థిక మంత్రిగా, పోలీసు అధికారిగా పని చేసిన సుశీల్‌కుమార్ షిండేను హోంమంత్రిగా నియమించి సోనియాగాంధి నేతృత్వంలో ఈనలుగురు ముఠా ఈదేశాన్ని పాలిస్తున్నాయి. ఇలాంటి నాయకులు, వీరిద్వారా నడిచే ప్రభుత్వాలు, ప్రజలకోసం పని చేస్తాయా? స్యామాజ్యవాదులకు పని చేస్తాయా? ఆలోచించండి.

ప్రజలు, ఆదివాసీలు ఈ దేశ సార్వభౌమాధికారాన్ని, దేశ సంపదను, రక్షించుకోడానికి, శాంతిని, ప్రజాస్వామ్యాన్ని, అభివృద్ధిని కోరుతూ పోరాడుతున్నందుకు సామ్రాజ్యవాదులు, వీరి కంపెనీలు దోపిడిని కాపాడటానికి అర్థసైనిక, సైనిక బలగాలను దింపి ప్రజలపై యుద్ధం చేస్తున్నది. ప్రజలకు నాయకత్వం వహిస్తున్న పార్టీని నిర్మూలించాలని చూస్తుంది. దీనిని వ్యతిరేకించే నిజమైన దేశ భక్తులను టెర్రరిస్టులని దేశ అంతర్గత భద్రతకు ముప్పుగా చెపుతూ హత్యలు చేస్తున్నది. జైల్లో నిర్భందిస్తున్నది. సల్వాజుడుం, శాంతి సంఘాల పేరుతో, గూండాలతోను గ్రామాలను తగలబెడుతూ, ప్రజలను హత్యచేసి, మహిళలపై అత్యాచారాలు చేస్తున్నది. నక్సలైట్లు అభివృద్ధి నిరోధకులని, హింస చేస్తున్నారని ప్రచారం చేస్తున్నది. మల్కన్‌గిరి జిల్లా ప్రజలు భూముల కోసం, సాగునీటికోసం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, వలసల నివారణకు, కరువు, త్రాగునీరు, పోలవరం డ్యాం నిర్వాసిత సమస్యపై, విద్య, వైద్యం, వుపాధి, గృహవసతి, రైతుకు గిట్టుబాటు ధరలు, మధ్యనిషేదం, అధిక ధరలకు వ్యతరేకంగా జల్– జంగిల్– జమీన్‌పై ఆదివాసులకు, పేదప్రజలకు అధికారం కోసం, అటవి వుత్పత్తులకు గిట్టుబాటు ధరలు, సామ్రాజ్యవాదుల అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఈదేశాన్ని, సంపదను రక్షించుకోడానికి గతకొన్ని సంవత్సరాలుగా డిమాండ్ చేస్తూ పోరాడుతున్నారు. ప్రజల అభివృద్ధిని గురించి మాట్లాడే ప్రభుత్వం సమస్యను పరిష్కారించడానికి ప్రయత్నం చేయటం లేదు. కాని 4 సంవత్సరాల కాలంలో వేలాది బి.ఎస్.ఎఫ్ బలగాలను దింపి క్యాంపులు పెట్టి కోట్లాది రూపాయలు ప్రజల డబ్బును వారిపై పెట్టింది. స్కూల్, హాస్పిటల్స్ నిర్మాణం చేయమంటే పోలీసు క్యాంపులు నిర్మిస్తున్నారు. సాగునీటి కెనాల్ అడిగితే ప్రజలను అణిచివేయడానికి హైవేరోడ్లు వేస్తున్నారు. త్రాగునీరు అడిగితే మద్యం దుకాణాలు పెడుతున్నారు. మహిళలకు రక్షణ కల్పించమంటే నక్సలైట్ల పేరుతో కాల్చిచంపుతున్నారు. జైల్లోపెడుతున్నారు. మాయంచేస్తున్నారు. గ్రామాలకు టీచర్స్, డాక్టర్స్, అంగన్‌వాడి, ఎ.ఎన్.ఎమ్‌లను పంపమంటే పోలీసులను పంపి దాడులు చేయిస్తున్నారు. రేషన్ బియ్యం పంపిణి చేయమంటే రోడ్డులేదంటారు. పోలీసుక్యాంపులకు మాత్రం హెలికాప్టర్స్‌లో సరుకులు సప్లైచేస్తున్నారు. విద్యార్థులు టీచర్ కొరత తీర్చమంటే పంపలేదుకాని పోలీసులు బెటాలియన్‌లను మాత్రం కెటాయించి 3–5 కి.మీ ఒక క్యాంపుపెట్టి పోలీసు జిల్లాగా మార్చివేసారు. వీదేశీ దురాక్రమణ దారులుగా పోలీసులు విచ్చలవిడిగా వ్యవహరిస్తు చెకింగ్‌ల పేరుతో ప్రజలను విదేశీలుగా చూస్తు గుర్తింపు కార్డులడుగుతున్నారు. నిత్యం వేదిస్తు డబ్బులు వసూలుచేస్తున్నారు. గ్రామాలపై దాడులు, ఆస్తుల ధ్వంసం, పస్తువులు, డబ్బులు, కోళ్లు ఎత్తుకుపోవడం. మహిళలపై అత్యాచారాలు, అక్రమ అరెస్టులు, చిత్రహింసలు, జైళ్ళు సర్వసాధారణమయ్యాయి. సామాన్య ప్రజలు, సర్పంచ్‌లు, సమితి సభ్యులు, పత్రికావిలేకరులు, వకీలు చివరకు పోలీసుహోంగార్డులు కూడా దాడులకు గురవుతున్నారు. అమాయకులను పోలీసు ఇన్‌ఫార్మర్స్‌గా మారమని వేధిస్తున్నారు. వ్యాపారులు, కాంట్రాక్టర్లు, వాహన యజమానుల దగ్గర నుండి వేలాది రూపాయలు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎవరికీ శాంతి, భద్రత లేకుండా చేసి హింస గురించి మాట్లాడుతున్నారు.

ప్రభుత్వం తాను అమలు చేయాల్సిన కనీస ప్రజాస్వామ్యాన్ని, చట్టాలను, ప్రజలహక్కులను కాలరాచి ప్రజలపై జరుపుతున్నది హింస. ప్రభుత్వ దాడి, అణిచివేత ఏస్థాయిలో కొనసాగితే ప్రతిహింస అదే స్థాయిలో వుంటుందని మరోమారు తెలియజేస్తున్నాం.

నక్సలైట్లు ప్రజల అభివృద్ధిని అడ్డు కోవడం కాదు. నక్సలైట్లు వున్నారు కాబట్టి ఆ ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి సంస్కరణలు చేస్తున్నాయి. నక్సలైట్ల వుద్యమంలేని ప్రాంతాలు తీవ్రంగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. ఈ సంస్కరణలు కూడ నక్సలైట్లను లేకుండా చేసి, ఆ తర్వాత ప్రజలను లొంగదీసుకునే కుట్ర. కేంద్రం నుండి అభివృద్ధి పేర జిల్లాకు కేటాయించిన కోట్లాది రూపాయలు డబ్బులు దేనిపై ఖర్చుపెట్టారో చెప్పండి. పోలీసు క్యాంపులు, రోడ్లు, హెలికాప్టర్స్‌కా? ప్రజల అవసరాలకా? ప్రకటించండి. కలెక్టర్‌కు ప్రజలు సమస్యలు చెపితే "ఠీక్ హై సబ్ కొరుబు" అంటాడు. ఎస్.పి పోలీసు బలగాలు దింపి అడిగిన జనంపై దాడులు చేసి జైళ్ళో పెడతారు. ఇదా మల్కన్‌గిరి జిల్లా పాలన? పాలకుల చేసిన అభివృద్ధి?

మావోయిస్టులు ఈ సమాజానికి ఏం చేసారని ఈమధ్య పోలీసులు పోస్టర్స్ వేసారు. సి.పి.ఐ (మావోయిస్టు) గత 4దశాబ్దాలుగా నిస్వార్థంగా ప్రజల కోసం, ఈ దోపిడి వ్యవస్థ మార్పు కోసం తమ విలువైన ప్రాణాలను దారబోసి దున్నేవారికి భూమి కోసం భూస్వాముల, పారెస్టు డిపార్టమెంటు నుండి లక్షలాది ఎకరాల భూములను వ్యవసాయకూలీలకు పంపిణి చేసింది. సాగునీటికై పోరాడుతూ ప్రజల స్వయంకృషితో కాలువలు తవ్వింది. చెరువులు నిర్మాణం చేసింది. భూములను సాగుకు తగిని విధంగా చదును చేసింది. పంటల్లోమార్పు తెచ్చింది. వుత్పత్తిని పెంచింది. వ్యవసాయంలో శ్రమ సహకార సమిష్టి పద్ధతిని తెచ్చింది. దున్నడానికి పశువులను పంచింది. అటవీ వుత్పత్తులకు రేట్లు పెంచింది. అటవి పన్నులు రద్దుచేసింది. అధిక వడ్డీలను రద్దు చేసింది. గ్రామాల్లో రోడ్లు నిర్మించింది. మంచినీటి బావులు తవ్వింది. గ్రామాల్లో వైద్యం అందిస్తున్నది. స్కూల్స్ పెట్టి పిల్లలకు విద్యనందిస్తుంది. చేపల పెంపకం, ధాన్యం, పిండిమిల్లులు, పేదవాళ్ళకు ఇళ్ళనిర్మాణం చేపట్టింది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, మహిళలపై పితృస్వామ్యం, అణచివేతకు వ్యతిరేకంగా, మద్యనిసేదంకు, విద్యార్థులు, అసంఘటిత కార్మికులు, కరువు, అవినీతి సమస్యలపై పోరాడుతూ జల్–జంగిల్–జమీన్‌పై అధికారం కోసం పోరాడుతూ ఈ దేశసంపద, వనరులను దోపిడికి గురికాకుండ రక్షిస్తు వాటిపై ఆధారపడి ప్రజల ప్రత్యామ్నయ అభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్నాం. ప్రజలకు ప్రజాస్వామ్యం, శాంతి, అభివృద్ధి అనేది ఈ అభివృద్ధి నిరోదక వ్యవస్థను కూలదోయడం ద్వారానే సాధ్యమని ప్రజాయుద్ధంలో సమీకరిస్తు జనతనసర్కార్‌లను నిర్మిస్తున్నాం. వాటిని రక్షించుకోడానికి, అభివృద్ధి చేయడానికి ప్రజలు స్వంతంగా సైన్యం నిర్మించుకుంటున్నారు. పోలీసులు ఈ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ప్రజల వైద్యం అడ్డుకుని మందులు ఎత్తుకు పోతున్నారు, ధ్వంసం చేస్తున్నారు. ప్రజలు నిర్మించిన చెరువులు గండ్లు పెడుతున్నారు. స్కూల్స్ నడిపితే టీచర్స్‌ను బెదిరించి అరెస్టు చేసి మూయించి వేస్తున్నారు. ప్రజల పంటలను, కాఫీ తోటలను (విశాఖ) తగలబెడుతున్నారు. ఈ అభివృద్ధిని చేపడుతున్న ప్రజా నాయకులను

చంపుతున్నారు. అరెస్టులు చేసి జైళ్ళలో పెడుతున్నారు. ఎవరు అభివృద్ధిని అడ్డుకుంటున్నారో చెప్పండి. ఈ దేశాన్ని దోచుకుంటున్న సామ్రాజ్యవాదులకు, భూస్వాములకు, బడా కంపెనీల ఆస్తులకు, వారి యాజమానులకు పోలీసు కాపల. ఈ దేశ వనరుల, సంపద, ప్రజాస్వామ్యం రక్షణ, శాంతి స్థాపనకు పోరాడుతున్న ప్రజలకు, వారి నాయకులకు అరెస్టులు, జైళ్ళు, ఎన్‌కౌంటర్ హత్యలు. విప్లవం పేరుతో మావోయిస్టు నాయకులు లక్షలాది రూపాయల డబ్బులు వసూలు చేసి కుటుంబాలకు పంపుతూ విలాస జీవితం గడుపుతున్నారని భూమి ఆకాశం దద్దరిల్లేలా గొంతులు చించుకొని అరుస్తున్న పోలీసు అధికారులారా మీ పిచ్చివాగుడును నమ్మడానికి ప్రజలు అమాయకులు కారు. మా పార్టీకి ఒక స్పష్టమైన ఆర్థిక పాలసి వుంది. మా పార్టీ, పి.ఎల్.జి.ఎకు ప్రజలు తినే ఆహారాన్ని అందిస్తారు. మా దైనందిక అవసరాలను తీర్చుతారు. కంటికి రెప్పలా కాపాడుకుంటారు. శత్రువు ఆయుధగారమే మా ప్రధాన ఆయుధగారం. అంటే శత్రువు నుండి ఆయుధాల స్వాధీనం చేసుకొని సాయుధం అవుతాం. ప్రజా యుద్ధ అవసరాలకు ఆర్థిక నిధుల కోసం ప్రజలు వారు పండించిన పంట నుండి కొంత భాగాన్ని, కూలి పనిలో కొన్ని దినాలను కెటాయిస్తున్నారు. పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల సభ్యులు సభ్యత్వ రుసం చెల్లిస్తారు. విప్లవ సానుభూతిపరులు శక్తి మేరకు సహాయం అందిస్తున్నారు. ఇవి ప్రధానం కాగా వీటితో పాటు ప్రజల శ్రమను, వనరులను దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్‌లు, వ్యాపారులపై పోరాడుతూ ప్రజల డిమాండ్‌లను పరిష్కరిస్తాం. ఆ తదుపరి ప్రజామోదంతోనే వారిపై ఫెనాల్టీలు, పన్నులు వసూలు చేస్తాం. యిలా సేకరించిన నిధుల నుండి ప్రధాన భాగం ప్రజా సంక్షేమంకు ఖర్చు చేస్తాం. రెండవ ప్రాధాన్యత యుద్ధ అవసరాలు. ఆయుధాలు, ఆమ్యూనేషన్‌కు, మిగిలినది పార్టీ నిర్వహణ (సాహిత్యం, ప్రచారం, సభలు, సమావేశాలు) తదితర అవసరాలకు ఖర్చు చేస్తాం. ఈ నిధుల రాబడి, ఖర్చులను పారదర్శకంగా పార్టీ అన్ని వేదికలలో, ప్రతి సంవత్సరము బడ్జెట్‌లుగా ప్రవేశపెట్టి ఆమోదం పొందుతుంది. ప్రజల వరకు తీసుకు వెళుతుంది. మా జీవితం కార్మికవర్గ జీవన శైలి అనేది ప్రజలందరికి తెల్సిందే. పోలీసులు మా కుటుంబాలతో కౌన్సిలింగ్‌లు నిర్వహించి దిక్కులేని వారని, తినడానికి తిండి, బట్ట, వైద్యం లేక అనాధులుగా జీవిస్తున్నారనే వాస్తవాలను పత్రికలలో ప్రకటనలు యిప్పించి మమ్ముల్ని ఇండ్లకు (లొంగిపొమ్మని) వచ్చి వారిని ఆదుకోవాలని ప్రకటనలు యిప్పిస్తూ, మందులు, బట్టలు, బియ్యం పంపిణీ చేస్తున్నారు. అదే నాలుకతో మా కుటుంబాలు విలాస జీవితం గడుపుతున్నాయని కారుకూతలు కూస్తున్నారు. మేము చనిపోయినపుడు మా శవాలను తీసుకువెళ్ళడానికి కూడా కుటుంబాల వద్ద ఖర్చులకు డబ్బులు లేక ప్రజలే మా శవాలను ఖననం చేసుకుంటున్నారు.

మేము విలాస జీవితాలు గడిపితే మంచానపడ్డ మావోయిస్టులని, వైద్యం చేయించుకోలేక మరణిస్తున్నారని, ఇదే పోలీసులు విపరీత ప్రచారాన్ని ఎందుకు చేయిస్తున్నారో చెప్పాలి. అన్నిటికన్నా విలువైనది మనిషి ప్రాణం. ఈ దేశంలో పీడిత ప్రజల విముక్తి లక్ష్యంతో కన్న తల్లిదండ్రులను, తోబుట్టువులను, నిండుయవ్వనాన్ని, వారి విద్యాబుద్దులును చివరికి తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా భావించి నిస్వార్థంగా త్యాగం చేస్తున్నది మావోయిస్టులే. వారిపై తప్పుడు ప్రచారం చేయడం అంటే సూర్యునిపై ఉమ్ము వేయాలనుకోవడం మూర్ఖపు ప్రయత్నమే.

పోలీసు అధికారులారా! మీ జీతాలెంత? మీ అక్రమ సంపాదన ఎంతా? మీ ఆస్తులు కోట్లకు ఎలా పెరుగుతున్నాయి? ఏ.సి రూమ్‌లో కూర్చుండి కాలుకదిపితే వాహనాలు, హెలికాప్టర్‌లు, పోలీసు రక్షణ మీకు. మరి సాధారణ జవాను జీతమెంత? వారి కుటుంబ జీవితం ఏమటి? మీ పెత్తనం, జులుం, వేధింపులు భరించలేక ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అడవులలో, క్యాంపులలో కనీస వసతులు లేక మలేరియాతో ఎందుకు మరణిస్తున్నారు? దాడులలో, ఎన్‌కౌంటర్‌లలో చనిపోతున్నది జవానులైతే అవార్డులు, రివార్డులు, ప్రమోషన్‌లు మీవి. ఇది వాస్తవం కాదా! మీ జవానులను అడగండి.

పోలీసులారా! మీరూ పేద బిడ్డలే. పొట్ట కూటి కోసం వుద్యోగాలు చేస్తున్నారు. కాని మీరు చేస్తున్న యుద్ధం ఎవరిపైన? (ప్రజలపైన), ఎవరి కోసం? (భూస్వాముల) ఆలోచించండి. ఈ మధ్య హెూంగార్డులు సమ్మె చేస్తే అధికారులు మీ చేతులకు లాఠీలు యిచ్చి వారిపై దాడి చేయించారు. ఈ దేశానికి అన్నం పెట్టే రైతులు, ఆదివాసీలపైకి తుపాకులు యిచ్చి కాల్చమంటున్నారు. మీ అధికారులు ఏ.సి రూమ్‌లలో, కాలు కదిపితే పోలీసు రక్షణలో, కారుల్లో తిరుగుతూ, విలాస జీవితం గడుపుతున్నారు. నక్సలైట్ల వేటకని అడవులకు పంపి మీ చావుకు కారణం అవుతున్నారు.

ఈ దేశాన్ని సామ్రాజ్యవాదులు, దళారీలు, భూస్వాముల నుండి రక్షించి ప్రజలను అభివృద్ధి చేయడానికి నేడు న్యాయమైన యుద్ధం జరుగుతున్నది. దీనిని ఎవరు ఆపలేరు. ప్రజలే చరిత్ర నిర్మాతలు.

**. దేశ సంపదను సామ్రాజ్యవాదులు దోపిడి చేయడానికి వ్యతిరేకంగా పోరాడుదాం.**

**. ప్రజల అభివృద్ధి, ప్రజాస్వామ్యం, శాంతి కోసం పోరాడుదాం.**

**. అభివృద్ధి నిరోధక ప్రభుత్వ దమనకాండను ప్రతిఘటిద్దాం.**

**. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అణిచివేస్తున్న ప్రభుత్వాన్ని ధ్వంసం చేద్దాం.**

**.నక్సలైట్లు అభివృద్ధి నిరోధకులు, హింసావాదులనే తప్పుడు ప్రచారాన్ని వ్యతిరేకిద్దాం.**

**. జల్-జంగల్-జమీన్‌పై ఆదివాసీలది, పేదలదే అధికారమని పోరాడుదాం.**

మల్కానగిరి డివిజన్ కమిటీ.

---

"సకల మానవాళిని విముక్తం చేయటం ద్వారానే కార్మికవర్గం అంతిమంగా తనను తాను విముక్తం చేసుకోగలుగుతుంది."

- కారల్ మార్క్స్

# భారత ప్రజాయుద్ధానికి మద్దతుగా అంతర్జాతీయ కమిటీ
# పిలుపు మేరకు వివిధ దేశాలలో కార్యక్రమాలు
## (2011 జూన్ మావోయిస్ట్ రోడ్ పత్రికలో వచ్చిన రిపోర్ట్ ఆధారంగా)

## ప్రజలకు విప్లవం కావాలి!
## విప్లవం కోసం కార్మికవర్గానికి పార్టీ కావాలి!
## కమ్యూనిస్టులకు అంతర్జాతీయతా, ఒక నూతన అంతర్జాతీయ నిర్మాణం కావాలి!

ఈ సంవత్సరం మేడే ప్రపంచవ్యాప్తంగా ఎన్నడూ లేని నిరసనలు, వెల్లువలూ చూస్తున్నది. ఆరబ్ ప్రపంచంలో, పర్షియా గల్ఫ్‌లో యువతా, కార్మికవర్గం, విశాల ప్రజానీకం వీధులలోకి వచ్చి, ఒక దాని తరువాత ఒకటిగా, సామ్రాజ్యవాదానికి లొంగి ఉన్న నియంత పాలనలను కూల్చివేసారు, లేదా కూల్చివేయడానికి ప్రయత్నించారు.

సామ్రాజ్యవాద దేశాల నట్టనడుమ ప్రతీఘాతుక ప్రభుత్వాల విధానాన్ని వ్యతిరేకిస్తూ కార్మికవర్గ పోరాటాలు, సాధారణ సమ్మెలు, విద్యార్థులు, యువతల తిరుగుబాటులూ జరుగుతున్నాయి. అలాగే సంక్షోభ భారాన్ని ప్రజల మూపుల మీదకు నెట్టడం, లేఆఫ్‌లు తీసుకురావడం, ఉపాధి అభద్రత, దోపిడీ తీవ్రతరం కావడం, విద్య, ఆరోగ్యం, మౌలిక సామాజిక సేవల మీద దాడులూ వంటివి లక్ష్యంగా అభివృద్ధి చెందుతున్న ఆధునిక ఫాసిజాన్ని ఇవి వ్యతిరేకిస్తున్నాయి.

పోరాటాలూ తిరుగుబాటులూ చైనా నుంచీ అమెరికా వరకూ, రష్యా నుంచీ లాటిన్ అమెరికా వరకూ జరుగుతున్నాయి.

ఎక్కువగా ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్‌లలో సామ్రాజ్యవాదం, ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదం గట్టి దెబ్బలు తింటున్నది. దీంతో దురాక్రమణ, దాడి, ప్రపంచంలో ముఖ్యమైన ప్రాంతాల మీద భౌగోళిక వ్యూహాత్మక అదుపు చేయాలన్న పథకాలకు ఆటంకం ఏర్పడుతున్నది. అమ్ముడుపోయిన నాయకుల ద్వారా పాలస్తీనాను జియోనిస్టు ఆక్రమణలోకి పోకుండా అడ్డుకున్నారు.

ప్రపంచ కార్మికవర్గానికీ ప్రజలకూ ప్రజాయుద్ధాలు ఒక వ్యూహాత్మక దోహదం.

భారతదేశంలో ప్రజాయుద్ధం శత్రు అత్యంత తీవ్ర దాడులను తట్టుకుంటూ నిలబడుతున్నది. పెరూలో ప్రజాయుద్ధం కొనసాగుతూ, తిరిగి పుంజుకుంటున్నది. ఫిలిప్పైన్స్‌లో ప్రజాయుద్ధం పురోగమిస్తున్నది. టర్కీలో మావోయిస్టుల నాయకత్వంలో విప్లవ పోరాటాలు ప్రజాయుద్ధ వ్యూహంతో పాటు పురోగమిస్తున్నాయి. దక్షిణాసియాలో ఇతర దేశాలలో కొత్త ప్రారంభాల కోసం, కొత్త పురోగమనాల కోసం సన్నాహాలు జరుగుతున్నాయి.

నేపాల్‌లో పది సంవత్సరాల ప్రజా యుద్ధం నేపాల్ విప్లవం పురోగమించడానికి పరిస్థితులు సృష్టించింది. ఈ విప్లవం ఇప్పుడు క్లిష్టమైన మార్గంలో ఉన్నది. అంతర్గత, బాహిర్గత శత్రువుల నుంచి లోపలి నుంచీ దానిని నీరుకార్చే సంస్కరణవాదుల నుంచీ జరుగుతున్న ప్రతీఘాతుక విప్లవానికి వ్యతిరేకంగా ఈ విప్లవాన్ని సమర్థించాల్సి ఉంది.

సామ్రాజ్యవాద పీడనలో ఉన్న దేశాలలోనూ, వాటి నిర్దిష్టతల ప్రకారం సామ్రాజ్యవాద దేశాలలోనూ శత్రువును ఓడించడానికి దీర్ఘకాలిక ప్రజా యుద్ధం అవసరం. కార్మికవర్గ, ప్రపంచ ప్రజల విప్లవ ఆకాంక్షలను వ్యక్తం చేసే వర్గ పోరాట నూతన, తీవ్రమవుతున్న దశను ఇది ప్రతిబింబిస్తున్నది.

ఇదంతా సామ్రాజ్యవాదం, పీడిత ప్రజలకూ మధ్య ప్రపంచ స్థాయిలో ఉన్న ప్రధాన వైరుధ్యాన్ని సూచిస్తున్నది. అలాగే కార్మికవర్గానికీ బూర్జువా వర్గానికీ మధ్య వైరుధ్యం, సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యాలూ తీవ్రతరం అవుతున్నాయని సూచిస్తున్నది. సంక్షోభం వ్యాపిస్తున్న నేపథ్యంలో విప్లవం మరింత స్పష్టంగా ప్రస్తుత ప్రపంచంలో ముఖ్య ధోరణిగా ఆవిర్భవిస్తున్నది.

సామ్రాజ్యవాద ఆర్థిక సంక్షోభం పరిష్కారం కాకపోగా, అది అసమాన అభివృద్ధి నియమాల ప్రకారం వ్యాపిస్తున్నది, గాఢమవుతున్నది. ప్రపంచ మార్కెట్‌లో పోటీ, అదనపు విలువను సాధ్యమయినంతగా పిండుకోవాలన్న ధోరణి ఫలితం ఇది. ఆర్థిక వ్యవస్థ 'ద్రవ్యీకరణ' ఈ సంక్షోభపు ముఖ్య, తక్షణ కారణం. అది ఏ రకమైన అదుపునూ ఉండనివ్వదు. చైనా, భారత్, బ్రెజిల్ ఆర్థిక వ్యవస్థల నుంచీ అదనపు విలువలను ఉపయోగించుకున్నప్పటికీ అది తాత్కాలికంగా కోలుకుంటుందే తప్ప పూర్తిగా కాదు. ఇది మరింత తీవ్రమయిన కొత్త సంక్షోభానికి దారి తీస్తుంది.

కార్మికవర్గం, విశాల ప్రజానీకం పోరాటాలు, వెల్లువలూ ప్రస్తుతం వర్గాల మధ్య ఉన్న సంఘర్షణ స్థాయిలో విప్లవ పార్టీలు నిర్మించాలని కోరుతున్నాయి. ఈ నిర్మాణ ప్రక్రియ పెంపొందుతున్నది.

మార్క్సిజం లెనినిజం మావోయిజం పునాదిగా కమ్యూనిస్టు పార్టీలు ఉండి అన్ని రంగాలలోనూ వర్గ పోరాటానికి నాయకత్వం వహించడం, రాజకీయాధికారాన్ని స్వాధీనం చేసుకోవడం అవసరం. ఇది లేకుండా కార్మికవర్గం పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద వ్యవస్థను కూలదోయలేదు.

మావోయిస్టు కమ్యూనిస్టులు కార్మికవర్గ వర్గ పోరాటానికి ఒక శాస్త్రీయ నిర్ణయాత్మక నాయకత్వం కోసం కృషి చేస్తారు. దీని కోసం అన్ని రకాల రివిజనిస్టు, సంస్కరణవాద, పిడివాద పెడధోరణులకు వ్యతిరేకంగా పోరాడతారు. మహత్తర పారిస్ కమ్యూన్ పుట్టుక నుంచీ అక్టోబర్ విప్లవం, చైనా విప్లవం, మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవాల శిఖరాల నుంచీ గడచిన 140 సంవత్సరాల పోరాటాలు, విప్లవాల ద్వారా పొందిన భారీ అనుభవం మీద మన వర్గం విశ్వాసం ఉంచవచ్చు. మనం మన విజయాల నుంచీ ఓటముల నుంచీ అలాగే మన పొరపాటుల నుంచీ కూడా నేర్చుకోవాలి.

ఈ పోరాటాల, తిరుగుబాటుల, ప్రజాయుద్ధాల వెల్లువలో మార్క్సిస్టు, లెనినిస్టు, మావోయిస్టు కమ్యూనిస్టులు కార్మికవర్గ అంతర్జాతీయతను ఆచరించాలి. తద్వారా సంక్షోభంలో ఉన్న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కార్మికవర్గ పోరాటాలను ఐక్యం చేయగలుగుతారు. చరిత్రను రచించే ప్రజలతో దృఢంగా ఐక్యమై నిలవగలుగుతారు.

మార్క్సిజం–లెనినిజం–మావోయిజం పునాదిగా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో నూతన ఐక్యతను కమ్యూనిస్టులు సాధించాలి. ఇవాళ మనకు అవసరం అయిన అంతర్జాతీయ సంస్థను నిర్మించాలి.

**సామ్రాజ్యవాదానికి భవిష్యత్తు లేదు !**
**భవిష్యత్తు కమ్యూనిజానిదే !**

*** భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు),**
*** ఇటలీ మావోయిస్టు కమ్యూనిస్టు పార్టీ,**
*** ఫ్రాన్స్ మావోయిస్టు కమ్యూనిస్టు పార్టీ,**
*** టర్కీ ఉత్తర కుర్దిస్తాన్ మావోయిస్టు కమ్యూనిస్టు పార్టీ,**
*** కెనడా రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ,**
*** భారత కమ్యూనిస్టు పార్టీ (ఎంఎల్) నక్సల్బరీ,**
*** యూనిఫైడ్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (మావోయిస్టు),**
*** కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ భూటాన్ (మాలెమా),**
*** కమిటీ ఆఫ్ పీపుల్స్ స్ట్రగుల్ (ప్రజా పోరాట కమిటీ) 'మనోలో బెల్లో', గలీజా, స్పెయిన్,**
*** ట్యునీషియా మావోయిస్టు కమ్యూనిస్టు మూవ్మెంట్.**

## భారతదేశంలో ప్రజాయుద్ధానికి మద్దతు ఇవ్వండి 2011 ఏప్రిల్ 2–9 మధ్య అంతర్జాతీయ మద్దతు వారం

భారతదేశంలో రోజు రోజుకూ ప్రజాయుద్ధం తీవ్రతరం అవుతున్నది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) నాయకత్వంలో ఈ ప్రజాయుద్ధంలో లక్షలాది పేద రైతులు, మహిళలు, అస్పృశ్య ప్రజానీకం పాలు పంచుకుంటున్నారు. ఇప్పుడు ఈ యుద్ధం పది రాష్ట్రాలలో ఉన్నది.

ఈ ప్రజాయుద్ధం పేదరికానికీ భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడీకీ వ్యతిరేకంగా, భారత పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదంతో కలిసి వనరుల లూటీ, కుల పీడనా దోపిడీ అతి ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో జరుగుతున్నది.

సామ్రాజ్యవాదుల, ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదుల మద్దతు, సహాయాలతో భారత ప్రతీఘాతుక పాలక వర్గాలు విప్లవోద్యమాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. భారీ ఎత్తున అత్యాచారాలు చేస్తూ ఎన్నడూ లేనంత బర్బరత్వానికి పాల్పడుతున్నారు.

సామ్రాజ్యవాదం తరపున భారత ప్రభుత్వం ప్రజాయుద్ధాన్ని అంతర్గత భద్రతకు అత్యంత పెద్ద ప్రమాదం అంటూ, దేశవ్యాప్తంగా దీనికి వ్యతిరేకంగా ఎన్నడూ లేని స్థాయిలో 'ఆపరేషన్ గ్రీన్ హంట్' చేపట్టింది. అత్యంత సాయుధం అయిన బలగాలను, పోలీసులనూ అర్ధ సైనిక బలగాలనూ మొహరించి భారత ప్రజలలో భయాన్నీ ఊచకోతలనూ నాటడానికి ప్రయత్నిస్తున్నది. దాడులు, విచక్షణా రహిత విధ్వంసం, అత్యాచారాలు, మూకుమ్మడి హత్యలు, అరెస్టులు, మాయం చేయడాలు, ఆ పార్టీ అగ్ర నాయకుడు కామ్రేడ్ ఆజాద్‌ను చేసినట్టుగా నాయకులను హత్య చేయడం, జరుగుతున్నాయి. ఇదంతా చేసి ప్రజలు విముక్తి కోసం చేస్తున్న పోరాటాన్ని నెత్తురులో ముంచగలనని భ్రమ పడుతున్నది.

కానీ భారత ప్రజలు ప్రజాయుద్ధంలో ఐక్యం అయి ఉన్నారు. పెరుగుతున్న ధరలు, అవినీతి, రాజ్య ఉగ్రవాదాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన, సమ్మెలూ చేస్తున్నారు.

సామ్రాజ్యవాద ప్రభుత్వాలు, అమెరికా, ఐరోపా, రష్యా, వారి ప్రజా ప్రసార సాధనాలూ భారత ప్రభుత్వ నేరపూరిత చర్యను సమర్థిస్తున్నాయి. అయితే ఈ దేశాలలో కూడా నిరసన, సంఘీభావం పెరుగుతున్నాయి.

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) నాయకత్వంలో భారత ప్రజలు ప్రస్తుత ప్రపంచంలో వర్గ పోరాటంలో ఒక చారిత్రక పుటను రచిస్తున్నారు.

భారత ప్రజాయుద్ధ అభివృద్ధి ఇవాళ ప్రపంచంలో విప్లవం ముఖ్య ధోరణి అనీ, సంక్షోభంలో ఉన్న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ విప్లవ నూతన వెల్లువలో మావోయిజం కమాండ్, నాయకత్వ పాత్ర వహిస్తుందనీ నిర్ధారిస్తున్నది.

యావత్తు ప్రపంచ కార్మికవర్గమూ భారత ప్రజాయుద్ధ పురోగమనాన్ని దక్షిణాసియా ప్రాంతంలో అధికార బలాబలాలను ప్రశ్నించడమే కాకుండా, సామ్రాజ్యవాద ప్రపంచ వ్యవస్థకు కూడా సవాలుగా నిలిచింది.

ఈ ప్రజాయుద్ధానికి మద్దతు అంతర్జాతీయ కమిటీ ఒక గొప్ప అంతర్జాతీయ క్యాంపెయిన్‌ను ప్రారంభిస్తున్నది. దీనిని అన్ని రకాలుగానూ నిర్వహించాలి. సాధ్యమయినన్ని దేశాలలో నిర్వహించాలి. 2011 ఏప్రిల్ 2వ తేదీ నుంచీ 9వ తేదీ వరకూ ఇది నడుస్తుంది.

ఈ క్యాంపెయిన్ కార్మికవర్గ అంతర్జాతీయతావాదానికి, ప్రపంచవ్యాప్త అంతర్జాతీయ కార్మికవర్గ, విప్లవకారుల, ప్రజాస్వామిక

శక్తుల, పీడిత జాతుల, ప్రజల ఐక్యతకూ వ్యక్తీకరణగా ఉండాలి.

## భారత ప్రజాయుద్ధానికి మద్దతుగా అంతర్జాతీయ కమిటీ

## అంతర్జాతీయ సమీకరణా వారం

**(2011 మేడే నుంచీ వారం పాటు జరిగిన కార్యక్రమాల వివరాలు మావోయిస్ట్ రోడ్ 2011 జూన్ సంచిక నుంచీ)**

భారత ప్రజాయుద్ధానికి మద్దతుగా పాటించిన అంతర్జాతీయ వారం ఒక పెద్ద విజయం. ఇది అనేక రూపాలలో ఐరోపా, ఆసియా, అమెరికా, లాటిన్ అమెరికాలకు చేరుకుంది. అంతర్జాతీయ మద్దతును ఒక ప్రపంచవ్యాప్త లక్షణంగా చేసింది. అంతర్జాతీయ కమిటీ ఏర్పాటు చేసే నిర్ణయం, పంథా విజయవంతం అవుతాయని హామీనిచ్చింది.

ఇది భారత ప్రభుత్వ ప్రసార సాధనాలకూ సామ్రాజ్యవాదానికీ కూడా అర్థం అయింది. మేం వేసిన మార్గంలో ముందుకు వెళ్లడానికి ఇది మాకు ప్రోత్సాహకరంగా ఉన్నది.

సాధ్యమయినన్ని దేశాలలో భారత ప్రజాయుద్ధానికి మద్దతుగా కమిటీలు నిర్మిద్దాం.

రానున్న కాలంలో ఒక అంతర్జాతీయ మహాసభ నిర్వహించి, పెద్ద సంఖ్యలో మావోయిస్టు, విప్లవకర, సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులను ఐక్యం చేద్దాం.

### ఇటలీ

ఇటలీలో ఈ క్యాంపెయిన్ ఐక్యతా స్ఫూర్తితో నడిచింది. దేశీయంగానూ అంతర్జాతీయంగానూ కమ్యూనిస్టు విప్లవ శక్తులు, యువతా, మహిళలూ దాని ప్రాధాన్యతను అర్థం చేసుకునేలా సాగింది.

'మనం సముద్రంలో నీటిబొట్టులాంటివాళ్లం. కానీ సముద్రంలో చాలా బొట్లు ఉన్నాయి' – ఇదీ ఇటలీలో మా పని వెనుక ఉన్న స్ఫూర్తి.

ఇతర దేశాల విప్లవాలలో ప్రతీ పురోగమనమూ ఈ సముద్రంలో ఒక బొట్టు. అది ఈ ప్రపంచ ముఖాన్నే మార్చివేయగలదు.

ప్రతీ రోజూ సమాచారాన్ని పంపిస్తూ వచ్చాం. అంతర్జాతీయ పిలుపు గురించి ప్రచారం, పోస్టర్లూ వేస్తూ ఉన్నాం. ఒక స్లయిడ్ షో నిర్వహించాం. ఒక వీడియో తయారుచేసాం. కేంద్ర కార్యక్రమం లేనప్పటికీ స్థానిక, ప్రాంతీయ కార్యక్రమాలు జరిగాయి. ఇందులో కార్మికులు, నిరుద్యోగులు, ప్రమాదంలో ఉన్న కార్మికులు, విద్యార్థులు, మహిళలు, వలస కార్మికులూ పాల్గొన్నారు.

కార్మికుల, వలస కార్మికుల సభలు వెనెజియా, మార్ఘెరా, టారాంటో, పాలెర్మో, టురిన్‌లలో జరిగాయి. మిలాన్ వంటి చోట్ల వీధి మీటింగులు జరిగాయి. పాలెర్మో విశ్వవిద్యాలయంలో సభలు నిర్వహించారు. ఒక కరపత్రం ద్వారా మద్దతు తెలుపుతూ తీర్మానం విడుదల చేసారు. దీనికి టారాంటో, బెర్గామో, పాలెర్మోలలో ఫాక్టరీ కార్మికుల నుంచీ మద్దతు అందింది.

కార్మికులు, నిరుద్యోగులూ సంతకం చేసిన తీర్మానం – 'భారతదేశంలో 'కార్మికులు యజమానులను కాలబెడతారు'. మేం, కార్మికులం, తాత్కాలిక కార్మికులం, నిరుద్యోగ ప్రజలం, భారత ప్రతీఘాతుక పాలనకు, దాన్ని సమర్థిస్తున్న సామ్రాజ్యవాద శక్తులకూ వ్యతిరేకంగా ప్రజల పోరాటాన్ని ఎత్తిపడుతున్నాం.

భారతదేశంలో తమను తొలగించే, దోపిడీ చేసే యజమానులకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడుతున్నారు. అధిక ధరలు, అవినీతి, రాజ్య ఉగ్రవాదాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. పెద్ద ప్రదర్శనలు, సమ్మెలు, ఫాక్టరీ ఆక్రమణలూ యజమానులకు వ్యతిరేకంగా ఇతర రకాల చర్యలూ చేపడుతున్నారు.

భారతదేశంలో ప్రభుత్వం సహజ, మానవ వనరులను పాశ్చాత్య సామ్రాజ్యవాద బహు రాష్ట్రీయ కంపెనీలకు, భారీ ఉక్కు ఆటోమొబైల్ పరిశ్రమలు నడుపుతున్న టాటా, ఎస్సార్, జిందాల్, మిత్తల్ మొదలయిన నూతన గుత్తాధిపత్యాలకూ అమ్మివేయడానికి నిర్ణయించుకున్నది. ఈ కంపెనీలు కార్మికులను, ముఖ్యంగా మహిళలు, పిల్లలను తీవ్రంగా దోపిడీ చేసి లాభాలు పొందుతారు. ఈ లాభాల వల్ల వాళ్లు ఆ రంగాలలో పెద్ద అంతర్జాతీయ గుత్తాధిపత్యాలలో, ఇటలీ యజమానులతో కుమ్మక్కై, కొనుగోలుదార్లుగా వాటాదారులుగా ఉండగలుగుతున్నారు...

..శ్రామిక ప్రజలు హక్కుల కోసం, ఉద్యోగాల కోసం, వేతనాలు, మెరుగైన జీవన పరిస్థితుల కోసం పోరాటం, స్వేచ్ఛ కోసం పోరాటం, ప్రజాస్వామ్యం కోసం, యజమానుల అధికారాన్ని కూలదోయడానికీ కార్మికుల, విశాల ప్రజానీకపు చేతులకు అధికారం అందించడానికి పోరాటం, ఈ అన్ని పోరాటాలలో అంతర్జాతీయ స్వభావం ఉన్నది. ఇవి ప్రపంచవ్యాప్తంగా మనందరినీ ఐక్యం చేస్తాయి.

ఈ కారణాల వల్ల మేం భారత ప్రజలకూ వారికి నాయకత్వం వహిస్తున్న పార్టీకీ అత్యంత సంఘీభావాన్ని తెలియజేస్తున్నాం. శత్రు దాడులకు వ్యతిరేకంగా పోరాడుతూ విజయం వైపుగా పురోగమిస్తున్న వారిని అభినందిస్తున్నాం.

**ది విమెన్ ఆఫ్ ది రివల్యూషనరీ ప్రొలిటేరియన్ ఫెమినిస్టు మూవ్మెంట్ (విప్లవ కార్మికవర్గ స్త్రీవాద ఉద్యమ మహిళలు)** ఈ క్యాంపెయిన్‌లో చేరారు. వారి సందేశంలో ప్రజాయుద్ధంలో, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)లో పాలు పంచుకుంటున్న, మద్దతు ఇస్తున్న భారత మహిళలను ఎత్తిపట్టారు, మద్దతు ఇచ్చారు.

వాళ్లు ఇలా రాసారు – 'భారతదేశ విప్లవాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో మహిళలు అగ్ర భాగాన ఉన్నారని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఇటీవలి ఒక సర్వే ప్రకారం మహారాష్ట్రలో గెరిల్లా జోన్‌లలో ఉన్న 290 మంది మావోయిస్టులలో 74 మంది మహిళలు. వీరిలో కొందరు డివిజన్ కమిటీలలో ఉన్నారు. అనేకమంది కమాండర్లుగా ఉంటున్నారు. ఇప్పుడు పురుష కామ్రేడ్‌లను మించిపోయారు. రాజ్యం చేసే నిర్బంధ దాడులకు మహిళలు లక్ష్యంగా ఉంటున్నారు.

రాజ్యం, దాని నిర్బంధ బలగాలూ ప్రత్యేకంగా మహిళల పట్ల వ్యతిరేకంగా ఉంటారు. అత్యాచారాన్ని ఒక యుద్ధ సాధనంగా ఉపయోగించడానికి వాళ్లు వెనుకా ముందూ ఆడరు. అలాగే మహిళల మీద వర్గ, లైంగిక పీడనకు ఆ వ్యవస్థ మౌలిక లక్షణాలతో సంబంధం ఉంటుంది. ఈ కారణం వల్ల దీర్ఘకాలిక ప్రజాయుద్ధం అనేకమంది పీడిత మహిళలను ఆకర్షిస్తున్నది...

దీంతో భారత ప్రజాయుద్ధం మహిళా విముక్తి కోసం

అంతర్జాతీయ పోరాటంలో ఒక సమైక్య భాగం అవుతుంది. 'విప్లవంలో విప్లవం' చేయడం ద్వారా అంటే, రెండు రంగాలలో వర్గ పోరాటం, జెండర్ పోరాటం చేయడం వల్ల మహిళలు తమ మార్గాన్ని తయారు చేసుకుంటున్నారు. విప్లవ పోరాటాన్ని మార్చడానికి ఒక సాధారణ దృక్పథం తీసుకురావడానికి దోహదం చేస్తున్నారు...'

**మావోయిస్టు యూత్ ఆఫ్ రెడ్ బ్లాక్ (ఎర్ర విభాగపు మావోయిస్టు యువత)** కూడా పాలెర్మోలో పాలు పంచుకుంది. వాళ్లు ఇలా రాసారు – '...ప్రపంచ విప్లవ పురోగమనంలో నిర్ణయాత్మకంగా ఉన్న భారత ప్రజాయుద్ధాన్ని మేం ఒక నిజమైన అంతర్జాతీయ స్ఫూర్తితో సమర్థిస్తున్నాం. సామ్రాజ్యవాద కోటలలో, పట్టణాలలో పని చేస్తున్న మా యువ మావోయిస్టు విప్లవకారులకు భారత ప్రజాయుద్ధం ఒక ప్రేరణ, ప్రోత్సాహం...'

**ఇతర అనుబంధాలు**

అస్సోసియాజియోన్ సోలిడారిటా ప్రోలిటారియా, పార్టిటో డీ కార్క్, ది పార్టిటో కమ్యూనిస్టా డీ లావోరాటోరి డీ మాస్సా, ది కోఆర్డినేమెంటో ఇమ్మిగాటీ టోస్కానా నార్డ్, '32' డెమోక్రాటిక్ మాగజైన్ అనే సంస్థలు కూడా క్యాంపెయిన్‌లో పాలు పంచుకున్నాయి.

వాళ్లు ఇలా రాసారు – 'ఇవాళ దోపిడీ, యుద్ధం, సహజ వనరుల దోపిడీ, పర్యావరణ వినాశనాలకు వ్యతిరేకంగా భారత ప్రజల పోరాటం మా దేశంలో యావత్తు ప్రపంచంలో ప్రజల పోరాటం లాంటిదే. మన శత్రువు ఒక్కడే. అందుకే మేం ఏప్రిల్ 30వ తేదీన కార్రారాలో జరుగుతున్న అంతర్జాతీయ మద్దతు వారంలో భాగంగా ఒక కార్యక్రమం నిర్వహిస్తాం.

**స్పానిష్**

స్పెయిన్‌లో ఈ క్యాంపెయిన్ చాలా ప్రాధాన్యతతో కూడుకుని ఉన్నది. ఇది కాంటాబ్రియా, కాటాలోనియా, గాలీసియా కామ్రేడ్స్ మధ్య ఐక్యతను పెంపొందించింది. వీరితో స్పానిష్ స్టేట్‌లో భారత ప్రజాయుద్ధానికి మద్దతు అంతర్జాతీయ కమిటీలో ఒక సెక్షన్‌ను ఏర్పాటు చేయడానికి దోహదం చేసింది.

ఒక బాస్క్ ప్రచురణకర్త సహాయంతో 'భారత దేశంలో ప్రజాయుద్ధం' (వారి భాషలో) అన్న పుస్తకం ప్రచురించాం. భారతదేశంలో జరుగుతున్న విప్లవ క్రమం గురించి ఇది మొట్టమొదటి పుస్తకం. బూర్జువా పత్రికల 'సమాచారంతో చుట్టుముట్టడా'న్ని ఛేదించి, మద్దతూ సంఘీభావం పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

ఈ మద్దతు వారంలో ఒక రేడియో ప్రోగ్రాం తయారుచేసాం. కరపత్రాలూ పోస్టర్‌లూ పంచిపెట్టాం. అనేక పట్టణాలలో బ్యానర్‌లు పెట్టాం.

కమ్యూనిస్టు యూత్ ఆఫ్ జామోరా, కమ్యూనిస్టు రీకన్‌స్ట్రక్షన్ సంఘాలు ఈ క్యాంపెయిన్‌లో చేరాయి.

ఈ పుస్తకాన్ని పరిచయం చేయడానికీ స్పానిష్ స్టేట్‌లో విస్తృతంగా దానిని పంచిపెట్టడానికీ సభలు జరుపుతాం.

సమాచారాన్ని ప్రచారం చేయడంలో ఓడియో డీ క్లాస్ కలెక్టివ్ ముఖ్య పాత్ర వహించింది. వాళ్లు రాసినది – '...మద్దతు వారం ప్రాథమికంగా విశాల అర్థంలో అంతర్జాతీయతను ప్రతిబింబిస్తున్నది. అంటే దోపిడీకి గురి అయ్యే చోట్ల, అంతకంటే ముఖ్యంగా దోపిడీకి వ్యతిరేకంగా ఎక్కడ తిరగబడితే అక్కడ కార్మికుల సంఘీభావం ప్రతిబింబిస్తుంది....భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ను భారత ప్రభుత్వం తాను ఎదుర్కొంటున్న 'అతి పెద్ద ప్రమాదం'గా పేర్కొన్నది. అందుకనే భారత ప్రజాయుద్ధం మనకే కాకుండా, భారత ప్రజలకూ ప్రపంచ ప్రజలకూ ఒక ఆశారేఖ.

**కొలంబియా**

ది కామ్రేడ్స్ ఆఫ్ ది కమ్యూనిస్టు వర్కర్స్ యూనియన్ (మాలెమా) అనేక కార్యక్రమాలతో కలిసి ఉన్న ఒక విశాల క్యాంపెయిన్‌ను నిర్వహించింది.

సంఘటితంగా ఉన్న, లేని మార్క్సిస్టు లెనినిస్టు మావోయిస్టులనూ ఇతర విప్లవకారులనూ సంబోధిస్తూ ఒక కరపత్రం విడుదల చేసాం. ఇది ప్రజలలో పంచిపెట్టాం. ఇందులో, ప్రపంచ కార్మికవర్గ విప్లవంలో భాగంగా ఉన్న భారతదేశ ప్రజాయుద్ధాన్నీ విప్లవాన్నీ సమర్థించమని కోరాం.

దేశవ్యాప్తంగా అనేక నగరాలలో అంతర్జాతీయ సభలు, వీడియోతో సహా బహిరంగ మహాసభలూ జరిగాయి. ఈ సభలు విశ్వవిద్యాలయాలలో పని ప్రదేశాలలో ప్రజా సంఘాలలో జరిగాయి.

ఈ మద్దతు వారపు కార్యక్రమాల తరువాత అందరు కామ్రేడ్స్‌నూ విప్లవకారులనూ పిలిచి వాళ్లు ఒక మద్దతు కమిటీ ఏర్పాటు చేయాలనుకుంటున్నారు.

**ఫ్రాన్స్**

ది కమిటీ ఆఫ్ సపోర్ట్ టు ది రివల్యూషన్ ఇన్ ఇండియా (భారతదేశంలో విప్లవానికి మద్దతుగా కమిటీ) అంతర్జాతీయ కమిటీ కరపత్రాన్ని సమీప ప్రాంతాలలో, పట్టణాలలో స్కూళ్లలో, విశ్వవిద్యాలయాలలో, ఫాక్టరీలలో విస్తృతంగా పంచిపెట్టింది.

నాన్‌టెర్రె విశ్వవిద్యాలయంలో సామ్రాజ్యవాద వ్యతిరేక అధ్యయన దినాలలోనూ ఒక రేడియో ప్రోగ్రాంలోనూ పాలు పంచుకుంది. అలాగే ఆ వారంలో ఇతర ప్రాంతాలలో జరిగిన కార్యక్రమాల గురించి కూడా కమిటీ సమాచారం అందించింది.

**జర్మనీ**

హాంబర్గ్‌లో ఆల్టోనా బార్మ్‌బెక్, సెయింట్ పాలీ జిల్లాలలో కరపత్రాలు పంచారు. దాజీబావోస్‌లను విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వేసారు. ఏప్రిల్ 9వ తేదీన స్టర్న్‌షాంజె, సెయింట్ పాలీ మెట్రో స్టేషన్‌లో ఒక ర్యాలీ జరిగింది. ఇందులో 40 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ క్యాంపెయిన్‌ను లీగ్ అగెన్స్ట్ ఇంపీరియలిస్ట్ అగ్రెషన్ (సామ్రాజ్యవాద దురాక్రమణ వ్యతిరేక సమితి) నిర్వహించగా పెరూ మావోయిస్టులు, కొలంబియా, పాలస్తీనా కార్యకర్తలు, జర్మన్ సామ్రాజ్యవాద వ్యతిరేకులు మొదలయిన వాళ్లు కూడా చేరారు.

**స్వీడన్**

భారత నూతన ప్రజాస్వామిక విప్లవ సమర్థకుల బృందం స్టాక్‌హోమ్‌లో భారత రాయబార కార్యాలయం బయట గుమిగూడింది.

**'ప్రజల విజయం, తప్పదు !**
**ఆపరేషన్ గ్రీన్‌హంట్, నశించాలి !'**

అంటూ ఈ బృందం సభ్యులు నినాదాలు ఇచ్చారు. వందలాది కరపత్రాలు పంచారు. ఒక కామ్రేడ్ ఉపన్యాసం ఇచ్చారు. కొందరు భారతీయులు ఆ దారిన పోతూ, కార్యకర్తలను చూసి సంతోషించారు – 'ఆహా, మీరు మాకు మద్దతు ఇస్తున్నారు కదూ' అన్నారు.

కార్యాలయ సిబ్బంది బయటకు వచ్చి ప్రశ్నలు అడిగారు. కొందరు కోపంగా ఒక కారులో కూర్చుని ఉన్నారు. త్వరలో ఒక నూతన మద్దతు నిర్మాణం ఏర్పడుతుందని ఆశిద్దాం.

**ఆస్ట్రియా**

రివల్యూషనర్–కొమ్యూనిస్టిషర్ జుగెన్డ్‌వర్‌బాండ్ (ఆర్‌కేజేవీ) భారత ప్రజాయుద్ధ మద్దతు అంతర్జాతీయ క్యాంపెయిన్‌లో భాగమయింది. ఆస్ట్రియా దేశంలో విప్లవోద్యమమే కాక, మొత్తం 'వామపక్షమే' బలహీనంగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ క్యాంపెయిన్ ఆశ్చర్యకరంగా విజయవంతం అయింది.

ఇందులో ఆస్ట్రియాలో రెండు పెద్ద నగరాలు, వియన్నాలోనూ, ఎక్కువ సంఖ్యలో కార్మికులు, పెద్ద ఉక్కు ఫాక్టరీలూ ఉన్న ఎగువ ఆస్ట్రియాలో లిన్జ్ నగరంలోనూ రెండు ముఖ్యమైన బహిరంగ సభలు జరిగాయి. ఒక కామ్రేడ్ భారతదేశంలో ప్రజా యుద్ధంలో పరిణామాల చరిత్ర చెప్పారు. మరొకరు ఆపరేషన్ గ్రీన్ హంట్ గురించి, భాకపా (మావోయిస్టు) గురించీ మాట్లాడారు. ఈ ఉపన్యాసాల తరువాత (ఇవి రెడ్ డాన్ (ఎర్ర ఉదయం) అనే పత్రికలో కూడా ప్రచురించారు), నేపాల్ నుంచీ వచ్చిన ఒక కామ్రేడ్ మాట్లాడారు.

ఈ రెండు ఘటనలూ యువతను మంచిగా సమీకరించాయి. ఆస్ట్రియాలో ఒక్క వ్యక్తి ఏం చేయగలరన్న ప్రశ్న తరచూ ఎదురయింది. దీని గురించిన చర్చలో కార్మికవర్గ అంతర్జాతీయతా పద్ధతిలో సమాధానం ఇవ్వగలిగాం. వీటి తరువాత భారత రాయబార కార్యాలయం ఎదుట ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో ఇనీషియేటివ్ ఫర్ ది కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఎ రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ – ఐసీ ఆర్‌సీపీ కూడా పాల్గొంది. అలాగే మేడే నాడు భారత ప్రజాయుద్ధానికి మద్దతు ఇచ్చే కార్యక్రమం ఆ తరువాత కూడా ఆగలేదు. డెమొక్రటిక్ యూత్ మూవ్మెంట్ ఇన్ యూరోప్ (ఐరోపాలో ప్రజాస్వామిక యువ ఉద్యమం, ఏడీజీహెచ్)తో కలిసి ఆస్ట్రియాలో మావోయిస్టు శక్తుల మధ్య ఐక్యతా అవసరం గురించి ఒక ప్రకటన చేసాము...

**స్విట్జర్లాండ్**

ఏప్రిల్ 8వ తేదీన భారత మావోయిస్టు విప్లవోద్యమ సమర్థకులు జ్యూరిచ్‌లో జెనరల్ కన్సొలేట్‌లో ఒక బ్యానరు పెట్టారు.

**మెక్సికో**

ది క్లాసిస్ట్ యూత్ లీగ్ ఆఫ్ మెస్సికో (మెక్సికో యువ సమితి) అంతర్జాతీయ మద్దతు వారంలో పాలు పంచుకోమని పిలుపు ఇచ్చింది. భారతదేశంలో జరుగుతున్న వీరోచిత పోరాటం గురించి సమాచారం వ్యాపింపజేసింది. డాక్యుమెంటులు, ఒక ఫోటో ఎగ్జిబిషనూ తయారు చేసి ఈ విప్లవం గురించి ప్రచారం చేసారు.

**పనామా**

ది కమిటీ ఆఫ్ సపోర్ట్ ఆఫ్ ది పీపుల్స్ స్ట్రగుల్ ఆఫ్ పనామా (పనామా ప్రజా పోరాటాలకు మద్దతు కమిటీ) అంతర్జాతీయ వారంలో పాలు పంచుకుంది. ఈ క్యాంపెయిన్ కార్మికవర్గ అంతర్జాతీయతకు వ్యక్తీకరణ అనీ అంతర్జాతీయ కార్మికవర్గం, విప్లవకర, ప్రజాస్వామిక శక్తులు, ప్రపంచ పీడిత ప్రజల ఐక్యతను పెంపొందించుకోవడానికి ఒక మార్గం అనీ భావించింది.

**ఈక్వడార్**

ఈ దేశంలో క్యాంపెయిన్ విస్తృతంగా అనేక స్వతంత్ర శక్తుల ద్వారా జరిగింది.

ది ఫ్రెంట్ డీ లుచా పాపులర్ అనే సంస్థ స్కూళ్ళు, విశ్వవిద్యాలయాలలో విద్యార్థులలో ప్రజా యుద్ధం గురించిన అవగాహనను పెంపొందించేందుకు కార్యక్రమం తీసుకుంది.

ది కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఈక్వడార్ – సోల్ రోజో భారత ప్రజాయుద్ధానికి మద్దతుగా అనేక పోస్టర్‌లు పెట్టింది. కరపత్రాలూ బ్యానర్‌లూ వేసింది. తన సిద్ధాంతాలకు దృఢంగా కట్టుబడి ఉంటూ అధికార స్వాధీనానికి పార్టీని నిర్మించుకోవడం కొనసాగిస్తూ, ప్రపంచ కార్మికవర్గ విప్లవానికి సేవ చేయడం ద్వారా భారతదేశంలో కామ్రేడ్స్‌కు దోహదపడాలని భావించింది.

ది మూవ్మెంట్ వియెన్‌టోస్ డెస్‌పుబ్‌లో ప్రస్తుతం ప్రపంచ కార్మికులు, రైతులకు భారత విప్లవం అత్యంత ముఖ్యమైనదీ అతి పెద్ద ఆశారేఖ అని అన్నారు. అది సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధాన ఆధిపత్యాన్ని అంతమొందించాలన్న లక్షలాది కార్మికుల ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నదన్నారు.

**బొలీవియా**

ది రివల్యూషనరీ పీపుల్స్ ఫ్రంట్ (విప్లవ ప్రజా వేదిక) భారత విప్లవానికి మద్దతు అందించడం ప్రపంచ విప్లవకారులందరి కర్తవ్యం అనీ తమ తమ దేశాలలో విప్లవం కోసం పోరాడడమే దానికి మంచి మద్దతు అనీ అన్నది.

**కెనడా**

1967లో చారిత్రాత్మక నక్సల్బరీ ఉద్యమం నుంచీ మొదలుకుని మావోయిస్టు ఉద్యమం పునరుజ్జీవనం వరకూ జరిగిన ఘటనల, విప్లవకర పరిణామాల సమాహారం గురించి చెప్పే 'బ్లేజింగ్ ట్రయల్స్ – భారత విప్లవ ప్రస్థానం' అన్న డాక్యుమెంటరీని మైసన్ నార్మన్ బెతూన్ పుస్తక దుకాణంలో ప్రదర్శించారు. ఈ సినిమాలో 'ప్రపంచంలో అత్యంత పెద్ద ప్రజాస్వామ్యం'గా చెప్పుకుంటున్న ఒక క్రూర శత్రువును ఎదుర్కొంటున్న, నిర్మాణంలో ఉన్న నూతన ప్రజాస్వామ్యం గురించిన వీరోచిత పోరాట గాథ ఉన్నది.

**నేపాల్**

నేపాల్‌లో ఇటీవల ఏర్పడిన రివల్యూషనరీ ఇంటలెక్చువల్ కల్చరల్ ఫొరమ్, ఈ క్యాంపెయిన్‌లో పాలు పంచుకోవడం ఒక గొప్ప విషయం. ఇందులో భారత ప్రతీఘాతుక ప్రభుత్వం పీడిత ప్రజల మీద రాజ్య హింస అమలు చేయడాన్ని ఖండించారు. అంతర్జాతీయ క్యాంపెయిన్‌తో సంఘీభావం ప్రకటించారు.

**సామ్రాజ్యవాదమా, భారత ప్రభుత్వమా,**
**అంతర్జాతీయ క్యాంపెయిన్ గురించి కంగారుపడండి –**
**మావోయిస్టులకు ప్రపంచం అంతటా మద్దతు ఉన్నది...**
**– దక్షిణాసియా టెర్రరిజం పోర్టల్ వెబ్‌సయిట్ నుంచీ...**
**టైమ్స్ ఆఫ్ ఇండియా**
**పత్రిక రిపోర్ట్ ఆధారంగా –**

# పోరాట వార్తలు

## శ్రీకాకుళం - కోరాపుట్ డివిజన్

### పొట్టంగి బ్లాక్‌లో భూపోరాటాలు

నారాయణపట్నా భూ పోరాటం ప్రభావం పక్కనే వున్న బందుగాం, లక్ష్మీపూర్ బ్లాకుల్లోకి విస్తరించింది. అలాగే పొట్టంగి, నందపూర్, లమతాపుట్ బ్లాకులకూ విస్తరించింది. ఈ క్రమంలో పొట్టంగి బ్లాకులో భూమి, సారా, కరెంట్, నిర్వాసిత సమస్యలపై ప్రజలు ధర్నా, ర్యాలీలు చేయడమే కాకుండా, సంఘటితంగా భూస్వాములను ఎదిరిస్తూ భూ ఆక్రమణ పోరాటాలు చేపట్టి, విజయవంతం చేశారు.

2012 జనవరిలో మత్రిపుట్ ప్రాంతంలో 15 గ్రామాల ప్రజలు సంఘటితమై భూస్వామి నిరంజన్ ముదిలి ఆక్రమించుకున్న సుమారు 400 ఎకరాల భూమిని ఆక్రమించారు. దీనిలో 17 ఎకరాల, 8 సెంట్ల జీడిమామిడి తోటలు, 126 ఎకరాల, 40 సెంట్ల నీలగిరి (యూకలిప్టస్) ప్లాంటేషన్లు, సుబాబుల్ ప్లాంటేషన్లు వున్నాయి. రెండు గ్రామాల్లో వున్న 57 ఎకరాల, 32 సెంట్ల ధాన్యం పండే భూమిని ఆక్రమించారు. ఈ భూములన్నిటి నుండి సంవత్సరానికి 5 లక్షల రూపాయల డబ్బు, 150 క్వింటాళ్ళ ధాన్యం భూస్వామి, అతని కుటుంబ సభ్యులు రాబట్టుకునే వారు. ఈ భూస్వామి తమ్ముడు విశాఖ జిల్లా పెద్దబయలు మండలం ఆర్.ఐ.గా పని చేస్తున్నాడు. పట్టా భూములు ఆక్రమించుకోవడం తప్పని, కేసులౌతాయని ప్రజలను బెదిరించాడు. అయినా ప్రజలు వెనకడుగు వేయకుండా, బెదిరింపులు, పోలీసు కేసులను ఎదిరించి నిలబడ్డారు.ప్రస్తుతానికి పంపకాలు కాలేదు. వుమ్మడిగానే సాగుచేసుకుంటున్నారు.

2012 జూలై 28న నిరంజన్ ముదిలి తప్పులపై, భూ ఆక్రమణలపై ప్రజాకోర్టు నిర్వహించాలని, ముందు నుంచే ప్రజలు ప్రచారం చేశారు. చివరి వరకూ గాంభీర్యాన్ని ప్రదర్శించిన ముదిలి 27న రాత్రికే తన కారులో పారిపోవడానికి ప్లాన్ చేసుకున్నాడు. ఈ విషయం అర్థమైన ప్రజలు అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో 70 నాటుతుపాకులతో ఇంటిని చుట్టిముట్టి ముదిలిని ఇంటి నుంచి బైటకు రానివ్వకుండా చేశారు. ఉదయం 9 గంటలకు నిర్వహించిన ప్రజాకోర్టులో ఏడు గ్రామాల నుండి 500 మంది ప్రజలు హాజరయ్యారు. ఇదే ప్రజాకోర్టులో ముదిలి తమ్ముళ్లు ముగ్గుర్ని విచారించి, హెచ్చరికతో వదిలేశారు. దీనితో భూముల జోలికి రామని, కేసులు పెట్టబోమని కాగితం రాసి ఇచ్చారు. కొందరు మాట్లాడిన విషయాలపై తప్పులు ఒప్పుకున్నారు. గతంలో ఇతడితో మాట్లాడ్డానికే భయపడే ప్రజలు ప్రజాకోర్టులో వ్యక్తిత్వాన్ని ప్రదర్శించడం, ఆ చుట్టు పక్కల ప్రజల్లో మంచి ప్రభావాన్ని వేసింది. కొందరు అతనికున్న ట్రాక్టర్, రెండు జీపులు, ఒక అంబాసిడర్ కారు, రెండు బైకులు స్వాధీనం చేసుకోవాలని మాట్లాడారు. సుమారు ఇరవై సంవత్సరాల నుండి ఈ సమస్య నలుగుతున్నది. ఉన్న భూములు జోలాపుట్ డ్యామ్ ముంపులో పోతుండగా (ప్రతి సంవత్సరం నీరు పెరిగినప్పుడు మిగిలిన కాస్త భూములు కూడా మునిగి పోయేవి) కొండ భూములు, మెట్ట భూములు ముదిలి కుటుంబం ఆధీనంలో వుండేవి. కొత్త పోడు కొట్టడానికి ఫారెస్టు వాళ్ల భయం. ఇప్పుడీ సమస్య పరిష్కారం కావడంతో ప్రజలు కొత్త పోరాటాలకు సిద్ధమౌతున్నారు.

2012 జూన్ 10న కోరాపుట్ ఎమ్.ఎల్.ఎ, జిల్లా కాంగ్రెస్ నేతల సహకారంతో పద్మాపురంలో పదకొండు ఎకరాల 42 సెంట్ల భూమిని జగత్‌రామ్ ఆక్రమించుకున్నాడు. ఆ క్రమంలో ఆ కుటుంబంలో అందరూ అనారోగ్యాలతో చనిపోయారు. ముందు ఇల్లు కట్టుకోవడానికి కొంత భూమిని కొనుక్కున్నాడు ఇతడు. ఇతనిది పుక్కెలి గ్రామం. ఆ తర్వాత పది, పన్నెండు సంవత్సరాల నుండి పద్మపురం ప్రజలు భూమి గురించి మాట్లాడినప్పుడు మొత్తం అమ్మేశారని, పట్టా అయిపోయిందని, భూమిలోకి దిగితే, కేసులు పెడతానని బెదిరించేవాడు. ఈ ప్రాంతంలోకి పార్టీ ప్రవేశించాక, పార్టీ నేతృత్వంలో ప్రజలు కదిలి, విత్తనాల సమయంలో ఆక్రమించడంతో, బెదిరింపులకు పాల్పడ్డాడు. కానీ ప్రజలందరూ 70 నాగళ్ళతో భూములు దున్ని విత్తనాలు వేశారు. నాగలి లేని వారు పారలతో పనిలో కలిశారు. ప్రస్తుతం పంపకాలు కాలేదు. ఉమ్మడిగానే వుంది.

ఇదే సమయంలో పెద్దపాడులో తమ భూములను ఆక్రమించుకున్న వారి నుండి ప్రజలు తిరిగి స్వాధీనం చేసుకుని, పంపకాలు చేసుకున్నారు. సుమారు 15 ఎకరాల భూమి అది. దానిలో కొంత భూమిని సంత జరపడానికి కేటాయించారు.

కొట్టూబులో భూస్వామి ఆక్రమణలో వున్న నీలగిరి తోటలను నాలుగు గ్రామాల ప్రజలు వుమ్మడిగా నరికి కలపను తీసుకెళ్ళారు. ఆ భూమిపై భూస్వామి వెంకట్రావు, అతని తమ్ములకు అధికారం లేదని ప్రజా కోర్టులో స్పష్టం చేశారు.

సెప్టెంబర్ 2012లో పెద్దపాడు చుట్టు ప్రక్కల మహిళలు ఏకమై సంతలో సారా, బ్రాందీ, కల్లు నిషేధంకై మీటింగ్ చేసి సారా, బ్రాందీలను ధ్వంసం చేసారు. ప్రస్తుతం సారా, బ్రాందీలు బంద్ అయినాయి.

సెప్టెంబర్ 2012లోనే సుంకి పంచాయితీలో రెండు గ్రామాలు, రాళ్ళగడ్డ పంచాయితీలో ఆరు గ్రామాల ప్రజలు కరెంట్ సమస్యలపై పొట్టంగి బ్లాక్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు.

ఆగస్టు, సెప్టెంబర్ 2012లో రాళ్ళగడ్డ పంచాయితీ లీలగాం, సుంకీ పంచాయితీ ముంగారి గుమ్మ, ఈతల పాడులవద్ద ప్రభుత్వం మినీ హైడల్ ప్రాజెక్టులను నిర్మించ తలపెట్టారు. ఈ డ్యాముల వలన పంట భూములే కాక, వేలాది చింతచెట్లు, వందలాది పనస, ఇతర ఆధారిత చెట్లు నాశనమౌతాయి. ప్రజల ఆదాయంలో ఇక్కడ చింతచెట్ల నుండి వచ్చేదే ప్రధాన ఆదాయం. ఈ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా 13 గ్రామాల ప్రజలు సుంకిలోను, పొట్టంగిలోను ధర్నాలు నిర్వహించారు. దానితో లీలగాం, ఈతలపాడు డ్యామ్‌లను వుపసంహరించుకున్నారు. (ముంగారి గుమ్మ ప్రాజెక్టు గురించి ప్రకటించలేదు) ప్రజలు ఐక్యమై వ్యతిరేకించడంతో నిర్వాసిత సమస్య నుండి తప్పుకున్నారు.

### కూరగాయల గిట్టుబాటు ధరల పెంపుదల కోసం

నందపూర్, సిమిలిగూడ, పొట్టంగి బ్లాకుల్లో చల్లని వాతావరణం కారణంగా కూరగాయలు, ఆకు కూరల పంటలు బాగా పండుతాయి. ఆదివాసీ, గైరాదివాసీ రైతులు సంప్రదాయక వ్యవసాయ పద్ధతుల్లో కూరగాయలు పండించడంతో పాటు హైబ్రీడ్ విత్తనాలు కూడా వాడుతున్నారు. అలా వేసిన పంటలు సీజనల్‌గా మంచిగా పండి విశాఖ, హైద్రాబాద్, భువనేశ్వర్ వంటి నగరాలకు ఎగుమతి అవుతున్నాయి. మన్యం, ఏజెన్సీ ప్రాంతాల కాయగూరలు, దినుసులు, ఆకుకూరలకు పట్టణాల్లో గిరాకీ ఎక్కువ. కానీ ఇక్కడ దళారులు

రైతాంగానికి కనీస గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు. కొత్తిమీర బస్తా 200-250 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేసి, తిరిగి వాటిని పట్టణాల్లో 1000-1200 రూపాయలకు అమ్ముతున్నారు. ఇలా కేరెట్, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, టమోటో వంటి కూరగాయల పరిస్థితి ఇంతే. 2012లో క్యాబేజీ కిలో పావలా కావడంతో రైతాంగం ఆ తోటలను గొడ్లకు వదిలివేశారు. కిలో విత్తనాలు 500 నుంచి 1000 రూపాయల మధ్య వుంటుంది. కనీసం శ్రమ ఫలితం లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీనిపై ఏకమైన రైతాంగం కుందెలి గ్రామంలో 2012, ఆగస్టులో ఆరు వేల మందితో ర్యాలీ చేసి, సభ జరిపారు.

సంతల్లో బుట్టలతో తీసుకెళ్ళే వీరి దగ్గర సంతపన్ను (ఆశీలు) వసులు చేయడం బంద్ చేయాలని, గిట్టుబాటు ధరలు నిలకడగా వుంచాలని, శీతల గిడ్డంగులు నిర్మాణం చేయాలని, సంతల్లో లంచాలు బంద్ చేయాలని, రౌడీల దౌర్జన్యాలను అరికట్టాలని డిమాండ్ చేసారు.

ఈ పోరాటంతో సంతపన్ను (ఆశీలు), లంచాలు, రౌడీల దౌర్జన్యాలు బంద్ అయినాయి. గిట్టుబాటు ధరలు, శీతల గిడ్డంగుల విషయం మాత్రం అలాగే వుండి పోయింది.

## ఇన్‌ఫార్మర్ మండంగి రెల్లి ఖతం

నారాయణపట్నా బ్లాక్ బలిపట్టా పంచాయితీ, కంబిపాయ గ్రామంలో పి.ఎల్.జి.ఎ., గెనువా బాహిని కలిసి 2012 జూన్ 9న మధ్యాహ్నం మూడు గంటలకు ఇన్‌ఫార్మర్ రెల్లిని ఖతం చేశాయి.

ముఖ్యంగా రెల్లీ 2009 నుండి సంఘంలో పని చేస్తూ తమ ఏరియలో బాధ్యతాయుతమైన పాత్రనే పోషిస్తూ వచ్చాడు. 2010లో పోలీసు కేసులు వుండడంతో కోర్టుకు వెల్లిన రెల్లిని శత్రువు లోబరుచుకొని కోవర్ట్‌గా మార్చుకున్నాడు. అప్పటి నుండి రెల్లి రహస్యంగా ఫోన్స్ ద్వారా పోలీసుల సంబంధంలో వుంటూ మన నాయకత్వం వచ్చినప్పుడు దాడి చేయించేందుకు ప్రయత్నిస్తూ వచ్చాడు. 2011 జనవరిలో, మాసానమండ గ్రామంలో ప్రధాన బలగాలు మిలటరీ తర్ఫీదు ఏర్పాట్ల పనుల్లో వుండగా, ఒక పక్క అన్ని విధాలా సహాయ సహకారాల్ని అందిస్తూనే పోలీసులకు కబురిచ్చాడు. అయితే గ్రామస్తులు, ఇతర సంఘ నాయకత్వం అలర్ట్‌గా వుండడంతో, పి.ఎల్.జి.ఎ. ను, నాయకత్వాన్ని సురక్షితంగా రిట్రీట్ చేయించారు. అయినా తన మీద ఎటువంటి అనుమానం రాకుండా జాగ్రత్త పడుతూ రెల్లీ బుద్ధిమంతునిలా పని చేయడంతో స్థానిక దళానికి ఎటువంటి అనుమానం రాలేదు.

మరో అవకాశం కోసం ఎదురుచూస్తూ వున్న రెల్లి, 2011 సెప్టెంబర్ నెలాఖారులో మరోసారి మన ప్రధాన బలగాలు ప్రతిఘటనా ప్రయత్నాల్లో వుండగా దాడికి ప్లాన్ చేశాడు. ఈ సందర్భంలో ఆంధ్ర-ఒడిశా కమాండో బలగాలు పెద్ద మొత్తంలో గెరిల్లా బలగాలపైకి దాడికి వచ్చాయి. రెల్లీ ముందు రోజే పని వుందని దళం దగ్గర్నుంచి వెళ్ళి పోయి, తిరిగి పోలీసులతో కలిసి దాడికి వచ్చాడు. మన బలగాలు ధైర్య సాహసాలతో, చొరవతో ప్రతిఘటించడం మూలంగా కొంతమంది గ్రేహౌండ్స్ పోలీసులు గాయపడ్డారు. దానితో శత్రువు కాలికి బుద్ధిచెప్పాడు. గందరగోళపడి ప్రాణభయంతో పోలీసులు పడేసి పోయిన కిట్లు తదితర సామాన్లను ప్రజలు స్వాధీనం చేసుకున్నారు.

ఈ ఘటన జరిగిన వెంటనే రెల్లీ గ్రామం వదిలి పారిపోయి కోరాపుట్‌లో వున్నాడు. కొన్నాళ్ల తర్వాత తన గ్రామానికి (కంబిపాయకి) రావడంతో గ్రామస్తులు మిలీషియాకు కబురు అందించారు. పి.ఎల్.జి.ఎ. ప్రజల సమక్షంలో రెల్లీని విచారించి ప్రజల తీర్పు మేరకు ఖతం చేసింది.

## పాటమండ ఆంబుష్

కార్పెట్ సెక్యూరిటీలో భాగంగా నారాయణపట్నా, లక్ష్మీపూర్ నడుమ 200 మంది బలగాలతో బి.ఎస్.ఎఫ్.క్యాంప్ పెట్టారు. ఈ క్యాంప్ వచ్చాక శత్రువు సమన్వయంతో దాడులు పెరిగాయి. సంఘం కార్యక్రమాలు తగ్గాయి. అరెస్టులు, చిత్రహింసలతో, భయానక వాతావరణం సృష్టిస్తున్నాడు. పి.ఎల్.జీ.ఏ ప్రతిఘటన ముందున్నంత లేక పోవడంతో స్వేచ్ఛగా ప్యాట్రోలింగ్స్ నిర్వహిస్తున్నాడు. వాహనాల్లో ప్రయాణాలు చేస్తున్నాడు.

ఇలా వచ్చే శత్రువుని నిర్మూలించి ఆయుధాలు స్వాధీనం చేసుకోవాలనే లక్ష్యంతో 2012 సెప్టెంబర్ 1న కుక్కలతో పాటు వస్తున్న రోడ్ ఓపెన్ పార్టీపై గెరిల్లాలు మైన్స్ పేల్చారు. ఈ ఘటనలో ఇద్దరు బి.ఎస్.ఎఫ్. జవానులు చనిపోగా, మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఇది ఆ ప్రాంతంలో మంచి ప్రభావాన్ని వేసింది.

## బసనపుట్ బి.ఎస్.ఎఫ్ క్యాంప్ పై గెనువా బాహిని ఫైరింగ్

నారాయణపట్నం బ్లాక్ పొడపొదర్ పంచాయితీ బసన్‌పుట్ గ్రామంలో బి.ఎస్.ఎఫ్ క్యాంపు పెట్టిన దగ్గర్నుండి 2011లో క్యాంపు పెట్టిన దగ్గర నుండి పొడపొదర్, బలిపట్ట, తెంతులిపొదర్ పంచాయితీల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతూ బ్రతుకులెల్లదీస్తున్నారు.

కూంబింగ్ పేరుతో జవానులు, శాంతి సంఘం నాయకులు, గూండాలు గ్రామాలపై దాడులు చేస్తూ డబ్బులు, బంగారం దోచుకుంటూ, చేతికి దొరికిన కోళ్ళు, మేకలను చంపి క్యాంప్‌కు తీసుకొనిపోయి తినేవారు. కొద్దోగొప్పో పండిన పంటల్లోకి అర్ధ రాత్రులు గొడ్లను, మేకలను వదులుతూ పంటలను నాశనం చేయించేవారు. మొక్క జొన్న లాంటి పంటలైతే జవానులు, గూండాలు తిన్నంత వరకూ తిని మిగతా పంటను ధ్వంసం చేసేవారు. దాడులకు భయపడి గ్రామాలు, పాకలు వదిలి పురుషులు అడవుల్లోకి పారిపోతుంటే వున్న మహిళలపై జవానుల, శాంతి సంఘం గూండాల లైంగిక వేధింపులు, అత్యాచారాలు ఏరియాలో సర్వసాధారణమయ్యాయి. సంఘం కార్యకర్తల అపహరణలు, అరెస్టులు, చిత్రహింసలు, ప్రజల్ని బలవంతంగా ఎత్తుకుపోయి క్యాంప్‌ల్లో పనులు చేపించుకోవడం, చేయకుంటే చచ్చేలా చితకబాదటం కూడా అక్కడ ప్రజలు రోజూ చూసే దృశ్యాలే.

ఇలా క్యాంప్ వచ్చిన దగ్గర్నుండి దాడులకు గురికాని గ్రామం, జవానుల, గూండాల చేతిలో దెబ్బలు, బెదిరింపులు తెలియని కుటుంబం ఏరియాలో లేదంటే అతిశయోక్తి కాదు. జవానుల చేతిలో గాయపడిన మహిళల్ని, పిల్లల్ని తీసుకొని కోరాపుట్‌లోని జిల్లా కలెక్టర్‌కు సమస్య పరిష్కార దాబీ పత్రం సమర్పించినా ఫలితం శూన్యమే కావడంతో ప్రజలు దాబీ పత్రాలకు స్వస్తి చెప్పి పి.ఎల్.జి.ఏతో కలిసి ప్రజలు బి.ఎస్.ఎఫ్ క్యాంప్‌పై దాడికి సిద్ధపడ్డారు.

బి.ఎస్.ఎఫ్ జవానులు క్యాంపు ఫెన్సింగ్ గోడకు బయట పక్క నుంచి ఆనుకొని వున్న బోరింగ్ దగ్గర ప్రతి రోజూ సాయంత్రం 6-9 గంటల మధ్య స్నానాలు చేస్తున్న విషయం ప్రజలు గమనించారు. ముఖ్యంగా అక్కడ ఫైరింగ్ చేస్తే గాయపడటం, లేదా గందరగోళపడే అవకాశం వుండటంతో ప్రజలు పి.ఎల్.జి.ఏతో కలిసి రెక్కీ పూర్తి చేసుకొన్నారు. 5-6-2012న రాత్రి 9 గంటలకు జవానులపై

ఫైరింగ్‌కు సిద్ధపడ్డారు. అయితే అక్కడ ప్రజలకు, మిలీషియాకు అలాంటి చర్యలు కొత్త కావడంతో స్థానిక కమిటీ ప్రధాన బలగాల నుండి ఆరుగురిని వారికి మద్దతుగా కేటాయించింది. 20 మంది గెనువా బాహిని సభ్యులు బర్మార్లతో, కార్డెక్స్-ఓడిలతో తయారుచేసిన విల్లంబులతో ఫైరింగ్ చేశారు. ఊహించని ఆ ఘటనతో శత్రువు గందరగోళపడి కవర్లు తీసుకొని తీవ్ర భయాందోళనలకు గురయ్యాడు.

మిలీషియా కామ్రేడ్స్‌కు కొత్త కావడంతో ఒకసారి అందరూ ఫైర్ చేసేయడంతో మరలా ఫైర్ చేసేందుకు అవకాశం లేకుండా పోవడంతో శత్రువుకు వెంటనే విషయం అర్థమయ్యి ఫైర్ ఓపెన్ చేయలేదు. మిలీషియా కొంత గందరగోళ పడినప్పటికే పి.ఎల్.జి.ఎతో కలిసి సురక్షితంగా రిట్రీట్ అయ్యాడు.

ఇది చిన్న ఘటనే అయినప్పటికీ శత్రువుకు ముఖ్యంగా క్యాంపులోని జవానులకు ఒక వారం రోజులపాటు కంటి మీద కునుకు లేకుండా చేసింది. తమ పిల్లలు చేసిన ఈ ఘటనతో ఏరియా ప్రజలంతా గొప్ప వుత్సాహానికి గురయ్యారు. 'సమిష్టిగా సాహసిస్తే ఏదైనా సాధ్యమే' అనే విషయం స్వయంగా వారు అనుభవం ద్వారా తెలుసుకోవడంతో మిలీషియాకు తమపై తమకు మరింత నమ్మకం కల్గింది.

## ఈస్ట్ డివిజన్

### అంతర్జాతీయ శ్రామిక మహిళ దినం జరుపుకున్న ఆదివాసీ మహిళలు

ఈస్టు డివిజన్‌లో కోరుకొండ ఏరియా పరిధిలోని మల్కన్‌గిరి జిల్లా కుడుముల గుమ్మ బ్లాక్ తొల్లాల్ గ్రామంలో 2013 మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం సభ జరిగింది. సభకు సుమారు 800 మంది ప్రజలు పాల్గొన్నారు. వీరిలో సుమారు 500 మంది మహిళలు వున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ ఇక్కడ జీవిస్తున్న ప్రజలలో, మహిళల బతుకులు మరింత అధ్వాన్నంగా వున్నాయనీ, ఆదివాసీ రీతి, రివాజుల పేరుతో పితృస్వామ్య దోపిడీ, వివక్ష, అణచివేతలకు గురవుతున్నారనీ, ఆదివాసీ మహిళలు ఎంతగా సామాజిక శ్రమలో భాగస్వాములవుతున్నప్పటికీ ఆర్థిక, సాంస్కృతిక జీవనంలో నిషేధాలను భరిస్తున్నారన్నారనీ, మరోవైపు రాజకీయ నిర్ణయాల్లో వాళ్లకు ఎలాంటి భాగస్వామ్యం లేకుండా పోతున్నదనీ, మహిళలు సంఘటితపడి పోరాడడాన్ని తెగ పెద్దలు సహించలేక పోతున్నారని పైగా అసత్యాలతో, తప్పుడు ఆరోపణలతో మహిళలను నిందిస్తూ వీలైన అన్ని పద్ధతుల్లో ప్రచారం చేస్తున్నారన్నారు. సామ్రాజ్యవాద విష సంస్కృతి, మొబైల్స్ వాడకం విపరీతంగా పెరగడం, అడవుల పారిశ్రామికీకరణ మూలంగా మహిళల జీవితాలపై దుష్ప్రభావం పడుతున్నదనీ, హీనమైన సంస్కృతికి బీజాలు పడి మహిళలు అత్యాచారాలకు గురికావడం జరుగుతున్నదని వివరించారు. విముక్తి లక్ష్యంతో పోరాడుతున్న మహిళలు మన్యంలో తొలి నుండి తీవ్రమైన ప్రభుత్వ, పోలీసు నిర్బంధం, అణచివేత విధానాలకు గురవుతున్నారనీ, అందులో భాగంగానే వాకపల్లి, భల్లుగూడ ఘటనలు జరిగాయన్నారు. సాంప్రదాయ హింసా, అణచివేతలకు, రాజ్యహింసకు వ్యతిరేకంగా మహిళలు మిలిటెంట్‌గా పోరాడుతూనే, విముక్తి లక్ష్యంతో కొన సాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభకు హాజరైన మహిళలు కింది తీర్మానాలను ప్రతిపాదించి ఏకగ్రీవంగా ఆమోదించారు.

1) బహు భార్యత్వం రద్దు కావాలి.

2) బలవంతపు పెళ్ళిళ్ళు చేయరాదు.

3) బాల్య వివాహాలు బందు పెట్టాలి.

4) ఓలి, మొగనాలి పుచ్చుకోకూడదు.

5) ఆస్తిలో హక్కు కల్పించాలి.

### విజయవంతమైన పి.ఎల్.జి.ఎ. 12వ వార్సికోత్సవాలు

ఈస్ట్ డివిజన్‌లో పి.ఎల్.జి.ఎ. 12వ వార్సికోత్సవాలను విజయవంతం చేసేందుకు సుమారు వారం రోజుల ముందు నుంచీ ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. దీనికోసం గాలికొండ, కోరుకొండ ఏరియాల పరిధిలో 8 నుండి 15 మందితో కూడిన ఆరు క్యాంపెయిన్ టీంలను ఏర్పాటు చేసారు. ఈ క్యాంపెయిన్ టీంలు ఆ వారం రోజుల పాటు ఆయా ఏరియాల పరిధిలోని గ్రామాల వరకూ వెళ్ళి మీటింగులు చేస్తూ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ముఖ్యమైన మండల కేంద్రాలలో, పంచాయితీ కేంద్రాలలో పోస్టర్లు, బ్యానర్లు వేశారు. ఈసారి ప్రచారంలో దండకారణ్యంలో సైన్యం మోహరింపుకు వ్యతిరేకంగా, స్కూల్ భవనాల్లో పారా మిలిటరీ బలగాలు మకాం వేయడాన్ని వుపసంహరించుకోవాలనీ, గ్రీన్‌హంట్ ఆపరేషన్‌ను ప్రజాయుద్ధం ద్వారా ఓడించాలనీ ప్రచారం చేశారు. శత్రుదాడి కొనసాగుతున్న నేటి స్థితిలో పెద్ద పెద్ద సభలకు పూనుకోవద్దనీ, ఒకటి రెండు గ్రామాల పరిధిలో చిన్న చిన్న సభల ద్వారా పి.ఎల్.జి.ఎ. ఆవశ్యకతను, అవసరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనీ ఎస్.జెడ్.సి. ఇచ్చిన పిలుపును ఆధారం చేసుకుని, మిలీషియా, సంఘ నాయకత్వం, గ్రామ పార్టీ ఎక్కడికక్కడ వీధి మీటింగ్‌లు, సభలు, సమావేశాలు జరిపారు. ఈ క్యాంపెయిన్ ద్వారా పి.ఎల్.జి.ఎ. సాధించిన విజయాలను, ఎదుర్కొన్న అపజయాలను, వాటి గుణపాఠాలను, పి.ఎల్.జి.ఎ. కోల్పోయిన ప్రజాయుద్ధ యోధుల గురించి ప్రజలకు వివరించి చెప్పారు. దోపిడీ పీడనలు లేని నూతన సమాజ స్థాపన జరగాలంటే, సమాజంలో వేళ్ళూనుకొని వున్న భూస్వామ్య, దళారీ నిరంకుశ బూర్జువా వర్గాన్ని సామ్రాజ్యవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించివేయడానికి ప్రజాసైన్యం ప్రజలకు వుండాలనీ, మావో చెప్పినట్టు 'ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు ఏమీ లేదని', అందుకే ప్రజల ప్రజాస్వామిక రాజ్యాధికారం కోసం ప్రజలు విధిగా ప్రజాసైన్యంలో చేరాలనీ ప్రజలకు వివరించారు. వారం రోజులుగా నిర్వహించిన సభల ద్వారా 2,563 మంది ప్రజల్లోకి పి.ఎల్.జి.ఎ. పిలుపును తీసుకెళ్ళగలిగారు.

### విజయవంతమైన పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు

ఈస్టు డివిజన్‌లో కోరుకొండ ఏరియా పరిధిలోని పెదబయలు మండలం ఇంజెరి గ్రామం వద్ద 2012 సెప్టెంబర్ 21న పార్టీ ఆవిర్భావ సభ జరిపారు. ఈ సభలో చుట్టు పక్కల గ్రామాల నుండి సుమారు 800 మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంఘ నాయకత్వం మాట్లాడుతూ 1947 బూటకపు స్వాతంత్ర్యంతో ప్రజల మౌలిక సమస్యలేవీ కూడా పరిష్కరం కాకపోగా, రోజు రోజుకు మరింత తీవ్రతరం అవుతున్నాయనీ, దేశ రాజకీయ, ఆర్థిక, సైనిక రంగాలలో సామ్రాజ్యవాదుల జోక్యం పెరిగిందనీ, ఫలితంగా ప్రజలకు పోరాటం తప్ప మరే మార్గం లేదనీ అన్నారు.

దేశంలో అనేక రైతాంగ తిరుగుబాట్లకు, కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీ 1952 నాటికి రివిజనిస్టుగా

మారిపోయిందనీ, తెలంగాణా సాయుధ పోరాటం విద్రోహానికి బలైందనీ, నగ్జల్బరీ సాయుధ రైతాంగ పోరాటం ద్వారా మళ్ళీ సాయుధ పోరాట ఎజెండాను ప్రజల్లోకి తీసుకు వచ్చినది మన మావోయిస్టు పార్టీనే అనే విషయాన్ని ప్రజలకు గుర్తు చేసారు. మెజార్టీ ఆదివాసీల జీవితాలు దుర్భరంగా తయారయ్యాయనీ, క్రూరమైన అటవీ చట్టాల బంధనాల్లో బందీ అవుతున్నారనీ, అటవీ వుత్పత్తుల సేకరణపై అనేక ఆంక్షలు చోటు చేసుకుంటున్నాయనీ, 'స్వాతంత్ర్య' భారతంలో ఆదివాసులు పరాధీనం పాలవుతున్నారనీ, మరో వైపు ఇక్కడి ఖనిజాలను సామ్రాజ్యవాదులు తరలించుకుపోవడానికి స్థానిక ప్రజలపై ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో యుద్ధం చేపట్టి ప్రజలను అడవి నుండి గెంటివేస్తున్నారనీ మాట్లాడినారు. ఈ నేపథ్యంలో సీపీఐ (మావోయిస్టు) నాయకత్వంలో ప్రజలు కూడు, గూడు, నీడ, సమానత్వం, శాంతి, ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్నారనీ, దేశ అసమాన అభివృద్ధిని మార్చడానికి సాయుధ పోరాట మార్గం ఒక్కటే సరైనదనీ, అందుకు ప్రజలు నడుంబిగించి పోరాడాలనీ పిలుపునిచ్చారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ గ్రామాన పార్టీని నిర్మించుకోవాలనీ, పార్టీని నిర్మూలించాలనే శత్రు ఎత్తుగడలను ప్రజా యుద్ధం ద్వారా ఓడిద్దామని, రహస్య పార్టీని నిర్మించి బలోపేతం చేయటానికి కృషి చేద్దామని నినదించారు.

### బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా...

ఈస్టు డివిజన్‌లో జరుగుతున్న కాఫీ తోటల స్వాధీన పోరాటాన్ని పురోగమింపచేయడంలో భాగంగా, స్థానిక శత్రువులను, సాయుధ శత్రువుని దెబ్బతీయాలనే లక్ష్యంతో 2012 మే 10న కోరుకొండ ఏరియా కమిటీ పరిధిలోని జి.మాడుగుల మండలం లువ్వాసింగి, వంద్రంగిపాడు గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో ఆంబుష్ ఏర్పర్చడం జరిగింది. శత్రు రాక కోసం వేచిచూస్తున్న పి.ఎల్.జి.ఎ. బలగాల వునికి బహిర్గతమయ్యి శత్రునిఘాలో పడడం జరిగింది. దీంతో శత్రువు పథకం ప్రకారం పి.ఎల్.జి.ఎ. బలగాలపై కౌంటర్ దాడికి ప్రయత్నించాడు. అయితే శత్రురాకను ముందే పసిగట్టిన స్కౌట్ ఆంబుష్ పార్టీని అలర్ట్ చేసారు. పి.ఎల్.జి.ఎ. బలగాలను చుట్టు ముట్టి దెబ్బ తీయాలని శత్రువు చేస్తున్న ప్రయత్నాలను అర్థం చేసుకున్న ఆంబుష్ పార్టీ కమాండర్, మొత్తం ఆంబుష్ పార్టీని రిట్రీట్ కావాలనీ ఆదేశించారు. ఈ క్రమంలో స్వల్పంగా ఎదురుకాల్పులు జరిగాయి. ఇరువైపులా ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. అయితే ఆంబుష్ స్థలంలో అమర్చిన 8 మందుపాతరలు, 10 కిట్లు శత్రు స్వాధీనమయ్యాయి. తదనంతరం అడవిలో పశువులను కాస్తున్న కోరాబు తెల్లన్న పడాల్ (వద్రంగిపాడు గ్రామస్తుడు) పండలం అప్పారావు (ఎస్తాలు గ్రామస్తుడు)లను పట్టుకొని పి.ఎల్.జి.ఎ. ఆచూకీ చెప్పమని, ఆంబుష్ పార్టీకి మీరే భోజనాలు సమకూర్చారనీ, మా రాకను గమనించి సమాచారం అందించారని తీవ్ర చిత్రహింసలకు గురిచేసి హత్య చేసారు. ఎప్పటి మాదిరిగానే బూటకపు ఎన్‌కౌంటర్ కట్టుకథ అల్లారు. శవాలను రాళ్ళ సందుల మధ్యన కుక్కివేసి ఆకులు కప్పివేశారు. సాయంకాలం వరకు తమ గ్రామస్తులు ఇండ్లకు చేరకపోవడంతో వంద్రంగిపాడు, ఎస్తాలు, లువ్వాసింగి, గొడుగు మామిడి గ్రామాల ప్రజలు తమ సంప్రదాయక ఆయుధాలు చేతబూని, ఎదురుకాల్పులు జరిగిన అడవిని అణువణువునా గాలించసాగారు. చివరకు కొండ అంచున రాళ్ళ ఇరుకున దాచి పెట్టిన తమవారి శవాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే అప్పటికే శవాలను బయటికి తరలించడానికి హెలికాప్టర్ కోసం వేచిచూస్తున్న ప్రత్యేక పోలీసు బలగాలు (గ్రేహౌండ్స్, సి.ఆర్.పి.ఎఫ్.) ప్రజలు ఆ శవాలను తీసుకెళ్ళడాన్ని అనుమతించలేదు. ఈ క్రమంలో ప్రజలు పోలీసులపై తిరగబడ్డారు. ఒక దశలో ప్రజలు ఘటనా స్థలంలో హెలికాప్టర్ దిగకుండా పెద్ద ఎత్తున మంటలు రాజేశారు. దీంతో హెలికాప్టర్ దించడానికి నానా హైరానా పడాల్సి వచ్చింది. చివరికి ఘటనా స్థలంలోనే శవ పంచనామా జరిపి, పోస్టుమార్టం నిర్వహించాల్సి వచ్చింది. అనంతరం శవాలను ప్రజలు గ్రామాలకు తీసుకువెళ్లి తమ సాంప్రదాయాలకు అనుగుణంగా అంత్యక్రియలు జరిపారు.

ఈ ఘటనకు వ్యతిరేకంగా జి.మాడుగుల మండలం మద్దిగరువు గ్రామంలో 2012 జూన్ 6న ప్రజలు నిరసన సభ జరిపారు. సభను వుద్దేశించి వక్తలు మాట్లాడుతూ మన్యంలో వున్న సహజ వనరులైన బాక్సైట్ ఖనిజ సంపదను దోచుకోవడం కోసం, పెట్టుబడుదారులకు దోచిపెట్టడం కోసం, ప్రజానీకంపై పాలకవర్గాలు యుద్ధం ప్రకటించాయనీ, బాక్సైట్ వుద్యమానికి మావోయిస్టు ప్రేరణగా వుండటం మూలంగా సిపిఐ (మావోయిస్టు) పైన తీవ్ర అణచివేతకు పాల్పడుతున్నాయనీ, ఈ అణచివేతలో భాగంగానే ఈ ఇద్దరు ఆదివాసీలను బూటకపు ఎన్‌కౌంటర్‌లో కాల్చి చంపినారని మాట్లాడారు.

ఇదే ఘటనకు నిరసనగా చింతపల్లి మండలం కోరుకొండ గ్రామంలో కూడా సభ నిర్వహించారు. కూంబింగ్ ఆపరేషన్ల పేరుతో గ్రామాలపై దాడులు, అరెస్టులు, చిత్రహింసలు, నిత్యకృత్యంగా మారాయని, ఈ ఫాసిస్టు దమనకాండను ఖండిస్తూ మాట్లాడారు. అనంతరం రెండు చోట్ల కూడా భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈసభలలో సుమారు 2000 మంది ప్రజలు పాల్గొన్నారు.

అలాగే డివిజన్‌లోని కోరుకొండ ఏరియా, గాలికొండ ఏరియా ప్రజలు ఈ బూటకపు ఎన్‌కౌంటర్ మృతుల కుటుంబాలకు 21 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

### నిత్య నిర్బంధంలోనే విజయవంతమైన అమరుల సంస్మరణ వారం

ఈస్ట్ డివిజన్ లో 2012 జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు అమర వీరుల సంస్మరణ వారం విజయవంతం అయింది. ఈ సభలను విజయవంతం చేయడానికి సుమారు వారం రోజుల ముందు నుంచే ప్రచార కార్యక్రమాలు ప్రారంభించారు. దీనికోసం 8 నుంచి 10 మందితో కూడిన పదకొండు క్యాంపెయిన్ టీంలను ఏర్పాటు చేసారు. వీరు ఆ వారం రోజులు డివిజన్ వ్యాప్తంగా రోడ్డు పరిసర గ్రామాల వరకు వెళ్ళి మీటింగ్‌లు జరుపుతూ విస్తృతంగా ప్రచారం చేశారు. డివిజన్‌లో వున్న రెండు ఏరియా కమిటీల పరిధిలోని ముఖ్యమైన సెంటర్లలో సైతం బ్యానర్లు, పోస్టర్లు వేశారు. అమరుల జ్ఞాపకార్థం కోరుకొండ ఏరియా కమిటీ పరిధిలో నాలుగు స్థూపాలు, గాలికొండ ఏరియా కమిటీ పరిధిలో ఒక స్థూపాన్ని ప్రజలు నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా గాలికొండ ఏరియా కమిటీ పరిధిలో రెండు బహిరంగ సభలు నిర్వహించారు. ఒక సభలో 500 మంది ప్రజలు (వీరిలో 200 మంది మహిళలు) పాల్గొన్నారు. మరొక సభలో 800 మంది ప్రజలు (వీరిలో 300 మందికి పైగా మహిళలున్నారు) పాల్గొన్నారు. కోరుకొండ ఏరియా కమిటీ పరిధిలో నాలుగు సభలు నిర్వహించారు.

ఈ సభల్లో సుమారు మూడు వేల మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ సభల్లో వక్తలు మాట్లాడుతూ, సమాజంలో దోపిడి పీడనలను తొలగించి నూతన సమాజ స్థాపనకై జరుగుతున్న ప్రజా వుద్యమంలో ప్రజలందరూ క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అమరుల త్యాగాలు లేకుండా విప్లవోద్యమ పురోగమనాన్ని ఊహించలేమనీ, వాళ్ళ త్యాగాల ప్రేరణతో దృఢంగా ముందుకు సాగుదామనీ, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసి అమర వీరుల కన్న కలల్ని నిజం చేద్దామని ప్రతిన బూనారు.

## కామ్రేడ్ భగత్‌సింగ్ 80వ వర్ధంతి సభ

ఈస్ట్ డివిజన్‌లో కోరుకొండ ఏరియా కమిటీ పరిధిలోని చింతపల్లి మండలం కోరుకొండ గ్రామంలో 2012 మార్చి 23న కామ్రేడ్ భగత్‌సింగ్ 80వ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సభలో 1500 మంది ప్రజలు (వీరిలో 700 మంది మహిళలు) పాల్గొన్నారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ ఆనాడు ఆదివాసీ ప్రాంతాల్ని బ్రిటీష్ సామ్రాజ్యవాదులు ఏవిధంగా కొల్లగొట్టారో నేడు అదే విధంగా సామ్రాజ్యవాదులు ఆదివాసీ ప్రాంతాన్ని లూటీ చేస్తున్న విధాన్ని ప్రజలకు అర్థం చేయించారు. ఒకప్పుడు తెల్ల దొరలకు, వారి దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా భగత్‌సింగ్, రామరాజు నాయకత్వంలో ప్రజలు ఏవిధంగా పోరాడారో, అదే తరహాలో నేడు కూడా ప్రజలు వుద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా క్యాంపెయిన్ టీంల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సి.ఆర్.బి. పిలుపు మేరకు మావోయిస్టు ఖైదీలను రాజకీయ ఖైదీలుగా గుర్తించాలనీ, విప్లవకారులకు విధిస్తున్న పాశవికమైన శిక్షలకు వ్యతిరేకంగా పోరాడాలనీ, మార్చి 23న జైలు పోరాటాల సంఘీభావదినంగా పాటించాలనీ, పోస్టర్లు, బ్యానర్లు వేయటం జరిగింది. అలాగే జైలుపాలైన మిలీషియా, సంఘ నాయకులు, పి.ఎల్.జి.ఎ. లకు చెందిన వారి కుటుంబాలను సమీకరించటం జరిగింది. ప్రెస్‌మీట్ పెట్టి జైలుపాలైన వారి కుటుంబాలతో మాట్లాడించడం జరిగింది.

ఈ కార్యక్రమాలతో పాటు ఈ సందర్భంగా ఏరియాలోని యువతీ యువకులకు వాలీబాల్, విలువిద్య పోటీలను నిర్వహించారు. గెలిచిన వారికి విల్లంబులు, వాలీబాల్ కిట్లు పంపిణీ చేసారు.

## మన్యం పితూరీ సేన ద్వితీయ వార్షికోత్సవాలు

దోపిడీ పాలకవర్గాలు అనుసరిస్తున్న సామ్రాజ్యవాద అనుకూల ఆర్థిక విధానాల ఫలితంగా ప్రస్తుతం మన్యంలో ప్రజలు నిర్వాసిత సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇక్కడి ఆదివాసులను తమ మూల ఆవాస ప్రాంతాల నుండి గెంటి వేయడమే కాకుండా, ప్రతిఘటిస్తున్న వారందరినీ ప్రత్యేక పోలీసు బలగాలతో అణచివేస్తున్నారు. యూ.ఏ.పీ.ఏ, స్టేట్ సెక్యూరిటీ యాక్ట్, పి.డి.యాక్ట్ వంటి కేసులు పెట్టి జైళ్ళల్లో బంధిస్తున్నారు. బూటకపు ఎన్‌కౌంటర్లలో కాల్చి చంపుతున్నారు. మహిళలపై సామూహిక అత్యాచారాలకు పాల్పడుతున్నారు. తమ దైనందిన సమస్యలను సైతం బహిరంగంగా ప్రస్తావించకుండా నిర్బంధాన్ని అమలు చేస్తున్నారు. మన్యం అంతటా ఫోర్టిఫైడ్ పోలీస్ స్టేషన్స్‌తో, పోలీస్ క్యాంపులతో దిగ్బంధనం చేస్తున్నారు. ఈ క్రమంలో మన్యం ఆదివాసులు తమ వునికిని, తమ సహజ సంపదలను కాపాడుకోవడానికి ఆయుధాలు చేపట్టి, దోపిడీ పాలక వర్గాలతో వారి కిరాయి మూకలతో తలపడక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంట్లో భాగంగానే 'మన్యం పితూరీ సేన' ఆవిర్భవించింది.

మన్యం ప్రజల సుదీర్ఘ పోరాట చరిత్రకు కొనసాగింపుగానే ఈ మన్యం పితూరీ సేన ఏర్పడింది. భూస్వామ్య రాజరికానికీ, బ్రిటీష్ వాళ్ళకు వ్యతిరేకంగా పోరాడిన చారిత్రక వారసత్వం ఈ ప్రాంత ప్రజలకు వుంది. నాటి మన్యం పితూరీ పోరాట స్ఫూర్తితో, విస్థాపన సమస్యకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించడంలో భాగంగా, 2010 మే 7న (అల్లూరి రామరాజు వర్ధంతి దినం) ఈ సేన ఏర్పడింది.

2012 మే 7న ఈస్ట్ డివిజన్‌లోని కోరుకొండ ఏరియా పరిధికి చెందిన జి.మాడుగుల మండలం చింతగుప్ప గ్రామం వద్ద మన్యం పితూరీసేన ద్వితీయ వార్షికోత్సవ సభ జరిగింది. సభల్లో సుమారు 1500 మంది ప్రజలు పాల్గొన్నారు. వీరిలో 600 మంది వరకు మహిళలు వున్నారు. ప్రతి ఒక్కరు మన్యం పితూరీసేనలో చేరి, పోరాటాన్ని కొనసాగించాలలని ఈ సభలో వక్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జననాట్య మండలి బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సభను విజయవంతం చేయడానికి ప్రధాన, ద్వితీయ, పునాది బలగాలు రోజంతా పహారా కాస్తూ రక్షణ కల్పించారు.

## నిర్బంధం-ప్రతిఘటన

మన్యంలోని ఖనిజ సంపదపై దళారీ, బహుళజాతి కంపెనీల దేగకన్ను పడింది. మన్యం ప్రజలు బాక్సైట్ వెలికితీతకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేస్తూనే వున్నారు. కళింగనగర్‌లో జరిగిన నిర్వాసిత వ్యతిరేక పోరాటం, నారాయణపట్నాలో జరిగిన భూ ఆక్రమణ పోరాటాలు దేశ ప్రజలకు ప్రేరణగా నిలిచాయి. బహుళజాతి కంపెనీలకు తొత్తుగా వ్యవహరిస్తున్న కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం ఈ పోరాటాలను అణచివేయడానికి గ్రీన్ హంట్‌లో భాగంగా మన్యం ప్రాంతంపై వుక్కుపాదం మోపుతున్నది. వేలకొలది పోలీసు బలగాలను మోహరించి నిర్వాసిత వ్యతిరేక పోరాటాన్ని, కాఫీ తోటల స్వాధీన పోరాటాలను అణచివేయడానికి కుట్రలు పన్నుతున్నది.

మన్యంలో ఇప్పటికే 6 బెటాలియన్ల (సి.ఆర్.పి.ఎఫ్., ఎ.పి.ఎస్.పి.) పోలీసు బలగాలు తిష్టవేసి వున్నాయి. వీటికి తోడుగా విశాఖ కేంద్రంగా ఒక గ్రేహౌండ్స్ బెటాలియన్ వుండనే వుంది. అయినప్పటికీ పాలకులు ఇప్పటికివున్న బలగాల సంఖ్య సరిపోదని ఆందోళన చెందుతూ, బలగాలను పెంచే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంట్లో భాగంగా గతంలో క్యాంపులు ఎత్తేసిన చోట కొత్తగా ఔట్ పోస్టులు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. స్థానిక ఎ.పి.ఎస్.పి., (గ్రేహౌండ్స్), సి.ఆర్.పి.ఎఫ్. బలగాలు, ఒడిశా ఎస్.ఓ.జీ., బి.ఎస్.ఎఫ్. బలగాల సమన్వయంతో సంయుక్త ఆపరేషన్‌లు, సమాచార ఆధారిత దాడులు, ఏరియా డామినేషన్ తరహా దాడులు చేపడుతున్నాయి. ఏరియాలో ఎక్కడికయినా వెంటనే బలగాలను చేర వేసేందుకు విశాఖలో ఒక ట్రూప్ క్యారియర్, ఒక నేవీ హెలికాప్టర్‌లను నిరంతరం సిద్ధంగా వుంచుతున్నాయి. వైమానిక దాడులకు డ్రోన్ రిహార్సల్స్ నిర్వహిస్తున్నారు. మన పై ఈ మధ్య చేసిన దాడులకు (వడ్రంగిపాడు–లువ్వాసింగి, ఎర్ర చెరువుల) గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ.ఎస్.పి., ఓ.ఎస్.డిలు ఫీల్డ్‌లో వుంటూ బలగాలకు నాయకత్వం వహించడం కనిపిస్తున్నది. వేగవంతమైన సమాచారం కోసం ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్‌ను, సెల్ టవర్లు ఏర్పాటు చేయడం ద్వారా కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేసుకుంటున్నాడు. రాష్ట్రంలో నక్సలైట్ ప్రభావిత జిల్లాలలో విశాఖ

జిల్లా ఒకటి. అందులో భాగంగా ఐ.ఏ.పి (సమగ్ర కార్యాచరణ పథకం) కింద ఆరు మండలాలకు (కొయ్యూరు, చింతపల్లి, జి.కె. వీధి, జీ.మాడుగుల, పెదబయలు, ముంచంగిపుట్) 30 కోట్ల నిధులు వెచ్చించి మనకు బలంగా వున్న గ్రామాలను ఎంపిక చేసుకుని, వాటిని అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలతో ముంచెత్తు తున్నారు. స్థానికుల నుండి, ప్రత్యేకంగా ఆదివాసీ యువకుల నుండి రిక్రూట్ చేసుకొని గిరిజన బెటాలియన్ ఏర్పాటు చేస్తున్నారు.

మన్యం వుద్యమంపై అమలవుతున్న నిర్బంధాన్ని ఇందులో భాగంగానే చూడాలి. పార్టీని ప్రజల నుంచి వేరు చేసి దెబ్బ తీసేందుకు, సమాచార, సప్లై మరియు మానవ వనరులను అందకుండా చేసి, విప్లవోద్యమాన్ని అణచి వేసేందుకు, ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా బహుముఖ దాడిని చేపడుతున్నది. ప్రభుత్వ, పోలీసు అధికార్లు వుద్యమ ప్రాంతంలోని గ్రామాల్లో పర్యటించడం పెరిగింది. జనమైత్రి పేరుతో సహపంక్తి భోజన కార్యక్రమాలు చేపడుతూ, చీరలు, జాకెట్లు, గొడుగులు, దుప్పట్లు, మంకీ క్యాపులు, ఎండు చేపలు, విద్యార్థులకు వాలీబాల్స్, క్రికెట్ కిట్లు, బట్టలు, సైకిళ్ళు పంపిణీ చేయటం వంటి జనాకర్షక పథకాలతో ప్రజలను మభ్యపెట్టెందుకు ప్రయత్నిస్తున్నారు. డొంకరాయి, కొయ్యూరు, వై.రామవరం, ముంచంగిపుట్, పెదబయలు, జి.మాడుగుల, అన్నవరం, చింతపల్లి, జి.కె. వీధి, సీలేరు, చిత్రకొండ, జాన్‌భాయి, బోడ్‌పడా కేంద్రాలుగా వున్న బలగాల ద్వారా ఆంధ్రా-ఒడిశా సమన్వయంతో సంయుక్త దాడులు, ఏరియా డామినేషన్ కూంబింగ్‌లు చేపడుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని యుద్ధ వాతావరణం నెలకొని వుంది. విశాఖ మన్యంలోని అటవీ గ్రామాలు పోలీసులతో నింపి వేయబడిన కాన్‌సెంట్రేషన్ క్యాంపుల వలయంలో పోలీసుల ఇనుపబూట్ల చప్పుళ్ళతో బిక్కు బిక్కుమంటున్నాయి. ముంచంగి పుట్ మండలం, బూసిపుట్, జి.మాడుగుల మండలం, మద్దిగరువు లేక నుర్మతి, చింతపల్లి మండలం, కోరుకొండ, లంబసింగి, జి.కె. వీధి మండలం, జర్రెల, సప్పర్ల, పెదవలస, కుంకుంపూడి, దారకొండ, మల్కన్‌గిరి జిల్లా, కుడుములగుమ్మ బ్లాక్, జనతాపాయి లేక, గొందిగూడ గ్రామాల్లో ఎ.పి.ఎస్.పి., సి.ఆర్.పి.ఎఫ్, బి.ఎస్.ఎఫ్ క్యాంపులు పెట్టే ఆలోచనలో ప్రభుత్వం వుంది. భవిష్యత్‌లో పోలీసు నిర్బంధం మరింత పెరిగే అవకాశాలు మెండుగా వున్నాయి.

ఇక్కడ జరుగుతున్న విప్లవ కార్యక్రమాలను, బాక్సైట్ వెలికితీత వ్యతిరేక పోరాటాలను, కాఫీ తోటల స్వాధీన పోరాటాలను దెబ్బ తీయాలని ప్రభుత్వం, పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. 2012 జనవరి 25న కోరుకొండ ఏరియాకు చెందిన చింతపల్లి మండలం రాళ్ళగెడ్డ గ్రామాన్ని చుట్టుముట్టి కాఫీ తోటల స్వాధీన పోరాట నాయకత్వాన్ని అరెస్ట్ చేయడానికి ప్రయత్నించారు. దీంతో ప్రజలకు, ప్రత్యేక పోలీసు బలగాలకు మధ్య వాగ్వివాదం, చివరకు పరస్పరం దాడులు జరిగాయి . ఈ క్రమంలో ప్రజల కోపానికి నిలువలేక భాష్పవాయువు ప్రయోగించి, కాల్పులకు దిగారు. ప్రజలు కాల్పులను సైతం లెక్కచేయక, తమ సాంప్రదాయక ఆయుధాలతో దాడులు చేసారు. ఈ ఘర్షణలో ప్రజలు ఎనిమిది మంది గాయపడ్డారు. నలుగురు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. కొన్ని ఇండ్ల పైకప్పులను, టీవీలను, డిష్‌లను ధ్వంసం చేశారు. మరుసటి రోజు సుమారు 1500 మంది ప్రజలు అన్నవరం పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. గ్రామం పై దాడి చేసి కాల్పులు జరిపిన పోలీసులపై ఎస్.సి., ఎస్.టీ. అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. 2011 డిశంబర్ 24న పెదబయలు మండలం తూలం గ్రామాలపై తెల్లవారు జామున గ్రామానికి మూడు వైపుల నుండి చుట్టుముట్టి దాడి చేసి ఆరుగురు సంఘ, మిలీషియా సభ్యులను అరెస్ట్ చేసి తీసుకెళ్తుండగా గ్రామ ప్రజలు యావన్మంది తమ సాంప్రదాయక ఆయుధాలకు పనిచెప్పారు. దొరికిన పోలీసుల్ని దొరికినట్లు అంది పుచ్చుకుని చితక బాదినారు. సుమారు రెండు కిలోమీటర్లు వెంబడించి తరిమికొట్టి తమవారిని విడిపించుకున్నారు. గాలికొండ ఏరియా పరిధికి చెందిన కొయ్యూరు మండలం నల్లబెల్లి గ్రామాన్ని చుట్టుముట్టి దాడికి యత్నించగా గ్రామస్తులు తీవ్రంగా ప్రతిఘటించారు. ఈ ఘర్షణలో ఒక ఆర్.ఎస్.ఐ గాయపడ్డాడు. ఇదే ఏరియా జి.కె.వీధి మండలం బొడ్డమానుపాకల, వీరవరం, పెదపాడు, దోనుగుమ్మల గ్రామాలపై దాడులకు పూనుకున్నప్పుడు కూడ ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించారు. కూంబింగ్ ఆపరేషన్లు సర్వ సాధారణమై పోయింది. కూంబింగ్ జరిగిన ప్రతిసారీ వందలాది మంది పోలీసు బలగాలు ఏరియా డామినేషన్ చేపడుతూ మూడు లేక ఐదు రోజుల పాటు అడవుల్లోనే మకాం వేస్తున్నారు. గ్రామాలపై దాడులు చేసి మిలీషియా సభ్యులను, వారు దొరకనపుడు, ఇతర సామాన్య యువకులను తీసుకుపోయి చిత్రహింసలకు గురిచేసి అరెస్టు లేదా స్వచ్ఛంద లొంగుబాట్లుగా ప్రకటిస్తున్నాడు. సంతల్లో లోతట్టు గ్రామాల యువకులెవరు కనిపించినా నిర్బంధిస్తున్నారు. వేధిస్తున్నారు. గ్రామాల్లో సైతం యువకులెవ్వరూ లేకుండా చేసేందుకు వారిని రకరకాల వుపాధి కల్పన పేరుతో కంపెనీలకు తరలిస్తున్నారు. చిన్న పిల్లలను సైతం వుద్యమ ప్రాంతానికి దూరంగా వున్న స్కూళ్ళలో చేర్పిస్తున్నారు. మన ఆర్గనైజేషన్ కంటిన్యూషన్ లేని ప్రాంతాలలో కూడా కూంబింగులు జరుగుతున్నాయి. జనమైత్రి పేరుతో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువ కావడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. కళాజాత, కళా బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా, పోస్టర్లు, కరపత్రాలు, మౌఖిక ప్రచారం ద్వారా సాంస్కృతిక ప్రచార రంగాలలో, ఇలా వివిధ రంగాలలో బహుముఖ దాడి చేస్తున్నాడు. అయితే ప్రభుత్వ దమననీతిని అర్థం చేసుకున్న ప్రజలు పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ప్రజలు చైతన్యంతో శత్రుదాడిని ఎదిరించడానికి సిద్ధపడుతున్నారు.

## ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ అప్పన్న ఖతం

ఈస్టు డివిజన్‌లోని విశాఖ జిల్లా పాడేరు డివిజన్ కేంద్రంలో 2012 ఏప్రిల్ 25వ తేదిన పాడేరు నగరం నడి బొడ్డున స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ కూడ అప్పన్నను పి.ఎల్.జీ.ఏకు చెందిన యాక్షన్ టీం ఖతం చేసింది. ఇతడు గతంలో మనపై జరిగిన అనేక దాడుల్లో పాల్గొన్నాడు. కూంబింగ్ ఆపరేషన్ల పేరుతో గ్రామాలపై దాడులకు పూనుకోవడం, ప్రజలను హింసించడం, అక్రమ అరెస్టులకు పాల్పడటం వంటి ఘోర కృత్యాలకు కారకుడు. స్థానిక ఆదివాసీ యువతీ యువకులను చేరదీసి ఇన్‌ఫార్మర్లుగా తయారుచేసి విప్లవోద్యమానికి వ్యతిరేకంగా నిలబెట్టడం వంటి చర్యలకు పూనుకున్నాడు. అందుకే ఇతడికి మరణదండన విధించాల్సి వచ్చింది. ఈ చర్య పోలీసు విభాగానికి గుండెల్లో రైళ్లు పరిగెత్తించగా, పీడిత ప్రజానీకంలో మంచి ప్రభావాన్ని వేసింది.

## మల్కనగిరి డివిజన్

### సాగునీటి కోసం పోరాడుతున్న రైతులు

మల్కనగిరి జిల్లాలోని ప్రధానంగా ఆదివాసీలు నివసించే ప్రాంతాలలో వ్యవసాయం నేటికీ వర్షం పైనే ఆధారపడి వుంది. అతివృష్టి, అనావృష్టి మూలంగా పంటలు చేతికి రాక రైతులకు కరువు కాటకాలు సాధారణమయ్యాయి. పంటలు పండక, ఉపాధి లేక ప్రతి సంవత్సరము ప్రజలు కూలి పనులు వెతుక్కుంటు పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారు. జిల్లాలో పుష్కలమైన నీటి వనరులున్నా వాటిని ఆదివాసీల భూములకు అందించాలనే చిత్త శుద్ధి పాలకులకు లేదు. చిత్రకొండలో భారీ డ్యాంను నిర్మించి వందలాది గ్రామాల ప్రజలను నిర్వాసితులను చేసి నీటిని, కరెంటును ఆంధ్రాకు తరలించారు. మిగులు నీటిని (కరెంటు ఉత్పత్తికి వినియోగించి వదులుతున్న నీరు) వృధాగా ఎక్కువ భాగం నదుల్లోకి వదులుతున్నారు. కొంత భాగాన్ని మైదాన గిరిజనేతరుల(బెంగాలీల) భూములకు కెనాల్ ద్వారా అందిస్తున్నారు.

ఆదివాసీ గ్రామాల పక్క నుండి కెనాల్ వెళ్తున్నా, నదిలో నీరు వృధాగా పోతున్నా వారి భూములకు నీరందించడం లేదు. కలిమెల బ్లాక్‌లోని చింతలవాడ, బెజ్జంకివాడ, మరిగట్ట, తెల్లరాయి, మన్నెంకొండ పంచాయితీల ప్రజలు, 2009 నుండి సాగునీటి సాధన పోరాట ఐక్య కార్యాచరణ కమిటిని ఏర్పాటు చేసుకొని, కొరకటపల్లి నుండి మన్నెంకొండ వరకు కెనాల్ నిర్మాణం చేసి రైతులకు సాగునీరు అందించాలని వివిధ రూపాలలో (ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోల ద్వారా) వేలాది రైతాంగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. గత సంవత్సరము ఆగస్టు–సెప్టెంబర్‌లలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా (రాష్ట్ర వ్యాప్తంగా) చేపట్టిన పొలి (రెవెన్యు గ్రామం) గ్రామ సభల (పంచాయితి స్థాయి) ఎన్నికలను పూర్తిగా బహిష్కరించి తమ నిరసనను తెలియజేశారు. అయినా ప్రభుత్వం స్పందించక పోవడంతో 500 మంది ప్రజలు కలిమెల బ్లాక్ ఆఫీసును దిగ్బంధించి, తాళాలు వేసి అధికారులను పంపించి వేసారు. ఏరియా ఆర్.సి.ఎస్. నాయకత్వంలో మూడు వేల మంది ప్రజలు సమావేశమై బ్లాక్‌లోని ప్రజా ప్రతినిధులందరిని (బ్లాక్ చైర్మన్, జెడ్.పి.టి.సి.లు, సమితి సభ్యులు, సర్పంచ్) ప్రజా కోర్టులో నిలదీసి రాజీనామాలను డిమాండ్ చేసారు. దీనితో ప్రజా ప్రతినిధులందరు మూకుమ్మడిగా రాజీనామాలు చేసారు. దానితో గందరగోళపడిన ప్రభుత్వం కలెక్టర్ ద్వారా ప్రజా ప్రతినిధులతో మంతనాలు జరిపి మూడు నెలల్లో సర్వే పనులు ప్రారంభిస్తామని, రాజీనామాలు ఉపసంహరించుకోవాలని, ప్రజలు సర్వే అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఆ తదుపరి సర్వేలు తూతూమంత్రంగా ప్రారంభించి మరోసారి ప్రజలను మోసగించారు. ఆరు నెలలు గడిచినా అది ముందుకు సాగలేదు. ఈ సారి మరోమారు ఏ.వి.ఆర్.సి.ఎస్ నాయకత్వంలో 2500 మంది ప్రజలు సమావేశమై ప్రజా ప్రతినిధులను నిలదీయగా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం, మోసపూరిత విధానాలను నిరసిస్తు మూకుమ్మడి రాజీనామాలు చేసారు. దానిలో కలిమెల బ్లాక్ అధికారులు ఆఫీసులకు తాళాలు వేసి వెళ్ళిపోగా, ప్రభుత్వ పరిపాలన తాత్కాలికంగా స్తంభించి పోయింది. కలెక్టర్ చర్చలకు ఆహ్వానించినా ఎవరూ వెళ్ళకుండా తమ డిమాండ్ పరిష్కరించే వరకు పోరాడుతామని దృఢంగా ప్రకటించారు.

### జిల్లా బంద్ విజయవంతం

మల్కనగిరి జిల్లాలోని ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకత్వంలో కలిమెల, పొడియా ఏరియాలలో సాగునీటి సాధనకు, పోలవరం డ్యాం నిర్మాణంకు వ్యతిరేకంగా, గుమ్మ ఏరియాలో మాచ్‌ఖండ్ డ్యాం నిర్వాసిత సమస్యకు వ్యతిరేకంగా, కట్‌ఆఫ్ ఏరియా అభివృద్ధి కోసం, కొండరెడ్లను ఆదివాసులుగా గుర్తించాలనే డిమాండ్‌తో పాటు విద్య, వైద్యం, ఉపాధి, వలసల నివారణ తదితర సమస్యలపై, విద్యార్థులు తమ సమస్యలపైన, అలాగే ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను నిలిపి వేయాలని, ప్రజలు వివిధ రూపాలలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పోరాడుతున్నారు. ప్రభుత్వం ప్రజల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా పోరాడే ప్రజలను కర్ర–కంద పాలసీల ద్వారా పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నది. కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని అణచివేత విధానాలలో భాగంగా రోడ్లు, పోలీసు భవనాలు, సెల్‌టవర్స్ నిర్మాణాలపై ఖర్చు చేస్తూ, సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలు, బూటకపు సంస్కరణలు చేపడుతున్నది. పోరాడుతున్న ప్రజలపై, నాయకత్వంపైన దాడులు, అక్రమ అరెస్టులు కొనసాగిస్తున్నది. 2012 సెప్టెంబర్‌లో ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పొలి సభలు, గ్రామ సభలు నిర్వహించి ప్రజల వద్దకు పాలన తీసుకు పోవాలని ప్రతిష్టాత్మకంగా వారం రోజుల కార్యక్రమంను చేపట్టింది. ఈ కార్యక్రమంను నిరసిస్తు ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించి, ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను నిలిపి వేసేంత వరకు గ్రామ సభలను బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిస్తు పార్టీ, ప్రజాసంఘాల పేరుతో పోస్టర్స్, ప్రతికా ప్రకటనలు, మీటింగ్‌ల ద్వారా ప్రచారం చేసి గ్రామ సభల ప్రారంభ దినం సెప్టెంబర్‌లో జిల్లా బంద్‌కు పిలుపునిచ్చాం. ఈ బంద్‌ను ప్రజలు సంపూర్ణంగా విజయవంతం చేసారు. ప్రభుత్వం పోలీసు బలగాల రక్షణలో సభలు నిర్వహించ డానికి, ప్రజలను భయపెట్టడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా సభల నిర్వహణకు వచ్చిన అధికారులను నిలదీస్తూప్రభుత్వ లెక్కల ప్రకారమే 280 గ్రామాలు ఈ సభలను పూర్తిగా బహిష్కరించి తమ ప్రధాన డిమాండ్లను మరోమారు ప్రభుత్వం ముందుంచారు.

### పశువుల స్వాధీనం - పంపిణీ

మల్కనగిరి జిల్లా కలిమెల ఏరియాలో ప్రతి సంవత్సరము వర్షాకాలం పశువులకు అంటు వ్యాధులు సోకుతాయి. ప్రభుత్వం నుండి పశు సంరక్షణకు పశు వైద్యశాలలు, డాక్టర్‌లు లేకపోవడంతో వందల పశువులు చనిపోయి రైతులకు దున్నుకోవడానికి పశువులు లేని పరిస్థితి ఏర్పడుతున్నది. మరొక వైపు పశువుల వ్యాపారులు అప్పుల పాలైన రైతులు, పేద రైతుల నుండి పశువులను కొనుగోలు చేసి ప్రతి సంవత్సరము వేలాదిగా కబేళాలకు తరలిస్తున్నారు. ఈ విషయంపై ఏ.వి.ఆర్.సి.ఎస్. ప్రచారం చేయడంతో పాటు స్థానిక వ్యాపారులను పిలిచి నచ్చజెప్పింది. కాని లాభాలను మాత్రమే ఆశించే వ్యాపారులు పెడ చెవిన పెట్టారు. దీనితో ఆగ్రహించిన రైతులు ఏ.వి.ఆర్.సి.ఎస్ నాయకత్వంలో కబేళాలకు తరలిస్తున్న 200 పశువులను స్వాధీనం చేసుకొని 12 గ్రామాలలోని పూర్తిగా పశువులు లేని 120 కి పైగా పేద రైతు కుటుంబాలకు పంపిణి చేసారు. పశువులను వ్యాపారులకు అమ్మవద్దని, వ్యాపారులు కబేళానికి తరలించడాన్ని మానుకోవాలని, రైతులే పశు సంరక్షణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు, పద్ధతుల గురించి ప్రచారం చేసారు. గ్రామాలలో అంటు వ్యాధులు సోకిన పశువులకు మందులు తెప్పించి వైద్యం చేయించే బాధ్యతలను ఆర్.పి.సి.లు చేపట్టాయి.

## చిత్రకొండ డ్యాం ముంపు నిర్వాసితులను ఆదుకున్న ప్రజానీకం

1956లో సీలేరు నదిపై ఆంధ్రా-ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి భాగస్వామ్యంతో విద్యుత్ ఉత్పత్తికి చిత్రకొండ వద్ద భారీ డ్యాంను నిర్మించాయి. డ్యాం నిర్మాణం వల్ల వేలాది హెక్టార్ల భూములు, వందలాది గ్రామాలు, వేలాది ప్రజలు, అడవులు ముంపుకు గురయ్యాయి. ముంపుకు గురయ్యిన ప్రజలకు ప్రభుత్వం ఎలాంటి నష్ట పరిహారం చెల్లించలేదు. చెల్లాచెదురయిన ప్రజలు తలో దిక్కుకు వెళ్ళగా ఎటూ వెళ్లలేని వారు రిజర్వాయర్ అంచున ఉన్న కొండలను ఆధారం చేసుకొని నది, రిజర్వాయర్ పరీవాహక ప్రాంతంలో కొద్దిపాటి భూములపై ఆధారపడి బతుకుతున్నారు. 2011లో రిజర్వాయర్‌లో అధిక నీటిని నిల్వ చేయడంతో పరీవాహక భూములు, పంటలు పూర్తిగా ముంపుకు గురై మరోసారి నిర్వాసితులయ్యారు. నీటిమట్టం తగ్గించాలని, పంట నష్టపోయిన, ముంపుకు గురయిన భూములకు నష్ట పరిహారం చెల్లించాలని బించినాంచల్ ఆదివాసీ సంఘం నాయకత్వంలో గుమ్మ బ్లాక్ కేంద్రంలో వేలాది రైతాంగం ధర్నా, ర్యాలీ చేసి ప్రభుత్వానికి తమ విజ్ఞాపన పత్రాన్ని అందజేసారు. ప్రభుత్వం భూమి పట్టాలున్న రైతులకే నష్ట పరిహారం చెల్లిస్తామని తిరకాసు పెట్టి, ఆ భూములు ప్రభుత్వ భూములుగా చూపి ప్రజలకు మొండి చేయి చూపింది. ఈ నిర్వాసిత ప్రజల న్యాయమైన పోరాటానికి జిల్లా ప్రజల నుండి మద్దతు సంఘీభావం అంద జేయడంతో పాటు ప్రజలను ఆదుకోవడానికి ఆర్థిక సహాయం అంద జేయమని పార్టీ పిలుపునిచ్చింది. దానితో చిన్న వ్యాపారులు, విప్లవ సానుభూతిపరులు, ప్రజలు, మాచిఖండ్, పాడియా, కలిమెల, తెంతుగుమ్మ ప్రాంతాల నుండి 280 క్వింటాళ్ళ బియ్యం వసూలు చేసి అందజేయగా, ముంపుకు గురైన నక్కమామిడి, ఒంద్రాలు, జోడాం పంచాయితీలలోని 35 గ్రామాలలో ప్రతి కుటుంబానికి 25 కె.జీలు చొప్పున బించినాంచల్ కమిటి ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. ఈ వార్త ప్రతికలలో ప్రముఖంగా ప్రచారం కావడంతో ప్రభుత్వం ఇన్ని క్వింటాళ్ళ బియ్యం జిల్లాలో ఎలా తరలించబడ్డాయో ఎంక్వయిరీ జరుపమని అధికారులను ఆదేశించింది తప్ప సహాయం చేయడానికి, ఆదుకోవడానికి సిద్ధపడక తన ప్రజా వ్యతిరేక ముఖాన్ని మరో మారు ప్రదర్శించి ప్రజల వ్యతిరేకతకు గురైంది.

## సిమెంటు ఫ్యాక్టరిని అడ్డుకొన్న ప్రజలకు విప్లవ జేజేలు....

మల్కనగిరి జిల్లా పొడియా ఏరియాలోని కోరుకొండ బ్లాక్ పరిధిలోని బురస మట్టేరు, ఉస్కాలు పరి సర గ్రామాల భూములలో సిమెంటు రాయి నిక్షేపాలు వున్నాయని, 2007లో సిమెంటు ఫ్యాక్టరీని స్థాపించే (ప్రైవేటు కాంట్రాక్టర్) లక్ష్యంతో మధ్య దళారీల ద్వారా రైతుల భూములను కారుచౌకగా కొనుగోలు చేసి లేదా ఆక్రమించే ప్రయత్నం చేసారు. ప్రజలు వ్యతిరేకించడంలో స్థానిక గ్రామపెద్దలను, ప్రజా వ్యతిరేకులను జిల్లా బి.జె.పి నాయకుడు ఇంద్రమాడి కూడగట్టి ప్రజలను బెదిరించే ప్రయత్నం చేయగా, ప్రజా ప్రతిఘటనలో భాగంగా 2008 ఇంద్రమాడిని మన పి.ఎల్.జి.ఎ ఖతం చేసింది. దానితో వెనక్కి తగ్గిన కంపెనీ యాజమాన్యం తిరిగి 2012లో మరోమారు స్థానిక గ్రామ పెద్దలు, భూస్వాములను ఆర్గనైజు చేసి ముందు పెద్దాలు, వుస్కాల్ భూస్వామి అరుణ్ (పారిపోయిన భూస్వామి) భూములను కొనుగోలు చేశారు. వారి సహాయంతో భర్తలు చనిపోయిన మహిళలకు ఫించన్లు యిప్పిస్తామని భూమి పట్టాలని తీసుకొని పెద్ద మొత్తంలో డబ్బులు యిచ్చి క్రమంగా భూమి లీజు ఒప్పందాలు రాయించుకున్నారు. ఈ కుట్రను పసిగట్టిన కుటుంబాలు సంఘాలను ఆశ్రయించాయి. అసలు విషయాలు వెలికితీసిన ఏ.వి.ఆర్.ఎస్. పది గ్రామాలకు చెందిన 1500 మంది ప్రజల సమక్షంలో మధ్య దళారీలను ప్రజాకోర్టులోకి ఈడ్చి నిలదీశారు. దీనితో మధ్యదళారీలు తప్పు అంగీకరించి ఫ్యాక్టరీ యాజమాన్యం నుండి భూముల కొనుగోలుకు తీసుకున్న 2 లక్షల 50 వేలు గ్రామానికి యిచ్చేందుకు ఒప్పుకున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం కుట్రలను ఈ విధంగా ప్రజలు ఎదుర్కొని దాని ప్రయత్నాలను, ఒప్పందాలను రద్దు చేయించి అడవులు, భూములను రక్షించుకున్నారు.

## ఎస్.పికి వ్యతిరేకంగా ర్యాలి

మల్కనగిరి జిల్లా కొయిరిపుట్ బ్లాక్‌లో మద్కపొద్దోర్ పంచాయితి ప్రజలు 2011లో స్కూల్ టీచర్ల కొరతను తీర్చాలని, హాస్టల్ వసతులు మెరుగుపర్చాలని, స్కూల్ భవనాలు నిర్మించాలని, కొత్త స్కూల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బ్లాక్ ఆఫీస్ ముందు ధర్నా చేసారు. ప్రభుత్వం కొత్తగా పదుల సంఖ్యలో పోలీసు క్యాంపులు పెట్టింది. వేలాది బి.ఎస్.ఎఫ్.ను దింపింది. కోట్ల రూపాయల ప్రజా ధనంతో పోలీసు క్యాంపు భవనాలు, రోడ్లు నిర్మించింది కాని ప్రజల డిమాండ్లను పరిష్కరించలేదు. దీనితో ప్రజలే పదిమంది స్థానిక యువకులను టీచర్లుగా నియమించి పది గ్రామాలలో స్కూళ్లు నడుపుతున్నారు. దీనిని సహించలేని జిల్లా ఎస్.పి. టీచర్స్‌ను బెదిరించి మానుకోవాలని హెచ్చరించడంతో పాటు వీటి నిర్వహణ బాధ్యతలు చూస్తున్న వారిని అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టడం, మరికొందరిపై కేసులు పెడతామని బెదిరించడంతో 2012 జూలైలో సుమారు 3000 మంది ప్రజలు పంచాయితీ గ్రామంలో సమావేశమై ఎస్.పి. చర్యను నిరసిస్తూ వూరేగింపు తీసారు. పత్రికా విలేఖరులతో సమావేశం ఏర్పాటు చేసి, అభివృద్ధి గురించి మాట్లాడుతున్న ప్రభుత్వం, ప్రజలు స్వయంగా పాఠశాలలు నడుపుకుంటే ఎందుకు అంటుకుంటుందో ఎస్.పి. చెప్పాలని ఆపరేషన్ గ్రీన్ హంట్‌లో భాగంగా గ్రామాలపై దాడులు, అక్రమ అరెస్టులు నిలిపివేయాలని డిమాండ్ చేసారు. దీనిపై విలేఖరులు ఎస్.పి.ని ప్రశ్నించగా గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డ చందంగా నేను ప్రజల అభివృద్ధికి విరోధంకాదని ప్రకటన చేసి తప్పుకున్నాడు. ప్రజలు మరింత సంఘటితంగా పోలీసుల దాడులకు బెదిరింపులకు లొంగిపోకుండా స్కూలు నేటికి నడుపుకుంటున్నారు.

## మద్య నిషేధంను డిమాండు చేస్తూ మహిళల ర్యాలీ

మల్కనగిరి జిల్లా గుమ్మ ఏరియాలోని కట్ ఆఫ్ ఎల్.ఓ.ఎస్ ప్రాంతంలో కొంత మంది వ్యాపారులు ప్రభుత్వ మద్యం దుకాణాల నుండి కొనుగోలు చేసి గ్రామాల వరకు సరఫరా చేస్తున్నారు. మరికొందరు వ్యాపారులు స్థానికంగా సారా తయారుచేసి పెద్ద ఎత్తున సంతలలో అమ్ముతున్నారు. సారా తాగడం మూలంగా ఆర్థిక నష్టమే కాకుండా సారా మత్తులో మహిళలను హింసించడం, కుటుంబ సమస్యలు పట్టించుకోకపోవడం, అనారోగ్యాలకు గురై చనిపోవడం తదితర సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యపై గ్రామ వి.ఎమ్.ఎస్.లు ప్రజలతో ముఖ్యంగా మహిళలతో మద్య నిషేధ పోరాట కమిటీని ఏర్పాటు చేసుకొని గ్రామగ్రామాన, సంతలలో తిరిగి మద్యం తయారీ, అమ్మకాలు నిలిపివేయాలని, తాగడం మానుకోవాలని ప్రచారం చేసారు. 2012 ఆగస్టులో వి.ఎమ్.ఎస్., పోరాట కమిటీ

నాయకత్వంలో మూడు పంచాయితీల సరిహద్దులోని గురిశెట్టి గ్రామం వద్ద సుమారు నాలుగు వేల మంది మహిళలు ర్యాలీ నిర్వహించి, సభ జరుపుకొని మద్య నిషేధంకై పోరాడుదామని నిర్ణయం తీసుకొన్నారు.

### విద్యార్థుల సమస్యలపై కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా

మల్కనగిరి జిల్లా గుమ్మ బ్లాక్‌లోని పనసపుట్ హైస్కూల్ విద్యార్థులకు పాత శిధిలావస్థలో వున్న చాలీచాలని ఇరుకు గదులలో స్కూల్, హాస్టల్ నిర్వహిస్తున్నారు. వుండాల్సిన సంఖ్యలో టీచర్‌లను నియమించకపోవడము, వున్న టీచర్‌లు కూడ రెగ్యులర్ స్కూలుకు రాకపోవడం, హాస్టల్‌కు సప్లయిలు సరిగా చేయకపోవడం, హాస్టల్ మాన్యువల్ అమలు చేయక వార్డెన్ దుర్నీతికి పాల్పడడంతో పాటు ఇతరేతర వసతులు అధ్వానంగా వున్నాయి. పై సమస్యలను సర్పంచ్, బి.డి.ఓ దృష్టికి తీసుకువెళితే, హామీలు యిచ్చారు తప్ప అమలుకు నోచుకోలేదు. 2012 డిశంబర్‌లో పేరెంట్స్‌ను కలుపుకొని విద్యార్థి సంఘాల నాయకత్వంలో సుమారు 300 మంది కలెక్టర్ ఆఫీస్ ముందు బైఠాయించారు. వీరి డిమాండ్లపై నేరుగా కలెక్టర్ విద్యార్థులతో చర్చలు జరిపాడు. ఆ తర్వాత కొత్తగా మరికొందరు టీచర్స్‌ను కేటాయించారు. హాస్టల్ వసతులు మెరుగుపర్చడంతో పాటు స్కూల్‌కే కొత్త భవనాన్ని మంజూరు చేశారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారంకు పోరాటమే సరైన మార్గమని ఆచరణాత్మకంగా నిరూపించి మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు.

### రాజకీయ ఖైదీల హక్కుల వారంను విజయవంతం చేసిన ప్రజలు

మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుండి మార్చి 28 వరకు జైళ్ళలో వున్న రాజకీయ ఖైదీల సమస్యలపై వివిధ రూపాలలో పోరాట కార్యక్రమం చేపట్టాలని సి.ఆర్.బి నిర్ణయించింది. ఈ కార్యక్రమం అమలు చేయడంలో భాగంగా జైలు సమస్యలపై, పరిష్కరించాల్సిన డిమాండ్లపై పోస్టర్లు, బ్యానర్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేసాం. పొడియా, కలిమెల ఏరియాలో ఏ.ఆర్.సి.ఎస్, వి.ఎమ్.ఎస్, మిలీషియా, జి.ఎన్.ఎస్ నిర్మాణాలలో పని చేస్తున్న కామ్రేడ్స్ క్యాంపెయిన్ టీంల నిర్మాణం చేసి వాటి ద్వారా మీటింగ్‌లు జరుపుతూ ప్రచారం చేశారు. ప్రజల నుండి విరాళాల సేకరించారు. దళాలు జైళ్ళలో వున్న వారి కుటుంబ సభ్యులను కలిసి వారితో సమావేశం జరిపి బైపరిగూడ, కలిమెలలో కుటుంబ సభ్యుల పత్రిక విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ఆపరేషన్ గ్రీన్ హంట్‌లో భాగంగా చేసిన అక్రమ అరెస్టులు, జైలు నిర్బంధం, కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వారి బేషరతు విడుదలను డిమాండ్ చేస్తూ మాట్లాడారు. కలిమెలలో వెయ్యి మంది ప్రజలు టేగ్గూడ నుండి బొద్దేలు వరకు ర్యాలి నిర్వహించి రాజకీయ ఖైదీల సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ సభ జరిపారు.

ప్రజల నుండి విరాళాలుగా సేకరించిన 36 క్వింటాళ్ళ ధాన్యం, 1 లక్ష 23 వేల 6 వందల రూపాయలు, బట్టలను 28 కుటుంబాలకు పంపిణీ చేయడం జర్గింది. జైలులో వున్న కుటుంబాల అవసరాలు, వ్యవసాయ పనులు గ్రామ సంఘాలు, ప్రజలు బాధ్యత పడి సమిష్టిగా సహాయం అందిస్తూ ఆర్థిక, హార్థిక, రాజకీయ మద్దతును అందిస్తున్నారు.

### ఫిలిపినో విప్లవోద్యమానికి సంఘీభావం

ఫిలిపినో విప్లవోద్యమంపై, ప్రజలపై అమలు జరుపుతున్న దాడిని వ్యతిరేకిస్తూ, వుద్యమానికి సంఘీభావం ప్రకటిస్తూ డివిజనల్ కమిటీ కరపత్రం రాసింది. అలాగే పోస్టర్స్, బ్యానర్స్, పత్రిక ప్రకటనల ద్వారా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఏప్రిల్ 22 నుండి 28 వరకు కలిమెల, పొడియా ఏరియాలలో జి.ఎన్.ఎస్, ప్రచార క్యాంపెయిన్ టీం ద్వారా మీటింగ్, ప్రదర్శనల ద్వారా ప్రచారం చేసారు. మెజారిటీ గ్రామాలలో ప్రజలు మీటింగ్‌లు జరిపారు. కాగడాల ప్రదర్శనలు నిర్వహించి తమ అంతర్జాతీయతను చాటారు.

### మహిళలపై పోలీసు అత్యాచారాలకు వ్యతిరేకంగా...

దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులు, అమానుష హత్యలకు వ్యతిరేకంగా ప్రధానంగా మహిళలు, మొత్తం సమాజం తీవ్రంగా స్పందిస్తున్నది. పెద్ద ఎత్తున నిరసన వుద్యమాలు కూడ జరుగుతున్నాయి. యిది మంచి పరిణామమే. అయితే ఈ సమస్యకు మూలాలను, పరిష్కారాలను గుర్తించడంలో ఈ వుద్యమాలు స్పష్టతకు రాలేకపోతున్నాయి. ఈ సమస్యలకు మూలమైన ఈ ఫ్యూడల్ పితృస్వామిక వ్యవస్థను పరిరక్షిస్తూ, సామ్రాజ్యవాద వ్యాపార సంస్కృతిని, యువతలో విశృంఖలత్వాన్ని పెంచిపోషిస్తున్న పాలకులు, పోరాడుతున్న ప్రజలపై అణచివేయడంలో భాగంగా మహిళలపై సాయుధ బలగాలతో అత్యాచారాలను ఒక సాధనంగా ప్రయోగిస్తున్న ప్రభుత్వాలు ఈ సమస్యను పరిష్కరించడానికి చట్టాలు చేసి, బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించి మొసలి కన్నీరు కార్చి మహిళా వుద్ధారకులుగా, పరిరక్షకులుగా ఫోజు పెట్టి మహిళ వుద్యమాలను ప్రక్కదారి పట్టించే కుట్ర చేస్తున్నారు.

మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు, అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం. వర్గ సమాజ విముక్తిలో భాగంగా మహిళా విముక్తికి దారులు వేద్దాం రండి అంటూ కలిమెల ఏరియా ఆదివాసీ విప్లవ మహిళ సంఘం పిలుపు నిచ్చింది. ఈ పిలుపుకు మద్దతుగా డివిజనల్ కమిటీ (పార్టీ కమిటి) మహిళలపై జరుగుతున్న అత్యాచారాల మూలాలు, వాటి పరిష్కారం కోసం నిర్మించాల్సిన విముక్తి వుద్యమం, ముఖ్యంగా ఆపరేషన్ గ్రీన్ హంట్ ప్రారంభమయిన తర్వాత నుండి జిల్లాలో సాయుధ బలగాలు మహిళలపైన జరిపిన అత్యాచారాలను పేర్కొంటూ కరపత్రం తీసి జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేసింది.

కలిమెల ఏరియా ఏ.వి.ఎమ్.ఎస్ మహిళలపై జర్గుతున్న అత్యాచారాల (పోలీసు, ప్రైవేట్)కు వ్యతిరేకంగా మే 5న ర్యాలికి పిలుపు నిచ్చింది. అందులో భాగంగా గ్రామ గ్రామాన మీటింగ్‌లు పెట్టి ప్రచారం చేసి మహిళలను సమీకరించింది. పోస్టర్స్, బ్యానర్స్ ద్వారా ప్రచారం చేసింది. జి.ఎన్.ఎస్‌ల ద్వారా ప్రదర్శనలు యిప్పించింది. ఈ సమస్యపై ఏరియా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, అన్ని వర్గాల, అన్ని వయసుల మహిళల నుండి గొప్ప స్పందన వచ్చింది. ఈ ర్యాలీని అడ్డుకొని విఫలం చేయడానికి మే 5న ఏరియాలో అన్ని వైపుల నుండి పోలీసు బలగాలను మోహరించారు. పోలీసు బెదిరింపులను, మోహరింపును లెక్కచేయకుండా కలిమెల బ్లాక్‌లోని చింతలవాడ, బెజ్జంకివాడ, మరిగట్ట, తెల్లరాయి, కలిమెల, కుర్మనూరు, పప్పులూరు పంచాయితీ గ్రామాల నుండి విద్యార్థినులు, అన్ని వయసుల మహిళలు వుదయం 9గం॥లకే బొద్దేలు గ్రామానికి చేరుకున్నారు. బ్యానర్స్,

ప్లేకార్డులు, జి.ఎన్.ఎస్ సాంస్కృతిక ప్రదర్శనలతో 5 వేల మంది మహిళలు మండుటెండను సైతం లెక్కచేయకుండా బొద్దేలు నుండి బెజ్జంగవాడ వరకు 3 కి.లో.మీ భారీ ర్యాలీ నిర్వహించి, బహిరంగ సభ జరిపారు. ఈ సభలో మాట్లాడిన వక్తలు మహిళలపై జర్గుతున్న అత్యాచారాలను ఖండిస్తూ, మహిళా విముక్తికి నూతన ప్రజాస్వామిక విప్లవ పోరాటంలో భాగంగా వుద్యమిద్దాం రండి అంటూ పిలుపు నిచ్చారు. జిల్లాలో పోలీసులు మహిళలపై జరిపిన అత్యాచార ఘటనలను నిర్దిష్టంగా పేర్కొంటూ దోషులను శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ పోరాట వార్తలను మీడియా ప్రముఖంగా రాసింది. జిల్లాలో ఈ వుద్యమం మహిళలపై మంచి ప్రభావం వేసింది. పోలీసులు వారి సహజ పద్ధతిలో పోలీసు అత్యాచారాలు లేవని అబద్ధాలు ప్రకటించి మరోమారు ప్రజా ఆగ్రహానికి వ్యతిరేకతకు గురయ్యారు.

## విజయవంతమైన డివిజన్ బంద్

2009 నుండి కొనసాగుతున్న చిత్రకొండ డ్యాం నిర్వాసిత సమస్య, కట్ ఆఫ్ ఏరియా అభివృద్ధి, సాగునీటి సమస్య, పొడియా, కలిమెల ప్రాంత ప్రజల వలసలు నివారించే విధంగా వుపాధి కల్పన, కొండరెడ్లను ఎస్టీలుగా గుర్తించాలని, విద్యా, వైద్యం, గృహ వసతి తదితర సమస్యలపై ప్రజలు పోరాడుతున్నారు. ఇందులో ఏ ఒక్క సమస్యను పరిష్కరించే చిత్తశుద్ధిని ప్రదర్శించని ప్రభుత్వం, ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లో భాగంగా చేపట్టిన దుష్ప్రచార దాడిలో మావోయిస్టులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, పార్టీ పేరుతో పెద్ద ఎత్తున బలవంతపు చందాలు వసూలు చేస్తున్నారని, నాయకులు విలాసవంతమైన జీవితాలు గడుపుతున్నారని, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడుతూ ఒక్కొక్క నాయకుడు ఇద్దరు, ముగ్గురు మహిళలను పెళ్ళి చేసుకుంటున్నారని పోస్టర్స్, కరపత్రాల ద్వారా ప్రచార క్యాంపెయిన్ చేపట్టారు.

ప్రజల అభివృద్ధి, హింస, మహిళలపై లైంగిక వేధింపులపై డివిజన్ కమిటీ నాలుగు పేజీల వివరమైన కరపత్రం రాసి జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేసింది. పత్రిక ప్రకటనలు యిచ్చింది. పై విషయాలపై కలెక్టర్, ఎస్.పిలకు ప్రశ్నలు రూపొందించి పోస్టర్స్ ద్వారా ప్రచారం చేసింది. గత నాలుగు సం॥రాల కాలంలో పార్టీ నాయకత్వంలో ప్రజలు చేసిన న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా కోట్లాది రూపాయల ప్రజా ధనం అణచివేతలో భాగంగా రోడ్లు (స్టేట్ హైవే), పోలీసు క్యాంపు నిర్మాణాలపై ఖర్చు చేస్తున్న తీరును, జిల్లాలో పోలీసులు మహిళలపై జరిపిన అత్యాచారాలను ప్రశ్నిస్తూ, ఆపరేషన్ గ్రీన్ హంట్‌లో భాగంగా, రాజ్యహింసలో భాగంగా జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న అణచివేతను వివరంగా పేర్కొంటూ, తక్షణమే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించాలని, ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లో భాగంగా దాడులు, మహిళలపై అత్యాచారాలు నిలిపి వేయాలని 2013 మే 10,11 తేదీలలో యిచ్చిన బంద్ పిలుపు, ప్రజల నుండి వచ్చిన అపూర్వ స్పందన, మద్దత్తుతో సంపూర్ణంగా విజయవంతం అయింది. మనం శత్రువు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, వాస్తవాలను ప్రజల ముందు పెడుతూ చేసిన ప్రచారం తర్వాత పోలీసులు తాత్కాలికంగా తమ ప్రచారం నుండి వెనక్కి తగ్గారు.

## పార్టీపై పోలీసుల తప్పుడు ప్రచారంను ఖండిస్తూ పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసిన ప్రజలు

మల్కనగిరి జిల్లా కలిమెల బ్లాక్‌లోని మరిగట్ట, బెజ్జంగివాడ పంచాయితీలో, సుమారు 500 మంది ప్రజలు పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి, పార్టీపై పోలీసులు చేస్తున్న అసత్య ప్రచారంను ఖండించారు. పార్టీ మా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు నాయకత్వం వహిస్తున్నదనీ, ప్రజా భాగస్వామ్యంతో ప్రత్యామ్నాయ అభివృద్ధిని చేపడుతున్నదని, దీనిని అడ్డుకోవడానికి పోలీసులు గ్రామాలపై నిరంతరం దాడులు చేసి అక్రమ అరెస్టులకు, మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారని, పి.ఎల్.జి.ఎ తమకు రక్షణ కల్పిస్తూ పోలీసులను ఎదుర్కొంటూ ప్రాణ త్యాగాలు చేస్తున్నారని, ప్రజలు ఇచ్చిన ఆహారం తిని నిరాడంబరంగా, నిస్వార్థంగా పని చేస్తున్న పార్టీపై తప్పుడు ప్రచారం మానుకోవాలని, కోట్లాది రూపాయల ప్రజల ధనాన్ని అణిచివేతపై ఖర్చు చేయడం కాదు, ప్రజల అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని, పోలీసు క్యాంపులు ఎత్తివేయాలని, మహిళలపై పోలీసు అత్యాచారాలపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం అణిచివేతకు పాల్పడితే మా జల్-జంగల్ కోసం పార్టీ నాయకత్వంలో మా ప్రతిఘటనను తీవ్రతరం చేస్తామని ప్రకటించారు.

## ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను ఎదుర్కొంటూ సాగుతున్న ప్రజా ప్రతిఘటన

ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో అమలు చేస్తున్న బహుముఖ దాడిలో గ్రామాలపై ఒకేసారి వందలాది బలగాలు దాడి చేసి సోదాల పేరుతో ప్రజల డబ్బులు, విలువైన వస్తువులు లూటీ చేయడం, సాంప్రదాయిక ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం, ప్రజలను కొట్టడం, మహిళలను లైంగికంగా హింసించడం, సాధారణ రైతులను అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం, యువకులను, వుద్యోగస్తులను, గ్రామ స్థాయి బూర్జువా పార్టీల నాయకులను పార్టీ సమాచారం యివ్వమని బ్లాక్ మెయిల్ పద్ధతులతో వేధించడం, తనిఖీల పేరుతో సంతలకు, బంధువుల ఇళ్ళకు, పట్టణాలకు వెళ్ళిన ప్రజలను నిరంతరం యిబ్బందులకు గురి చేయడం సర్వ సాధారణంగా మారిపోయింది.

అందులో భాగంగా 2013 జనవరి 18న పొడియా ఏరియాలోని ఈలకట్ట గ్రామంపై సుమారు 300 బి.ఎస్.ఎఫ్ బలగాలు అన్ని వైపుల నుండి రాత్రికి రాత్రే చుట్టు ముట్టి తెల్లవారుజామున గ్రామంలోకి ప్రవేశించి గ్రామస్తులను ఎవరినీ ఇండ్లల్లోంచి బయటకు రాకుండ దిగ్బంధించి ఒక రోజంతా సోదాల పేరుతో ప్రజల డబ్బులను, విలువైన వస్తువులను, సాంప్రదాయిక ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ప్రజలు వండుకున్న అన్నం, హాస్టల్ పిల్లలకు తయారు చేసిన అన్నంను బెదిరించి తిన్నారు. ఆ రాత్రంతా గ్రామంలోని ఇండ్లను ఆక్రమించి అక్కడ బసచేసి గ్రామస్తులను ఎవరిని బయటకు రాకుండా అడ్డుకున్నారు. 2వ రోజు కొందరు యువతుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ అయిదుగురు సంఘం, సానుభూతిపరులను అరెస్టు చేయడంతో అప్పటి వరకు మౌనంగా భరించిన గ్రామస్తులు ఒక్కసారిగా కట్టలు తెంచుకున్న ఆవేశంతో మహిళా సంఘం నాయకత్వంలో 100-150 మంది మహిళలు కారంపొడి, గొడ్డళ్ళు, కత్తులతో పోలీసులపై విరుచుకుపడ్డారు. ఒక గంటకు పైగా మహిళలకు పోలీసులకు మధ్య బాహాబాహీగా ఘర్షణ జర్గి పోలీసులను గ్రామం నుండి తరిమికొట్టారు. ఈ క్రమంలో పోలీసులకు కొందరికి గాయాలయ్యాయి. విచ్చలవిడిగా పోలీసులు కొట్టిన దెబ్బలకు గ్రామ మహిళ సంఘం నాయకురాలు చేయి విరిగిపోయింది. మరికొందరికి తలలు పగిలాయి. మరో వృద్ధుడి కాలు విరిగిపోయింది.

తెల్లవారి 300 మంది ప్రజలు పొడియా బ్లాక్ ఆఫీసు ముందు బైఠాయించి గ్రామంలో సోదా పేరుతో ఎత్తుకుపోయిన 50 వేల రూపాయలు, బంగారం, సెల్‌ఫోన్‌లు, సాంప్రదాయిక ఆయుధాలు వాపస్ యివ్వాలని, మహిళలపై దాడులకు పాల్పడిన పోలీసుల చర్యకు క్షమాపణ చెప్పాలని, అరెస్టు చేసిన గ్రామస్తులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేయగా బి.డి.ఓ ఈ విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని హామీ యివ్వడంతో వెనక్కి తగ్గారు.

గ్రామస్తులు ప్రతి ఇంటికి 500 నుండి 1000 రూ॥ల వరకు విరాళాలుగా యిచ్చి గాయపడిన వారికి వైద్యం, జైలుకు వెళ్ళిన వారి విడుదలకు, వారి కుటుంబాలకు సహాయానికి కేటాయించారు. పోలీసులు మరోమారు గ్రామానికి వస్తే ప్రజలు సామూహికంగా తమ ప్రతిఘటనను ప్రదర్శించి ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నారు.

కలిమెల ఏరియా టేగ్గూడ గ్రామ పి.పి.సి కార్యదర్శి పొదియాలు సంక్రాంతి పండుగ రోజు బెజ్జంకివాడలో జరిగే వుత్సవాలను చూడటానికి వెళ్ళగా, సమాచారం అందుకున్న పోలీసులు మఫ్టిలో ఏ.కే-47 ధరించి వచ్చి పట్టుకున్నారు. ఈ విషయాన్ని గమనించిన ప్రజలు పోలీసులను అడ్డుకొని విడిపించడానికి ప్రయత్నించగా ప్రజా ప్రతిఘటనను అడ్డుకోలేక ప్రజలపైన, గాలిలోకి విచ్చలవిడిగా ఏ.కేలతో కాల్పులు జరిపారు. ఆ సందర్భంగా ప్రజల తొక్కిసలాట, తోపులాట ప్రారంభం కాగానే పొదియాలును ఎత్తుకొని వాహనంలో వేసుకొని వెళ్ళారు. పోలీసులను ప్రతిఘటించిన సందర్భంలోను, పోలీసు కాల్పుల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు అనేక మంది గాయపడ్డారు.

గుమ్మ ఏరియా కట్ ఆఫ్ ఎల్.ఓ.ఎస్ ప్రాంతంలో డిశంబర్ 25న డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించి 26న రాత్రి పెద్ద ఎత్తున బలగాలతో ఆ ప్రాంతంను చుట్టుముట్టి కూంబింగ్ చేస్తూ గ్రామాలపై దాడులకు దిగారు. దోమగూడ గ్రామంపై దాడి చేసి ఇద్దరు రైతులను అరెస్టు చేసి దళ సమాచారం కోసం చితకబాదారు. గ్రామస్తులు అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే వదిలిపెడతామని నమ్మించి సాయంత్రం హెలికాప్టర్‌లు తెప్పించుకొని ఎత్తుకుపోయారు. తెల్లవారి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు 500 మంది తెంతిలిపొద్దారు క్యాంపు ముందు బైఠాయించి అధికారులను నిలదీయడంతో అరెస్టులో మేం పాల్గొనలేదని ఎస్.పితో మాట్లాడి విడుదల చేయిస్తామని హామి యిచ్చారు. ప్రజా ప్రతిఘటనకు తలొగ్గిన పోలీసులు ఒకరోజు తర్వాత బేషరతుగా విడుదల చేసాయి.

**"కమ్యూనిస్టులమైన మనం, మనం చేసే ఏ పనిలోనైనా రెండు పద్ధతులను తప్పనిసరిగా అవలంభించాలి. ఒకటి, సాధారణాన్ని నిర్దిష్టత్వంతో జోడించడం, ఇంకొకటి, ప్రజా బాహుళ్యంతో నాయకత్వాన్ని జోడించడం."**

**" ఏ కర్తవ్యం విషయంలోనైనా సార్వత్రికమైన, విస్తృతమైన పిలుపు నివ్వకపోతే విశాల ప్రజారాశులను కార్యాచరణలో కదిలించజాలము. నాయకత్వం స్థానాల్లో వున్న కామ్రేడ్స్ సార్వత్రిక పిలుపుకే పరిమితం అయితే, దేని కోసం పిలుపు ఇవ్వబడిందో ఆ లక్ష్య సాధనకై వారు వ్యక్తిగతంగానైనా, నిర్మాణపరంగానైనా ఆ పిలుపును ఆచరణలోనైనా చేయడానికి నిర్దిష్టంగా పనిలోకి దిగకపోతే అనుభవాలను గడించి ఆ అనుభవాల్ని ఇతర యూనిట్లకు మార్గదర్శకత్వం వహించడానికి ఉపయోగించకపోతే, సార్వత్రిక పిలుపుకు సరైనదో, కాదో పరీక్షించడానికి తన సార్వత్రిక పిలుపులోని సారాంశాన్ని సంపన్నం చేయడానికి వారికి వీలుండదు. దాని వలన ఆ పిలుపుకు సరియైన ఫలితం రాకపోయే ప్రమాదం కూడా వంటుంది."**

**- మావో**